A-000440

సంపుటము – III
నెం. 4

11 మార్చి, 1999,
గురువారము,
(శక సం. 1920,
ఫాల్గుణ – 20).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | పేజీ నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము : వాయిదా తీర్మానముల అనుమతి గురించి. | .. 97 |
| 2. | ప్రశ్నలు – వాటిపై సమాధానములు. | .. 103 |
| 3. | స్వల్పవ్యవధి ప్రశ్న. | .. 140 |
| 4. | జీరో అవర్. | .. 143 |
| 5. | సభా సమక్షంలో ఉంచిన పత్రము. | .. 172 |
| 6. | అర్జీల సమర్పణ. | .. 172 |
| 7. | 1999–2000 సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్లకొరకు అభ్యర్థన – ఏడవ రోజు. | .. 173 |

అభ్యర్థన నెం. XL – గ్రామీణ మరియు చిన్న తరహా పరిశ్రమలు.
అభ్యర్థన నెం. XLI – పరిశ్రమలు.
అభ్యర్థన నెం. XLII – గనులు, ఖనిజములు.
అభ్యర్థన నెం. XXIII – కార్మిక, ఉపాధికల్పన (ప్రతిపాదించబడినవి)


(తరువాయి 3వ కవరులో)

---

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1999.

## ప్రధాన అధికారులు

| సంఖ్య | | | |
|---|---|---|---|
| నెం. | | | |
| | సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| | ఉప సభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| | అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బుచ్చయ్య చౌదరి |
| | | | శ్రీ కె. జయరాం |
| | | | శ్రీ కరణం రామచంద్రరావు |
| | | | శ్రీ బషీరుద్దీన్ బాబూఖాన్ |
| | | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | | శ్రీ డి. రాజగోపాల్ |
| 1. | ? | | |
| | ? | ప్రత్యేక కార్యదర్శి | : శ్రీ సి. వెంకటేశన్ |
| 2. | ? | కార్యదర్శి | : శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| 3. | ? | సంయుక్త కార్యదర్శులు | : శ్రీ బి.వి. శర్మ |
| | | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| 4. | ? | ఉపకార్యదర్శులు | : శ్రీ టి.వి. సత్యనారాయణ |
| 5. | ? | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| 6. | ? | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | ? | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| 7. | ? | సహాయ కార్యదర్శులు | : శ్రీమతి వి. జయకుమారి |
| | | | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | | శ్రీ పి. కాశిరాజు |
| | | | శ్రీ కె. హరినారాయణరావు |
| | | | శ్రీ పి. వెంకట రామారావు |
| | | | శ్రీ ఎం.ఎ. సిద్ధిఖీ |
| | | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | | శ్రీ జి.ఎస్. గోపాలకృష్ణ |
| ఆంధ్ర | | | శ్రీ జి. నారాయణరెడ్డి |
| ? | | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | | శ్రీమతి బి. కనక రామలక్ష్మి |
| | చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

గురువారము, మార్చి 11, 1999.

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది.)
(గౌ.ఉప-సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

సభా కార్యక్రమము
వాయిదా తీర్మానముల అనుమతి గురించి
(Members from Opposition Parties on their legs)

Mr. Deputy Speaker:- Let me read out the Adjournment Motions.

(1) The Adjournment Motion given notice of by Sri Puvvada Nageswara Rao, Sri Ch.Rajeswara Rao, Sri Vanka Satyanarayana, Sri K.Subba Raju, Sri K.Ramakrishna, Sri D.China Mallaiah, Sri Ch.Vittal Reddy, Sri G. Yadagiri Reddy, Sri M.Anjaneyulu, Sri V.Abbaiah and Sri U.Narayana Rao with regard to agitation by the United Action Committees of Municipalities and Municipal Corporations in the State for not fulfilling their demands by the State Government and also for non-payment of Salaries to the Employees of Certain Municipalities has been disallowed.

(2) the Adjournment Motion given notice of by Sri Paturu Ramayya, Sri Narra Raghava Reddy, Sri Jakka Venkaiah, Sri M.A.Gafoor, Sri N.Narasimha Reddy, Sri N.Rama Mohana Rao, Smt.P.Bharathi, Sri D.Rajagopal, Sri K.Venkata Narsaiah, Sri Kunja Bojji, Sri K.Ramulu, Sri S.Venkata Veeraiah, Sri J.Ranga Reddy, Sri T.Chenchaiah and Sri Ch.Raji Reddy with regard to the agitation by the United Action Committees of Municipalities and Municipal Corporations in the State for not fulfilling their demands by the State Government and also for non-payment of salaries to the employes of certain Municipalities for the last four months has been disallowed.

(3) The Adjournment Motion given notice of by Smt.N.Lakshmi Parvathi with regard to the molestation and Murder of two minor girls in Attapur of Ranga Reddy District by Mazahar Khan who was also involved in Molestation and Murder of a girl on 28-10-1997 wherein the Court has awarded life imprisonment to him in the year 1995 has been disallowed.

(4) The Adjournment Motion given notice of by Sri P.Janardhan Reddy, Sri Gade Venkata Reddy, Sri J.C.Diwakar Reddy, Sri M.Kodanda Reddy, Sri Kanna Lakshmi Narayana, Sri K.Ram Bhupal Reddy, Sri D.S.Redya Naik, Sri K.R.Suresh Reddy, Dr.D.L.Ravindra Reddy, Sri M.Sashidhar Reddy, Sri D.Nagender, Sri T.Jeevan Reddy, Sri N.Varadarajulu Reddy, Sri R.Damodar Reddy, Sri R.Venkata Reddy, Sri E.Pratāp Reddy, Sri S.Sambaiah, Sri N.Venkata Rama Raju, Sri M.Narayana Reddy, Sri M.Sikhamani, Sri P.Indra Reddy, Sri Y.S.Vivekananda Reddy, Smt. K.Jyothi Devi, Sri M.Narasimhulu, Sri G.Muddu Krishnama Naidu, Sri Devineni Rajasekhar, Sri Kotha Kota Prakash Reddy and Sri T.S.L.Naicker with regard to the powers to be given to the Municipalities and Municipal Corporations in the State by virtue of 74th Constitutional Amendment whereas the State Government has ignored the powers of the Municipalities and also for non-payment of salaries and keeping recruitment of Teacher Posts under Municipalities pending has been disallowed.

(ఇంటరప్షన్స్)

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు మరియు ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులు వారి వారి వాయిదా తీర్మానముల గురించి మాట్లాడడానికి ప్రయత్నించారు·)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ప్లీజ్ కూర్చోండి·

శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):– ఇది ఇంపార్టెంట్ విషయం సార్·

శ్రీమతి ఎన్·లక్ష్మిపార్వతి (పాతపట్నం):– చిన్న పిల్లలను అమానుషంగా చంపుతున్నారు··

శ్రీ కె.సుబ్బరాజు (విజయవాడ – పడమర):– 9 నెలల నుంచి వారికి జీతాలులేవు టీచర్స్ పోస్టులు భర్తీచేయడంలేదు

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఏరే నోటీసు ఇవ్వండి? ఇంకా క్రింద ఎలా చేస్తాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (ఖమ్మం):– వారికి జీతాలు ఇప్పించండి సార్...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ప్రతి రోజూ ఎడ్జర్నమెంటు మోషన్స్ ఏమిటి? నోటీసు ఇవ్వండి, కావాలంటే 304 క్రింద అనుమతి ఇస్తాను

శ్రీ వై రామకృష్ణ (అనంతపురం):– జీరో అవర్ తరువాత మినిస్టర్‌గారిచేత స్టేట్‌మెంటు ఇప్పించండి సార్.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– నోటీసు ఇస్తే ఎలా చేస్తాను ఎడ్జర్నమెంటు మోషన్‌కు వున్న వాల్యూ పోయింది. ప్రతి రోజూ వుంటుందా అండి?

(ఇంటరప్షన్స్)

9.10 (శ్రీ ఎం.కోదండరెడ్డి, శ్రీ ప్రతాపరెడ్డి, శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి, శ్రీమతి ఉ. కోమ్మారెడ్డి జ్యోతిదేవి, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ వారి వారి స్థానాలను వదలి ముందుకు వచ్చారు)

శ్రీ డి.రాజగోపాల్ (అచంట):– ప్రభుత్వం వారు ఇచ్చింది సర్.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– నోటీసు యివ్వండి కోదండరెడ్డిగారు దయచేసి సీట్లోకి వెళ్ళి కూర్చోండి.

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి (ఆత్మకూరు):– ఒక్క రూపాయి జీతం మీద వాళ్ళను వుండమంటారా?

శ్రీ డి. రాజగోపాల్:– స్టేట్‌మెంట్ ఇవ్వమనండి సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇప్పుడు కాదు.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– మైక్ ఇవ్వండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వాయిదా తీర్మానాలకు మెన్షన్ లేదు· వేరే నోటీసు క్రింద రండి, ఇస్తానని అంటున్నాను·

శ్రీ పి·జనార్దన్‌రెడ్డి:– డబ్బులు యివ్వనిది పనులు జరగడం లేదు· ఫ్లెల్స్ కదలడం లేదు·

శ్రీమతి ఎన్· లక్ష్మిపార్వతి:– అధ్యక్షా, ···

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అమ్మా మీరు వాయిదా తీర్మానం ఇచ్చారు· ఇప్పుడు వేరే నోటీసు యివ్వండి· మీకు ఎలా చేస్తాను· జీరో అవర్‌లో మాట్లాడాలనుకుంటే వాళ్ళు సమాధానం చెబితే నాకు ఎలాంటి అభ్యంతరం లేదు· 304 క్రింద నోటీసు ఇవ్వండి·

శ్రీమతి ఎన్·లక్ష్మిపార్వతి:– జీరో అవర్‌లో సమాధానమే లేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను జీరో అవర్‌లో అన్సర్ చెప్పమని గవర్నమెంటుకు డైరక్షన్ ఇవ్వలేను·

శ్రీ పి·జనార్దన్‌రెడ్డి:– నేను క్లారిఫై చేస్తాను సర్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్లారిఫై వద్దండి· ప్రతి దానికి క్లారిఫై ఎందుకు·

శ్రీ కె·రామకృష్ణ:– స్టేట్‌మెంట్ ఇప్పించండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జీరో అవర్‌లో అన్సర్ ఇస్తే నాకు ఎలాంటి అభ్యంతరం లేదు· దయచేసి కూర్చోండి·

శ్రీ ఎం·కోదండరెడ్డి (ముషీరాబాద్):– మమ్ములను లక్ష్మణరేఖ దాటమంటారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అంత సీరియస్‌గా ఏమీ లేదు, మీరు దాటడానికి, మీరు గవర్నమెంట్‌ను అడగాలి· కోదండరెడ్డిగారు దయచేసి మీరు 304 యివ్వండి· నేను ఎలౌవ్ చేస్తాను·

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– ఉగాది సందర్భంగా అయినా జీత భత్యాలు యిస్తామని స్టేట్‌మెంట్ ఇప్పించండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సెషన్ అయిపోయే లోపల మీకు రిప్లయ్ ఇప్పిస్తాను·

శ్రీ పి·అశోకగజపతిరాజు:– తమరు ఏమి అడ్మిట్ చేసినా అన్సర్ యివ్వడానికి ప్రభుత్వం వెనుకాడదు· అయితే స్పీకర్‌గారి దగ్గరకు వెళ్ళి అడ్మిట్ చేయించాలి· కానీ ఇక్కడ హౌస్ స్టాల్ చేయడం న్యాయమా? కేకలు తప్ప లాభం ఏమీ లేదు·

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి:– ప్రభుత్వం తరపు నుంచి జవాబు వుండదా సర్? మాకు మైక్ ఇవ్వండి. టీతాల గురించి అడుగుతూ వుంటే కేకలు అంటారేమిటి?

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– ఆయనక్కు మైక్ ఎందుకు ఇచ్చారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆయనకు కూడా మైక్ ఇవ్వలేదు. దయచేసి కూర్చోండి. నోటీసు యివ్వండి. 304 క్రింద ఎలా చేస్తాను అంటున్నాను గదా.

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి:– బిజినెస్ ఎలా రన్ చేయవలయునో చెబుతాము. మైక్ ఇవ్వండి. ముఖ్యమైన ఇష్యూ సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నాకు తెలుసు. మీరు చెప్పవలసిన అవసరం లేదు. నోటీసు యివ్వండి. రేపు ఇస్తానని అంటున్నాను గదా?

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– మేము కేకలు పెడుతున్నామని అనడం ఏమిటి సర్.

శ్రీ డి.రాజగోపాల్:– స్టేట్‌మెంట్ సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నోటీసు యివ్వండి. 304 క్రింద రేపు ఎలా చేస్తాను.

(సి.పి.ఐ. మరియు సి.పిఎం. పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు వారి స్థానాలలో కూర్చోవడం జరిగింది.)

శ్రీ ఎం.కోదండరెడ్డి:– మా సూచనకూడావినండి అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను చెప్పిన మేరకు నన్ను ఇబ్బంది పెట్టకుండా వాళ్లు కూర్చున్నారు. దయచేసి మీరు కూడా కూర్చోండి. వాళ్లు ఒప్పుకున్నారు.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– డింక మాంసం, పంది మాంసం తిని బాగా కొవ్వు ఎక్కిన వాళ్లకు మా మాటలు ఎలా వినబడతాయి? మేము మాట్లాడేది వాళ్లకు కేకల మాదిరి వున్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు అలా మాట్లాడకూడదు.

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి:– పనులు చేసే వాళ్లకు టీతాలు లేవు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను అప్పీల్ చేస్తున్నాను. 304 క్రింద రేపు అవకాశం ఇస్తాను, అంటే వాళ్లు కూర్చున్నారు. వాయిదా తీర్మానాన్ని వాళ్లు కూడా ఇచ్చారు. 304 క్రింద నోటీసు యివ్వండి, రేపు ఎలా చేస్తాను అంటే వాళ్లు కూర్చున్నారు. సేమ్ ఇష్యూనే గదా మీరు ఇచ్చింది. దయచేసి కూర్చోండి.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ (డోర్నకల్):- ఉపాధ్యాయులు తొమ్మిది నెలల నుంచే జీతాలు లేక ఇబ్బందులు పడుకుంటున్న విషయం ప్రభుత్వం దృష్టికి తేసుకరావడానికి మేము ప్రయత్నిస్తూ వుంటే కేకలని మంత్రిగారు అంటారేమిటి? ఎలా మాట్లాడాలో తెలియకపోతే ఎలా? జీతాలు లేక వాళ్ళ ఆకలి కేకల గురించి నేను అడిగే మాటలు వారికి కేకల మాదిరి వినపడుతున్నాయి. మేము మాట్లాడేదంత 'దున్నపోతు మీద వర్షం పడినట్లు' వున్నది. ఒకటవ తారీఖున మనం అందరం జీతాలు తీసుకుంటున్నాము గదా. మరి వాళ్ళకు జీతాలు లేకుంటే ఎలా? జీతాలు లేక టీచర్లు, మున్సిపల్ ఉద్యోగులు ఇబ్బందులు పడుకుంటూ వుంటే ఇక్కడ మంత్రులకు అవహేళనగా వున్నది. జీతాలు ఇస్తామని ఒక మాట చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నాయుడుగారు దయచేసి కూర్చోండి.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- క్వశ్చన్ అవర్ కాగానే అనౌన్స్ చేయించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్‌లో కానీలంటే క్లియర్ చేసుకోండి. నాకు అభ్యంతరం లేదు. కానీ నేను ప్రభుత్వానికి అడ్వయిజ్ చేయను. జీరో అవర్‌లో స్పెషన్ మెన్షన్ లేదు.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- వాయిదా తీర్మానం ఇచ్చాము కాబట్టి క్వశ్చన్ అవర్ కాగానే మినిస్టర్‌గారిని స్టేట్‌మెంట్ యివ్వమనండి. మంత్రిగారికి మైక్ ఎందుకు ఇచ్చారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను అడ్వయిజ్ చేయను. దయచేసి కూర్చోండి. నేను ఏ మంత్రిగారికి మైక్ యివ్వలేదు.

9.20 శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:- స్టేట్‌మెంట్ యివ్వమని మీరు డైరక్షన్ యివ్వండి. ఉ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను యివ్వను. ముఖ్యమైన ఇష్యూ కాబట్టి రేపు 3o4 క్రింద ఎలౌ చేస్తాను. అప్పుడు చర్చ చేయండి. లేకపోతే జీరో అవర్ క్యాన్సిల్ చేయమంటే చేస్తాను. ప్రతిదీ జీరో అవర్‌లో అంటే ఎలా? దయచేసి కూర్చోండి. 20 నిముషాలు వేస్ట్ అయిపోయింది.

శ్రీ డి.ఎస్. రెడ్డ్యానాయక్:- మీరు ఒక్క మాట అంటే క్లెమ్ నేస్ కారు గదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారికి చెప్పాను. ఆ రెండు పార్టీల వాళ్ళు ఒప్పుకుని కూర్చున్నారు. మీకు కూడా రేపు ఇస్తానని చెప్పాను.

శ్రీమతి కె.జ్యోతిదేవి (మెట్‌పల్లి):– మమ్ములను గెలిపించి ఇక్కడకు పంపించింది ఎందుకు? వాళ్ళు జీతాలు లేకుండా ఎలా బ్రతుకుతారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను ఏమి చెబుతాను.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి (బాలకొండ):– ఒక సజషన్ యివ్వండి సర్.

శ్రీ ఎం.కోదండరెడ్డి:– జీరో అవర్ తరువాత అయినా స్టేట్‌మెంట్ యివ్వమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను అడ్వయిజ్ చేయను. టైమ్ అంతా వేస్ట్ అవుతున్నది.

శ్రీ ఎం.కోదండరెడ్డి:– ఎనౌన్స్‌మెంట్ చేయమనండి. అనవసరంగా క్వశ్చన్ అవర్ పోతున్నది. ఒక సూచన గవర్నమెంట్‌కు ఇవ్వండి.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:– మంత్రిగారు చూస్తున్నారు కానీ ఏమీ మాట్లాడరు. ఈ గవర్నమెంట్‌కు చెవుడు వచ్చింది.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– 'దున్నపోతు మీద వర్షం పడినట్లు' వున్నది. ఎప్పుడు ఎలౌన్ చేస్తారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రేపు ఇస్తానని చెప్పాను గదా. 304 క్రింద నోటీసు ఇవ్వండి.

శ్రీ పి.అశోకగజపతిరాజు:– రూల్ 63 ఈజ్ క్లియర్. దాని ప్రకారం ఇప్పుడు అవకాశం యివ్వడానికి వీలు లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– 304 క్రింద రేపు ఇస్తాను.

శ్రీ పి.అశోకగజపతిరాజు:– 304 అయితే తమరు అడ్మిట్ చేయవచ్చు కానీ ఇక్కడ ఇప్పుడు గొడవ ఎందుకు.

(శ్రీ కోదండరెడ్డి మరియు తదితర సభ్యులు తిరిగి వారి స్థానాలకు వెళ్ళారు)

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### పాములేరు నదిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుట

151–

*7303–(ఎస్)–సర్వశ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు (అల్లవరం), శేతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), శ్రీమతి వై.సీతాదేవి (ముదినేపల్లి), జె.వెంకట అప్పారావు

(జగ్గంపేట), కె.బిబ్బీనాయుడు (పాడేరు), పి.సుబ్బారావు (ప్రత్తిపాడు):– వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు పర్యాటక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేయగలరా:

(అ) తూర్పుగోదావరి జిల్లాలోని పాములేరు నది పరివాహక ప్రాంతమును, మారేడుమిల్లి మట్టు ప్రక్కలవున్న టైగర్ క్యాంపును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు ప్రభుత్వంవద్ద ఏదైనా ప్రణాళిక కలదా;

(ఆ) అయినచో, ఆ వివరాలెవ్వి?

వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు పర్యాటక శాఖమంత్రి (శ్రీ జి.శ్యాం సుందర శివాజీ):– (అ) అవునండీ, వరల్డ్ టూరిజం ఆర్గనైజేషను, జిల్లా కలెక్టరు ప్రణాళికలను రూపొందిస్తున్నారు.

(ఆ) వరల్డ్ టూరిజం ఆర్గనైజేషను నుండి రిపోర్టు అందిన తర్వాత పర్యాటక అభివృద్ధి ముమ్మరంగా చేపట్టడమవుతుంది.

శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు:– అధ్యక్షా, భారతదేశంలోని కొన్ని రాష్ట్రాలు కానీ, అలాగే ప్రపంచ వ్యాప్తంగా కొన్ని దేశాలు కానీ ఈ టూరిజం మీద ఆర్థిక విధానాన్ని మెరుగుపరుచుకున్న సంగతి మనందరికి తెలుసు. కానీ దురదృష్టం ఏమిటంటే మన భారత దేశంలోని మన రాష్ట్రాన్ని పరిపాలించిన ప్రభుత్వాలు ఇంతవరకు కూడా టూరిజం విషయంలో ఎలాంటి శ్రద్ధ చూపకుండా వదలి వేయడం వలన మన ఆర్థిక విధానాలు కొంత దెబ్బతిన్నాయనే విషయాన్ని మన చంద్రబాబునాయుడుగారు గుర్తించి ఈ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్‌తో మాట్లాడి ఈనాడు కార్యక్రమాలు తీసుకున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మన రాష్ట్రంలో చాలా చక్కటి సుందరమైన ప్రాంతాలు వున్న విషయం అందరికీ తెలుసు అలాంటి వాటిని అభివృద్ధి పథంలో నడిపించడానికి, ఈ టూరిజం కేంద్రాలను నెలకొల్పడానికి మంత్రివర్యులు ఏమి చర్యలు తీసుకున్నారు? ఈ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ వలన రాష్ట్రంలో క్రొత్తగా ఐడెంటిఫై చేసిన ప్రదేశాలు ఎన్ని? అలాగే తూర్పుగోదావరి జిల్లాలో ప్రత్యేకించి ఈ అటవీ ప్రాంతంలో కానీ, సముద్ర తీర ప్రాంతాలలో వున్న పరివాహక ప్రాంతాలలో కానీ పర్యాటక కేంద్రాలుగా ఏ, ఏ ప్రాంతాలను గుర్తించారు? అదే రకంగా రాజోలు ప్రాంతంలో అదూరు దగ్గర బౌద్ధ స్తూపం వున్నది. ఎప్పటినుంచో టూరిజం డిపార్ట్‌మెంట్ దానిని మెయిన్‌టైన్ చేస్తున్నది. అయినప్పటికి వాళ్లు అంత బాగా మెయిన్‌టెయిన్ చేయకపోవడం వలన అది చాలా దెబ్బతిన్నది. దానిని కూడా మెరుగుపరచడానికి ఏమయినా చర్యలు తీసుకుంటారా?

శ్రీ శేతంశెట్టి వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, వరల్డ్ టూరిజం ఆర్గనైజేషను మరియు జిల్లా కలెక్టరు ఎప్పటిలోగా ప్రభుత్వానికి నివేదికలు సమర్పిస్తారు? వారు రిపోర్టు ఇచ్చిన తరువాత ఎంత కాలానికి పనులు ప్రారంభిస్తారు? పర్యాటక కేంద్రాలలో ప్రభుత్వం చేపట్టబోయే పనుల వివరాలు ఏమిటి? క్రొత్తగా ఏర్పాటు చేయబోయే పర్యాటక కేంద్రాలకు ఈ బడ్జెట్‌లో ఏమయినా సొమ్ము కేటాయించారా?

శ్రీ జి.శ్యామసుందరి శివాజీ:- అధ్యక్షా, ఇంతకు ముందుగానే తెలియజేయడం జరిగింది. వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్, జిల్లా కలెక్టరు ఇద్దరు కలిసి దీని మీద ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఆ ప్రణాళికలు కంప్లేషన్ స్టేజ్‌లో వున్నాయి. ఈ నెల 17వ తేదీన వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ వారు తయారు చేసిన ప్రణాళికలను ప్రభుత్వానికి సమర్పిస్తున్నారు. ఆ తరువాత ఆ ప్రణాళికలను ఎస్.బి.పి.బి. అని చెప్పారు. ఒక పొల్యూషన్ లెవల్ కమిటీ చర్చించి అందులో ఏమేమి లేకపోవడం చేస్తున్నది గుర్తించడం జరుగుతుంది. మనం గుర్తించిన పర్యాటక కేంద్రాలను అభివృద్ధి పరచడానికిగాను వచ్చే ఆర్థిక సంవత్సరం రు.45 కోట్లు కేటాయింపబడిన విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి (నక్కోకల్):- అధ్యక్షా, మంత్రిగారు వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ మన దగ్గర ఏ టూరిజం ఎలా వుండాలనేది ఒక కార్యక్రమం తయారు చేస్తున్నదని చెప్పారు. నాకు అర్థం కావడం లేదు. ఇదంతా మన టూరిజం డిపార్ట్‌మెంట్ వాళ్లకు తెలియకుండా వున్నదా? మన దగ్గర ఏ, ఏ విభాగాలు ఏ విధంగా టూరిజానికి పనికి వస్తేది తెలియకుండా వున్నదని వరల్డ్ టూరిజం వాళ్ళు వచ్చి చేస్తారా? అసలు మనం ఎందుకు చేయము? మనకు ఎందుకు ఆ ఆలోచన లేదు? ఎప్పటిలోగా మనం చేస్తాము? వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ చేయవలసిన అవసరం ఎందుకు వస్తున్నదనేది మంత్రిగారు చెబితే బాగుంటుంది. ప్రతీదీ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్, వరల్డ్ బ్యాంక్ చెయ్యాలనేది ఏమి వున్నది? మరి మనం వున్నది ఎందుకు?

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి):- అధ్యక్షా, ఈ పర్యాటక కేంద్రాలు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోని ఏమయినా వున్నాయా. శ్రీకాకుళం జిల్లాలోని మందస అడవులలో చిరుతపులులే గాకుండా, ఇతర జంతువులు కూడా వున్నాయి. అక్కడ ఏమయినా పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేస్తారా? ఇది మంత్రిగారి నియోజక వర్గం కూడా. ఈ మధ్యన పులులు విశాఖపట్టణం టౌన్‌లో గాజువాక, మరియు తాటిచెట్టుపాలెంలోనూ పగలే కన్పించాయి. అలా రాకుండా ఏమయినా అరికడతారా? లేకపోతే ఏదయినా పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారా? దీని మీద తీసుకునే చర్యలు ఏమిటి? ముఖ్యంగా మందస అడవులలో పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశం వున్నది కాబట్టి అక్కడ పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేస్తారా, లేదా?

9.30 శ్రీ పి.జనార్ధనరెడ్డి:- మొదటి ప్రశ్నకు వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్, జిల్లా ఉ., కలెక్టర్ ప్రణాళికలను రూపొందిస్తున్నారు అని చెప్పారు. రెండవ ప్రశ్నకు వారి రిపోర్టు అందిన తరువాత పర్యాటకాభివృద్ధిని ముమ్మరంగా చేపడుతుంది అని చెప్పారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఏ దేశానిది? ప్రభుత్వమేదా? ఎన్.ఆర్.ఐలకు సంబంధమా? ప్రభుత్వానివా? ఇది కూడా ప్రపంచ బ్యాంక్ మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్స్ టర్మ్స్ అండ్ కండీషన్స్‌లో ఒకటా? అన్నిటికీ తాకట్టు పెట్టినట్లు టూరిజంను కూడా తాకట్టు పెట్టారా? ప్రపంచ బ్యాంక్‌కు లొంగి రేషన్ కార్డ్స్ తగ్గించడం, గవర్నమెంట్ ఎంప్లాయీస్‌ను తగ్గించడం, చివరకు టూరిజంను కూడా ఆ ఆర్గనైజేషన్‌కు ఇవ్వడం అంటే ఏమిటి? క్లియర్‌గా చెప్పాలి.

శ్రీ జి· శ్యాంసుందర శివాజీ:– బుచ్చిమహేశ్వరరావుగారు అడిగారు· ఈ 17వ తేదీన వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ రిపోర్టు సబ్మిట్ చేసిన తరువాత, అందులో వివరాలు వస్తాయి· వేటిని సెలెక్ట్ చేశారు· ఏ ప్రణాళికలు అంగీకరించారు అనేది ఆ తరువాత తెల్యజేయడం జరుగుతుంది· రాఘవరెడ్డిగారు అడిగారు· వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ ఒక స్వచ్ఛంద గల సంస్థ· మన రాష్ట్రంలో గల టూరిజం స్పాట్ కొంత వరకూ ఐడెంటిఫై చేయ్యబడి ఉన్నాయి వాటితో పాటు క్రొత్తవి కూడా ఐడెంటిఫై చేసి, ఏవి డెవలప్ చెయ్యవచ్చో అనే సలహాకు వారిని నియమించడం జరిగింది· 17వ తేదీన వారు డ్రాఫ్ట్ రిపోర్టు ఇస్తారు· బాబూరావుగారు అడిగారు· బచ్చి మహేశ్వరరావు గారికి చెప్పిన సమాధానమే వర్తిస్తుంది· ఆ రిపోర్టులో శ్రీకాకుళంలో కూడా ఐడెంటిఫై చెసి తెలియ చేస్తారు· జనార్ధన్‌రెడ్డి గారు అడిగిన దానికి – వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్‌కి, ప్రపంచ బ్యాంక్‌కు ఏమీ సంబంధం లేదు· అది ఒక ఇండిపెండెంట్ యు·ఎన్· ఆర్గనైజేషన్· అన్ని దేశాల సభ్యులు ఇందులో వున్నారు· వారి వారి దేశాలలో టూరిజంకు సంబంధించి స్వచ్ఛంద గల వ్యక్తులతో ఉన్న సంస్థ· దానిని ఎంగేజ్ చేశాము· అంతే తప్ప వరల్డ్ బ్యాంక్‌కు, దీనికి ఏ విధంగానూ సంబంధం లేదని తెలియచేస్తున్నాను·

శ్రీ కె·ఆర్·సురేష్‌రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్‌కి, ప్రపంచ బ్యాంక్‌కు సంబంధం లేదు అన్నారు· వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ రాష్ట్రంలో గల టూరిజం స్పాట్స్‌గా గుర్తించాలని, సమగ్రంగా ప్లాన్ తయారు చేయ్యాలని వారికి ఇచ్చారు· వారు వాలంటరీగా పని చేస్తారా? రాష్ట్ర ప్రభుత్వం డబ్బు ఖర్చు చేసి, ఎంప్లాయీ చేశారా? పోయిన సంవత్సరం బడ్జెట్‌లో చాలా కేటాయింపులు చేసి, టూరిజంను డెవలప్ చేస్తామని చెప్పారు· ఆ డబ్బులో ఎంత ఖర్చు చేశారు? ఐడెంటిఫై చెయ్యబడిన స్పాట్స్ ఉన్నాయి· వాటి మీద ఎంత ఖర్చు చేశారు? ఆ బ్యాలెన్స్ వర్క్‌ను ఈ సంవత్సరం కేకప్ చేస్తారా? తెలంగాణా ప్రాంతం అన్ని రంగాలలోను నెగ్లెక్ట్ అవుతోంది· అట్లాగే టూరిజంలో కూడా తెలంగాణా నెగ్లెక్ట్ అవుతోంది· చాలా చోట్ల తెలంగాణాలో గుర్తించబడిన కేంద్రాలు ఉన్నాయి· ప్రధానంగా శ్రీరాంసాగర్ ఉంది· అక్కడ టూరిజం డెవలప్‌మెంట్‌కు చర్యలు తీసుకుంటారా?

శ్రీ జి·దేముడు (చింతపల్లి):– అధ్యక్షా, నా నియోజక వర్గంలో అల్లూరి సీతారామరాజు తెల్లదొరలతో పోరాటం చేసి, రక్తార్పణం చేసిన ప్రాంతం ఉంది· ముఖ్యమంత్రిగారు ఎన్ని కోట్ల రూపాయలయినా సరే ఖర్చు చేసి, ఆ ఏరియాను పర్యాటక స్థలంగా తీర్చిదిద్దుతామని, ఇదే హాల్‌లో అల్లూరి సీతారామరాజు బొమ్మను ఆవిష్కరించి నప్పుడు మీమీ ఇచ్చారు· దానిపై ఇంత వరకూ ఏం చర్య తీసుకున్నారు? మొత్తం నియోజక వర్గాన్ని పర్యాటక స్థలంగా చెయ్యడానికి ఇంత వరకూ ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలి·

శ్రీ ఎం·ఎ·గఫూర్ (కర్నూల్):– అధ్యక్షా, టూరిజంను డెవలప్ చెయ్యాలి అనే ఆలోచనలో మాకు అభ్యంతరం లేదు· కానీ ఈ పేరుతో వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన మాత్రమే కాకుండా 'ఇడా' అనే లండన్ కంపెనీకి కాంట్రాక్ట్ ఇచ్చిన మాట వాస్తవం, అవునా కాదా? ఈ కంపెనీనే కాకుండా మరొక ఫారిన్ కంపెనీకి కూడా కాంట్రాక్ట్ ఇచ్చారు· మన రాష్ట్రంలో చాలా దేవాలయాలు ఉన్నాయి· ఎన్నో జాతరలు, అవీ జరుగుతూ ఉంటాయి· అక్కడ త్రాగడానికి మంచి నీరు ఏర్పాటు చేసే పరిస్థితి లేదు· బీచ్‌ల వద్ద కనీసం బాత్‌రూమ్స్ కట్టడానికి కూడా డబ్బు లేదని ఇవ్వడం లేదు· రు· 4·50 కోట్లకు పైగా ఫారిన్ కంపెనీకి కన్సల్టెన్సీ పేరుతో అప్పగించిన మాట వాస్తవం అవునా, కాదా? మూడు కంపెనీలకు ఎంతెంత ఇచ్చారు? వారు రిపోర్ట్ ఇచ్చారా? వాటిని టేబుల్ మీద పెడతారా?

శ్రీమతి ఎన్·లక్ష్మీపార్వతి:– వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్‌కి ఏ కండీషన్స్ మీద టూరిజం సెంటర్స్‌ను గుర్తించడానికి ఇచ్చారు? వారి నిబంధనలు ఏమిటి? వివరాలు చెప్పనలసిన అవసరం ఉంది· ఈ ప్రయివేటు సంస్థకు టూరిజం సెంటర్స్ పని అప్పగిస్తే, మన రాష్ట్రంలో ఉన్న విలువైన హిస్టారికల్ ప్లేసెస్, టూరిజం సెంటర్స్‌ను విదేశీ సంస్థలకు అప్పగించినట్లు అవుతుంది· కనుక ఆ కండీషన్స్ చెప్పాలి·

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (వాయల్పాడు):– అధ్యక్షా, నాగార్జునసాగర్, అమరావతిలలో బౌద్ధ ఆరామాలు ఉన్నాయి· ప్రపంచ వ్యాప్తంగా బౌద్ధభిక్షువులతో ఆకర్షిస్తున్న కేంద్రాలు ఇవి· వీటి అభివృద్ధికి ఏం చర్యలు తీసుకుంటారు? చిత్తూరు జిల్లాలో హార్సిలే హిల్స్, తలకోన, క్లైమాక్స్‌లలో అభివృద్ధికి ఏం చర్యలు తీసుకుంటారు? రాష్ట్రంలో ప్రభుత్వంచే గుర్తించబడిన కేంద్రాలు ఏవి?

శ్రీ జీ·శ్యాంసుందర శివాజీ:– అధ్యక్షా, ఈ ప్రశ్న తూర్పు గోదావరి జిల్లా మారేడుమిల్లికి సంబంధించినది· రాష్ట్ర వ్యాప్తంగా ప్రశ్నలు అడుగుతున్నారు· అందరికీ నా విజ్ఞప్తి – 17వ తేదీన వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ వారు రిపోర్టు ఇస్తారు· ఆ తరువాత కూడా అసెంబ్లీ ఉంటుంది· రిపోర్టు వచ్చిన తరువాత ప్రభుత్వం దానిలో ఏమి అమోదించింది అన్నది తప్పకుండా సభకు తెలియచెయ్యడం జరుగుతుంది· ఆ ఆర్గనైజేషన్ వారు వాలంటరీగా చెయ్యడం లేదు· దానికి కొంత చెల్లించడం జరుగుతుంది· ఆ వివరాలు కూడా ఇస్తాను· ఇది ఈస్ట్ గోదావరికి సంబంధించిన ప్రశ్న· ఈ రోజు నుంచే రోజూ సాయంత్రం సమావేశాలు ఉంటాయి కనుక డిమాండ్స్‌లో పూర్తి స్థాయిలో వివరాలు తెలియ చేస్తాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నెక్స్ట్ క్వశ్చన్, మినిష్టర్ ఫర్ ···

(ఇంటరప్షన్స్)

ఇప్పటికే టైం చాలా అయింది· ప్లీజ్·

శ్రీ ఎం·ఎ·గఫూర్:– ఒక్కటి అధ్యక్షా· ఫారిన్ కంపేనీలకు డబ్బును పంచిపెడతారా? రు·4 కోట్లకు పైగా ఇచ్చారు· ఏం రిపోర్టు ఇస్తారు? సభలో పెడతారా?

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:– మన వద్ద నిపుణులు లేరా చెప్పండి· మన వారు అమెరికాకు వలసపోతారు· వీరికి వారు దొరకరు· బయట వారు కావలసి వస్తుంది·

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):– వారికి మన రాష్ట్రి ఎల్లలు కూడా తెలియవు·

(ఇంటరప్షన్స్)

శ్రీ పి·జనార్దన్‌రెడ్డి:– గఫూర్‌గారు క్లియర్‌గా చెప్పారు· ఫారిన్ కంపెనీకి కాంట్రాక్ట్ ఇవ్వడం జరిగింది· డబ్ల్యు·వో·బీ వారికి డబ్బుఇచ్చారు? మంత్రిగారు కొంత డబ్బు ఇచ్చామన్నారు· వీరికి కొంత అంటే ఎన్ని కోట్లు? చాలా అంటే ఎన్ని కోట్లు? ఇంకా కొంత అంటే ఎన్ని కోట్లు? చెప్పమనండి· వారికి రు·4·50 కోట్లు ఇచ్చిన మాట వాస్తవమా? కాదా? మన రాష్ట్రంలో అటువంటి నిపుణులు లేరా? మన దేశంలో లేరా? మధ్యప్రదేశ్‌లో అట్లాగే జమ్మూ కాశ్మీర్‌లో టూరిజంకు ఇంపార్టెన్స్ ఉంది· ఇంక ప్రత్యేకంగా వారు చేసేది ఏముంటుంది? దేవాలయాల వద్ద త్రాగడానికి నీరు లేదు· వసతులు లేవు· ఎన్నో ఇబ్బందులు పడుతుంటే వీరేమో ప్రపంచ ఆర్గనైజేషన్‌కు కోట్లాది రూపాయలు ఇచ్చి ధారాదత్తం చేస్తున్నారు· చెప్పమనండి· రు· 4·50 కోట్లు ఇచ్చారా, లేదా?

శ్రీ కె·శ్యాంసుందరశివాజీ:– వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్‌కు రు·4·5 కోట్లు ఇవ్వడం సత్యదూరం· రు·1 కోటి 75 లక్షల అగ్రిమెంట్ మేరకు ఇవ్వడం జరిగింది· ఈ ఆర్గనైజేషన్‌లో అన్ని దేశాల సభ్యత్వం ఉంటుంది· యు·ఎన్· ఆర్గనైజేషన్· ఒక్కొక్క కార్యక్రమానికి ఒక్కొక్క రేటు ఉంటుంది·· మన దేశంలోని మన ఒక్క రాష్ట్రంలోనే కాదు, ఇంకా నాలుగు రాష్ట్రాలలో కూడా వీరు వారి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:– 'ఇడా'కు ఇచ్చారా, లేదా? రు·4·50 కోట్లు ఇచ్చారా, లేదా?

శ్రీ కె· శ్యాంసుందర శివాజీ:– గతంలో 'ఇడా'కు ఇచ్చాము· రిపోర్ట్ సబ్మిట్ చేశారు·

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:– 'ఇడా'కు ఇచ్చారా, లేదా చెప్పమనండి·

శ్రీ కె· శ్యాంసుందరశివాజీ:– ఈస్ట్ గోదావరికి సంబంధించి 'ఇడా'కు సంబంధం లేదు·

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– దేనికి సంబంధం?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– లేదని అన్నారు కదా? కూర్చోండి. నెక్స్ట్...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం.ఎ.గఫూర్:– వారి బడ్జెట్ నామినల్. ఈ రకంగా చూపితే ఏట్లా? ఇచ్చారు. లండన్ కంపెనీకి ఇచ్చారు. 'ఇడా' కు ఇచ్చారు.

శ్రీ గౌ.శ్యాంసుందరశివాజీ:– ఈస్ట్ గోదావరికి సంబంధించి వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ వారు నిర్వహిస్తున్నారు. గతంలో 'ఇడా' ను ఎంగేజ్ చేశారు. వారికి రు.4.50 కోట్లు ధారాదత్తం చెయ్యడం సత్యదూరం. గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. 'ఇడా'కు రు.1 కోటి 45 లక్షలు తిరుపతి, హైదరాబాద్‌ల కోసం ఎంగేజ్ చేశాము. రాష్ట్రం మొత్తం వారికి ఇవ్వలేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– అవాస్తవాలు ఎందుకు చెబుతున్నారు? 17వ తేదీన రిపోర్టు ఇక్కడ పెడతారా?

శ్రీ జి.శ్యాంసుందరశివాజీ:– 17వ తేదీకి వారు రిపోర్ట్ సబ్మిట్ చేస్తారు. ఆ తరువాత ఎస్.టి.పి.బి. కమిటీకి ముఖ్యమంత్రిగారు హెడ్‌గా ఉన్నారు. ఆ కమిటీలో చర్చించి, అందులో ఏవేవి ఒప్పుకుంటాము అనేది నిర్ణయించిన తరువాత సభకు తెలియ చేస్తాము.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– ఈ సెషన్‌లో పెడతారా?

శ్రీ జి.శ్యాంసుందరశివాజీ:– ఈ సెషన్‌లో అనేది ఖచ్చితంగా చెప్పలేను. ఎస్.టి.పి.బిలో పెట్టాలి. రిపోర్టు 17వ తేదీన రావలసి ఉంది. దానిని పరిశీలించాలి. ఆ తరువాత ఏవేవి ఒప్పుకోవడం అయింది అనేది తెలియచేస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఒ.కె. అయితే పెడతామని అంటున్నారు.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– మీరు డైరెక్షన్ ఇవ్వండి. ఈ సెషన్‌లో పెట్టమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అయితే పెడతామని అన్నారు కదా?

(ఇంటరప్షన్స్)

## ఖమ్మం జిల్లాలో లంకసాగర్ ప్రాజెక్టు

152–శ

*4405– శ్రీమతి వై. సీతాదేవి, సర్వశ్రీ ఆర్.చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి), ఎస్.వి. చినఅప్పలనాయుడు (బొబ్బిలి), ఎస్.వెంకట వీరయ్య (పాలేరు), కె.బొజ్జి (భద్రాచలం), సి.హెచ్. రాజిరెడ్డి (జనగామ), పాటురు రామయ్య (నిడమోలు), ఎన్.రాఘవరెడ్డి, ఎన్.నర్సింహారెడ్డి (నల్లగొండ), ఎం.ఎ.గఫూర్:– పెద్దతరహా, మధ్య తరహా సాగునీటి శాఖమంత్రి చయనీని ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఎ) 10,000 ఎకరాలకు ప్రయోజన మొనగూర్చడానికై ఖమ్మం జిల్లాలోని వెమ్సూరు, పెనుబల్లి మండలాలలో, లంకసాగర్ అనే ప్రాజెక్టును నిర్మించినారా;

(బి) రెవిన్యూ అధికారులు, సర్వేయర్లు ముంపునకు గురికాని భూములను నష్ట పరిహారం కోసం వేర్పినారా; ఎకరానికి రూ. 60,000/–ల చొప్పున నష్టపరిహారం చెలించబడిన ఆ భూములు ఇప్పటికీ సాగులోవున్నవా;

(సి) అయినచో, ఆ కుంభకోణంలో ప్రమేయమున్న వ్యక్తులను గుర్తించడానికి సమగ్రమైన విచారణ జరిపించెదరా?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):– (ఎ) అవునండీ ఖమ్మం జిల్లాలోని వెమ్సూర్, వెనుబల్లి మండలాల్లో, 7350 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం చేకూర్చేందుకొసం ఈ ప్రాజెక్టును ఉద్దేశించడమయింది

(బి) లేదండీ. నష్టపరిహారాన్ని ముంపుకు గుర్తైన భూములకు మాత్రమే చెల్లించడం జరిగింది. ఖమ్మంలోని భూసేకరణ స్పెషల్ డెప్యూటీ కలెక్టరు ముంపుకు గుర్తైన ప్రదేశానికి ఎకరా ఒక్కంటికి రూ 3000/–ల చొప్పున మార్కెటు ధరను నిర్ణయించి ఆ మొత్తాన్ని వారికి చెల్లించారు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీమతి వై.సీతాదేవి:– అధ్యక్షా, వేంసూరు మండలంలో కట్టిన ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని పత్రికల వారి వద్ద మంత్రిగారే ఒప్పుకున్నారు. ఆయన స్టేట్‌మెంట్ కూడా నా చేతిలో ఉంది. ఈ మండలంలో రైతులకు ఇచ్చే కాంపెన్‌సేషన్‌లో అవకతవకలు జరిగాయని రాబోర్టు చెయ్యడం జరిగింది. దీనిలో కొందరు రెవెన్యూ సర్వేయర్లు కూడా గవర్నమెంట్ ల్యాండ్‌ని పట్టాలుగా నమోదు చేసుకుని, కాంపెన్‌సేషన్ పొందడం జరిగింది. భూమి మునగని వాటికి, 1975–86 వరకూలో రికార్డ్ చెయ్యని వాటికి కూడా కాంపెన్‌సేషన్ ఇచ్చారు. ఇది వాస్తవమేనా? కాంపెన్‌సేషన్ ఫిక్స్ చేసిన రేటు రు.7500 నుంచి రు.3,000 వరకూ ఉంది. రైతులు గవర్నమెంట్‌కి అప్పీల్ చేసిన దానిలో పల్లపు భూమికి రు.20 వేలు, డ్రైల్యాండ్‌కు రు.10 వేలు ఇవ్వడం జరిగింది. ఇచ్చారా, లేదా

అనేది చెప్పాలి. ఈ మండలంలో కొన్ని రిట్ పిటీషన్స్ వేశారు. ఖమ్మం జిల్లా కోర్టులో వేసిన కేసులు సత్తుపల్లి సబ్‌కోర్టుకి ట్రాన్స్‌ఫర్ చేశారు. 444/89, 443, 445, 446, 448, 457, 476, 482/89, 61/90, తేదీ 26-7-91వి సత్తుపల్లికి ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇది వాస్తవంకాదా? బ్యాచ్‌పల్లిలోరు.65 వేలు ఎకరానికి కాంపెన్‌సేషన్ క్లెయిమ్ చేశారు. అధికారులు, న్యాయవాదులు సాలూరి సీతయ్య, సాలూరి పెదనారాయణ పేర వ్యవహారం చేసి బోగస్ కాంపెన్‌సేషన్ క్లెయిమ్ చేశారు. ఇది వాస్తవం అవునా, కాదా? వాస్తవ పరిస్థితులు చెప్పాలి. సమగ్ర దర్యాప్తుకు సిద్ధం అని జనవరి 3వ తేదీన కొత్తగూడెంలో పెనుబల్లి, వేంసూరు మండలాలకు సంబంధించిన భూముల గురించి స్టేట్‌మెంట్ మంత్రిగారు ఇచ్చారు. ఉన్న ఫ్యాక్ట్స్‌ని చెప్పమనండి. 'చెయ్యలేదు' 'తావు లేదు' అనే రకంగా, ఉత్పన్నం కాదు అనే రకంగా కాదు. అన్యాయం జరిగింది. అక్రమంగా కాంపెన్‌సేషన్ అన్యాక్రాంతంగా ఇచ్చారు. కనుక మంత్రిగారు ఖచ్చితంగా విచారణ చెయ్యాలి. ఎవరెన్ని స్పెషల్ ఆఫీసర్‌ను వెయ్యాలి.

శ్రీ ఎస్.వెంకట వీరయ్య:– అధ్యక్షా, ఇది ఖమ్మం జిల్లాకు చెందినది. లంకాసాగర్ ప్రాజెక్ట్ గత 30 సంవత్సరాల నాడు ప్రారంభమయింది. ఆనాడు ప్రభుత్వ భూములుగా ఉన్న ఈ ముంపు భూములు మొత్తం పట్టా పేరుతో, రెవెన్యూ అధికారాలను మేనేజ్ చేసి మార్చుకున్నారు. 1985 నుంచి 1986 వరకూ పహాణీలో కాని రెవెన్యూ రికార్డ్స్‌లో కానీ లేని భూములను 1994-96లో రెవెన్యూ జాబితాలోకి తేవడం జరిగింది. దాని వల్ల ఈనాడు నీర్యాసితులం అని చెప్పి, ఈ ప్రాజెక్టు వల్ల భూములు మునిగిపోయాయి అని చెప్పారు. దానీ మీద ఒక సమగ్ర విచారణ చెయ్యాలని కోరుతున్నాను. పల్లపు భూములకు రు.30 వేల ఎకరం ప్రకారం, మెరక భూములకు రు.25 వేల ప్రకారం ఇవ్వాలని వారు కోర్టుకు వెళ్ళారు. మంచి భూములు 5 కి.మీ దూరంలో ఉన్నాయని చెప్పారు. కానీ ఇవి కొండ ప్రాంతానికి సంబంధించిన భూములు మొత్తం ఒక రైతు దస్తావేజులు చూపి, ధర నిర్ణయించాలని కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. వాస్తవంగా మునిగిపోయిన భూములకు నష్టపరిహారం ఇచ్చారా, లేదా? ఇప్పటి వరకు ఒక్కొక్క రైతుకు ఎంత ఇచ్చారు? హైకోర్టులో వివాదం ఉందన్నారు. సుప్రీంకోర్టుకు పోయిందని అన్నారు? హైకోర్టులో కానీ, సుప్రీంకోర్టులో కానీ ఎంత ధర ఇవ్వాలని ఆదేశాలు వచ్చాయా? ఆనాడు ప్రభుత్వ భూమిలో గల దళితుల భూములను కొందరు అక్రమంగా లాక్కుని తమ పేర్లతో చేయించుకున్నారు. దీనిపై సమగ్ర విచారణకు ప్రభుత్వం సిద్ధంగా ఉందా?

శ్రీ ఆర్.చంద్రశేఖర రెడ్డి:– అధ్యక్షా, ల్యాండ్ ఎక్విజేషన్ ప్రాసెస్ గురించి తరచుగా మాట్లాడుతున్నాము. ఏళ్ల తరబడి ప్రాసెస్ ఉండడం వల్ల సబ్‌మర్జ్ కాని భూములకు కూడా కాంపెన్‌సేషన్ అడుగుతున్న సందర్భాలు ఉన్నాయి. సబ్‌మర్జ్ అయిన వాటికి ఎన్‌హ్యాన్స్‌మెంట్ పేరుతో ఏళ్ల తరబడి లిటిగేషన్స్ వస్తున్నాయి. లంకాసాగర్ ఒకటే కాకుండా ఇంకా ఉన్నాయి. గతంలో కోరాము. ల్యాండ్ ఎక్విజిషన్ ప్రాసెస్‌ను సింప్లిఫై చెయ్యాలి. భూములు కోల్పోయే వారు నష్టపడకుండా, సత్వరం న్యాయం జరిగేట్లు, పర్ఫస్ సర్వే అయ్యేట్లు చట్టంలో సమగ్ర మార్పులు తెచ్చే ప్రతిపాదన ఉందా?

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- ప్రశ్నకు మంత్రిగారు జవాబు చెప్పడం లేదు. రెవెన్యూ అధికారులు, సర్వేయర్స్ ముంపుకు గురి కాని భూములకు నష్టపరిహారం ఇవ్వవలసిన భూములలో చేర్చి ఇచ్చారా? అదే విధంగా సేకరించిన భూముల్లో ఇప్పటికే నాగు చేస్తున్న విషయం వాస్తవమేనా? మొత్తం ఎన్ని ఎకరాల భూమిని సేకరించారు? అందులో ఎన్ని

ఎలు వాస్తవంగా ముసిగిపోయాయి? ఇప్పటికే కొన్నిటిలో సేద్యం చేస్తున్నారు. ఎంతానికి ఎంత దర చెల్లించారు?

9.50 శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, ప్రాజెక్టుకు సంబంధించి ముంపుకు ఇ. గురి కాని భూములకు డబ్బులు పే చేయలేదు. కాయితే ముంపుకు గుర్తెనటువంటి భూములకు చెందిన రైతులు ప్రభుత్వం నిర్ణయించిన మూడు వేల రూపాయల ధర మాకు న్యాయ సమ్మతంగా లేదని కోర్టుకు వెళ్ళడం జరిగింది. కోర్టు దానిని ఎన్‌హాన్స్ చేయడం జరిగింది. ఇ ఎన్‌హాన్స్‌మెంట్ వాస్తవం కాదని, అంత రేటు ఉండదని ప్రభుత్వం మళ్ళీ హైకోర్టుకు వెళ్ళింది. అప్పుడు హైకోర్టు 6 వేల రూ.ల నుండి 25 వేల రూ.లుగా నిర్ణయించింది. 25 వేల రూ.లు కూడ న్యాయ సమ్మతం కాదని ప్రభుత్వం మళ్ళీ కోర్టుకు వెళ్ళితే, దానిని 10 వేల రూ.లకు కుదించారు. కాయితే హైకోర్టు ఇంటరిమ్ స్టే ఇమ్మనుకుంటూ 50 శాతం డబ్బుని డిపాజిట్ చేయమని చెప్పి ప్రభుత్వానికి ఆదేశాలిచ్చింది. ప్రభుత్వం డిపాజిట్ చేయడం మాత్రమే జరిగింది. 10 వేల రూ.లకు కుదించినప్పటికీ, దాని తరువాత ఇంకా ఫైలు అప్ కాలేదు. ఏ ఒక్క రూపాయి ఇంకా లబ్ధిదారుడికి చేరలేదు. మొత్తం 755 ఎకరాలు. కోర్టుకు వెళ్ళింది 98 ఎకరాలకు చెందిన రైతులు. కోర్టుకు వెళ్ళిన వారికి మాత్రమే ఆర్డర్స్ ఇచ్చింది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు కోర్టుకు వెళ్ళినందువల్ల 60 వేల రూ.ల నుండి 10 వేల రూ.లకు నష్టపరిహారం మొత్తాన్ని కుదించడానికి ప్రయత్నం చేసింది. ముంపుకు గురి కానటువంటి ఏ భూమికి ప్రభుత్వం డబ్బులు చెల్లించలేదు. రాఘవరెడ్డిగారు అన్నట్లు, ప్రాజెక్టు ఎండిపోయినప్పుడు పేద వాళ్ళు ఎకరెనా మన్నుకొంటే దున్నుకోవచ్చు. పేపర్‌లో ఈ నష్టపరిహారం చెల్లింపు గురించి రాగానే నేను దాని మీద జాయింట్ కలెక్టర్ యొక్క రిపోర్టు తెప్పించుకున్నాం. అక్కడ ఉన్నటువంటి స్పెషల్ డెప్యూటీ కలెక్టరు పాత రేట్లను అనుసరించి కోర్టుకు తీసుకొనివెళ్ళాడు. ఈ విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొన్నందువల్ల ఈ కుంభకోణాన్ని నివారించడం జరిగింది. 10 వేల రూ.లు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. అయితే అది కూడా ఇంకా ఇవ్వలేదు.

153- హైదరాబాదు నగరపు ఉపగ్రహ ఛాయాచిత్రాలు

*4237-సర్వశ్రీ పి.జనార్ధన్‌రెడ్డి, ఎం కొదండరెడ్డి, డి.నాగేందర్ (కంటోన్మెంట్), గాదె వెంకటరెడ్డి (పర్వతగిరి), జె.సి.దివాకర్ రెడ్డి (తాడిపత్రి), డి.ఎల్.రవీంద్రారెడ్డి (మైదుకూరు):- మున్సిపల్ పరిపాలన శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేయగలరా:

(ఇ) నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ వారు తీసినటువంటి హైదరాబాద్ నగరపు ఉపగ్రహ ఛాయాచిత్రాలు అక్రమ నిర్మాణాలను, దురాక్రమణదారులను వెల్లడి చేసి నగరానికి నిరాశజనకమైన భవితవ్యాన్ని తెలియజేస్తున్నదా;

(ఆ) వ్యక్త సంపద తిరిగిపోయి జలరాశులు అదృశ్యమై పోయి, తత్ఫలితంగా హైదరాబాద్ నగరంలోను దాని పరిసర ప్రాంతాలలోను జరుగుతున్న సూక్ష్మ వాతావరణ మార్పులను దెబ్బతింటున్న భూగర్భజలాల పున: పూరణను ఆ సర్వే వెల్లడి చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, హైదరాబాద్ నగరాన్ని నిరాశాజనకమైన భవిష్యత్తు నుండి కాపాడటానికి ప్రభుత్వం తీసుకొనదలచిన చర్యలెవ్వి?

మున్సిపల్ పరిపాలన శాఖమంత్రి (శ్రీ బి.సత్యనారాయణ మూర్తి):– (అ) లేదండీ.

(ఆ) 1994లో నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ "మ్యాపింగ్ అండ్ మానిటరింగ్ అర్బన్ స్ప్రాల్ఫర్ హైదరాబాదు సిటీ" అనే శీర్షికతో ఒక నివేదికను రూపొందించింది. ఈ నివేదిక ప్రకారం 1973–1991 కాలంలో 113 శాతం పట్టణ నిర్మాణ ప్రిస్తీర్ణం పెరిగినందు వలన, వ్యవసాయ భూములలో 12.7 శాతం, భూగర్భ జలాలలో తరుగుదల ఏర్పడింది.

(ఇ) హైదరాబాదు నగరంలో జీవన నాణ్యత పరిరక్షించి, మెరుగుపరచేందుకు అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నది. మాడా రూపొందించిన మునాయిదా బృహత్ ప్రణాళిక డాక్యుమెంట్లు ప్రకారం భూగర్భ జలాల ప్రిస్తీర్ణం 120 చ.కి.మీటర్లు. వాటి మట్టా కనీసం 30 మీటర్లు పరిత తోరణాలను పరిరక్షించాలని ఉద్దేశించడ మయింది. పర్యావరణాన్ని కాపాడేందుకు పెద్ద ఎత్తున సామాజిక అడవులను చేపట్టడం జరిగింది. ప్రభుత్వం భూగర్భ జలాలను రి–ఛార్జింగు, హార్వెస్టింగ్ ప్రాజెక్టులను ప్రారంభించింది. వీనిని క్రొత్త ఎల్.ఎ.ఆర్ విధానంలో చేర్చడం జరిగింది.

శ్రీ ఎం.కోదండరెడ్డి:– అధ్యక్షా, గౌ.మున్సిపల్ శాఖ మంత్రిగారు మొదటి ప్రశ్నకు 'లేదు' అంటూనే, రెండవ ప్రశ్నలో సర్వే జరిగినట్లు ఒప్పుకొంటున్నారు. ఇక్కడ నేను మీ ద్వారా మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే 1994లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఒక మాస్టర్ ప్లాన్ రూపొందించిన మాట వాస్తవమేనా? అది 2001 సంవత్సరం నాటికి హైదరాబాద్, హైదరాబాద్ చుట్టుప్రక్కల ప్రాంతాల అభివృద్ధికి, దానితోబాటు, గ్రోనరీ, గ్రౌండ్ వాటర్ కాపాడటానికి ఒక నిర్దిష్టమైన మాస్టర్ ప్లాన్ తయారుచేసిన మాట వాస్తవమేనా? రెండవది, అదే సంవత్సరంలో ఇండో–డచ్ ప్రాజెక్టు క్రింద డచ్ గవర్నమెంట్ ధన సహాయంతో ఏడున్నర కోట్ల రూ.లను డచ్ ప్రభుత్వం ఇస్తే, దానికి రెండున్నర కోట్ల రూ.లను రాష్ట్ర ప్రభుత్వం చేర్చి, 10 కోట్ల రూ.లతో 5 సంవత్సరాల్లో హైదరాబాద్ సిటీ, దాని చుట్టు ప్రక్కల ప్రాంతాలను గ్రోనరీ చేసే కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. దాంట్లో నుండి ఇప్పటి వరకు ఎంత ఖర్చు చేశారు? ఏ యే ప్రాంతాలు ఈ గ్రోనరీ క్రిందకు వచ్చాయి? ఇప్పటివరకు ఎన్ని మొక్కలను నాటడం జరిగింది. మూడవది, హైదరాబాద్, హైదరాబాద్ చుట్టుప్రక్కల ఉన్న రంగారెడ్డి జిల్లా ప్రాంతముతో కలుపుకొని గ్రౌండ్ వాటర్ కాపాడుకోవడానికి చెరువులు కాని, కుంటలు కాని వీటిలో ఏ విధమైన నిర్మాణ కార్యక్రమాలు జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు, తరువాత రెవెన్యూ మినిస్టర్‌గారు సెక్రటేరియట్‌లో ఒక సమావేశం ఏర్పాటు చేసి, ఈ చెరువుల్ని, కుంటల్ని కాపాడటానికి తీసుకున్న నిర్ణయం ఎంతవరకు అమలు జరుగుతున్నవి? ఎన్ని చెరువుల్ని, కుంటలు ఉన్నట్లుగా నిర్ధారణ చేశారు? ఇప్పటికే ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు ఎన్ని? అధ్యక్షా, నేను మనవి చేస్తున్నాను హైదరాబాద్ పట్టణం ఎడారిగా మారిపోయే ప్రమాదం ఉంది.

ప్రభుత్వం అనేక సందర్భాల్లో బాగా ప్రకటనలు చేస్తున్నది – క్లీన్ అండ్ గ్రీన్ అని, లేకపోతే ఇతరత్రా కార్యక్రమాలు గురించి పెద్ద ఎత్తున అనౌన్స్‌మెంట్ చేస్తున్నది తప్పిస్తే, దాంట్లో తీసుకోవలసిన చర్యలు గురించి ఆలోచించడం లేదు· ప్రమాదం పొంచి ఉన్నట్లు 1973–1991 మధ్య కాలంలో జరిగిన సర్వే నిర్ధారణ చేసింది· ఇప్పుడు మనం 1999లో ఉన్నాం· అంటే ఈపాటికే, 113 శాతం పట్టణ నిర్మాణ విస్తీర్ణం పెరగడం కాదు 200 శాతానికి పైగానే పెరిగి ఉంటుంది· అక్రమ కట్టడాల వల్ల కాని, చెరువులను కాపాడుకోకపోవడం వల్ల కాని ఎడారిగా మారిపోయే ప్రమాదం ఉంది· కాబట్టి, హైదరాబాద్, హైదరాబాద్ చుట్టుప్రక్కల ప్రాంతాలను కాపాడటానికి, గ్రౌండ్ వాటర్ పెంచుకోవడానికి ఈ ప్రభుత్వం నిర్దిష్టమైన కార్యక్రమాల్ని ఏమైనా తీసుకున్నదా?

శ్రీ బి·సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు కోదండరెడ్డిగారు మాట్లాడుతూ తాను మొదటి ప్రశ్నకు లేదు అన్నానని చెప్పారు· వాస్తవానికి అధ్యక్షా, రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ ద్వారా జరిపిన సర్వే ప్రకారం బిల్ట్ అప్ ఏరియా మాత్రమే ఇండికేట్ అవుతుంది· అనాథరైజ్డ్ లేదా ఇల్లీగల్ ఎన్‌క్రోచ్‌మెంట్స్ అన్నీ కూడా దీంట్లో ఇండికేట్ చేయలేదు· మనం ఇండివిడ్యుయల్ ఏరియాలకు కనుక వెళితే అది ఇండికేట్ అవుతుంది· 1973–91 మధ్య కాలంలో రిమోట్ సెన్సింగ్ ద్వారా మనం తీసుకున్న రిపోర్టు ప్రకారం, 1973 లో బిల్ట్ అప్ ఏరియా 240·13 శాతం ఉంటే, 1991 నాటికి అది 522·49 శాతానికి పెరిగింది· అగ్రికల్చరల్ ల్యాండ్ 1973లో 785·14 శాతం ఉంటే, 1991 నాటికి అది 684·71 శాతానికి తగ్గింది· అదే విధంగా వాటర్ బెడ్ 1973లో 117·98 శాతం ఉంటే, 1991 నాటికి 112·01 శాతానికి తగ్గింది· అయితే 1991 సర్వే తరువాత వాటర్ బెడ్ పెంచుకొంటూ ఉన్నాం· 2001 సంవత్సరం నాటికి అది ఎక్కువగా పెరిగే అవకాశం ఉంది· ఆ విధంగా వాటర్ బెడ్ పెంచుకొనేందుకు రెవెన్యూ మినిస్టర్‌గారు, గౌరవ ముఖ్యమంత్రిగారి సమక్షంలో గ్రౌండ్ వాటర్ ప్రిజర్వ్ చేసే నిమిత్తం సుమారు 25 ట్యాంక్స్‌ను ఐడెంటిఫై చేయడం జరిగింది· ఆ 25 ట్యాంక్స్‌లో మూడు ట్యాంక్స్‌ను ఇప్పటికే టేకప్ చేశాం· సరూర్‌నగర్‌ను ఫ్లెజెట్ ప్రాజెక్టుగా చేపట్టి, 3·40 కోట్ల రూ·లను కేటాయించడం జరిగింది· అదే విధంగా సఫిల్‌గూడ ట్యాంక్ అభివృద్ధి కొరకు 1 కోటి 20 లక్షల రూ·లు లంగర్‌హౌజ్ ట్యాంక్‌కు 2 కోట్ల 52 లక్షల రూ·లను కేటాయించి,, వాటర్ బెడ్ డెవలప్‌మెంట్ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది· 1994లో నెథర్లాండ్స్ గవర్నమెంట్ ద్వారా అందిన 12 కోట్ల రూ·ల ఆర్థిక సహాయంతో ప్రాజెక్టు తీసుకున్న మాట వాస్తవమే· అది 5 సంవత్సరాల ప్రాజెక్టు· ఆ ప్రాజెక్టు కంప్లీట్ అయిపోయింది· ఆ ప్రాజెక్టు వల్ల హైదరాబాద్‌లో 12,800 ఎకరాల రెవెన్యూ మరియు వేస్ట్ ల్యాండ్‌ను డెవలప్ చేయడం జరిగింది· నెథర్లాండ్స్ ప్రోగ్రామ్ కాకుండా క్లీన్ అండ్ గ్రీన్ క్రింద సుమారు మూడున్నర లక్షల మొక్కల్ని నాటడం జరిగింది· ఆ రకంగా అటు వాటర్ బెడ్‌ను, ఇటు అగ్రికల్చరల్ ల్యాండ్‌ను డెవలప్‌మెంట్ చేస్తున్నాం· అధ్యక్షా, ఈ రోజు "ఈనాడు" దినపత్రికలో ఒక మంచి న్యూస్ ఐటెమ్ వచ్చింది· దాంట్లో అగ్రికల్చరల్ 10·00 ప్లాంటేషన్ క్రింద ఏయే మొక్కలున్నాయో చెప్పడం జరిగింది· ఫ్యూచర్‌కోసం, ఉ· హైదరాబాదులో బిల్ట్‌అప్ ఏరియా పెరిగిపోతోందని కొత్త ఎఫ్·ఎస్·ఐ· విధానాన్ని

పెట్టి కృమబద్ధీకరించే కార్యక్రమం ఒకటి తీసుకురావడం జరిగింది. కోదండరెడ్డి గారడిగేరు, భూగర్భజలాల గురించి. వాటిని పెంచుకోవాలని ముఖ్యమంత్రి గారు వాటర్ రీఛార్జింగ్ ప్రోగ్రాం, వాటర్ హార్వెస్టింగ్ ప్రోగ్రాం తీసుకురావడం జరిగింది. దాని కోసం రూ.5 కోట్లతో ప్రత్యేకంగా హైదరాబాదులో పెద్ద పెద్ద పార్కులు, ఆఫీసు బిల్డింగ్సు వద్ద కార్యక్రమాలు చేపట్టి భూగర్భ జలాలను కాపాడటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఆ రకంగా అన్ని పరిస్థితులూ ఆలోచించుకుని అటు ఫారెస్టు డెవలప్‌మెంటుకు, యిటు గ్రీన్ బెల్టు డెవలప్‌మెంటుకు, గ్రౌండ్ వాటర్ డెవలప్‌మెంటుకు బ్యూటిఫికేషన్ ఆఫ్ ట్యాంక్సుకు వాటర్ బెడ్‌ను పెంచుకోవడం కోసం కార్యక్రమాలు చేపడుతున్నాం. రిమోట్‌సెన్సింగ్ ఏజెన్సీ ద్వారా భవిష్యత్తు ఆలోచించి ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– మంత్రిగారు 1973–91 కాలంలో 113 శాతం పట్టణ నిర్మాణ విస్తీర్ణం పెరిగినందువలన వ్యవసాయ భూములలో 12.7 శాతం భూగర్భ జలాలలో తరుగుదల ఏర్పడింది అన్నారు. మరి హైదరాబాదులో 113 శాతం పట్టణ విస్తీర్ణం పెరిగితే అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఆ విధంగా చేపడుతున్నారా? మరి 3వ ప్రశ్నకు జవాబు చెబుతూ హైదరాబాదు నగరంలో జీవన నాణ్యతను పరిరక్షించి, మెరుగుపరచేందుకు అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నది. హుడా రూపొందించిన ముసాయిదా బృహత్ ప్రణాళిక డాక్యుమెంట్ల ప్రకారం భూగర్భ జలాల విస్తీర్ణం 120 చ.కి.మీ., వాటి మట్టా కసేసం 30 మీటర్ల హరిత తోరణాలను పరిరక్షించాలని ఉద్దేశించడమయింది అన్నారు. గత సంవత్సరం సుమారు లక్ష మొక్కలను జన్మభూమి కార్యక్రమం క్రింద నాటడం జరిగింది. ఆ లక్ష మొక్కలు ఏ విధంగా వున్నాయి? ఎవరు మెయిన్‌టెయిన్ చేస్తున్నారు? బ్రతికున్నాయా చనిపోయాయా? రంగారెడ్డి జిల్లాలో రాయదుర్గ్ వద్ద, అనగా శేరిలింగంపల్లి మునిసిపాలిటీలో మల్కం చెరువు వుంది. దానిని హుడా వారు మెయిన్‌టెయిన్ చేస్తారని చెప్పడం జరిగింది. అయితే ముఖ్యమంత్రిగారి బావ గారు అప్పారావుగారు దానిని కబ్జా చేయడం జరిగింది. కబ్జా చేస్తే ఫైను వేశామని రెవెన్యూ మినిస్టరు గారు చెప్పారు. ఇప్పటికే అది ఆయన కబ్జాలోనే వుంది. దానిపై ఏం చర్యలు తీసుకుంటున్నారు? దీనిని మంచి టూరిజం సెంటరుగా చేస్తామని హుడా ద్వారా చేయిస్తామని చెప్పారు. ఇంకా అది అప్పారావుగారి కబ్జాలోనే వుంది. అదే విధంగా గుట్టల బేగంపేట, మాదాపూరు చెరువుల విషయంలో ఏం చర్యలు తీసుకున్నారు? అక్కడ ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదు. అక్కడ కూడా ప్లాటింగ్సు చేశారు. వాటిపై ఏం చర్యలు తీసుకున్నారు?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, నేను 15 సంవత్సరాల నుండి ఎమ్మెల్యేగా వుండి పదే పదే చెరువులను కాపాడాలని చెబుతున్నప్పటికీ ఏ చెరువునూ కాపాడలేదు. మంత్రిగారు చాలా విషయాలు చెబుతున్నారు. నేను మీ ద్వారా అడుగుతున్నాను. రంగారెడ్డి జిల్లాలోగాని, హైదరాబాదు జిల్లాలోగాని చెరువులను టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పథకం క్రింద ఏమైనా చర్యలు తీసుకుని డెవలప్ చేస్తున్నారా? అదే విధంగా మీరాలం చెరువు, లంగర్‌హౌజ్, శాతం చెరువు, హిందాసాగర్, సరూర్‌నగర్,

జమాలీకుంట చెరువులు వున్నాయి· జనార్ధన్‌రెడ్డిగారు చెప్పారు, చాలామంది భూఆక్రమణ దారులు ఆక్రమించుకుంటున్నారు· కాని దీనిని ప్రభుత్వం ఆరికట్టలేకపోతున్నారు· గతంలో శాతం చెరువు క్రింద 100 ఎకరాల భూమి వుంది· దీనిని టూరిజం కోసం డెవలప్ చేస్తామన్నారు· కాని ఈరోజు అది 60–70 ఎకరాల కంటే లేదు· మరి ఏం చర్యలు దీని విషయంలో తీసుకుంటున్నారు? అదే విధంగా జమిలికుంటలో గ్రీనరీ మెయిన్‌టెయిన్ చేయాలనే ఆలోచనతో నీళ్ళు ఉంచాలనుకుంటే కార్పొరేషను వారు చెత్తాచెదారం అందులో వేస్తున్నారు· అసెంబ్లీలో మీరు హామీ యిచ్చినప్పటికీ యింకా చెత్త వేస్తున్నారు· శవాలను వేస్తున్నారక్కడ· మురికి కుంటగా అది యిప్పుడు మారింది· మంత్రిగారు చెప్పారు, హైదరాబాదు నగరంలో జీవన నాణ్యత పరిరక్షిస్తామని· అంటే ఆరోగ్యం క్షీణించేలా చేసి అనారోగ్యం పాలుకావడానికి చెరువులలో చెత్తాచెదారం వేస్తారా? కోట్ల రూపాయలు ఖర్చు చేసి చెట్లు పెంచడం చేస్తామన్నారు· నాటడం కాదు, ఉన్న చోట్ల కటింగు చేస్తూ, నాశనం చేస్తున్నారు· మరి దీనిపై ఏం చర్య తీసుకుంటారు?

శ్రీ బి·సత్యనారాయణమూర్తి:– జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఎన్ని చెరువులు ఉన్నాయని అడిగేరు అధ్యక్షా· హైదరాబాదు సరౌండింగ్సులో హుడా పర్వ్యూ కింద 166 చెరువులు ఉన్నాయి· వీటిలో సుమారు 25 చెరువులను గుర్తించాము· ఎన్‌క్రోచ్‌మెంట్సును రిమూవ్ చేసే కార్యక్రమం చేపట్టాము· బద్దం బాల్‌రెడ్డిగారు ఏ కార్యక్రమమూ బ్రేకప్ చేయలేదన్నారు· సరూర్‌నగర్ ట్యాంకు ఎన్‌క్రోచ్‌మెంట్సును రిమూవ్ చేస్తే యిదే హౌసులో అనాడు బాల్‌రెడ్డి గారు పెద్ద గోల చేశారు· ముఖ్యమంత్రిగారు కూడా అప్పుడు హౌసులో వున్నారు· ఎందుకు రిమూవ్ చేశారని బాల్‌రెడ్డిగారు హడావుడి చేశారు· ఈ 25 చెరువులనూ కాపాడుతూ ఆక్రమణదారులు ఎవర్నైనా కూడా కాపాడే పరిస్థితి లేదని జనార్ధన్‌రెడ్డి గారికి తెలియజేస్తున్నాను· ఎవరు దురాక్రమణ చేసినా పెద్ద పెద్ద భవనాలు ఉన్నా కూల్చివేత కార్యక్రమం జరుగుతుంది· ఆగదు· ఫస్టు ఫేజ్‌లో 25 చెరువులను గుర్తించాము· తిస్టు కావాలంటే గౌ·సభ్యులకు పంపుతాను· దుర్గం చెరువు, సరూర్‌నగర్ చెరువు అన్నింటినీ కాపాడతాము· అక్కడ పని కూడా ప్రారంభమైంది· కోదండరెడ్డి గారడిగేరు, హైదరాబాదు హుడా ద్వారా గ్రీన్ బెల్టు కోసం ప్లాంటేషను చేస్తున్నాము· దీనిని నేషనల్ లెవెల్లో ఎవార్డు వచ్చింది· నెదర్లాండు అభినందనలు పంపించారు· క్లీన్ అండ్ గ్రీన్‌లో మూడున్నర లక్షల మొక్కలు వేశాము· ఒక్క మొక్క కూడా చనిపోకుండా కాపాడటంలో హుడా వారు అన్ని చర్యలూ చేపట్టి ప్రశంసలు పొందుతున్నారు·

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):– అధ్యక్షా, ఈహౌసులో చర్చ జరిగింది· బంజారా హోటల్ "పాండును గ్రాబ్" చేసినా కాపాడటం లేదు· అలాగే గోల్కొండ ఫోర్టు హెరిటేజ్ ఫోర్టు· జమాలీగుంట, శాతం చెరువులు ఉన్నాయి· దానిలో గార్బేజి తీసుకువచ్చి వేస్తున్నారు· దానివాసన వలన గోల్కొండ నివాసులు చనిపోతున్నారు· ఎన్నోసార్లు చెప్పడం జరిగింది· దానిని ఆపండి· క్లీన్ అండ్ గ్రీన్ గా చేయండి· చెరువుకు వీలు లేకుంటే మంచి పార్కుగా చేయండి· కులీ కుతుబ్‌షాహి టోంబ్సు యిక్కడకు అర కిలోమీటరు దూరంలో వుంది· చెత్త గురించి చెప్పండి·

శ్రీ బి.సత్యనారాయణ మూర్తి:– గోల్కొండ ఫోర్టు వద్ద డంపింగు యార్డును వేరే ప్రాంతం ఐడెంటిఫై చేశాక మార్చాలని వుంది. ముఖ్యమంత్రి స్థాయిలో సమావేశం అయింది. త్వరలోనే అల్వర్‌నేట్ ల్యాండు దొరికేక డంపింగు యార్డును వేరే చోటకు మార్చి, దానిని టూరిస్టు ప్లేస్‌గా డెవలప్ చేయాలనే ఆలోచన వుందని తెలియజేస్తున్నాను.

10.10

ఉ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అపమని చెప్పండి సార్.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– అక్కడ చెత్త వేయకుండా ఆపించండి సార్.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మీరు చెప్పండి సార్.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– వివరి సప్లిమెంటరీ అడగనివ్వండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కూర్చోండి. మంత్రిగారు మాట్లాడిన తరువాత ఇస్తాను.

శ్రీ పి.రామస్వామి (మహరాజ్‌గంజ్):– ఈ హౌస్‌లో అబద్ధాలు చెబుతున్నారు. మ మంత్రివర్యులే ఇట్లా చేస్తే ఎట్లా సార్?

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– ప్రభుత్వం ఒక కోటి చెట్లు నాటుతామని చెప్పడం జరిగింది. అక్కడకు ఒక రోజు వెళ్లి చెట్లు నాటారు. ఇది ఎంతవరకు అమలుజరుతోంది? ఎంత డబ్బు ఖర్చు చేశారు? నేను అడిగిన దానికి జవాబు చెప్పలేదు. మల్కపల్లి, రాయదుర్గం వద్ద అప్పారావు అనే వ్యక్తి షెడ్డు కట్టడం జరిగింది. ప్లాటింగ్స్ చేసి అమ్మడం కూడా జరిగింది. దానికి మేము అక్కడకు ప్రెస్‌వారిని తీసుకొని వెళ్లి మాపాము. అతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి స్వంత బావమరిది. మేము అడిగేవరకు తీసివేస్తామనే అంటారు.

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:– నేను చెప్పాను. మల్కంపల్లి చెరువు దగ్గర కట్టడాలను తొలగించాము.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– అక్కడకు మేము ప్రెస్‌వారిని తీసుకొని వెళ్లి చూపించాము. అక్కడ కోట్ల రూపాయల విలువగల భూమిని ప్లాటింగ్స్ చేసి అమ్మారు. అతనిపై కలక్టరు గారు ఫైన్ వేశారు. రూములు కడుతున్నారు. షెడ్లు కడుతున్నారు. మీరు మమ్మలను అడగనివ్వకపోతే ఎట్లా? మీరు చెప్పరు. కావాలంటే వెళదాము. చెక్ చేసుకోండి. గోల్కొండ చెరువు హిస్టారికల్ చెరువు అక్క చెత్త వేస్తున్నారు. ముఖ్యమంత్రిగారి బంధువులు

చేస్తుంటే కలక్టరు, ఆర్·డి·వో, పోలీసులు ఎందుకు పట్టించుకొంటారు? అందరినీ భయ భ్రాంతులను చేస్తున్నారు· దీనిపై ఎటువంటి చర్య తీసుకుంటున్నారు? ఇంతకు ముందు అక్కడ ఫిషర్‌మెన్ చేపలు పట్టేవారు· దానికి మళ్లీ ఎలా చేస్తారా? వారికి అక్కడ ఉపాధి లేకుండా పోయింది· అటువంటి వాళ్లను కొట్టి అప్పారావుగారు కబ్జా చేసుకొన్నారు· అటువంటి వారికి రక్షణ కల్పిస్తారా లేదా?

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట):– హుడా పరిధిలో మంత్రిగారు చెప్పిన చెరువులలో నా నియోజకవర్గంలోని సరూర్‌నగర్ చెరువు కూడా వుంది· నామీద అభాండాలు వేశారు· వారు ఎవరు అని అడుగుతున్నాను· అడ్డుకున్న వారి లిస్ట్ మంత్రిగారి దగ్గర వుందా? అక్కడ అడిగినపుడు ఒక మాట చెబుతారు ఇక్కడ అసెంబ్లీలో ఒక మాట చెబుతున్నారు· అక్కడున్నప్పుడు మంత్రిగారు ఎన్ని చెరువులను కబ్జానుండి కాపాడగలిగారు? ఆ లిస్ట్ మీదగ్గర వుందా? ఇంకా ఎన్ని చెరువులను కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నారు?

శ్రీ బి·సత్యనారాయణమూర్తి:– మొత్తం హుడా పరిధిలో 166 చెరువులు···

మహమ్మద్ అమానుల్లాఖాన్:– చెత్త ఆపండి సార్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చెత్త ఆపించండి·

శ్రీ బి·సత్యనారాయణమూర్తి:– జనార్ధన్‌రెడ్డి గారు చెప్పిన మల్కంపల్లి చెరువులో నాకు తెలిసినంతవరకు ఆక్రమణలను తొలగించడం జరిగింది· అప్పారావు అనేవారు ఆక్రమణలో వున్నారని చెప్పారు·

శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి:– తొలగించలేదు·

శ్రీ బి·సత్యనారాయణమూర్తి:– రంగారెడ్డిగారు అడిగింది 166 చెరువులలో 25 మొదట కేటగిరీ చేయాలని అనుకొన్నాము· కావాలంటే ఆ లిస్ట్ గౌరవ సభ్యులకు పంపుతాను· గోల్కొండ దగ్గర డంపింగ్ ఇప్పుడు మేము పెట్టింది కాదు· ఆబ్కోనగర్‌లో కూడా మేము పెట్టింది కాదు· దీని విషయంలో ముఖ్యమంత్రిగారు సమీక్ష చేసి ప్రత్యామ్నాయం చూసి డంపింగ్ అక్కడకు మార్చడానికి అవకాశం వుంటుందని నిర్ణయించడం నిర్ణయించడం జరిగింది

శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి:– అక్కడ షెడ్లు తేనివేయలేదు· ముఖ్యమంత్రిగారి బావమరిదిని ఎందుకు సపోర్టు చేస్తున్నారు?·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– చెత్త ఆపమని చెప్పండి సార్· అక్కడ అడ్డుకున్న వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారు·

(ఇంటరప్షన్స్)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మ్నెక్ ఇవ్వండి సార్.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:– మా రెస్క్యూకు రండి సార్.

శ్రీ ఎం.కోదండరెడ్డి:– ఒక్క సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వండి సార్.

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:– గౌరవసభ్యులు అమ్మానుల్లా ఖాన్‌గారు వారి డౌట్ ఏమిటో స్పష్టంగా చెప్పమనండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గోల్కొండ చెరువు దగ్గర చెత్త వేస్తున్నారు అంటున్నారు.

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:– ఆ డంపింగ్ తీసివేయాలని అంటారు. అది ఈ రోజు పెట్టింది కాదు. ప్రత్యామ్నాయం చూస్తున్నాము. ల్యాండ్ దొరికిన తరువాత ఆటోమ్యాటిక్‌గా తీయడం జరుగుతుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– చెప్పిందే చెబుతున్నారు సార్. వినరు. చెప్పనివ్వరు. మాకు అవకాశం ఇవ్వండి. మేము చెబుతాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అల్టర్నేటివ్ స్పాట్ చూసిన తరువాత తీసివేస్తామని అంటున్నారు.

శ్రీ ఎం.కోదండరెడ్డి:– అధ్యక్షా, తమరి ద్వారా పురపాలక శాఖ మంత్రిగారికి, రెవిన్యూ మంత్రి దేవేందర్ గౌడ్‌గారికి ఎందుకంటే ఇది వారికి కూడా సంబంధించింది. దేవేందర్ గౌడ్‌గారిని ఒక విషయంలో తప్పకుండా అభినందిస్తున్నాను. తొరిరోజులలో సెక్రటేరియట్‌లో మీటింగ్ పెట్టి సంబంధిత అధికారులను పిలిచి ఈ చెరువును కాపాడాలని ఖచ్చితంగా ఆదేశాలు ఇచ్చారు. దీని తరువాత రెండు మూడు ఉదాహరణలు మనవిచేస్తున్నాను. మేము స్వయంగా చూశాము. ఏదో కరపత్రాలు వేసుకొని ఇబ్రహీంపట్నం నుంచి చెరువులను పునర్నిర్మించి పర్యాటక కేంద్రాలుగా ఏర్పాటు చేస్తామని ప్రెస్‌నోట్ వారు బ్రోచర్లు వేసుకొని లక్షలు వసూలు చేసుకొన్నారు. మల్కపల్లి చెరువు దగ్గరకు మేము 10.20 వెళ్లినప్పుడు బోటు వుంది. ఆ బోటు తీసుకొచ్చి నీటిలో దించారు. ఆ ప్రక్కనే ఉ బ్రోచర్స్ తయారుచేసి లక్షలాది రూపాయలను ఖర్చు పెట్టి ఆ ప్లాట్లనన్నీ అమ్మి, ఇది బాగా పెద్ద చెరువు, మీరు వాడుకోవచ్చు, షికారు చేయవచ్చు, బోటింగ్ చేయవచ్చు అని ప్రభుత్వాన్ని పూర్తిగా ప్రెస్‌నోట్ వ్యక్తులు దోచుకు తింటున్నారు. ప్రభుత్వం ఏమి చేస్తోందిని అడుగుతున్నాను. ఎక్కడ మంచి చెరువులు వుంటే అక్కడ పెద్ద పెద్ద లే అవుట్స్ వేసుకుని అమ్ముకుంటున్నారు. వారు బోట్లను ఇంపోర్ట్ చేసుకున్నారు. హుసేన్‌సాగర్‌లో కూడా కనపడవు అటువంటివి. మరి ప్రభుత్వం ఏమి చేస్తోంది?

శ్రీ పి.రామస్వామి:– మంత్రిగారు ఏమి చెప్పారంటే, అన్ని చెరువులను కాపాడతామనే. ఎలువంటి వారు కట్టడాలను కట్టినా వారిని వెళ్లగొడతామని చెప్పారు. గొల్కొండ వద్ద లంగరహౌజ్ చెరువు దగ్గర ఎన్నో కన్‌స్ట్రక్షన్స్ అవుతున్నాయి. మంత్రిగారు నాతో వస్తే నేను చూపిస్తాను. హౌజ్‌లో మంత్రివర్యులు సమాధానం చెప్పే పద్ధతి ఇదే అయితే మేము ఎవరికి చెప్పాలి? ఎంత పెద్ద వ్యక్తులైనా వదిలేదు లేదు, చర్య తీసుకుంటామని చెబుతున్నారు. ప్రభుత్వ స్లోగన్ అది. కాని వాస్తవంగా అక్కడ కన్‌స్ట్రక్షన్స్ నడుస్తున్నాయి. చెప్పే విధానం ఒకటి, జరుగుతున్న విధానం ఒకటి అయితే ఎవరిని మోసం చేస్తారు ఈ హౌజ్‌లో కూర్చుని? మంత్రిగారు వస్తే, నేను అక్కడకు తీసుకెళ్లి చూపిస్తాను.

శ్రీ కె.రాములు (ఇబ్రహీంపట్నం):– అధ్యక్షా, రంగారెడ్డిజిల్లా సిటీ సరౌండింగ్‌లో వున్న చెరువు పడకలు మొత్తం కొంతమంది దళారులు కబ్జాచేస్తున్నారు. వాస్తవంగా రంగారెడ్డి జిల్లా మక్తుపట్కల వున్న చెరువు పడకలను మొత్తం కబ్జాచెస్తున్నారు. రెవెన్యూ మంత్రిగారు ఖచ్చితమైన ఆదేశాలను ఇచ్చినప్పటికీ వాటిని అమలు పరచడంలేదు. జిల్లాలో మొత్తం ఎన్ని చెరువు పడకలను కబ్జా పెట్టారు? చెరువు పడకలలో రోడ్లు వేస్తున్నారు. ఉదాహరణకు గౌరవనీయులైన రంగారెడ్డిగారి నియోజకవర్గంలో...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇది చెరువుల మీద క్వశ్చన్ కాదు.

శ్రీ కె.రాములు:– మండలో వున్న చెరువు పడకలలో మొత్తం ఎన్నిటిని కబ్జా చేసారో మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:– సర్, వారిని సెపరేట్ క్వశ్చన్ వేయమనండి.

దాని మీద ఇన్‌పర్మేషన్ చెప్పడానికి నేను సిద్ధంగా వున్నాను. ఈ హౌజ్‌లోనే ఒక యాక్ట్ కూడా తీసుకురావడానికి సిద్ధంగా వున్నాము. కాబట్టి సెపరేట్‌గా ట్యాంక్స్ మీద ఒక క్వశ్చన్ వేయమని చెప్పండి.

(అంతరాయం)

శ్రీ టి.బాల్‌రెడ్డి:– మీరునాకు అవకాశం ఇవ్వండి. నేను ఒక విషయం చెబుతాను.

(అంతరాయం)

నాకు ఆన్సర్ రాలేదు. దయచేసి మాకు ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు సిగ్నేచరీ కాదు. అయినప్పటికీ కూడా మీకు, రాములుగారికి, రామస్వామిగారికి, కోదండ రెడ్డి గారికి అవకాశం ఇచ్చాను.

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, మేము పదే పదే చెబుతున్నా కూడా మంత్రిగారికి అర్థం కాపడంలేదు: మీ ద్వారా వారికి మరొకసారి స్పష్టంగా చెబుతాను, వారిని అర్థం చేసుకోమనండి· నా నియోజకవర్గంలో గోల్కొండ ప్రాంతం ఉంది· శాతం చెరువు, జమాలికుంట అని రెండు చెరువులు వున్నాయి· శాతం చెరువును పర్యాటక కేంద్రం క్రింద 100 ఎకరాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు, చెప్పి నాలుగు· 40 ఎకరాలలో ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ వున్నాయి, వాటిని ఏమీ చేయలేకపోయారు· ఇంకా 60 ఎకరాల భూమి వుంది· జమాలికుంట చెరువును కాపాడమని 10 సంవత్సరాలనుంచి కోరుతున్నాము· కార్పొరేషన్ వారు చెత్తచెదారం వేయడమే కాకుండా మనుషుల, పశువుల డెడ్ బాడీస్ వేస్తున్నారు· అక్కడ దర్గంధం ఏర్పడి అనేక రోగాలు వచ్చి ప్రజలు బిత్తకలేక ఇబ్బంది పడుతున్నారు· వచ్చేది వేసవికాలం· అక్కడ అటువంటివి నిలువుదల చేస్తామని గత సమావేశాలలో మేరు హామీ ఇచ్చారు· స్పెషల్ ఆఫీసర్ ఆరోరాగారు జబర్దస్తీగా చెత్త వేస్తుంటే, దానిని ప్రజలు ఎదుర్కొంటే, వారిపై పోలీసులు తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారు· గతంలో అసెంబ్లీలో చెప్పిన విధంగా హామీ ఇవ్వండి· అక్కడకు లారీలను తోలము, డంపింగ్ చేయము అని చెప్పాలి· లేకపోతే కష్టమైపోతుంది· ప్రజలు ఆందోళన చెందుతున్నారు· ప్రజాప్రతినిధిగా మీకు పదే పదే మొరపెట్టుకుంటున్నప్పటికీ మీరు పట్టించుకోవడంలేదు· అక్కడ ప్రజలను రక్షించమని చెబుతున్నాను· చెరువులలో వున్నవారిని తొలగించండి· చెరువుల గట్టుపైన వుండే వారి ఇళ్లను కూలగొడతామని అంటే, వారిని రక్షించమంటే నేరమా? జమాలికుంటలో చెత్త, చెదారం వేయకుండా కాపాడతామని చెప్పారు· ఆ విధంగా మీరు ఖచ్చితమైన ఆదేశాలను ఇవ్వండి·

శ్రీ బి·సత్యనారాయణమూర్తి:– నేను అధికారులతో మాట్లాడి విషయం తెలుసుకుని యాక్షన్ తీసుకుంటాను· ఆ చెరువు విషయం తెలుసుకుని, ఆక్రమణలను రిమూవ్ చేసి దానిని బ్యూటిఫై చేయడానికి యాక్షన్ తీసుకుంటాను·

## సింగరేణీకాలరీస్ మార్కెటింగ్ విభాగంలో అవకతవకలు

134–

*9037–(వెంచ్)– శ్రీ ఎమ్· మల్లేష్ (మెదారం):– ఇంధన శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సింగరేణీకాలరీస్ వారు రేల్వేల నుండి డిప్యూట్ చేసుకున్న ఒక వ్యక్తికి మార్కెటింగ్ డివిజను, వ్యాగను మూమెంటును అప్పగించిన విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు అధికారి బొగ్గు పంపిణీలో చేసిన కొన్ని అవకతవకలవల్ల వినియోగదారులు ఇబ్బందులకు గురి అయిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, మార్కెటింగ్ వ్యాగను మూమెంటులను వేరు చేయడానికి ఏదైనా ప్రతిపాదన కలదా?

ఇంధనశాఖ మంత్రి (శ్రీ కె.రామచంద్రారెడ్డి).– (అ) అవునండీ. 1971 నుండి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మార్కెటింగు, మూవ్‌మెంట్ విధులను మార్కెటింగు మూవ్‌మెంట్ చీఫ్‌గా ఐ.ఆర్.టి.ఎస్. కి చెందిన అధికారి నిర్వహిస్తున్నారు.

(ఆ) లేదండీ.

(ఇ) మార్కెటింగు, వ్యాగన్ మూవ్‌మెంట్ విధులను వేరు పరచే ప్రతిపాదన ఏదీ లేదు

శ్రీ ఎం.మల్లేశం:– అధ్యక్షా, ఈ విషయంమీద మంత్రిగారికి సరియైన అవగాహన లేదని అనుకుంటున్నాను, క్షమించాలి. ఇది వాస్తవంగా ఒక వ్యక్తికి కాని, గ్రామానికి కాని సంబంధించింది కాదు. మొత్తంగా రాష్ట్రానికి సంబంధించిన విషయంలో మొదటి ప్రశ్నకు అవును' అని అన్నారు. ఇది వాస్తవమే. కాని క్రింది రెండు ప్రశ్నలకు విషయంలో మాత్రం అవగాహన విషయంలో అనుమానంగా వుంది. సింగరేణి నుండి ఇంతకు ముందు లారీలలో చిన్న పరిశ్రమలకు రోజుకు 5,000 టన్నులు ఇచ్చే పరిస్థితి వుండేది ఇప్పుడు 400 టన్నులు మాత్రమే ఇస్తున్నారు. అది వాస్తవమా కాదా అనేది మీరు చెప్పాలి.

తరువాత, 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్న 10,000 మంది కార్మికులకు నష్టం జరిగే పరిస్థితి వుంది. 1–4–99 నుండి రామగుండంలో వున్న రోడ్డు ద్వారా వెళ్లే బొగ్గును బంద్ చేస్తున్నారు. ఇది కూడా వాస్తవం అవునా కాదా అనేది చెప్పాలి మా గోదావరి ఖని ప్రాంతంలో, రామగుండంలో 5 లక్షల టన్నుల బొగ్గు వేస్ట్‌గా పడి వుంది. దానినీ రవాణా చేసుకుంటే లక్షలాది రూపాయలు గవర్నమెంట్‌కు వచ్చే పరిస్థితి వుంది అది నిజమా కాదా అనేది ధృవపరిచి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె.రామచంద్రారెడ్డి:– గౌరవ సభ్యులు లారీద్వారా బొగ్గును రామగుండం నుండి ఎగుమతి చేయడంలేదని చెప్పారు. మనం బొగ్గును అమ్మడం వంటి కాని అది లారీలలో తీసుకెళ్లాలా లేక రైల్వే వేగన్ల ద్వారా తీసుకెళ్లాలా అనేది కొనుక్కున్నవారిని బట్టి వుంటుంది. రైల్వే ద్వారా 136.35 లక్షల టన్నుల బొగ్గు వెళుతుంది. ఎన్.టి.పి.సి.కి 10.30 83.92 లోల టన్నులు ఇస్తున్నారు. పోవై వాటర్ ప్లాంట్‌కి ఏరియల్ రోప్ ద్వారా ఉ. 6.60 లక్షల టన్నులు ఇస్తున్నారు. రామగుండం ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి కన్వేయర్ బెల్ట్ ద్వారా 5.98 లక్షల టన్నులు ఇస్తున్నాము. రోడ్డు ద్వారా 61.08 లక్షల టన్నులు సరఫరా చేస్తున్నాము. వీరు రైల్వే ద్వారా కానీ, లారీ ద్వారా కానీ తీసుకువెళుతుంటారు. ఈ విషయంలో కంపెనీకి ఎటువంటి సంబంధం లేదు. బొగ్గు నీలువల గురించి చెప్పారు. 'ఇ' గ్రేడ్ బొగ్గు వేసవి కాలంలో థర్మల్ పవర్ స్టేషన్‌కి ఉపయోగపడుతుంది. రామగుండంలో సుమారు 4.5 లక్షల టన్నుల బొగ్గు నీలువ ఉంది. లారీల వారి ఉద్యోగాలు, ట్రాన్స్‌పోర్టేషన్ తదితరాలు కంపెనీకి సంబంధంలేదు. లారీల ద్వారా గానీ, రైళ్ల ద్వారాగానీ తీసుకువెళ్లండని చెప్పే అధికారం కంపెనీకి లేదని తెలియ జేస్తున్నాను.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఇది ముఖ్యమైన ప్రశ్న. మీరు ఈ ప్రశ్నని పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను సింగిల్ సప్లిమెంటరీలనే అలౌ చేస్తాను. మీరు కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మీరు పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేసినా ఈ సమావేశాల్లో మళ్ళీ అవకాశాలు తక్కువ.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:– మీరు పోస్ట్‌పోన్ చేయండి. ఆధారాలు మా దగ్గర కావాల్సినన్ని ఉన్నాయి. మీరు హాయిగా వేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఓ.కె. నేను పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

## వైద్యవిధాన పరిషత్తు ఆసుపత్రులలో రోగుల బాధలు

155–

*7042–(ఎఫ్)– సర్వశ్రీ కేతంశెట్టి వెంకటేశ్వరరావు, జి.దేముడు:– వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపగలరా:

(అ) రాష్ట్రంలోని వైద్యవిధాన పరిషత్తు ఆసుపత్రులలో తగినంత సంఖ్యలో వైద్యులు, సిబ్బంది లేనందున రోగులు బాధలు పడుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) మందులను కొనడానికి ఒక్కొక్క వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రికి కేటాయించిన మొత్తమెంత;

(ఇ) 30 పడకల ఆసుపత్రి స్థాయినుండి 100 పడకల ఆసుపత్రి స్థాయికి పెంచిన ఆసుపత్రుల వివరములేవి?

వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖమంత్రి (డా.ఎన్.జనార్ధనరెడ్డి):
(అ) ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రులలో వివిధ కేటగిరీలలో 1982 మంది డాక్టర్ల పదవులు వుండగా వాటిలో 1242 మంది డాక్టర్లను భర్తీచేయడమయింది. ఖాళీగా ఉన్న వైద్య అధికారుల పదవులను భర్తీచేయడానికి అవసరమైన చర్యలు ఇదివరకే తీసుకోవడమయింది.

(ఆ) ఆంధ్రప్రదేశ్ వైద్య విధానపరిషత్తు ఆసుపత్రులలో మందులకోసం ఏడాదికి ఒక్కొక్క పడకకు రూ 7,200/-ల రేటువంతున కేటాయించడమయింది· ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రులకు చేసే మందుల సరఫరా సంతృప్తికరంగా వుంది·

(ఇ) 30 పడకల ఆసుపత్రులను 100 పడకల స్థాయికి అప్‌గ్రేడ్ చేసిన ఏరియా ఆసుపత్రుల జాబితా ఈ క్రింది విధంగా ఉంది:

1· పాలకొండ, 2· టెక్కలి, 3· పార్వతీపురం, 4· నర్సీపట్నం, 5· తాడేపల్లిగూడెం· 6· నూజీవీడు, 7· మార్కాపూర్, 8· కుప్పం, 9· గుంతకల్లు, 10· నారాయణపేట్, 11· కామారెడ్డి, 12· భైంసా, 13· జనగాం, 14· కొత్తగూడెం 15· మిర్యాలగూడ, 16· భోన్‌గిరి, 17· నాగర్‌కర్నూలు, 18· సిరిసిల్లా·

శ్రీ శేతంశెట్టి వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, రాష్ట్రంలో వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రులలో తగినంత మంది డాక్టర్లున్నా, సిబ్బంది లేని కారణం చేత రోగులు కష్టాలకు గురౌతున్న మాట వాస్తవమేనా? అని అడిగితే సమాధానంలో డాక్టర్లు 1982 మంది కావాల్సి ఉండగా ఇందు 1242 మందినే భర్తీ చేయడమ్మెయ్యిందని తెలిపారు· సిబ్బంది అంటే ఎ·ఎస్·ఎం·లు నర్సులు, ఫార్మసిస్ట్‌ల పోస్టులు ఎన్ని ఖాళీగా ఉన్నాయో చెప్పలేదు· ఈ పారామెడికల్ సిబ్బంది లేకపోవడం వల్ల రోగులు ఇబ్బందులకు గురౌతున్నారు· ఈ ఆసుపత్రులలో ఆర్థోపెడిస్టులను, డెంటిస్టులను, ఆప్తాల్‌మాలజిస్ట్‌లను, అనెస్థిస్టులను నియమించడం లేదు· మీరు డాక్టర్లను ఎంపిక చేసేప్పుడు వీటిలో స్పెషలైజేషన్ చేసిన వారిని ఎంపిక చేస్తారా? 30 పడకల ఆసుపత్రులను వంద పడకల స్థాయికి 18 ఏరియా ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేసినట్లు చెప్పారు· ఇంకా వీటిన్నైనా అప్‌గ్రేడ్ చేసే అవకాశం ఉందా? వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తారా? మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను·

డా·ఎన్·జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఆసుపత్రులలో అబ్‌స్టెట్రీషియన్, గైనకాలజీ, ఎనెస్థీషియా తదితర సివిల్ సర్జన్ పోస్టులను త్వరలో భర్తీ చేయడం జరుగుతుంది· పారా మెడికల్ సిబ్బంది పోస్టులను కూడా భర్తీ చేయడం జరుగుతుంది· 30 పడకల ఆసుపత్రులను వంద పడకల ఆసుపత్రుల స్థాయికి 18 ఆసుపత్రులను చేశామని చెప్పాను· టోటల్‌గా 57 ఆసుపత్రులను వంద బెడెడ్ ఆసుపత్రులుగా కన్‌వర్ట్ చేయడం జరిగింది·

## పేట్ బషీరాబాద్, కుత్బుల్లాపూర్ మండలాల్లో అక్రమ లే ఔట్లు

156–

*4991– సర్వశ్రీ జి·విజయరామారావు (గజ్వేల్), శేతంశెట్టి వెంకటేశ్వరరావు, వి·చందర్ రావు (కోదాడ్), వై·కిష్టారెడ్డి (కల్వకుర్తి), కె·టిక్కం (బూర్గంపహాడ్), టి·జనార్ధన్ (చిన్నూర్), ఎస్·విశ్వనాథం (బుగ్గారం), పి·కనకసుందరరావు (తాడేపల్లిగూడెం):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) జేడిమెట్ల గ్రామములోని సర్వే నెంబరు 217, 97, 99, 239, 240, 336, 101, లలో గల భూములను మరియు రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని పేట్ బషీరాబాద్‌లోని సర్వే నెంబరు 326, 55, 57 లలో గల భూములను అక్రమంగా లే ఔట్లుగా మార్చారా; అయినచో ఆ వివరాలెవ్వి;

(ఆ) సదరు సర్వే నెంబర్లు గల భూములను పట్టణ భూపరిమితి చట్టం క్రింద హోల్డ్ సేస్ చేశారా; అయినచో అందుకు సంబంధించిన వివరములెవ్వి?

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:– (అ) అవునండీ. ఈ సర్వే నెంబర్లలోని కొంత భాగంలో కొన్ని ప్లాట్లను రాళ్లతో హద్దులు నిర్ణయించడం జరిగింది. కొన్ని నిర్మాణాలు వెలిశాయి. పై సర్వే నెంబర్లలోని ప్లాట్లను కొనుగోలు చేయకూడదని హుడా పత్రికా ప్రకటనల ద్వారా ప్రజలను హెచ్చరించింది. రాళ్లను, అనధీకృత నిర్మాణాలను తొలగించడానికి మునిసిపాలిటీ చర్యను ప్రారంభించింది.

(ఆ) పై సర్వే నెంబర్లలో ఎలాంటి లే అవుట్లను హైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ అమోదించలేదు. అందువల్ల ఈ దశలో హైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ/మునిసిపాలిటీలు పట్టణ భూ గరిష్ట పరిమితి చట్టాలను చాలించే ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. జి.విజయరామారావు:– అధ్యక్షా, జి.ఓ.నెం. 508 ప్రకారంగా పట్టణ ప్రాంతాలలో చేపట్టిన అక్రమ భవన నిర్మాణాలను రెగ్యులర్నైజ్ చేయాలనే నిబంధన ఉంది. దాని ప్రకారంగా బలహీన వర్గాల వారు ఎక్కడైతే అక్రమంగా ఇళ్లు కట్టుకున్నారో అవి సీలింగ్ భూముల్లోనికానీ, పోరంబోకు భూముల్లోనికానీ, అగ్రికల్చర్ ల్యాండ్స్‌లో గానీ రెగ్యులర్నైజ్ చేయడానికి అవకాశం ఉంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పట్టణ భూ గరిష్ట పరిమితి చట్టాన్ని రద్దు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం యు.ఎల్.సి.యాక్ట్‌ని కొనసాగించడానికి నిర్ణయం తీసుకొంది. దీని ప్రకారంగా కుత్బుల్లాపూర్ కానీ, నగరంలోని మధ్యప్రక్కల ప్రాంతాలలోని అనేక మునిసిపాలిటీల్లో అక్రమంగా అనేక భవనాలు నిర్మాణమౌతున్నవి. సీలింగ్ భూములు, అగ్రికల్చర్ భూములను గ్రీన్‌బెల్ట్ భూములను కాపాడడానికి అక్రమ నిర్మాణాలు ఆపడానికి ప్రభుత్వ పరంగా తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, అర్బన్ ల్యాండ్ సీలింగ్ విషయంలో కేంద్రప్రభుత్వం చట్టము అమోదించింది. రాష్ట్ర ప్రభుత్వ స్థాయికి వచ్చేసరికి ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అసెంబ్లీలో 304 నిబంధన క్రింద కూడా చర్చ జరిగింది. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అక్రమ లే అవుట్‌లు ఉన్నాయని వాటిని కొనకూడదని మేము పేపర్స్ ద్వారా

బొన్డరేలను, బోర్డులను తీసివేయడానికి గాను యాక్ట్ చేశాము· ఎవర్నైతే అనాథర్నైజ్డ్ లే అవుట్స్ క్రింద ఉన్నారో వారు రెగ్యులర్నైజ్ చేసుకోడానికి మునిసిపాలిటీకి రావాల్సినదిగా 409, 367 జీ·ఓ· ల ప్రకారంగా కోరడం జరిగింది· ఛేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్‌కి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి మేము ఆ లే అవుట్స్‌ని రెగ్యులర్నైజ్ చేసుకోమని తూ మునిసిపాలిటీ ప్రపోజల్స్ పంపించామని జీ·ఓ జారీ చేయడం జరిగింది· అర్బన్ ల్యాండ్ సీలింగ్ ఉన్న ల్యాండ్స్‌ని మేము రెగ్యులర్నైజ్ చేయడం లేదని గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను·

**MEASURES FOR DEVELOPMENT OF STATE ADMINISTRATION**

157-

*8477-Q-Smt. Kommireddy Jyothi Devi:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that a "Task Force" has bee appointed to recommend measures for development of the State Administration; and

(b) if so, the recommendations made and when these recommendations would be implemented?

Deputising the Chief Minister, Minister for Finance and Legislative Affairs (Sri P.Ashok Gajapathi Raju):- (a) No,Sir.

(b) Does not arise. However, a Cabinet Sub-Committee is looking into the matter.

10·40 శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి:- నాలుగు సంవత్సరాలనుంచి ప్రజా సమస్యలు ఉ· ఒక్కటి కూడా పరిష్కారం కావేదు అధ్యక్షా! అసలు రాష్ట్రపరిపాలనను మెరుగు పరచేందుకు చర్యలు సిఫార్సు చేసేందుకు ఏర్పాటైన విషయం నిజమేనా? అందుకుగాను ఏమి సంస్కరణలు చేపట్టారు? నాలుగు సంవత్సరాలనుంచి ప్రజల సమస్యల గూర్చి ప్రజలు ఎన్నో రిప్రజెంటేషన్స్ యివ్వడం జరిగింది· అవన్నీ కూడా సంవత్సరాల తరబడి పెండింగులో వుంటున్నాయి· ఫైల్ క్లియరెన్స్ వేక్స్ అన్నారు· అయినప్పటికీ ప్రజలు యిచ్చిన రెప్రజెంటేషన్స్ ఏవీ క్లియర్ కాలేదు· అసలు నేను ఎన్నిక అయిన 2 నెలల కాలంలో దాదాపు 400, 500 రిప్రజెంటేషన్స్ ఈ ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది· ఇప్పటికీ ఒక్కదానికి కూడా సమాధానం లేదు· ఈ ప్రజా సమస్యల ఫైల్స్ అన్నీ క్లియర్‌చేసేందుకు ఒక నిర్దుష్టమైన తేదీని నిర్ణయించి వాటిని పూర్తి చేస్తారని

ప్రశ్నిస్తున్నాను. ప్రొటోకాల్ ప్రకారం పేజీ నెం.11, మెమో నెం.490 క్రింద శాసన సభ్యులు రిప్రజెంటేషన్స్ యిచ్చినట్లయితే సంబంధిత జిల్లా కలెక్టరుగారు, ముందుగా ఇంటీరియమ్ రిప్లయ్ యిచ్చి, ఆ తరువాత సమస్య పరిశీలనానంతరం ఫైనల్ రిప్లయ్ యివ్వవలసి వుంది. అయినప్పటికీ నేన్లు యిచ్చిన రిప్రజెంటేషన్స్‌కు ఇంతవరకూ ఎటువంటి రిప్లయ్ రాలేదు. నా నియోజక వర్గ ప్రజల సమస్యల మీద, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి నేను రిప్రజెంటేషన్స్ యివ్వడం జరిగింది. ఇంతవరకూ నాకు కనీసం ఇంటీరియం రిప్లయ్ కూడా రాలేదు. ఇక ఫైనల్ రిప్లయ్ ఎప్పుడు వస్తుంది? దీనిని గురించి మీరు స్పందించాలి. ముఖ్యమంత్రిగారు హౌస్‌లో వున్నారు. వారు సమాధానం చెప్పాలి. ఇది అందరు ఎం.ఎల్.ఏలకు సంబంధించిన సమస్య. ఇక మేము ఎన్నిక కావడం ఎందుకండీ? ప్రజాసమస్యలను తీర్చే అవకాశం లేనప్పుడు మేము ఉండీలేక ఒకటే.

శ్రీ పి.అశోక గజపతి రాజు:– ప్రాబ్లం ఎక్కడ వస్తున్నది అంటే ఇక్కడ యిచ్చిన క్వశ్చన్ ఒకటి. సప్లిమెంటరీ ఇంకోటి వుంది. తమరు క్వశ్చన్ చూడండి.

(అంతరాయం)

I can be able to speak only when you disconnect her mike.

Smt. Kommireddy Jyothi Devi:- The Hon'ble Chief Minister is there in the House, I request him to reply.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, the question is that 'whether it is a fact that a task force has been appointed to recommend measures for development of State Administration. If so, the recommendation made and when these recommendations would be impletemted'? Because the question is put by a lady Member, and since I have mentioned 'No Sir', she might have objected.

I have already informed the Member that there was a Cabinet Sub-Committee which was looking into the State administration as to how tone-up it and conceptually, how to go about it in implementing the Government policies. Our intention was that empowerment along with the accountability i.e., decentralisation and delegation of powers and that efficienty enhancement and modern equipment have to be utilised. File monitoring and disposal system should come in place with updating of accounts, rules and manuals etc. and the important ingredient of human resources development in the field of

administration, activity, has been taking of now and it has been stepping since a long time. On the concept of social audit how to get it going - whether it becomes meaningful and how to work on the Citizens Charter - the Cabinet Sub-Committee has already made some recommendations in three departments which are under implementation. In the Revenue Department, it is of implementation of revenue action plan by the Collectors. A time bound programme for disposal and acknowledgement of petitions, Integrated Caste Certificates, conduct of revenue grama sabhas has been fixed-up. Then with regard to Food and Civil Supplies Department, necessary instructions have been issued to all the District Collectors, Vice-Chairman and Managing Directors of A.P. Civil Supplies Corporation Ltd., for direct transport of essential and special commodities from Food Corporation Depots to Fair Price Shops upto 35 kilometers instead of 25 kilometers. Instructions have also been issued to the concerned authorities for a proper verification of key registers. Orders have also been issued for abolition of grain purchasing officers in the districts particularly in the East and West Godavari, Guntur and Nalgonda districts. Then with regard to Animal Husbandry, some actions have been taken. Besides that Three Officers Committees - one for reorganisation of departments in Secretariat headed by Sri M.V.P.C.Sastry, Secretary Education Department, second for reorganisation of commissionerate and other heads of departments headed by Sri N.S.Hariharan and third one delegation of powers to all the District Collectors, headed by Sri B.Dhanam, an I.A.S. Officer - have been constituted and that is what I have told to the Hon'ble Member. For the first time, the Government of Andhra Pradesh has paid attention on the file clearance. So far three file clearance weeks have been conducted. We are happy to state that the Government of Andhra Pradesh is the first state in the entire country to perform such activity. Then she talked about representations submitted to the Government for the last four years. If she can go through the Budget document, she can very well understand the intention of the Government. Lastly, Sir, with regard to Protocol, I will look into it.

శ్రీ సిహెచ్.రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు పశుగణాభివృద్ధి సంస్థలను కొత్తగా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. మరి ఈ సంస్థల కార్యకలాపాలను మీగతా జిల్లాలకు కూడా విస్తరిస్తారా?

(అంతరాయం)

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి:– అధ్యక్షా, గౌరవనీయులు అశోక గజపతిరాజుగారు సమాధానం చాలా పెద్దగా చెప్పారు. అయినా అసలు సమాధానం రాలేదు. ప్రజాప్రతినిధులుగా ఎన్నిక అయిన మా శాసన సభ్యులు యిచ్చిన రిప్రజెంటేషన్స్‌కే సరైన సమాధానాలు యివ్వనప్పుడు, సరైన చర్యలు చేపట్టనప్పుడు, ఇక మామూలు ప్రజల పరిస్థితి ఎలా వుంటుంది? నేను 400, 500 రిప్రజెంటేషన్స్ యివ్వడం జరిగింది. ప్రోటోకాల్ ప్రకారం ఎం.ఎల్.ఏలు రిప్రజెంటేషన్స్ యిస్తే కలెక్టరుగారు ముందుగా ఇంటీరియం రిప్లయ్ ఇచ్చి, తరువాత పరిశీలన జరిపించి ఫైనల్ రిప్లయ్ అన్నది చట్టప్రకారం యివ్వవలసి వుంది. నేనిచ్చిన రిప్రజెంటేషన్స్‌కు అలా అక్కడి కలెక్టరుగారు చేయలేదు. అసలు ఈ విషయం వాస్తవమా కాదా? మంత్రిగారు తమ వద్ద సమాధానం లేకపోతే, తరువాత తెప్పించి యివ్వమనండి. ఈ విషయమ్మై వారు ఏమి చర్య తీసుకుంటారో చెప్పమనండి. వారి నుండి సమాధానం వచ్చేవరకు నేను యిలాగే నిలబడతాను.

(అంతరాయం)

10.50 శ్రీ పి.అశోకగజపతిరాజు:– అధ్యక్షా, వారు అడిగింది ప్రోటోకాల్ గురించి. ఉ. ఫైలు క్లియరెన్సు గురించి అడిగారు. మొదటి వారంలో 10,09,142 ఫైలు క్లియర్ అయినాయి. రెండవ వారంలో 5,89,415 ఫైల్సు క్లియర్ అయినాయి, మూడవ వారంలో 6,53,892 ఫైల్సు క్లియర్ అయినాయి. ప్రోటోకాల్ గురించి వారు ఏమంటున్నారు అంటే 4 నుంచి 500 ఉత్తరాలు వ్రాశామని అంటున్నారు. ప్రోటోకాల్ ప్రకారం దానికి సమాధానం రాలేదని అంటున్నారు. ఇంతకు మనుపే చెప్పాను మళ్ళీ చెబుతున్నాను. I will look into it.

## అంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ

158–

*7972– శ్రీ చింతల రామచంద్రారెడ్డి:– పశుసంవర్ధక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో అధిక పాల ఉత్పత్తిని సాధించుటకు గాను మేలిరకం పశువులను వృద్ధిచేయడానికై అంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయనున్న విషయం వాస్తవమేనా;

(అ) పైన చెప్పిన సంస్థ క్రింద జిల్లాలలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేయనున్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థను ఎప్పుడు ఏర్పాటు చేస్తారు;

(ఈ) దాని కార్యకలాపాలు ఎప్పుడు మొదలవుతాయి;

(ఉ) ఈ విషయమై ప్రభుత్వం తీసుకోనున్న చర్యలేవి?

పశుసంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖామంత్రి (శ్రీ సి·కృష్ణ యాదవ్): (అ) అవునండీ·

(ఆ) అవునండీ· ఇప్పటికే విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో విశాఖ పశుగణాభివృద్ధి సంఘంపని చేస్తున్నది·

(ఇ) ప్రాసెస్‌లో వుంది·

(ఈ) పశుగణాభివృద్ధి ఏజన్సీ రిజిస్ట్రేషను అయిన వెనువెంటనే కార్యకలాపాలు ప్రారంభమవుతాయి·

(ఉ) ప్రాసెస్‌లో ఉన్నాయి

శ్రీ చింతల రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, పశుగణాభివృద్ధి సంస్థ కార్యకలాపాలను మిగతా అన్ని జిల్లాలకు విస్తరిస్తారా? అన్నీ జిల్లాలో పశుగణాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ ఏమైనా ఉత్తర్వులు జారీ చేసిందా? పశుగణాభివృద్ధి సంస్థలు నిర్వహించే కార్యక్రమాలు ఏమిటి? మేలు జాతి పశువులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుంది?

శ్రీ సి·కృష్ణయాదవ్:– అధ్యక్షా, ల్వైవ్‌స్టాక్ డెవలెప్‌మెంటు ఏజెన్సీలో ఎవర్నైతే పేదరైతులు ఉన్నారో వారి పశువులకు ఆర్టిఫిషియల్ ఇమినైజేషన్ ఏర్పాటు చేయాలని దీని ముఖ్య ఉద్దేశ్యం· గ్రామం నుంచి ఒక యువకుడును నెలకు చేసి 6 మాసాలు వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది· అందులో 4 మాసాలు ఫీల్డులో, 2 మాసాలు క్లాస్ రూములోను ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది· 3 లీటర్లు కెపాసిటీ గల సెమెన్ కారీ చేయడం జరుగుతోంది· ఒక మోటరు స్కైకిల్ తీసుకోడానికి లోను ఏర్పాటు చేయడం జరుగుతోంది· ఎపిఎల్‌డిఐ ద్వారా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణంలో ఉన్నది· మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా ఇస్రా ద్వారా ఒక ఏజెన్సీ పనిచేస్తుంది· దీనికి 6 కోట్ల 69వేల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను·

ENCROACHMENT OF WAKF BOARD LAND IN ATHAPUR, RANGA REDDY DISTRICT

159-

*8595-Q- Sarvasri Ch.Vittal Reddy, K.Subba Raju, M.Anjaneyulu (Pendurthi), Vanka Satyanarayana (Penugonda) and G.Yadagiri Reddy (Ramannapet):- Will the Minister for Wakf and Minorities welfare be pleased to state:

(a) whether it is a fact that 500 acres of Wakf Board land in Athapur area of Ranga Reddy District has been encroached upon by the land grabbers;

(b) if so, the steps being taken in the matter; and

(c) whether there is any proposal to establish a regional office of the Wakf Board in Vijayawada City as a part of the scheme to protect the wakf properties?

Minister for Wakf and Minority Welfare (Sri S.A. Khaleel Basha):- (a) Out of Acs.488.12 guntas land of Wakf Board, Acs.62.11 gts. acquired by the Zoopark and the remaining of Acs.426.01 gts. encroached illegally by the land grabbers.

(b) After the disposal of several cases in the Court of Law, survey work was done to an extent of 327 Acres 36 guntas covering 2557 encroachers. A.P.State Wakf Board have passed a resolution to make the encroachers as tenants by adopting 2% of cost of land as rent on the basis of the value furnished by the Sub-Registrar concerned. The matter is under examination in consultation with the Law Department.

(c) No, Sir.

శ్రీ కె·సుబ్బరాజు:– అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో అత్తాపూర్ ప్రాంతంలో దాదాపు 488 ఎకరాలలో 62 ఎకరాలు జూపార్కు కోసం ఇచ్చారు· మిగిలిన 426 ఎకరాలు భూమి కబ్జా చేయబడింది· కబ్జా చేసినటువంటి దాంట్లో పేద వాళ్లు ఉండవచ్చు, పెద్ద పెద్ద వ్యక్తులు కబ్జా చేయడం జరిగింది· వక్ఫ్ సంబంధించిన భూమి అన్యాక్రాంతం కాబడుతున్నది· గతంలో హౌస్ కమిటీ పరిశీలించి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నదని, కబ్జాదారుల మీద యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉన్నదని రిపోర్టు ఇచ్చింది· కానీ ఈ రోజు వరకు నర్మెనటువంటి చర్యలు తీసుకోకోవడానికి కారణం ఏమిటి? చాలా మంది పెద్ద పెద్ద వాళ్లు ఇందులో ఉన్నారు· వక్ఫ్ భూమి అనేది తేరగా కాజేయడానికి దోచుకోదపడేదిగా ఉన్నది· లక్షలాది ఎకరాల వక్ఫ్ భూమి అన్యాక్రాంతం కాబడుతున్నాయి· ఏ రకంగా చర్యలు తీసుకొంటారు· అత్తాపూర్ ప్రాంతానికి సంబంధించి నతంతవరకు భూమి కబ్జా విషయంలో దాదాపు 8 మంది మర్డరు చేయబడ్డారు· అసలు కబ్జాదారులు వెనుక ఉన్నటువంటి పరిస్థితులు ఏమిటి? బాహాటంగా పట్టపగలు వక్ఫ్ భూములను అమ్ముకొని అక్రమంగా కోట్లాది రూపాయలు సంపాదిస్తున్న వాళ్లపైన ఏ రకమైన చర్యలు తీసుకొంటారు అని మీ ద్వారా కోరుతున్నాను· విజయవాడ నగరానికి సంబంధించిన వక్ఫ్ ప్రాపర్టీ రక్షించేదానికి పరిమితమైనటువంటి వ్యక్తులు ఉన్నారు· అందువల్లనే ఈ భూమి కబ్జా చేయబడుతున్నది· కృష్ణా జిల్లాలో దాదాపు 5, 6 ఎకరాల వక్ఫ్ భూమి అంతా అన్యాక్రాంతంఅయిపోయింది· ఒక గుమాస్తా మాత్రమే ఉంటారు ఇంకా ఎవరు ఉండరు· విజయవాడలో వక్ఫ్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయాలని చెప్పి హౌస్ కమిటీ నిర్ణయించిన విషయం వాస్తవం కాదా, లేదా, దానికి కావలసినటువంటి పద్ధతులు చర్యలు ఏమి తీసుకొంటారు? ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా అనేది అనుమానం కల్గుతుంది· వక్ఫ్ భూముల విషయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వారు పట్టించుకోలేదు· ఇవాళ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా ఆ భూములు అన్యాక్రాంతంకాబడుతున్నాయి· విజయవాడ నగరంలో వక్ఫ్ భూములకు సంబంధించినంతవరకు వక్ఫ్ కమిటీ కాని ఇతర కమిటీలు కాని 3, 4 సంవత్సరాల నుంచి వేయడం లేదు· లోకల్‌గా ఉన్న ఎం·ఎల్·ఎ చెప్పినా పట్టించుకోవడం లేదు· అధికార పక్షం వాళ్లనే వేస్తున్నారు· అన్యాక్రాంతం కావడానికి ఫలానా వాళ్లు కారణం చెప్పి హౌస్ కమిటీ నివేదిక ఇచ్చారు· అటువంటి వాళ్లను వక్ఫ్ కమిటీ వాళ్లు కావచ్చు లేదా మనీదు, 11·00 దర్గా కావచ్చు వాళ్లకే అధికారాలు ఇస్తున్నారు· అందువల్ల ఈ వక్ఫ్ ఉ· భూములను భోంచేసే వారికి కంట్రోల్ చేయటానికి సర్మైన చర్యలు తీసుకుంటారా? అత్తాపూర్‌కు సబంధించినంతవరకు సెక్షన్ 144 క్రింద కేసు పెట్టి అక్కడ ఉన్నటువంటి వక్ఫ్ భూములను స్వాధీనంచేసుకుంటారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సింగిల్ సప్లిమెంటరీ·

డా·ఎస్·ఎ· ఖలీల్ బాషా:– వక్ఫ్ ఆస్తులను కాపాడటంలో ఈ ప్రభుత్వం తీసుకునే విధంగా చర్యలు గతంలో ఎన్నడూ జరగలేదు· ఎందుకంటే హౌస్ కమిటీ ఏర్పాటుచేసి ఈ ఎన్‌క్రోచర్స్‌ను, వక్ఫ్ ప్రాపర్టీస్‌ను ఐడెంటిఫై చేయటం మొదల్నైనవన్నీ ఈ ప్రభుత్వ

హయాంలోనే జరిగాయి. సుమారు 2,557 మందిని కబ్జాదారులుగా ఐడెంటిఫై చేశాము, వీరికి నోటీసులు ఇచ్చాము. సుమారు 327 ఎకరాలు సర్వే చేసి అందులో ఉన్న ఎన్‌క్రోచర్స్‌ను గుర్తించటం జరిగింది, మిగిలిన 91 ఎకరాలను సర్వేచేయవలసిన అవసరం ఉన్నది. 61 ఎకరాలు జూ పార్క్ కిందికి పోయింది. సర్వే చేసి ఐడెంటిఫై చేసిన వారికి నోటీసులు ఇచ్చిన తరువాత చాలామంది టెనెంట్స్‌గా ఉండటానికి ఒప్పుకుంటూ బోర్డుకు వచ్చి అంగీకారం తెలిపారు. 13 మంది కబ్జాదారులు బోర్డ్ ఇచ్చిన నోటీస్‌కు జవాబు ఇవ్వకుండా నిబంధనలను ఉల్లంఘించటంవల్ల వారిపైన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్. రిజిష్టర్ చేయటమైనది. తప్పకుండా పోలీసుల సహకారంతో, మునిసిపాలిటీ వారి సహకారంతో వారిని అక్కడ నుండి వెకేట్ చేయించటానికి ప్రయత్నం చేస్తామని చెబుతున్నాను.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:– సర్, సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సింగిల్ సప్లిమెంటరీ మాత్రమే, ప్లీజ్ మీరు కూర్చోండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మంత్రిగారు సరైన సమాధానం చెప్పలేదు. అక్కడ వక్ఫ్ బోర్డ్ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి, ఈ క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేయండి సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రతి ఒక్కటి పోస్ట్‌పోన్ చేస్తే ఎట్లా బాల్‌రెడ్డిగారూ.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:– కోట్లాది రూపాయలు విలువచేసే భూములు అక్కడ ఆక్రమించటం జరుగుతోంది. ఒక్క మాట చెప్పనీయండి సర్, ఒక సప్లిమెంటరీ సర్.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఎనిమిది మంది అక్కడ మర్డర్ అయ్యారు, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్, కూర్చోండి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:– అమానుల్లాఖాన్‌గారూ, బాల్‌రెడ్డిగారు చెప్పినట్టుగా చాలా ముదురు కేసు ఇది, చాలా రోజులుగా ఉంది, హౌస్ కమిటీవారు కూడా పోయి చూసివచ్చారు. మీ అందరినీ పిలిపించి మాట్లాడి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అలాంటి చర్యలు తీసుకుంటాము. నేను ఒక మీటింగ్ కన్వీన్ చేస్తాను.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:– సర్, మైక్ ఇవ్వండి, ఒక చిన్న మాట సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సి.ఎమ్.గారు మీటింగ్ పెడతామని అన్నారు కదా. మీరు ఇంతమంది, నేను ఒక్కడిని, నా మాట వినరు కదా మీరు.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్.– చిన్న సబ్‌మిషన్ సర్, మెన్షన్ ఇవ్వండి సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్లుప్తంగా చెప్పండి

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:– సర్, గౌరవ ముఖ్యమంత్రిగారికి మీటింగ్ కన్వేన్ చేస్తానని చెప్పినందుకు అభినందనలు అక్కడ పొలిటికల్‌గా ఇన్‌ఫ్లూయెన్స్ కలిగిన వ్యక్తులు సుమారు 260 ఎకరాలు అమ్ముకున్నారు. అటువంటి వారిని మీటింగ్ పెట్టేవరకు పోలీసు కష్టడీలోకి తీసుకుని అరెస్ట్ చేయండి హౌస్ కమిటీ కూడా అక్కడకు వచ్చి కూసింది. ఎక్స్ ఎమ్ ఎల్.ఏ అక్కడ బంగళా, 11 ఎకరాల భూమి ఆక్రమించాడు. ఇప్పుడు ఉన్నవారు పొలిటికల్‌గా మరియు గూండాలను అక్కడ పెట్టి భూములను కాపాడుకుంటున్నారు. ఇది వక్ఫ్ ప్రాపర్టీ, అక్కడ సెక్షన్ 144 పెట్టండి సర్.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:– నేను యాక్షన్ తీసుకుంటాను.

**ఎం.సి.హెచ్. అట స్థలాలను, పార్కులను కొలుకివ్వుట**

160–

*3036– సర్వశ్రీ ఎం ఎ.గఫూర్, ఎన్.నరసింహారెడ్డి, పాటూరు రామయ్య, ఎన్.రాఘవరెడ్డి, సిహెచ్. రాజిరెడ్డి, శ్రీమతి పి.భారతి (సత్తెనపల్లి):– పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1955 సం. ఎం సి హెచ్ చట్టము, 1923 సం. ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టముల ప్రకారం ఉన్నటి అటస్థలాలను, పార్కులు వేటినైనా హైదరాబాదు నగరపాలక సంస్థ వ్యక్తులకు, సంస్థలకు కొలుకిచ్చినదా;

(ఆ) స్థానిక ప్రజలు నిరసనలు తెలుపుతున్నప్పటికీ నియమ విరుద్ధంగా వాటిలో ఏవైనా బంగళాలను, కాంప్లెక్సులను నిర్మించినారా;

(ఇ) అయినచో, ఆ పార్కులను, అట స్థలాలను తిరిగి ఎం.సి.హెచ్.కి స్వాధీనం చేయటానికై తీసుకొనదలచిన చర్యలెవ్వి?

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:– (అ) అవునండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్:– అధ్యక్షా, మొదటి ప్రశ్నలో మేము ఆట స్థలాలుగాని, పార్కులుగాని లీజుకు ఇచ్చారా అని అడిగాము, సమాధానంగా అవునండీ అన్నారు. రెండవ ప్రశ్నలో వాటిలో బంగళాలు, సముదాయాలు నిర్మించినారా అని అడిగాము, లేదండీ అని చెబుతున్నారు. నేను మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేదేమంటే ఇటువంటి సత్యదూరమైన సమాధానం ఇచ్చి సభను తప్పుదోవ పట్టించవద్దంటున్నాను. వీటిలో చాలా చోట్ల ఆట స్థలాలు, పార్కులు కొంతమంది కొలుకు తీసుకుంటున్నామనే పేరుతో బంగళాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు కడుతున్నారని ప్రజాస్వీకం చాలా మంది కంప్లైంట్ చేశారు. ఇటువంటివన్నీ చాలావరకు కబ్జా అయినట్లు విజిలెన్స్ రిపోర్ట్ వచ్చింది. ఇటువంటి వాస్తవాలన్నీ సభముందు పెట్టమని మంత్రిగారికి చెబుతున్నాను. మంత్రిగారికి తెలియదేమో! ముషీరాబాద్‌లో ఆట స్థలం అంతా కబ్జా అయిపోయింది. అస్మదీయుడు కాబట్టి మంత్రిగారు ధైర్యంగా చేయకుండా ఉండవచ్చు. అస్మదీయుడే అక్కడి స్థలం లీజుకు తీసుకుని కమర్షియల్ కాంప్లెక్స్ కట్టాడు, పబ్లిక్ ప్లేస్ అది, విపరీతంగా లక్షల రూపాయలు సంపాయించుకుంటున్నారు. అదే విధంగా లుంబినీ పార్క్ పక్కన ఒక పెద్దాయన తీసుకున్నాడు, గొలీగూడవద్ద ఇంకొకాయన తీసుకున్నాడు. రకరకాలుగా వ్యక్తుల పేర్లతో, సంస్థల పేర్లతో పెద్దవారు తీసుకుంటున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పూర్తిచేయండి.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్:– నేను డీవియేట్ కావటం లేదు సర్, పొలిటికలైజ్ చేయటం లేదు. ఈ సిటీలో 210 పార్కులు ఉండాలి, కాని కనపడటంలేదు. 480 ఆట స్థలాల్నైనా ఉన్నాయా? అవి కూడా చాలావరకు కబ్జా అయిపోయాయి, లీజుకు ఇచ్చినటువంటి కబ్జా అయిపోయాయి. సత్యదూరమైన సమాధానం సభకు ఇచ్చి అంతా సజావుగా ఉందంటే చెల్లదు. లీజుకు ఇచ్చామని మీరే ఒప్పుకుంటున్నారు. దయచేసి వివరాలు సభ ముందు పెట్టండి. ఎవరెవరికి లీజుకు ఇచ్చారు, ఎంతమందికి లీజుకు ఇచ్చారు, కండీషన్స్ ఏమిటి, కండీసన్స్ వయొలేట్ చేసిన వారి మీద మీరు తీసుకున్న చర్య ఏమిటి వివరాలు ఇవ్వండి. కండీషన్స్ వయొలేట్ చేశారు, నేను ప్రూవ్ చేస్తాను, వారిని వెకేట్ చేపించండి. లీజు లేకపోయినా కొంత మంది కబ్జా చేస్తున్నారు, పత్రికలలో కూడా వచ్చాయి. ఓల్డ్ సిటీలోనే కాదు బంజారా హిల్స్, పంజగుట్ట మొదలైన చోట్ల కూడ క్రొత్తగా డెవలప్ అవుతున్న పార్కులన్నీ మాయమైపోతున్నాయని తెలుస్తోంది. దయచేసి చర్యలు తీసుకోండి. కోట్ల రూపాయలు వీలువచేసే భూములను పెద్దపెద్దవారు ఆక్రమించుకుంటున్నారు.

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:– వారు అడిగిన ప్రశ్నలో లీజుకు ఇచ్చిన పార్కులు, ప్లేగ్రౌండ్స్, ఖాళీ స్థలాలు గురించి గఫూర్‌గారు క్వోట్ చేశారు. ఖాళీ స్థలాలనే కాకుండా పార్కులను, ప్లేగ్రౌండ్‌లను కలపటం వలన ఆవిధంగా చెప్పవలసి వచ్చింది. అరవింద ఆశ్రమం కోసం ముషీరాబాద్‌లో 1991లో లీజుకు ఇచ్చాము. వారికి ఫస్ట్ ఫ్లోర్ వరకు పర్మిషన్ ఇస్తే సెకండ్ ఫ్లోర్ కూడా కట్టి బ్యాంక్స్‌కు రెంట్‌కి ఇచ్చారు. రూల్స్ వయొలేట్ చేశారు, దానిపైన యాక్షన్ తీసుకోవటానికి ఆలోచన చేస్తున్నాము. హైదరాబాదు మునిసిపల్ 11.10 కార్పొరేషన్ పరిధిలో సుమారు 11 ఖాలీస్థలాలను లీజుకు ఇవ్వడం జరిగింది.

ఉ. అందులోని టర్మ్స్ అండ్ కండీషన్స్‌ను ఒకటి, రెండు విషయాల్లో వయొలేట్ చేసిన

వారిపైన త్వరలోనే యాక్షన్ తీసుకుంటామని గౌ సభ్యులు శ్రీ గఫూర్ గారికి తెలియజేస్తున్నాను· మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో ఎవరెవరికి లీజుకు ఇచ్చామో, ఎవరెవరు రూల్స్‌ను వయోలేట్ చేశారో, ఎవరెవరు ఎన్‌క్రోచ్ చేశారో ఆ వివరాలన్నీ గౌ సభ్యులు శ్రీ గఫూర్ గారికి అందజేస్తానని మనవిచేస్తున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పోస్ట్‌పోన్ క్వశ్చన్ నెం· 7515, మేనిష్టర్ ఫర్ బి·సి· వెల్ఫేర్ అండ్ టూరిజం·

శ్రీ ఎం·ఎ· గఫూర్:– సార్··· సార్··· మేము చెప్పేదేమంటే 11 మందికి లీజుకు ఇచ్చామన్నారు· వారు రూల్స్ వయోలేట్ చేశారని మంత్రిగారు అంగీకరించారు· ఆ వివరాలు టేబుల్ మీద పెట్టమనండి· సార్, మేము క్వశ్చన్ ఇచ్చి మూడు సంవత్సరాలయింది· చాలా పలుకుబడిగల వ్యక్తులు ఈ ప్రశ్నను రాకుండా చేశారు· దీని మీద విజిలెన్స్ రిపోర్టు కూడా ఉంది· దానిని ఎందుకు పట్టించుకోవడం లేదు సార్? ప్రజల ఆస్తి మొత్తం కొల్లగొట్టబడుతుంటే మూడు సంవత్సరాల తరువాత ప్రశ్న సమాధానానికి వచ్చింది· ఇప్పుడు ఆలోచిస్తామంటున్నారు· ఏమి అడ్డం వచ్చింది సార్, యాక్షన్ తీసుకోడానికి? ముషీరాబాద్ ఒక్కటే కాదు, గౌలీగూడ ఇలాంటి స్థలాలు ఉన్నాయి సార్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గఫూర్ గారూ, మూడు సంవత్సరాల తరువాత వచ్చిందంటే మా తప్పంటారా? క్వశ్చన్‌ను అడ్మిట్ చేసేది స్పీకర్ గారు· మీరు ఇలా మాట్లాడితే ఎలా?

శ్రీ ఎం·ఎ·గఫూర్:– సార్, సమాధానం పంపకుండా ఇంతకాలం డిలే చేశారు సార్· సమాధానం పంపకపోతే స్పీకర్‌గారు ఏమిచేస్తారు సార్· సమాధానం కూడా నేను పర్‌స్యూ చేస్తే వచ్చింది· మీ ద్వారా మంత్రిగారికి మనవిచేసేదేమంటే పార్కు స్థలాలు, ఆటస్థలాలు, ఖాలీస్థలాలు సిటీలో కబ్జాకు గురవుతున్నాయి· లీజ్‌కు ఇచ్చినవే కాకుండా చాలా స్థలాలు కబ్జా చేశారు· గౌరవ ముఖ్యమంత్రి గారున్నారు· రోడ్స్ వైడెనింగ్ కోసం ఎలా టాస్క్‌ఫోర్స్ పెట్టారో దీనికి కూడా టాస్క్‌ఫోర్స్ పెట్టాలి· దయచేసి ఈ పార్కు స్థలాలు, ఆటస్థలాలు, ఖాళీస్థలాలు టాస్క్‌ఫోర్స్ పెట్టి వాటిని ప్రజలకు రెస్టోర్ చేయండి· కబ్జాచేసిన వారిమీద చర్య తీసుకోండి· లేకపోతే సిటీ అంతా నాశనం అవుతుంది· ఓల్డ్ సిటీలో ఒక్క పార్కు కూడా లేదు· దయచేసి టాస్క్‌ఫోర్స్ పెట్టి రెస్టోర్ చేయండి స్థలాలు·

శ్రీ టి·సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, ఎన్‌క్రోచ్‌మెంట్స్ రిమూవ్ చేయడం కోసం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో ఒక కోఆర్డినేషన్ కమిటీ ఉంది· ఎవరెవరు ఎన్‌క్రోచ్ చేశారో వారిని రిమూవ్ చేస్తాము· ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరినీ షీల్డ్ చేసే సమస్య లేదు· వారడిగిన వాటి గురించి చర్యలు తీసుకున్నాము ఏరకమైన ఎన్‌క్రోచర్స్‌ను రిమూవ్ చేశామో, కోర్టులో ఎన్ని కేసులున్నాయో ఈ వివరాలన్నీ గౌ·సభ్యులు శ్రీ గఫూర్ గారికి పంపిస్తాను· రూల్స్‌ను వయోలేట్ చేసిన వారిపైన తప్పకుండా చర్య తీసుకుంటామని గౌరవ సభ్యులు శ్రీ గఫూర్ గారికి తెలియజేస్తున్నాను·

## కాకినాడ వద్దగల "హోప్ ఐలాండ్"ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుట

76–

*7517– సర్వశ్రీ చిక్కాల రామచంద్రరావు (తాళ్లరేవు), ముత్తా గోపాలకృష్ణ (కాకినాడ), వి.నాగేశ్వరరావు (పిఠాపురం), కె.రాంభూపాలరెడ్డి (పాణ్యం), శ్రీమతి కోమ్మరెడ్డి జ్యోతిదేవి:– బి.సి. సంక్షేమ మరియు పర్యాటక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపెదరా:

(అ) రాష్ట్రంలో కొత్త పర్యాటక కేంద్రాలను గుర్తించి వాటిని అభివృద్ధిపరచుటకు ప్రభుత్వం ఒక పథకాన్ని చేపట్టినదా;

(ఆ) అయినచో, కాకినాడ పట్టణానికి 5 కి.మీ. ల దూరంలో సముద్రం మధ్యనున్న ప్రకృతి శోభకు పేరెన్నికగన్న "హోప్ ఐలాండ్" ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఇ) అయినచో, ప్రభుత్వం ఇంతవరకు తీసుకున్న చర్యలెవ్వి?

(శ్రీ జి.శ్యామసుందర శివాజీ):– (అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ) ముఖ్యమైన పర్యాటక స్థలాలను గుర్తించేందుకు, ప్రతి జిల్లాలోను జిల్లా కలెక్టరు చెయిర్మెనుగాను, 7 మంది ఇతర అధికారుల, అదికారేతర సభ్యులతో కూడిన జిల్లా పర్యాటకాభివృద్ధి మండళ్లను ఏర్పాటు చేసూ, 7–11–98 తేదీగల జి.ఒ.ఆర్.టి.సి.శాఖ నెం.110 జి.ఓ.లో ఉత్తరువులను జారీ చేయడం జరిగింది. పై కమిటీ "హోప్ ఐలాండ్"ను హాలిడే స్పాట్‌గా గుర్తించింది. జిల్లాలో పర్యాటక అభివృద్ధి కోసం ప్రతి జిల్లాకు రూ.10.50 లక్షల మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసింది.

శ్రీ చిక్కాల రామచంద్రరావు:– అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ పట్టణ సమీపంలో ఐదు కిలోమీటర్ల దూరంలో హోప్ ఐలాండ్ అనేది ఒక సహజసిద్ధమైన ఐలాండ్ ప్రాంతం. ఇది పొదరాబాదు సిటీ తరువాత పర్యాటక కేంద్రంగా దీనిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. దీనికి ఒక కమిటీ వేశామని, దీనిని ఒక హాలిడే స్పాట్‌గా గుర్తించామని మంత్రి గారు చెప్పారు. హాలిడేస్పాట్‌గా గుర్తిస్తే దాని అభివృద్ధికి ఏవిధమైన చర్యలు తీసుకున్నారు, ఎంత డబ్బు కేటాయించారు? 1989వ సంవత్సరంలో కూడా దీనిని ఒక పర్యాటక కేంద్రంగా తీసుకుంటామని అప్పటి గవర్నమెంట్ తెలియజేయడం జరిగింది. అయితే గత 9 సంవత్సరాలుగా ఇంతవరకు చర్య చేపట్టలేదు. ఇది సహజసిద్ధమైన పర్యాటక కేంద్రం. స్పీడ్ బోట్స్ వేయడానికి, పిక్నిక్‌లకు వెళ్లడానికి అనువైన

పర్యాటక కేంద్రం. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న కాకినాడ చుట్టుప్రక్కల ప్రాంతాలు జిల్లాలోని ఇతర ప్రాంతాల ఆర్థిక పరిస్థితి కూడా మెరుగవుతుంది దీనిని పర్యాటక కేంద్రంగా చేస్తే. సముద్రతీర మధ్యలో ఐల్యాండ్ ప్రాంతంగా ఉండడం వల్ల ఇది చాలా మంచి ఐల్యాండ్‌గా అభివృద్ధి చెందుతుంది. కాబట్టి దీనిని పర్యాటక కేంద్రంగా గుర్తించే అవకాశముందా, దీని అభివృద్ధికి ఎంత డబ్బు కేటాయించారో తెలపాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.గోపాలకృష్ణ:– స్పీకర్‌సర్, భారతదేశంలోనే సముద్రతీర ప్రాంతానికి అతి చేరువలో ఉన్న న్యామురల్ ఐల్యాండ్ ఇది. ఇప్పటికే అన్ని ప్రభుత్వాలు కూడా దీనిని పర్యాటక కేంద్రంగా గుర్తించడం జరిగింది అని చెప్పడం తప్ప దాని అభివృద్ధికి ఎటువంటి చర్యలూ చేపట్టలేదు. న్యామురల్ ఐల్యాండ్ అయిన ఈ ప్రకృతి సహజమైన చాలా చక్కటి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించి ఇప్పటివరకు నిర్లక్ష్యం చేయడం జరిగింది. మంత్రిగారు రు.10.00 లక్షలు ఇచ్చామన్నారు. అది ఏమూలకూ రాదు. దానిని ప్రత్యేకస్థాయిలో డెవలప్ చేయాలంటే కనీసం రు. 10 కోట్లు కేటాయిస్తే అక్కడ విదేశీ యాత్రికుల వలన ఫారిన్ ఎక్స్చేంజ్ కూడా వచ్చే అవకాశాలున్నాయి. అక్కడ పోర్ట్‌ల్యాండ్ కూడా డెవలప్ అయింది కాబట్టి టూరిస్టుకు కూడా బాగా వస్తున్నారు. కాబట్టి పెద్ద మొత్తాన్ని ఈ సంవత్సరమే కేటాయించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. కాకినాడలో 30 ఎకరాలలో బోట్‌క్లబ్ జలాశయం ఉంది. దానిని 15 సంవత్సరాల క్రితం పర్యాటక కేంద్రంగా గుర్తించినా కూడా అక్కడ కట్టించిన గెస్ట్‌హౌస్‌ను 15 సంవత్సరాల నుండి ఓపెన్‌చేసి రన్ చేయడం లేదు. గతంలో మేము రెండు సార్లు అడిగినప్పటికీ అప్పటి మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ రెండు సార్లు హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు దానిని ఓపెన్ చేయలేదు. దానికి కారణమేమిటని అడుగుతున్నాను.

శ్రీ జి.శ్యామసుందర శివాజీ:– అధ్యక్షా, ఈ హోప్ ఐల్యాండ్ విషయమ్ 1989–90 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ నిధుల గురించి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రాయడం జరిగింది. అయితే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను తిరస్కరించడం జరిగింది. అయితే ప్రస్తుతం ఈస్ట్‌గోదావరి జిల్లాలో రానున్న కాలంలో ఈ హోప్ ఐల్యాండ్ అనేది చాలా పెద్ద పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందడానికి పూర్తి అవకాశాలున్నాయి. నిధుల సమస్య లేదు. ఇంతేకాక నేను మొదట ప్రశ్నలకు సమాధానం చెప్పినట్లుగానే డ్వాక్రా.టి.ఒ. వారు వారి తాలూకు ప్రతిపాదనలు ఈనెల 17వ తేదీన సమర్పిస్తున్నారు. ఈ హోప్ ఐల్యాండ్‌ను నేషనల్ మార్కెట్‌ను ఆకర్షించేవిధంగా ఏమేమి డెవలప్ చేయాలనేది వారిచ్చిన రెకమెండేషన్స్‌ను పరిశీలించి వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. శ్రీ గోపాలకృష్ణ గారు తెలియజేసినవిధంగా బోట్ క్లబ్ దగ్గరున్న అతిథి గృహాన్ని ప్రారంభించడానికి వెంటనే చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.రాఘవాపాల్‌రెడ్డి:– అధ్యక్షా, జిల్లాకు పర్యాటక అభివృద్ధి మండలి చొప్పున ఏర్పాటు చేసిన విషయం ఏ జిల్లా నుండయినా మీకు సమాచారం వచ్చిందా? ఈ నాలుగు నెలలలో ఏ జిల్లాలో పర్యాటక అభివృద్ధి కేంద్రాలుగా ఏర్పాటు చేసిన పర్యాటక కేంద్రాల 11.30 లిస్టును సభముందు ఉంచుతారా? మీరు 10 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు ఉ. యివి ఏవిధంగా సరిపోతాయో ఒకసారి ఆలోచించండి, ఈ మొత్తాన్ని పెంచడానికి ఏమైనా చేయుందా?

నెక్లెస్ రోడ్డు వద్ద కల్చరల్ అడిటోరియంను ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా? టూరిజం డెవలప్‌మెంట్‌లో బస్సులను రన్ చేస్తున్నారు, వాటిలో సరఫరా చేసే మీల్స్ సక్రమంగా ఉండడం లేదు, మంచి మీల్స్‌ను పెట్టడానికి ఏర్పాట్లు చేస్తారా?

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి:– అధ్యక్షా, కోరుట్ల మండలం, నాగోలుపేట, సంఘం గ్రామాల వద్ద ఒక స్వెఫోను ఉంది, యిటువంటిది ఏరియాలో ఎక్కడా కూడా లేదు. ఎస్.ఆర్.ఎస్.పి. మెయిన్ కెనాల్ మీద మన యింజినీర్లు తమ మేధాసంపత్తినంతటినీ ఉపయోగించి అక్కడ దాన్ని నిర్మించడం జరిగింది? అక్కడకి చాలామంది ఇంజినీర్లు దేశవిదేశాల నుంచి కూడా టూరిస్టులుగా రావడం జరుగుతోంది. దాన్ని టూరిస్ట్ సెంటర్‌గా డెవలప్ చేస్తారా?

మల్లాపూర్ మండలం, గోదావరి నది ఒడ్డున శ్రీరాములవారి దేవాలయం ఉంది టూరిస్టులు అక్కడికి లక్షల సంఖ్యలో వస్తుంటారు, దాన్ని కూడా టూరిస్ట్ సెంటర్‌గా డెవలప్ చేస్తారా?

కరీంనగర్, నిజాంబాద్ జిల్లాల మధ్య గండి హనుమాన్ దేవాలయం ఉన్నది, లక్షలాది మంది ప్రజలు అక్కడికి వస్తుంటారు, దాన్ని కూడా టూరిస్ట్ సెంటర్‌గా డెవలప్ చేస్తారా? అదేవిధంగా కరీంనగర్ జిల్లాలోని వేములవాడ దక్షిణ కాశీగా పేరు గాంచింది, ఆవిషయం మీకు కూడా తెలుసు, ఎక్కడెక్కడి నుంచో యాత్రికులు లక్షల సంఖ్యలో వస్తుంటారు, ఈవిషయం గురించి యింతకు ముందు కూడా మంత్రిగార్కి చెప్పడం జరిగింది. దాన్ని కూడా టూరిస్ట్ సెంటర్‌గా అభివృద్ధి చేస్తారా?

శ్రీ జి.శ్యామసుందర శివాజీ:– అధ్యక్షా, యిప్పటివరకు ఆరు జిల్లాల్లో ఈ కమిటీలను ఏర్పాటు చేసినట్లుగా మాకు యిక్కడ సమాచారం ఉంది, 23 జిల్లాలకు గాను ఆరు జిల్లాల్లో మాత్రమే ఏర్పాటు చేసినట్లు యిక్కడ సమాచారం ఉంది. మిగతా జిల్లాల నుంచి ఫోగట్టా రావలసిఉంది. వాటికి కూడా త్వరలో కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఇంతకుముందు గౌరవసభ్యులు మాట్లాడుతూ రు.10.50 లక్షలు యిచ్చారు, అవి ఏమి సరిపోతాయని ప్రశ్నించారు, నిజమే అవి సరిపోవని మాకు కూడా తెలుసు, యిది

కేవలం యినిషియల్ అమౌంట్, తాత్కాలికంగా మేము విడుదల చేయడం జరిగింది, వారికి సమ్మకం కలిగించడానికి మాత్రమే ఈ మొత్తాన్ని విడుదల చేశాం, ప్రతి డిల్లాకు కూడా కోటిరూపాయలను కేటాయించవలసివుంది. కలెక్టర్ నుంచి ప్రతిపాదనలు వచ్చిన తర్వాత వాటిని పరిశీలించి ఏ ఏ పనులు టేకప్ చేయాలో నిర్ణయించి డబ్బులు విడుదల చేయడం జరుగుతుంది.

అదేవిధంగా గౌరవసభ్యులు టూరిజం సెంటర్లుగా డెవలప్ చేస్తారా అని అడిగారు, వారు చెప్పిన విషయాలు ముందుగా కలెక్టర్ ప్రతిపాదనల్లో చోటుచేసుకోవాలి, తర్వాత వాటిని పరిశీలించడం జరుగుతుంది. ఒకవేళ మీరు పర్టిక్యులర్స్ యిచ్చినట్లయితే, వాటి గురించి కలెక్టర్ నుంచి యిన్ఫర్మేషన్ తెప్పించుకొని టూరిస్ట్ సెంటర్లుగా డెవలప్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఇ.ప్రతాప్‌రెడ్డి:- అధ్యక్ష, మాకు కూడా అవకాశం యివ్వండి, మేము రెండు సంవత్సరాల నుంచి క్వశ్చన్ వేస్తున్నాం, సరైన సమాధానం రావడం లేదు.

శ్రీ కె.రాంభూపాల్‌రెడ్డి:- అధ్యక్ష, నేను అడిగిన ప్రశ్నలకు మంత్రిగారినుంచి సరైన సమాధానం రాలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి, షార్ట్ నోటీసు క్వశ్చన్ నెం. 9037-జడ్.

## స్వల్ప వ్యవధి ప్రశ్న

*9037-జడ్- సర్వశ్రీ పి.జనార్ధన్‌రెడ్డి, కె.సి.దివాకర్‌రెడ్డి, గాదె వెంకట రెడ్డి, కన్నా లక్ష్మినారాయణ, ఇ.ప్రతాప రెడ్డి, ఎన్.గాదిలింగప్ప, టి.డి.నాగరాజా రెడ్డి, బి.సి.గోవిందప్ప, కె.రామకృష్ణ, సిపాచ్.వితల్‌రెడ్డి, డి.చినమల్లయ్య, బి.పుల్లయ్య, పి.సారయ్య:- భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా:

(అ) పాపాగ్నినది, పెద్దేరులను అనుసంధాన పరుస్తున్న మాట వాస్తవమేనా?

(ఆ) పెదబలి ప్రాజెక్టుకు నిధులకోసం నాబార్డును అశ్రయించినప్పుడు పెదబలి ప్రాజెక్టు నుండి కందుకూరు చెరువుకు నీటిని అందివ్వగలమని ఏదేని హామీ ఇచ్చారా?

(ఇ) అయితే ఈ విషయంలో తీసుకుంటున్న చర్య ఏమిటి?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- (అ) అవునండి.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

డా. డి.ఎల్.రవీంద్రారెడ్డి (మైదుకూరు):– అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో తంబాలపల్లి నియోజకవర్గంలో కందుకూరు చెరువు ఉంది. ఈ చెరువులోకి పాపాగ్ని నది నుంచి ఒక కెనాల్‌ను రహస్యంగా త్రవ్వినా మాట వాస్తవమేనా? ఇప్పటికే దాదాపు కోటి రూపాయలను ఖర్చు చేసిన మాట వాస్తవమేనా? పాపాగ్ని నది చిత్తూరు నుంచి అనంతపూర్‌కు వచ్చి అక్కడ నుంచి కడపకు వస్తుంది. ఆల్‌రెడీ అనంతపూర్‌లో సి.బి.ప్రాజెక్టు, తర్వాత పెదబలి ప్రాజెక్టులు వచ్చాయి, పెదబలి ప్రాజెక్టు కంప్లీట్ అవుతోంది, ఈ పరిస్థితుల్లో లోయర్ రెపేరియన్ జిల్లాల్నేన అనంతపూర్, కడప జిల్లాలకు నష్టం కలిగించే విధంగా ముఖ్యమంత్రిగారి పేరవతో చిత్తూరు జిల్లాలోని పాపాగ్ని ఉపయోగించుకొని, తద్వారా మిగతా రెండు జిల్లాలకు నష్టం కలిగించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందనే కవ్వితమైన సమాచారం మాకు ఉన్నది, కావున మంత్రిగారు దయచేసి ఈవిషయంపై వివరంగా సమాధానం చెప్పాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, కందుకూరు ట్యాంకు నుంచి గతంలో ఉన్నటువంటి పాత సప్లై ఛానల్‌ను పునరుద్ధరించి క్రింద ఉన్న చెరువులకు సప్లై చేయడానికి ఛానల్‌ను త్రవ్వినా మాట వాస్తవమే. అనంతపూర్ జిల్లాలోని పెదబలి ప్రాజెక్టుకు పెద్దేరు నుంచి సర్‌ప్లస్ నీటిని తీసుకొచ్చి పెదబలికి చెందిన 2700 ఎకరాల ఆయకట్టును స్టెబిలైజ్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది. పాపాగ్ని నీటిని పెద్దేరుకు మరల్చడం లేదుగాని పెద్దేరు నుంచి పాపాగ్నిని తీసుకెళ్లి అక్కడ ఉన్నటువంటి పెదబలి డిఫెసిట్‌కు లింకప్ చేయాలని నాబార్డుకు ప్రపోజల్ చేశాం, పెదబలికి చెందిన 2700 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీమతి ఎ.వి.లక్ష్మీదేవమ్మ (తంబళ్లపల్లి):– అధ్యక్షా, ఈ పెద్దేరు ప్రాజెక్టు నానియోజకవర్గంలో ఉంది. యిక్కడినుంచి పెదబలి ప్రాజెక్టుకు నీళ్లు యివ్వాలని ప్రభుత్వానికి ఏమైనా అగ్రిమెంట్ ఉందా? నియోజకవర్గంలో వ్యాసరాయ కాలువను త్రవ్వడం జరుగుతోంది, ఈ కాలువ నీళ్లు లింకప్ చెరువులకు యిస్తారే తప్ప వేరే పరిస్థితి లేదు. ఈ కాలువ శ్రీకృష్ణదేవరాయ కాలం నాటిదని చరిత్ర చెబుతోంది, నాబార్డు నిధులు కాలువ రిపేర్లకు మాత్రమే సరిపోతాయి, పెద్దేరు ప్రాజెక్టు నుంచి పెదబలికి నీరిచ్చే ప్రతిపాదన ఉందా? అక్కడ నాలుగువేల ఎకరాల ఆయకట్టు ఉంది, కొంతభాగంలోనే ఆయకట్టు క్రింద పంటలు పండుతున్నాయి, మిగతా భూమిలో ఆయకట్టు క్రింద పంటలు పండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఇంతకుముందే ఆన్సర్ చేశాను, పెద్దేరు నుంచి పెదబలికి ఎల్.ఎం.సి.ను లింకప్‌చేసి పెదబలి క్రింద 2700 ఎకరాలను స్థిరీకరించాలనే ప్రపోజల్ ప్రభుత్వం వద్ద వున్నది. మూడు వేలకోట్ల అంచనాతో నాబార్డుకు పోస్ట్ చేశాం, ఆరకంగా పెదబలి ప్రాజెక్టు టోటల్ ఆయకట్టుకు నీళ్లు యివ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది, ఆ రకంగా కార్యక్రమాలు చేపడుతామని గౌరవసభ్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ సిపాయ్ విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– పాపాగ్ని నది నుంచి చిత్తూరు జిల్లాలో గల కందుకూరు చెరువుకు నీళ్లు తేసుకెళుతున్నారు, ఈ నది నుంచి అనావృష్టికి గురవుతున్న అనంతపూర్ జిల్లాలోని సి.జి.పి.కి.కు, పెదబలి పి.కి.కు.కు నీళ్లు వస్తాయి, అయితే మీరు ఏమి చేస్తున్నారంటే, పాపాగ్ని నది నుంచి ప్రత్యేక కెనాల్ ద్వారా నీటిని చిత్తూరుకు తేసుకెళుతున్నారు, కాబట్టి అనంతపూర్ కడప జిల్లాలకు నీరు వచ్చే అవకాశం ఉండదు. ఈ 11.30 పి.కి.కు.లు ఎండిపోతాయి; ఇప్పటికే అనంతపూర్ అనావృష్టికి గురి అవుతోంది. ఉ. ఆ కెనాల్‌ను ప్రత్యేకంగా త్రవ్వుతున్నారు. ఆ నీరు యీ పి.కి.కు.కు రాదు. కాబట్టి వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోండి? లేనట్లయితే, ఇంకా తీవ్రమైన పరిస్థితులు ఏర్పడతాయి. ఈ పి.కి.కు.లకు నీరు రాదు. రైతులకు సేద్యం చేసుకోవడానికి నీరు అందదు; కాబట్టి విరమించుకోవడానికి వీలుకుంటారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– సి.జి. పి.కి.కు. వేరు, క్యాచ్‌మెంటు స్కీములో వున్నది. పెదబటి పి.కి.కు. అనంతపూర్ జిల్లాలో వున్నది. అది డిస్ట్రిక్టు బేస్డ్ అని చిత్తూరులో వున్న పెదబలి పి.కి.కు. నుంచి అనంతపూర్‌కు డైవర్టు చేస్తున్నాం. సప్లయి ఛానెల్ ద్వారా గతంలో ఎప్పుడో కూడిపోయినది 10 చెరువులకు మాత్రమే ఫీడ్ అవుతుంది. కందుకూరు చెరువు సర్‌ప్లస్ అయితే 10 చెరువులకు నీరు వస్తుంది. అనంతపూర్ జిల్లాకు వచ్చేనీరు మాత్రం డైవర్టు చేయడం లేదు. చిత్తూరులో వున్న నీరును అనంతపూర్‌కు డైవర్టు చేస్తున్నాము అని శ్రీ విఠల్‌రెడ్డి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీమతి ఎ.వి.లక్ష్మీదేవమ్మ:– అధ్యక్షా, పెద్దేరు పి.కి.కు. నుంచి పెదబలి పి.కి.కు.కు గవర్నమెంటు కార్యక్రమము చేస్తున్నది. పెదబలి అయకట్టు అంతా ప్రస్తుతం సాగులో లేదు. మిగతా అయకట్టు సాగులోకి వచ్చేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

శ్రీ కె.రామకృష్ణ:– ఇది మూడు జిల్లాలకు సంబంధించిన విషయం. ముఖ్యంగా కందుకూరు నిండిన తరువాత, సిజి పి.కి.కు. నిండుతుంది. తరువాత పెదబలి పి.కి.కు.కు వస్తుంది. తరువాత కడప జిల్లాకు వస్తుంది. అక్కడ కూడా ఒక పి.కి.కు. కడుతున్నారు. అనంతపూర్ జిల్లాలో పత్రికలోన్ వచ్చింది. ముఖ్యంగా, కందుకూరు కాలువ నుంచి మీరు యిప్పుడు కెనాల్ త్రవ్వడం వల్ల నష్టం జరుగుతుందని ఆ ప్రజలోన్ వచ్చింది. మంత్రిగారితో కోరేది ఏమిటంటే, ఇంతకు ముందు వున్న ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరుగారు రహస్యంగా అనుమతి ఇచ్చి కాలువ పనులు చేపట్టడం జరిగింది. ఇప్పుడున్న చీఫ్ ఇంజనీరు ఆదేశాల మేరకు ఆ జిల్లా అధికారులు తనకల్ ఎం.ఆర్.వో రిపోర్టు పంపించిన ప్రకారం యీ కాలువ వల్ల అనంతపూర్‌లో సిజి పి.కి.కు.కు పెదబలి పి.కి.కు.వల్ల ఇబ్బంది జరుగుతుందని, రిపోర్టు పంపించారు. యీ రెండు విషయాలు చెప్పాలి. మంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు ఎట్లా వుంటుంది అంటే, టీవీలో చూసేవారు అనుకుంటారు సభ్యుడే తప్పు అడుగుతున్నారు – మంత్రిగారు కరెక్టుగా చెప్పుతున్నారు అనే భావన కలుగుతుంది. ఇప్పుడు కూడా వక్కగా చెప్పడమే కాకుండా మళ్లీ ఒక సమావేశం ఏర్పాటు చేసి, ఇరిగేషన్ అధికారులతో, ఎం.ఎల్.ఏలతో, కలిసి సమావేశం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. పరిష్కారం చేస్తే బాగుంటుంది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– శ్రీ రామకృష్ణగారు చెప్పినదానికి అభ్యంతరం లేదు· తంబళ్లపల్లికి గాని, పెదబలి అనంతపూర్‌కు పెద్ద తేడా లేదు· సప్లయి ఛానెల్‌కు సప్లయి కెనాల్ అని రిమాడల్ చేయడం జరిగింది· కొత్తగా డైవర్షన్ ఏమీ లేదు· అనంతపూర్ బేసిన్‌కు పెన్నేరు నుంచి నీరును తీసుకుపోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది· అనంతపూర్, చిత్తూరు చీఫ్ ఇంజనీరు, కడప చీఫ్ ఇంజనీరు మరియు రవీంద్రారెడ్డి గారిని కూడా పిలిచి సమావేశము ఏర్పాటు చేయడ్డం జరుగుతుంది· క్యాచ్‌మెంటు, కెపాసిటీ, టోటల్‌గా ఎకౌంటులోకి తీసుకుని వారికి అన్యాయం చేయకుండా చూస్తామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను·

## జీరో అవర్

Sri K.R.Suresh Reddy:- Sir, the issue pertains to the Panchayathi Raj Minister. The primary intention of the 73rd and 74th Constitutional Amendments was to bestow more and more powers on the local bodies. Keeping this in view, at the local level సర్పంచులుగానీ, క్రిందిస్థాయి ప్రజాప్రతినిధులు యీ పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి వారికి అనేక అశలు కల్పించారు· గత నాలుగు సంవత్సరాల నుంచి డిమాండు చేస్తూవచ్చారు· మొన్న ప్రభుత్వం, వారు పెట్టిన డామాండ్సులో కొన్ని కన్‌సిడర్ చేశారని ప్రకటించారు· సుమారు 16 డిమాండ్సును కన్‌సిడర్ చేశారని చెప్పారు· ఈ డిమాండ్సుకు ప్రభుత్వం ఎనౌన్స్ చేసింది కాని ఇప్పటివరకు అమలు అవుతాయోనని వారు ఆవేదనతో వున్నారు· ముఖ్యంగా, కర్నూలు జిల్లా, కల్లూరు గ్రామ పంచాయతీ రాష్ట్రంలో అన్నిటికంటే, పెద్ద గ్రామ పంచాయతి· ఈ కల్లూరు గ్రామ పంచాయతి సర్పంచ్‌గారు – శ్రీ డి·ఈశ్వరప్పగారు కొన్ని డిమాండ్సును రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నించారు· ఆ ప్రయత్నంలో భాగంగా వారు ది·17·11·96న అమరణ నిరాహార దీక్ష చేస్తే వెకేట్ చేసి, అరెస్టు చేసి వారిని పంపించడం జరిగింది· కలక్టరేటు వద్ద కూడా ధర్నా కూడా చేశారు· మళ్లీ ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆకర్షించడానికి కర్నూలే నుంచి హైదరాబాదు వరకు సుమారు 210 కి·మీ పాదయాత్ర నిర్వహించారు· పాదయాత్ర చేస్తుంటే, పెద్ద ఎత్తున ప్రజలు వారికి స్వాగతం పలికారు; సన్మానించారు· మెయిన్ డిమాండు ఏమిటంటే, కల్లూరు గ్రామం కర్నూలు టౌన్‌తో లింక్ చేశారు· ఒకప్పుడు 35 వేల జనాభా వున్న గ్రామ పంచాయతికి తుంగభద్ర రివర్ నుంచి పెద్దలు, విజయభాస్కరరెడ్డిగారు శాంక్షన్ ఇచ్చారు· 35 వేల నుంచి లక్షా 50 వేలకు పెరిగింది· This is the population of the village excluding the floating population. A lot of people from Kurnool Town do visit this village. ఎందుకంటే, కర్నూలు టౌన్ ప్రక్కన వుంది· So, there is a floating population in this village. ఇటువంటి సందర్భంలో వారు కూడా వాటర్ సప్లయి స్కీమ్స – రెండవది, ఈ గ్రామంలో చాలా కాలనీస్ వున్నాయి·

విజయభాస్కరరెడ్డి కాలనీ, తారకరామకాలనీ, రాజీవ్‌నగర్ అని కాలనీలు ఉన్నాయి· చాలా పేద ప్రజలు వున్నారు· రాష్ట్ర ప్రభుత్వం 31 మార్చి వరకు కనీసం 5 లక్షలు ప్లాంటు పంపిణీ చేస్తామని చెప్పినప్పటికీ అంత పెద్ద కల్వూరు గ్రామానికి ఒక్క ప్లాము కూడా ఇంతవరకు యివ్వలేదు· హౌసు స్నెట్స్ కావాలని డిమాండు చేయడం జరిగింది· గ్రామ పంచాయతి ఎంప్లాయీస్ వారిని రెగ్యులరైజ్ చేయాలని అడగడం జరిగింది· We request the Government to show special consideration. ఆ గ్రామపంచాయతికి ప్రత్యేక నిధులు కేటాయించి డెవలప్ చేయాలని, అక్కడ సర్పంచ్ డిమాండు చేశారు· I request the Government to consider and see that adequate funds are given so that the developmental works of these areas, particularly, that village can be taken up. సర్పంచ్‌గారు మరియు అక్కడున్న పెద్దలందరూ హైదరాబాదుకు రావడం జరిగింది·We request the Hon'ble Minister to listen to the grievances and see that their genuine demands are met with. డిమాండును త్వరలో సెటిల్ చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

డా· కోడెల శివప్రసాదరావు:- రామాయణం అంతా విని రామునికి సీత ఏమి అవుతుంది అన్నట్లు పంచాయతీలకు ఏమీ యివ్వడం లేదు అన్నారు· శాసనసభలోనే ముఖ్యమంత్రిగారు ప్రకటించారు· విన్నారు· తరువాత సర్పంచులు అందరూ బ్రహ్మాండంగా చేశారని ధన్యవాదాలు చెప్పారు·

(అధ్యక్ష స్థానంలో శ్రీ జి·బుచ్చయ్య చౌదరి వున్నారు·)

ఏమి చేయని వారు ఇప్పుడు ఏమీ చేయలేదని ప్రభుత్వాన్ని అంటున్నారు· కల్వూరు పంచాయతీకి వట్టిప్రకారంగా రావలసిన నిధులు ఇస్తామని మీ ద్వారా తెలియచేస్తున్నాను· That cannot be the criterion for allocation of funds.

11·40 శ్రీ వీ·అబ్బయ్య (ఎల్లందు):- అధ్యక్షా, ఇది పరిశ్రమల శాఖా మంత్రి గారికి ఉ· అలాగే కార్మిక శాఖా మంత్రిగారికి సంబంధించినది· రాష్ట్రంలో పెంకుల ఫ్యాక్టరీలు సంక్షోభంలో పడి అలాగే కార్మికులు వీధిన పడే పరిస్థితి ఉంది· మన రాష్ట్రంలో ప్రధానంగా తూర్పు గోదావరి, విజయవగరం, ఖమ్మం, వరంగల్, మెదక్ ఇంకా ఎన్నో ఇతర జిల్లాల్లో కూడా ఈ ఫ్యాక్టరీస్ ఉన్న మాట వాస్తవం· ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయం వల్ల కార్మికులు వీధిన పడడడే కాకుండా పరిశ్రమలు చాలా దారుణమైన పరిస్థితిలోకి మూత పడుతున్నాయి· ఇది ప్రధానంగా ఖమ్మం జిల్లాలో ఇల్లెందు సింగరేణి సంస్థలో నిరుద్యోగ యువకులు బ్యాంకుల మట్టూ తిరిగి ఎ·40, రు·50 లక్షలు అప్పులు చేసి వారికున్న ఆస్తుల ప్రకారం బ్రైబల్ ప్రాంతాలలో ఫ్యాక్టరీలు నెలకొల్పాలంటే బ్యాంకులు అప్పులు ఇవ్వడం కష్టం· వివిధ జిల్లాల్లో ఈ పరిశ్రమ గిరిజన ప్రాంతాలలో బ్రైడ్స్‌కి ఎక్కువ ఉపాధి కలిగించే పరిశ్రమ· అక్కడున్న

పరిశ్రమలకు ప్రధానంగా ప్రభుత్వ నిర్ణయాల వల్ల బలహీన వర్గాల గృహాలకు నిర్మించే దానిలో ఎక్కువ కోటా ఇవ్వకపోవడం అలాగే వీరికి ఇచ్చే పరిశ్రమలకు కరెంటు రాయితీలు కల్పించకపోవడం, వడ్డీలు ఎక్కువగా ఉండడం, వీరికి వడ్డీ రాయితీలు ఇవ్వకపోవడం వల్ల చాలా పరిశ్రమలు మూత పడ్డాయి.

గృహనిర్మాణ శాఖకు సంబంధించిన అధికారులే మధ్య దళారీల ప్రమేయం వల్ల పెంకు రు.4.00 లకు అమ్ముతున్నారు. ఈ మధ్య దళారీలను అరికడితే రెండు నుంచి మూడు రూపాయలకు ఒక పెంకు సప్లయ్ చేసే అవకాశం ఉంది. కరెంటు స్లాబ్ రేటులో పక్కా ఇళ్లకు, పెంకు ఇళ్లకు వ్యత్యాసం చూపడం లేదు. వీటి ఖర్చులో కూడా సమానంగా ఉందని చెబుతున్నారు. పెంకు ఇళ్లకు 40 శాతం ఖర్చు తక్కువ అవుతుంది. వారికి ఉన్న కలప ఇతర వనరులు ఉపయోగించుకుని చేసుకునే అవకాశం ఉంది. గిరిజన ప్రాంతాలలో పెద్ద పరిశ్రమల్నైనా, చిన్న పరిశ్రమల్నైనా అదే వారికి జీవనాధారం. కాబట్టి దయచేసి ప్రభుత్వం వారు కరెంటు స్లాబ్ రేటులో, లేక వారికి ఇచ్చే యూనిట్ రేటులో తగ్గించాలని, వడ్డీ రాయితీలు ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రధానంగా శాసన సభ్యునికి ఇచ్చే ఇళ్ల నిర్మాణంలో ఎక్కువ ట్రైబల్స్ పెంకులే కోరుతున్నారు. ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్ ఖమ్మం ట్రైబల్ ఏరియాస్‌లో, పెంకులు ఉండే ఏజెన్సీ ఏరియాల్లో పెంకులే కోరుతున్నారు. ఉదాహరణకు మా కాన్‌స్టిట్యూయన్సీలో 415 మాకు ఇచ్చారు. డి.డి.ఆర్.సి లో 415 ఇచ్చారు. స్లాబ్ నిస్పంలో ఇచ్చినప్పటికి కూడా ఒకటికి బదులు రెండు ఇళ్లు ఇచ్చి ఇతర వర్గాలకు తండాలలో కాని, గిరిజన ప్రాంతాలలో కాని ఎక్కువగా ఇచ్చే అవకాశం ఉంది. అ రకంగా ఇచ్చినట్లయితే పరిశ్రమ నిలదొక్కుకోవడానికి అవకాశం ఉంది. ఆ ప్రాంతాలలోని గిరిజనులకు ఉపయోగం జరుగుతుంది. కాబట్టి ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు:– సభ్యులు పరిశ్రమల గురించి, ఫారెస్టు డిపార్ట్‌మెంట్, హౌసింగ్ డిపార్ట్‌మెంట్ గురించి చెప్పారు. మా డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి స్పెషల్‌గా అడగమనండి. చెబుతాను. ఫలానా ఫ్యాక్టరీలో ఇబ్బంది ఉంది అని చెప్పమనండి. కరెంటు రాయితీలు అన్నారు. ఫైనాన్స్ గురించి బ్యాంకులంటే సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్. కలప అంటే ఫారెస్టు డిపార్ట్‌మెంట్‌ది. హౌసింగ్ అంటే హౌసింగ్ మినిస్టర్ చూస్తారు. జవాబు నలుగురు మంత్రులను చెప్పమంటారా? స్పెసిఫిక్‌గా ఉంటే సమాధానం చెబుతాను. ఫలానా ఫ్యాక్టరీ అని చెప్పమనండి. మాట్లాడతాను.

శ్రీమతి పి.భారతి:– అధ్యక్షా, నేను మాట్లాడబోయే విషయంలో ముఖ్యమంత్రి గారు హౌస్‌లో ఉంటే బాగుండేది సర్. ప్రధానంగా మన రాష్ట్రంలో రోడ్లు వెడల్పు చేసే సందర్భంగా మొత్తం రాష్ట్రంలో, అన్ని పట్టణాలలో పక్కా కట్టడాలే తొలగించడం చూస్తున్నాము. మేము దానికి వ్యతిరేకం కాదు. కాని దీని కారణంగా రోడ్లు వెడల్పు చేసే మనం తారు రోడ్లు వేసే సందర్భంలో పేద వారిని బలి చేయడం సరయినది కాదు. సత్తెన పల్లిలో రోడ్ వైడ్ 200 షాపులున్నాయి. ఈ 200 షాపులు మాకు సత్తెనపల్లి వచ్చేసరికి

ప్రైవేట్ స్థలాలు, పట్టాభూములు లేవు. గవర్నమెంట్ బిల్డింగ్స్ పక్కన వేసుకున్న షాపులు. ఈ షాపులు 30, 40 సంవత్సరాల నుంచి చిన్న చిన్న చేతి వృత్తులు చేస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నారు. దీనిలో అత్యధికులు ముస్లిం మైనారిటీస్, ఎస్.సి.లు, బి.సి.లు ఉన్నారు. ఈ సందర్భంలో నేను ముఖ్యమంత్రి గారి దగ్గరకు ఆ షాపుల వారిని తీసుకువచ్చి వారికి పక్కా బిల్డింగ్స్ కట్టించి షాపింగ్ కాంప్లెక్సులు ఇప్పించే ప్రయత్నం చేయమని అడగడం జరిగింది. అక్టోబర్‌లో ప్రయత్నం చేశాము. ఆ సందర్భంలోనే షాపులను తొలగించాలని ఆర్.డి.ఒ.ని పురమాయించారు. నాకు ఇప్పటికీ అర్థం కావని వారు ఆక్యుపై చేసిన స్థలాలు కూడా ఆర్ అండ్ బి వారివి. కాని రెవిన్యూ వారు విపరీతమైన వత్తిడి తీసుకు వచ్చి ప్రధానంగా ఆర్.డి.ఒ. దీని మీద కాన్‌సన్‌ట్రేట్ చేసి కక్ష గట్టి దాదాపు 5 నెలల నుంచి హెరాస్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారు మాకు హామీ ఇచ్చారు, షాపులు ఇస్తామని చెప్పారని. చెప్పినా ఆర్.డి.ఒ పట్టించుకోని పరిస్థితి. అందుకే ముఖ్యమంత్రిగారు, హౌస్‌లో ఉంటే బాగుండేది. స్వయంగా నేను వారితో రిప్రజెంట్ చేసినప్పుడు ఇస్తామని చెప్పడం జరిగింది. షాపుల వారు కూడా ఆ రకంగా ఆశలు పెట్టుకున్నారు. వారు షాపింగ్ కాంప్లెక్సులు తెచ్చుకోవడం కోసం అనేక సందర్భాలలో బ్రతిమాలడం జరిగింది. ఇది ఆర్ అండ్ బి ప్లేస్ అని ఆర్ అండ్ బి మినిస్టర్ గారి దగ్గరకు వెళ్ళి వారిని ప్రాధేయపడి అడగడం జరిగింది. గోపాల కృష్ణారెడ్డి గారు చాలా పెద్ద మనసుతో ఆలోచించి ఆర్ అండ్ బి ప్లేస్ కనుక ఆర్ అండ్ బి అధికారులతో విచారించి రోడ్ మాకు ఎంతవరకూ కావాలో తీసుకుని రోడ్‌కు పోగా మిగిలిన దానిని షాపుల వారికి ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారితో కూడా మాట్లాడి తరువాత చూస్తామని వారు ఒక లెటర్ కూడా ఇవ్వడం జరిగింది. అయితే ఆర్ అండ్ బి మినిస్టర్ గారి లెటర్ కూడా లెక్క చేయకుండా ఒక ఆర్.డి.ఒ షాపుల దగ్గరకు వెళ్ళి అనేక సందర్భాలలో అవమాన కరంగా 'ఒరేయ్, అరేయ్ అంటూ ఎవడ్రా, నీషాపు ఎక్కడ్రా' అని తిడుతూ చేతి వృత్తుల సంఘం అని వారు పేరు పెట్టుకుంటే చేతి వృత్తులా, మూతి వృత్తులా అని కామెంట్స్ చేసుకుంటూ చాలా అవమాన కరంగా వల్గర్‌గా, చౌకుబారు భాషను ఒక అధికారి ఉపయోగించి వారిని అనేక సందర్భాలలో అవమానించడం జరిగింది. అయినా సరే వారు వారి జీవనోపాధి పోతుందని, అవమానాన్ని భరించి 5 నెలల నుంచి అందరి మట్టా తిరుగుతున్నారు. అయితే ఈ నెల మొదటి వారంలో కక్ష గట్టి ఆ షాపులను తొలగించడం కోసం ప్రొక్లెయినర్స్‌ను తీసుకు వచ్చి మా జిల్లాలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్స్ నుంచి ఎస్.పి.లను, డి.ఎస్.పి లను సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను దించి ఇదే విధంగా పోలీసులతో లారీ ఛార్జి చేయించారు. ఎటువంటి బిల్డింగులన్నైనా కూల్చి వేసే అతి శక్తివంతమైన ప్రొక్లెయినర్స్‌ను తీసుకువచ్చి ఆ యంత్రాన్ని సిద్ధం చేసుకున్న సందర్భం నేను ఇక్కడ హౌస్‌లో ఉండగా వారు పాడావిడిగా రావడం జరిగింది. నేను వెళ్ళి రెండు రోజులు టైం ఇవ్వమని, మేము మరొకసారి ముఖ్యమంత్రిగారిని అడుగుతాము, వారు పెద్ద మనసుతో అంగీకరించేలా ఉన్నారు, ఒకవేళ వారు నిరాకరించినట్లయితే అప్పుడు మేమే తీసి, వేస్తాము అని మేము ప్రాధేయపడడం జరిగింది. అదే సందర్భంలో ఆర్ అండ్ బి మినిస్టర్ గారిని అడిగాను. అదే రోజున దేవేందర్ గౌడ్ గారి దగ్గరకు వెళ్ళడం జరిగింది. వారు కూడా కొత్త కలెక్టర్ గారు వస్తున్నారు, కలక్టర్ గారి ద్వారా ఆర్.డి.ఒ ను కంట్రోలు చేసే విధంగా చూస్తామని చెప్పి పంపడం జరిగింది. మా జిల్లా మంత్రిగారి వద్దకు వెళ్ళి మొర

పెట్టుకోవడం జరిగింది. ఇంతమంది మంత్రులు మాట్లాడిన తరువాత ఆర్ అండ్ బి మినిస్టర్ గారు స్వయంగా లెటర్ ఇచ్చిన తరువాత వాటిని అన్నిటిని కూడా నిర్లక్ష్యం చేస్తూ ఒక ఆర్.డి.ఒ పెత్తందారి ధోరణితో ఖవలంబించడం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. నేను రాత్రి 11.00 గంటలకు ఇక్కడ నుంచి వెళ్లే సరికి 250 మంది పోగయ్యారు. వారి జీవనోపాధి పోతుందని, వారి షాపులను కాపాడాలని ఆర్.డి.ఒ దాడి చేస్తున్నాడని జనం పోగయిన సందర్భంలో, మేము ఉంటాము అమ్మా మీరు నలబడండని అన్నప్పుడు నేను షాపుల దగ్గరకు తెల్లవారి వెళ్లడం జరిగింది. అప్పటికే పొక్లెయినర్‌తో షాపులు కొట్టేసి దాని మీద బెల్ట్ ఎక్కించి లాగేసిన సంఘటనలో నిరసన తెలుపుతూ అడ్డం వచ్చి ఏడుస్తుంటే పోలీసు, సి.ఆర్.పి లాఠీ ఛార్జ్ చేసి వారిని తరిమేశారు. దాదాపు వేయి మందిని తరిమి కొట్టారు.

11.50 ఉ. శ్రీ పి.రామస్వామి:– ఇవ్వాళ ప్రజలకు జరుగుతున్న అన్యాయం చూడండి. వారిచ్చిన వాగ్దానాలు వారే నిలబెట్టుకోలేకపోతున్నారు. పేదవారి సమస్యల గురించి చెబుతుంటే ఎవరూ స్పందించడం లేదు.

శ్రీమతి పి.భారతి:– రామస్వామి గారూ నన్ను చెప్పనివ్వండి. నేను చెప్పిన తరువాత మీరు మాట్లాడుదురు.

ఛైర్మన్:– రామస్వామి గారు మీరు కూర్చోండి.

శ్రీ కె.విద్యాధర రావు:– జీరో అవర్ మెన్షన్ చేసే సంప్రదాయం గత 17 సంవత్సరాలుగా మేము చూస్తున్నాము. జీరో అవర్ అంటే ఉపన్యాసం ఇవ్వడం కాదు.

(అంతరాయం)

శ్రీమతి పి.భారతి:– అ సందర్భంలో నేను వెళ్లి సి.ఆర్.పి. ని ఆర్.డి.ఒ ను అర్థించడం జరిగింది. షాపుల వారి తరపున అడిగాను. రెండు రోజులు టైం ఇవ్వండి లేదా రెండు గంటలు టైం ఇవ్వండి అన్నాము. వారి సామానంతా పప్పు పప్పు అయిపోయింది. పొక్లెయినర్‌తో ఎత్తి డ్రైనేజ్‌లో వేసేస్తున్నారు. అరెస్టు చేయమని అరెస్టు ఆర్డరు ఇచ్చి నన్ను లాక్కుపోయారు. మహిళా పోలీసు లేకపోతే అక్కడున్న ఎనిమిది మంది మగ పోలీసులు నన్ను పట్టుకుని ఈడ్చుకుని పోయి ఎత్తి జీపులో కూలేశారు. అక్కడున్న ప్రజల మీద లాఠీ ఛార్జ్ చేసి వారిని తరిమివేయడం జరిగింది. ఆ విధంగా 200 షాపులను ఏమీ మిగలకుండా తొలగించారు. ఏ రోజుకు ఆరోజు చేతి వృత్తుల మీద బ్రతికే వారు. తక్కువ అంచనా వేసినా కూడా రు.1.50 కోట్ల ఆస్తులు ధ్వంసం అయ్యాయి. ఏమీ మిగలకుండా ధ్వంసం చేసిన తరువాత సాయంకాలం 5 గంటల వరకు...

ఛైర్మన్:– ఒక్క నిముషం భారతి గారు. జీరో అవర్‌లో తక్కువ మాట్లాడి విషయం చెప్పాలి. అందరికీ అవకాశం రావాలి. మెన్షన్ చేసేటప్పుడు సుదీర్ఘ ఉపన్యాసం కాకుండా సమస్య చెబుతూ ప్రభుత్వ దృష్టిని ఆకట్టుకోండి. బ్రీఫ్‌గా చెప్పండి.

శ్రీమతి పి.భాగతి:– ఇక్కడ అసెంబ్లీ జరుగుతుండగా ఒక శాసన సభ్యురాలిని ఆర్.డి.ఓ బలవంతంగా మగపోలీసులతో ఈడ్పించుకుంటూ వెళ్లడం న్యాయమా? ఆర్.డి.ఓ మీద ఏమి యాక్షన్ తీసుకుంటారు? ఈ పేదలకు ఏ రకమైన న్యాయం చేకూరుస్తారు? వారికి కావలసిన వారు ఓడిగిన చోట, వారికి వ్యాపారం జరిగే చోట న్యాయంగా స్థలాలు ఇవ్వమని అడుగుతున్నాము. వారికి చక్క రూపాయలు నష్టం జరిగింది. ఒక్కొక్కరికి లక్ష రూపాయలు నష్టపరిహారం ఇప్పించమని నేను కోరుతున్నాను. ఎక్కడైనా సరే పక్కా ఇళ్లు కోల్పాయిన చోట నష్టపరిహారం ఇచ్చారు. మీకు తెలుసు. 12 సంవత్సరాలుగా వారు పన్ను కడుతున్నారు కూడా నష్టపరిహారం ఇచ్చారు. ప్రభుత్వ భూములు ఉన్నా కూడా, పట్టా భూములు ఉన్నా కూడా ఇచ్చారు. వీరు గత్యంతరం లేక అక్కడ ఉంటూ ఉంటే నిర్దాక్షిణ్యంగా వారి పొట్టకొట్టి హైటెక్ సిటీలని, హైటెక్ రోడ్లను నిర్మించేందుకు పూనుకుంటున్నారు. రేపు నూటికి తొంభై మంది ఓట్లు వేయాలి. హైటెక్ రోడ్లు ఏ పది మందికో పనికి వస్తాయి. హైటెక్ సిటీలో ఉండే వారికి పనికి వస్తాయి. పేదవారి పొట్ట కొట్టే ఈ చర్యలను న్యాయంగా ఆలోచన చేయమని వారికి న్యాయం చేయాలని, వారికి నష్ట పరిహారం ఇవ్వమని, ఆర్.డి.ఓను సస్పెండ్ చేయమని ముక్త కంఠంతో కోరుతూ 2000 మంది పోగయ్యారు. రెండు వేల మంది ప్రజలు గొంతెత్తి అరుస్తూ ఆర్.డి.ఓ ను సస్పెండ్ చేయమన్నారు. ఆర్.డి.ఓ మీద ఏమి యాక్షన్ తీసుకుంటారు? ఇప్పుడు చెప్పించండి సర్.

(అంతరాయం)

పేదవారి తరపున వెళ్లాను కాని నా స్వంతానికి కాదు. 7 గంటలు జీపులో కూర్చున్నాను. మంచినీళ్ల కూడా తాగలేదు. పేద వారు పోగొట్టుకున్న ఆస్థులకు నష్టపరిహారం ఇవ్వాలి. పేద వారికి న్యాయం చేయడానికి నేను కూర్చున్నాను. ఈ విధ్వంసానికి కారకుడైన ఆర్.డి.ఓ మీద ఏమి చర్య తీసుకుంటారు? సంబంధిత మంత్రి గారు ఇక్కడ ఉన్నారు. వారిచ్చిన హామీ మేరకు నీలబడతారా? ఆర్.డి.ఓ మీద ఏమి చర్య తీసుకుంటారు?

ఛైర్మన్:– దయచేసి వినండి. మనం అందరమూ కూడా అర్థం చేసుకోవలసి ఉంది. ఎవరికైతే అవకాశం వస్తుందో వారు జీరో అవర్‌లో మాట్లాడాలి. ఎట్ ది సేమ్ టైం అజెండా కంటిన్యూ కావాలి. దయచేసి సబ్జెక్టుని బ్రీఫ్‌గా, ఎఫెక్టివ్‌గా చెప్పవలసిన అవసరం ఉంది. ఉపన్యాసాలు చెబితే సమస్య పక్కదారి పడుతుంది.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:– గౌరవ శాసనసభ్యురాలు చాలా ఆందోళనతో చాలా విషయాలు చెప్పారు. నేను ఒకసారి కలక్టర్ గారితో మాట్లాడి ఫ్యాక్ట్స్ కనుక్కుని దీని పైన తగు విధంగా వుయ్ విల్ యాక్ట్ ఆన్ ఇట్.

శ్రీ ఎన్.నరసింహారెడ్డి:– ముఖ్యమంత్రిగారు హౌస్‌లో లేరు సర్. వారిచ్చిన హామీ వారే నిలుపుకోలేకపోతే ఎలా? చర్య తీసుకోవలసిన అవసరం లేదా?

(అంతరాయం)

శ్రీ ఎం.ఎ.గఫూర్:- ఒన మహిళా శాసనసభ్యురాలికి అవమానం జరిగింది. ఆర్.డి.ఓ ను సస్పెండ్ చేయాలి. మీరు మా రెస్క్యూకి రావాలి.

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి:- మహిళా శాసనసభ్యురాలికి అవమానం జరిగింది. ఆ ఆర్.డి.ఓ ను సస్పెండ్ చేయండి.

(సి.పి.ఐ., సి.పి.ఐ (యం) సభ్యులు, శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి ఆర్.డి.ఓ.ను సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- హోం మినిస్టర్ గారిని చెప్పమనండి సర్. దున్నపోతు మీద వర్షం పడినట్లుగా ఉంటే వారి పద్ధతి.

(అంతరాయం)

ఛైర్మన్:- దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- మైకు ఇవ్వండి సర్. హోం మినిస్టర్ గారికి ఎమీ వినబడినట్లు లేదు. భారతి గారు మరొకసారి చెబుతారు. మైకు ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీ ఎన్.నరసింహారెడ్డి:- ఒక మహిళా ప్రతినిధిని అవమాన పరచినందుకు ఆర్.డి.ఓ మీద తీసుకున్న చర్య ఏమిటి?

12.00 మ. ఛైర్మన్:- జీరో అవర్ పరిమితి మీకు తెలుసు. మీరు మెన్షన్ చేశారు. మినిస్టర్ గారు చెప్పారు. జీరో అవర్‌లో మీరు మెన్షన్ చేశారు. జీరో అవర్‌లో అక్కడికక్కడ హామీలు ఎలా వస్తాయి?

(ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం)

మీరే ఆలోచించండి.

(ఆర్.డి.వో ను వెంటనే సస్పెండ్ చేయవలసిందిగా కోరుతూ సి.పి.ఐ., సి.పి.ఐ.(యం) సభ్యులు పట్టుపట్టసాగారు)

శ్రీ ఎం.ఎ.గఫూర్:– ఆర్డీవో మీద యక్షన్ తీసుకోండి. పోలీసుల మీద యాక్షన్ తీసుకోండి.

శ్రీ డి.రాజగోపాల్:– మహిళా ఎంఎల్ఏ పట్ల ఆర్డీవో చాలా దారుణంగా వ్యవహరించారు. మీ మీద ఎటాక్ చేస్తే మీరు వూరుకుంటారా? లేడీస్ పట్ల కనీస మర్యాద లేదా?

శ్రీ టి.గోపాలకృష్ణారెడ్డి:– గౌరవసభ్యురాలు భారతి గారు చెప్పింది నోట్ చేసుకున్నాను. జరిగిన నష్టం గురించి కూడా నోట్ చేసుకున్నాను. మామూలుగా వెకేట చేయించినప్పుడు అల్టర్నేటివ్‌గా మాపించవలసి వున్నది. ఆ ప్రకారం, చట్టప్రకారం ఏవి రావాలో అవన్నీ తప్పకుండా సానుభూతితో చేస్తాము.

శ్రీ యన్.నరసింహారెడ్డి:– పోలీసులతో దౌర్జన్యంగా చేయించారు.

(సి.పి.ఐ., సి.పి.ఐ(యం) సభ్యులు తమ స్థానాలను వదలి ముందుకు వచ్చారు)

శ్రీ డి.రాజగోపాల్:– మహిళా శాసనసభ్యురాలిపై జరిగిన దౌర్జన్యం గురించి మా బాధ చెబుతున్నాము.

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:– జీరో అవర్‌లో ప్రస్తావన చేసిన దానిపైన ఆన్సర్ రాదు.

(తేవ్వ అంతరాయం)

జీరో అవర్‌లో అక్కడిక్కడ స్పష్టమైన హామీలు రాబడం కష్టం. రెవెన్యూ మంత్రిగారు కలెక్టర్ నుండి సమాచారం తెప్పించుకొని వెంటనే చర్య తీసుకుంటామని చెప్పారు. ఎవరయితే బాధితులు వున్నారో, వారికి సంబంధించి ఆర్ అండ్ డి మినిస్టర్ గారు నష్ట పరిహారం యిప్పిస్తామని చెప్పారు.

శ్రీ సిపెచ్. వాజిరెడ్డి:– మహిళా ఎం.ఎల్.ఏపై పోలీసులతో దౌర్జన్యం చేయిస్తే రక్షించారా? దీని పైన చర్య తీసుకోండి సర్. స్పీకర్‌గా తమకు పవర్స్ వున్నాయి.

(అంతరాయం)

ఛైర్మన్:– జీరో అవర్‌లో ఇంతకంటే ఆన్సర్ రాదు. దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ డి.రాజగోపాల్:– మహిళా ఎం.ఎల్.ఏ పట్ల పోలీసులు యిష్టంవచ్చినట్లు వ్యవహరించారు. ఆర్డీవో ఎంఎల్ఏను అవమానించారు. ఆయన మీద యాక్షన్ తీసుకోవాలి బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి.

ఛైర్మన్:- శ్రీమతి భారతిగారు జరిగిన విషయం సభ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. నోట్ చేసుకొని చర్య తీసుకుంటారు. ఏమి జరిగిందో తెలియకుండా హోమ్ ఎట్లా యిస్తారు?

(ఇంటరప్షన్స్)

అన్యాయం జరుగుతే యాక్షన్ తీసుకోవలసిందే.

శ్రీ సిపాఛ్. రాజిరెడ్డి:- గౌరవ మంత్రిగారు ఆల్వర్‌నేట్ ఏర్పాటు చేస్తామని లెటర్ కూడా యిచ్చారు. ముఖ్యమంత్రిగారు కాపాడతామని, రక్షిస్తామని అంగీకరించారు. రెవిన్యూ మంత్రిగారికి ఆర్‌డివో చేస్తున్న దౌర్జన్యం గురించి చెబితే చర్య తీసుకుంటామని చెప్పారు. మంత్రిగారినీ కలిసి 200 కుటుంబాల నాశనం అవుతాయి, కాపాడండంటే లెటర్ యిచ్చి ఆదుకుంటామని చెప్పారు. ఆ తరువాత కూడా రెండు కోట్ల విలువచేసే ఆస్తి ధ్వంసం చేశారు. ఆర్‌డివో నిర్దాక్షిణ్యంగా కనికరం లేకుండా కొంపలు కూలుస్తే ఎలా? లోకల్ మీనిస్టర్ గారు యినీషియేషన్ తీసుకొని పొరపాటు అని చెబుతారని ఆశించాము. రెవిన్యూ మంత్రిగారు కూడా చర్య తీసుకుంటామని చెబుతారని ఆశించాము. మంత్రులకు విలువ లేకుండా టోటల్‌గా ఆర్‌డివో యాక్షన్ తీసుకొని 200 కొంపలు కూల్చారు. వారేమన్నా అస్తులు అక్రమించారా? రెండు రోజులు టైమ్ అడుగుతే యివ్వలేదు. పోలీసులు మహిళా ఎం.ఎల్.ఏను ఎత్తి జీపులో వేసి కూర్చోపెట్టారు. ఆ పోలీసుల మీద ఏమి యాక్షన్ తీసుకుంటారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ పి.అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, తమ ద్వారా గౌరవ సభ దృష్టికి, తమ దృష్టికి ఒక విషయం తేసుకువస్తున్నాను. స్పీకర్‌గారు నవంబర్ 15, 1998 నాడు ఒక బులెటిన్ యిచ్చారు. దానిలో జీరో అవర్‌ను ఎలా వినియోగించుకోవాలో తెలిపారు.

(తీవ్ర అంతరాయం)

ఛైర్మన్:- వారిని చెప్పనీయండి.

శ్రీ పి.అశోక గజపతిరాజు:- ఈ హౌస్‌లో నాగరికతను పాటించి విషయాలను దృష్టికి తేవడం అనేది ఒకటి. నేను చెప్పిందే జరగాలి. ప్రజాస్వామ్యం పట్ల నాకే భక్తి వుంది. ఇంక ఎవరికీ లేదు అనుకునే పద్ధతి మంచి పద్ధతి కానే కాదు. అధ్యక్షా, యిస్యూ తీవ్రతను మెన్షన్ చేయవలసిన పద్ధతిలో, నాగరిక పద్ధతిలో ఎలా మెన్షన్ చేయాలనేది స్పీకర్‌గారు యిచ్చారు. One Member from each political party will be permitted to make a mention which shall be of three minutes duration. అలా ప్రవర్తించవలసి వుంటుంది. ఇక్కడ నొట్యూషన్ రాదు. ప్రజాస్వామిక

పార్లమెంటరీ వ్యవహరించే ప్రతి పార్టీ దీన్ని వాటించవలసిన కనీస బాధ్యత వుంది అధ్యక్షా. ఆ బాధ్యతను దయచేసి మీరు కూడా స్వీకరించి పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని బలపర్చడానికి తోడ్పడండని తమ ద్వారా గౌరవ సభ్యులకు, ప్రత్యేకంగా అల్లరి పెట్టే సభ్యులకు మనవి చేస్తున్నాను.

(తేవ్ర అంతరాయం)

శ్రీ యస్.రాఘవరెడ్డి:- అధ్యక్షా, సభను మరి రెచ్చగొట్టే పద్ధతిలో శాసనసభా వ్యవహారాల శాఖమంత్రి వ్యవహరిస్తున్నారు.

ఛైర్మన్:- రాఘవరెడ్డిగారూ, ప్లీజ్, కూర్చోండి.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- శాసనసభను ప్రశాంతపరచేబదులు మరింత రెచ్చగొట్టే పద్ధతిలో వ్యవహరిస్తూ, టైమ్ తాను తింటూ మేము తింటున్నామంటున్నారు. అధ్యక్షా, తమరు గమనించండి. ముఖ్యమంత్రిగారు కాపాడతామని చెప్పారు. ఆర్ అండ్ బి మినిస్టర్ లెటర్ వ్రాశారు. అదేవిధంగా కూలగొడుతూ వుంటే, లోకల్ ఎంఎల్ఏ అయిన మహిళా శాసన సభ్యురాలికి టెలిగ్రామ్ వస్తే ఆమో వెళ్లింది. ఆమె సామాన్లు సర్దుకునేదాకా అయినా ఆపండి అంటూ అడ్డం వెడితే, మహిళ అని కూడా చూడకుండా ఈ విధంగా వ్యవహరించడం ఏమి పద్ధతి? ఇది అనాగరిక పద్ధతా లేక నాగరిక పద్ధతా? ప్రభుత్వం ఎటువంటి పద్ధతులు అమలుజరపదలచుకుంది? మంత్రి గారిని అడుగుతున్నాను. జీరో అవర్ రూల్స్ చెబుతున్నారు. సభ్యుల వాక్కులను ప్రొటెక్ట్ చేయవలసింది మీరు. ఇంతకుముందు సభకు హామీ యిచ్చారు. ఎవర్నైనా మహిళను పట్టుకోవలసి వస్తే మహిళా పోలీసులు మాత్రమే పట్టుకోవాలని చెప్పారు. పురుష పోలీసులు ఈడ్చుకుపోయే పద్ధతి ఏమి పద్ధతో తెలియదు. అటువిక పద్ధతా? ఎమి పద్ధతండి యిది? ఈ పద్ధతుల్లో ప్రభుత్వం వ్యవహరిస్తే ఎలా? ఈ ప్రభుత్వంలో రూల్స్‌కు మీరు కట్టుబడి వుంటున్నారా అని అడుగుతున్నాను. మీరు మాటకు కట్టుబడి వుంటారా? రూల్‌కు కట్టుబడి వుంటారా? ఇతరులకు రూల్ గురించి చెప్పే వాక్కు మీకు ఎక్కడ వుంది?

(ఇంటరప్షన్స్)

శ్రీ పి.అశోక గజపతి రాజు:- మనందరి రైట్స్ కాపాడే బాధ్యత తమరిదే అధ్యక్షా. అయితే 'నేను ఇంకొకరి రైట్స్‌ను ఓవర్‌రైట్ చేస్తాను, హౌస్ టైమ్ వ్యర్థ చేస్తాను. నేను చెప్పిందే వేదం' అనడం మంచిది కాదు. జీరో అవర్ కేవలం మెన్షన్ చేయడానికి యిచ్చారు.

(ఇంటరప్షన్స్)

To bring an issue to the notice of the House and the Government.

12.10 సభ దృష్టికి లేవడం తప్పా? ఇదేమి పద్ధతి? సీనియర్ పార్లమెంటేరియన్స్ యిలా
మ్ర. మాట్లాడితే సభ ఏమి కావాలి? నేనేదో రెచ్చగొడుతున్నానని నాపైన నింద వేస్తున్నారు. నేను ఎప్పుడూ ఎవరినీ రెచ్చగొట్టలేదు. ఈ సభ జరగవలసిందే. సభమీద గౌరవం వున్న పెద్దలందరికీ గౌరవంగా నడిపే బాధ్యత వుందని, తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తూ వారి హక్కులను కాపాడండని కోరుతున్నాను. ఒకరి హక్కులను యింకొకరు హరించడం కాపాడడం కాదని తెలియజేస్తున్నాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి:- శాసనసభా వ్యవహారాలను మంత్రిగా ఎప్పుడు నియమించారోగాని, నియమించినప్పటినుండి గందరగోళం తప్ప ఏమీ లేదు.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- నాలుగు సంవత్సరాల తరువాత యిప్పుడు మీకు జ్ఞానం అయింది. మేము మొదటి నుండీ చెబుతున్నాము.

శ్రీ నిహాల్ చంద్ రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్.

ఛైర్మన్:- ఒక్క నిముషం. మనం జీరో అవర్‌కు సంబంధించి కొన్ని పరిమితులను విధించుకొని వున్నాము.

శ్రీ యస్.రాఘవరెడ్డి:- సభ్యుల హక్కులను కాపాడవలసింది మీరు కాదా?

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- నేను చెప్పేది వినివించుకోకపోతే ఎలా?

శ్రీ నిహాల్ చంద్ రాజేశ్వరరావు:- అధ్యక్షా.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా.

ఛైర్మన్:- దయచేసి కూర్చోండి.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- ఎలా కూర్చుంటాము? రాజేశ్వరరావుగారు మట్లాడిన తరువాత మాకు యివ్వండి.

శ్రీ నిహాల్ చంద్ రాజేశ్వరరావు:- అధ్యక్షా, శాసనసభలో నిబంధనలన్నీ తయారు చేసుకున్నది నిబంధనల కొరకు కాదు. శాసనసభలో సభ్యులు తమతమ సమస్యలను తెలియ నిబంధనల క్రింద లేవనెత్తుతారో, ఆ సమస్యలకు న్యాయమైన పరిష్కారం చేయడానికి, వర్గాలను క్రమబద్ధం చేయడానికి నియమనిబంధనలను పెట్టుకోవడం జరిగింది. నిబంధనల

కొరకు నిబంధనలు కాదు· ఒకానొక సందర్భంలో ఒక నిబంధన క్రింద చర్చ వచ్చినప్పుడు, జీరో అవర్‌లో చర్చ వచ్చినా, ఆ చర్చ మొత్తం రాష్ట్రానికి సంబంధించి వుంటే, శాసనసభ్యుల గౌరవ మర్యాదలకు, అందులోను మహిళా లోకం యొక్క గౌరవమర్యాదలకు సంబంధించినప్పుడు, తప్పకుండా మేము కానివ్వండి, యితరులు కానివ్వండి, ప్రశ్న వేసిన వారు కానివ్వండి, కేయనివారు కానివ్వండి చర్యలో పాల్గొని అవకాశం ఉపయోగించుకోవడం జరుగుతుంది· గౌరవ మంత్రిగారు తామే నియమనిబంధనలను కాపాడే పద్ధతిలో మాటిమాటికే 'ఇది ఈ నిబంధన క్రిందికి రాదు· ఇతరుల హక్కులను హరిస్తున్నారు' ఇతరుల క్లెమ్ పాడుచేస్తున్నాము అని చెబితే మా సమాధానం ఒకటే· మా హక్కును మేము ఖచ్చితంగా ఉపయోగించుకుంటాము· అందులోదనూ మహిళామణికి, మహిళా శాసనసభ్యురాలికి అగౌరవం జరిగిందని చెప్పారు· ఇట్ ఈజ్ ఏ క్వశ్చన్ ఆఫ్ ప్రివిలేజ్· డెప్యూటీ కలెక్టర్, ఆర్డీవో, ఎవరా దుర్మార్గులు? శాసన సభ్యురాలు గవర్నమెంట్ యిచ్చిన అధికారాన్ని, ఆర్డర్‌నె అమలుపరచడానికి తమ స్వంత నియోజకవర్గంలో ఇన్ దిి కెపాసిటీ ఆఫ్ లెజిస్లేటర్ యిందప్లిమెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తే, ఆమె బాధ్యతను, ఆమె కార్యక్రమాన్ని దుర్మార్గంగా అడ్డుకున్నారు· భంగపరచారు· ఇది నూటికి నూరు పాళ్లు బ్రేచ్ ఆఫ్ ప్రివిలేజ్· ఇటువంటి చర్యలకు పాల్పడిన అధికారులందరినీ బుక్ చేయండి· మేము నోటీసు యిస్తాము· బ్రేచ్ ఆఫ్ ప్రివిలేజ్ క్రింద ఫాలో అప్ చేయండి·

శ్రీ పి·అశోక గజపతిరాజు:– అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు రాజేశ్వరరావు గారు బ్రేచ్ ఆఫ్ ప్రివిలేజ్ అని అన్నారు· నోటీసు యిస్తే తమరు పరిశీలించండి, కమిటీ వుంది· I agree with him that rules are framed for the convenience of raising and discussing an isue in the House. Privileges are given for the discharge of duties without hindrance of any kind Keeping these Parliamentary Principles in mind, let us all work together. అంతేతప్ప నేను అంతకంటే సభ దృష్టికి ఏమీ తేసుకురాలేదు·

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:– పాటించే దగ్గర గొడవ వస్తుంది·

శ్రీ పి·అశోకగజపతిరాజు:– మీరు పాటించరు కనుకనే గొడవ వస్తుంది· మీరు వయసులో పెద్దలు· మీ గౌరవం కాపాడుకోండని కోరుతున్నాను·

శ్రీ యన్· రాఘవరెడ్డి:– ఇష్టారాజ్యంగా వుంది మీదంతా·

శ్రీ పి·అశోక గజపతిరాజు:– మనందరికీ ఇండివిడ్యువల్ రెస్పెక్టబిలిటీ వుంది· మీ గౌరవం తగ్గిపోతోందనేది మీ బాధ· 'జాక్ ఇన్ ది బాక్స్' లాగా వ్యవహరిస్తూ మీ గౌరవాన్ని మీరే దించుకుంటున్నారు·

(ఇంటరప్షన్స్)

Sri Asaduddin Owaisi:- Sir, let him control his wording. Who is jack in the House Sir?

శ్రీ యస్.రాఘవరెడ్డి:- శాసనసభా వ్యవహారాల మంత్రిది ఏమి చర్చతండీ?

ఛైర్మన్:- దయచేసి కూర్చోండి.

శ్రీ యస్. రాఘవరెడ్డి:- శసనసభా వ్యవహారాల మంత్రి ఇట్లా ప్రవర్తిస్తే ఈ సభ జరగడానికి వీల్లేదు.

(అన్ని ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు లేచి నిలబడ్డారు)

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- రాఘవరెడ్డిగారూ, నేను చెప్పేది వినీ తరువాత మాట్లాడండి.

Sri Asaduddin Owaisi:- Sir, it is not good on the part of Legislative Affairs Minister to talk like that. He has to apologise to the House.

ఛైర్మన్:- ఓవైసీ గారూ కూర్చోండి.

శ్రీ పి.రామస్వామి:- అధ్యక్షా, మంత్రిగారు ఏ రూల్ ప్రకారం ఇమాట అన్నారో చెప్పమనండి. వారు మమ్మలను కించపరచారు సర్.

ఛైర్మన్:- దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ పి.జనార్థన్‌రెడ్డి:- అధ్యక్షా, నాకు అవకాశం కావాలి.

ఛైర్మన్:- యిస్తాను. నేను చెప్పేది వినిపుంచుకున్న తరువాత మీ అభిప్రాయం చెప్పండి. ముందు అందరూ నిశ్శబ్దంగా వుండండి. హౌస్ ఆర్డర్‌లో వుండాలి కదా. గౌరవశాసనసభ్యురాలి మీద దాడి జరిగిందని చెబుతున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా అక్కడ వ్యవహరించారని సభ దృష్టికి తెచ్చారు. దానికి సంబంధించి కలెక్టర్‌తో మాట్లాడి చర్య తీసుకుంటానని రెవిన్యూ మినిష్టర్ చెప్పారు. ఆర్ అండ్ బి మినిస్టర్, అక్కడ ఏదైతే ప్రభుత్వం ఆదేశాలిచ్చిందో వాటిని యింప్లిమెంట్ చేసి న్యాయం చేస్తామని చెప్పారు. జీరో అవర్‌లో మెన్షన్ చేయవచ్చు. రూల్స్ అనే కాదు, అవసరాన్ని బట్టి
12.20 మారుతూ వుంటాము. 16-7-98న కొన్ని రికమండేషన్స్ మనం తీసుకున్నాము.
మ. 17-7-98వ తేదీన స్పీకర్‌గారు ఇక్కడి నుండి ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. "That replies of the Ministers to the zero hour mentions raised by

the Members have to be furnished to the concerned within a week unless they are defamatory and incriminatory in nature" అనే మనం స్పష్టంగా చెప్పుకున్నాం. ఈ సందర్భంగా నేను అధికార పక్షానికి కూడా చెపుతున్నాను. ముఖ్యమంత్రిగారు అనేకసార్లు ఎక్కడయితే అవసరం ఉంటుందో అక్కడ తప్పకుండా రోడ్లు వెడల్పు చేయాలని ఆదేశించారు. అదే సందర్భంలో ఎవరయితే నష్టపోతున్నారో వారందరికీ ప్రత్యామ్నాయ స్థలాలు ఇవ్వడం కాని, పర్మనెంట్ షాపింగ్ కాంప్లెక్స్‌లు కట్టి అక్కడ వారికి ప్రత్యామ్నాయం చూపించాలి. అయితే ఇక్కడ భారతి గారికి అవమానం జరిగిందని, ఒక గౌరవ శాసనసభ్యురాలికి అన్యాయం జరిగిందని చెప్పుతున్నారు. కాబట్టి మేరు (టెంజరీ బెంచ్‌ల వైపు చూస్తూ) అక్కడి నుండి వివరాలు తెప్పించుకొని, ఒకవేళ అధికారులు ఆమె పట్ల దురుసుగా ప్రవర్తిస్తే వారి మీద చర్య తీసుకొని, ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయండి.

శ్రీ ఎం.ఎ.గఫూర్:– లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ "జాక్ ఇన్ ది బాక్స్" అనే పదజాలాన్ని వాడారు. దానికి సమాధానం చెప్పండి...

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:–ఆయన వాడిన భాష ఎమిటి చెప్పండి? అసలు సభను ప్రశాంత పరిచే మంత్రా, రెచ్చగొట్టే మంత్రా?

(ఉభయ కమ్యూనిస్టు పార్టీల నుండి అంతరాయం)

శ్రీ డి.రాజగోపాల్:– ఆయన క్షమాపణలు చెప్పాలి.

శ్రీ ఎం.ఎ.గఫూర్:– జాక్ ఇన్ ది బాక్స్ అంటారండీ? అది న్యాయం అంటారా?

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:– ఏ రూల్ క్రింద ఆ భాషను ఆయన ఉపయోగించాడండీ?

ఛైర్మన్:– అసలు విషయాన్ని ప్రక్కదారి పట్టించకండీ. ఇక్కడ మనం రూల్స్ ప్రకారం...

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:– ఏ రూల్స్ ప్రకారం ఇది వస్తుందో మంత్రిగారిని చెప్పమనండి.

ఛైర్మన్:– రాఘవరెడ్డిగారూ, తమరు మా అందరి కంటే సీనియర్ సభ్యులు. తమరికి తెలియంది కాదు. మనకు ఉన్న రూల్స్ ప్రొసీజర్ గురించి లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గారు చెప్పారు...

శ్రీ ఎం.ఎ.గఫూర్:– అంత సీనియర్ నాయకుడినీ అవమానపరిస్తే, ఇంక ఈ సభ ఎందుకు సార్? మా లీడర్‌ని, మమ్మల్ని కించపరిస్తే, మేరు అధ్యక్ష స్థానంలో ఉండి గవర్నమెంట్‌ను కాపాడితే ఎట్లా? మీరు రూలింగ్ ఇవ్వండి ఆ భాష మంచిదో కాదో, మాకు కూడ వచ్చు. మేము కూడా మాట్లాడుతాం.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- ఆయన కంటే అయిదు ఎక్కువ అనగలం. ఆయన గౌరవాన్ని ఆయన దక్కించుకోవాలి.

శ్రీ డి.రాజగోపాల్:- ఆయన క్షమాపణలు చెప్పాలి.

శ్రీ ఎం.ఎ.గఫూర్:- మాకు కూడ వున్న లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ ఆ భాష మాట్లాడుతాడా?

శ్రీ డి.రాజగోపాల్:- ఆయన (శ్రీ ఎన్.రాఘవరెడ్డి) సర్వీసు అంత వయసు లేదు ఆయనకు...

Sri P.Ashok Gajapathi Raju:- What is it. What do they want?

(సి.పి.ఎం. పార్టీకి చెందిన గౌ.సభ్యులు వెల్‌లోకి వచ్చారు)

ఛైర్మన్:- దయచేసి కూర్చోండి..

శ్రీ పి.అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా...

శ్రీ ఎన్.నరసింహారెడ్డి:- మంత్రిగారు ఆ పదజాలాన్ని ఉపసంహరించుకోవాలి.

(శ్రీ ఎన్.రాఘవరెడ్డి మరియు ఉభయ కమ్యూనిష్టు పార్టీ సభ్యులు "లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ వాడిన భాషను ఉపసంహరించుకోవాలి" అని నినాదాలు చేయసాగారు. )

ఛైర్మన్:- ఒక్క విషయం ఏదయితే పుతంబాక భారతిగారి గురించి చెప్పారో, ఆ విషయం నుండి ఇంకొక విషయంలోకి వెళ్లిపోతున్నాం...

శ్రీ డి.రాజగోపాల్:- సార్, మంత్రిగారు బూతులు మాట్లాడుతున్నారు...

శ్రీ ఎం.ఎ.గఫూర్:- సార్, ఆ ఇష్యూలో భాగంగానే ఆయన అన్నారు. ఆమెను అవమానపరచారని చెపితే, మమ్ములందరినీ అవమానం చేశారు.

ఛైర్మన్:- వారు రూల్స్ ఆఫ్ బిజినెస్ గురించి చెపుతూ...

శ్రీ ఎం.ఎ.గఫూర్:- ఆ భాష చూడండి సార్? మేరు వినకపోతే ఎట్లా?

శ్రీ పి·అశోక గజపతిరాజు:– అధ్యక్షా, నేను ఏదో మాటలు అన్నానని వారు అవాదిస్తున్నారు· దయచేసి you get the records of the House. I do not even know what I have said. You verify the records and if there is any unparliamentary language you can expunge and bring it to our notice.

శ్రీ డి·రాజగోపాల్:– అప్పటి వరకు హౌజ్‌ను అర్‌డ్‌ర్‌ చేయండి···

శ్రీ పి·అశోకగజపతిరాజు:– హౌజ్‌ను అడ్‌ర్‌ చేయనక్కర్లేదు· Let the business get transacted. This type of holding the house to ransom is not correct. I have requested the Hon'ble Members umpteen times to behave like parliamentarians.

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:– సభను వాయిదా వేసి, రికార్డ్‌ను చూడండి· అది కనుక ఉంటే క్షమార్పణలు అయనతో చెప్పించండి· లేకపోతే మేమే చెపుతాం··· శాసనసభ వ్యవహారాల మంత్రి తీరు ఇదేనా అండీ?

ఛైర్మన్:– నేను రికార్డ్‌లు చూసి, ఈ రోజు సమావేశం ముగిసే లోపల అనౌన్స్ చేయడం జరుగుతుంది· రాఘవరెడ్డిగారు మీరు ప్రతిపక్షనాయకులుగా కూడ చేశారు···

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:– నేను, 10, 12 మంది శాసనసభ వ్యవహారాల మంత్రులను చూశాను· ఎవరూ ఇట్లా వ్యవహరించలేదు· ఈయన తప్ప· టైమ్ వెడగొడుతూ, మేము వెడుగొడుతున్నామని చెప్పడం వీరినే చూస్తున్నాను·

శ్రీ డి·రాజగోపాల్:– దయచేసి సభను వాయిదా వేయండి· రికార్డ్‌లను చూడండి·

Sri Asaduddin Owaisi:– Who is jack? Who is in the box? Let the Minister explain.

శ్రీ ఎం·ఎ·గఫూర్:– మీరు ఛైర్‌లో కూర్చొని మమ్మలందరినీ అవమానపరుస్తున్నారు·

శ్రీ జె·రంగారెడ్డి (మీర్యాలగూడ):– సార్, మా నాయకుడిని పట్టుకొని పెట్టెలో నక్క అంటాడా?

శ్రీ ఎం·ఎ·గఫూర్:– మా సీనియర్ నాయకుడిని అవమానం చేసిన తరువాత, మీరు ఎట్లా ఊరుకుంటున్నార్సు సార్?

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:– ఆయన ఇంగ్లాండ్‌లో చదివి ఉండవచ్చు···

ఛైర్మన్:– సభ ముగిసేలోగా నేను రికార్డ్‌లు తెప్పించుకొని చూసిన తరువాత, ఈ రోజు సమావేశం ముగిసేలాగా దాని మీద రూలింగ్ ఇవ్వడం జరుగుతుంది·

శ్రీ డి.రాజగోపాల్:- అప్పటి వరకు అరగంటసేపు హౌజ్‌ను అడ్జర్న్ చేసి, పరిశీలన చేయండి.

ఛైర్మన్:- అడ్జర్న్ ఎట్లా చేస్తాం? దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్.నరసింహారెడ్డి:- సార్, మా వాదనలు కూడ వినండి.

12.30 మ. శ్రీ ఎం.ఎ.గఫూర్:- ఒక సీనియర్ నాయకుడిని అవమానిస్తే ఇక ఈషహౌసులో మేము ఎందుకు ఉండటం సార్? మీరు రికార్డు చూడండి.

ఛైర్మన్:- మీరు క్వశ్చన్ చేయడం జరిగింది. రికార్డు మాస్తారు. రికార్డు చూసి ఈరోజు సమావేశం ముగిసే లోగా రూలింగు యివ్వడం జరుగుతుంది.

శ్రీ డి.రాజగోపాల్:- హౌసును ఎడ్జర్న్ చేయండి.

Sri P.Ashok Gajapathi Raju:- Any thing unparliamentary can be expunged. I have not said anything unparliamentary to our colleagues. ఏదో హౌసును ఈ విధంగా స్మాల్ చేయాలనే ఉద్దేశంతో చేస్తే ఎట్లా?

ఛైర్మన్:- తమరు పెద్దలు.

శ్రీ ఎం.ఎ.గఫూర్:- "జాక్ ఇన్ ద బాక్స్" అంటే ఏ అర్థంలో వాడేరు? మేము కూడా అదే భాషలో చెబుతాము.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి.- అదే పార్లమెంటరీ భాష అంటే చెప్పండి.

ఛైర్మన్:- మీరు క్వశ్చన్ చేయడం జరిగింది. మీ మాట కొన్ని పదాలు వాడేరని మీరు ఆరోపిస్తున్నారు. రికార్డు చూసిన తరువాత అది అన్‌పార్లమెంటరీ అని. . . .

(గౌ.సభాపతి అధ్యక్షస్థానం వహించారు.)

శ్రీ ఎం.ఎ.గఫూర్:- మా లీడర్‌ను పట్టుకుని 'జాక్ ఇన్ ద బాక్స్' అంటే ఎమిటండీ?

Mr. Speaker:- Hear me first. I will verify the records and if there is any unparliamentary and abusing language I will see that what has to be done.

శ్రీ ఎం.ఎ.గఫూర్:- పొరబాటు జరిగిందని చెప్పవచ్చు కదా? అయన మొన్న వచ్చాడు. అయనకంటే ఎక్కువ సర్వీసు ఉన్న మనిషిని ఆ విధంగా అనొచ్చా?

శ్రీ సిహెచ్.రాజిరెడ్డి:- అవమానం జరిగిందని మేము మొర పెట్టుకుంటే యిట్లా చేస్తారా?

శ్రీ డి.రాజగోపాల్:- సభను వాయిదా వేయండి సార్.

శ్రీ కె.కామకృష్ణ:- సభను వాయిదా వేయండి.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- వయసును బట్టి అయినా మాడాలి. సభ గౌరవం కాపాడాల్సిన బాధ్యత ఆయన మీద వుంది.

(Interruptions)

Mr. Speaker:- I don't adjourn the House. Let me announce one thing.

I am happy to receive the delegation headed by the Hon'ble Speaker, Hungary Parliament visiting our Assembly premises. I am happy that they are watching our Assembly proceedings from the Speaker's gallery. The delegation consisted of : 1) Dr.Janos Ader, Speaker of the National Assembly of Hungary 2) Dr.Anita Ader 3) Ms.(dr.) Anita Herczegh, M.P. 4) Mr.Gabor Agota, M.P. 5) Mr.Fernec Kosa, M.P. 6) Dr.Gyorgy Gemesesi, M.P. 7) Mr.Laszio Gyarmati, Secretary to Speaker. On behalf of the Assembly I thank the delegation for visiting our Assembly.

శ్రీ డి.రాజగోపాల్:- మా విషయం ఏమిటిసార్?

శ్రీ కె.రంగారెడ్డి:- మా నాయకుడిని అవమానించారు సార్.

Mr. Speaker:- I will verify the records. Please cooperate with the Chair, I will do ojustice. Please take your seats.

శ్రీ సిహెచ్.రాజిరెడ్డి:- ఈ మాట మీరు కూడా వినే వుంటారు.

Mr. Speaker:- You believe me, I will verify the records and do justice.

(వెల్‌లోఉన్న సభ్యులు తమ తమ స్థానాలలోకి వెళ్ళి కూర్చున్నారు.)

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- అధ్యక్షా, నేను ఏమన్నానని సభలో అగౌరవపరిచారు? మేము చెప్పాము మంత్రిగారు ఆర్థరు యిచ్చారు, 2 గంటలు కూడా ఆగకుండా సామాను సర్దుకోనీయకుండా ఈడ్చుకువోయారు అంటే, 'జాక్ ఇన్ ద బాక్స్' అంటారు. నేను నక్కనా? పెట్టెలో కూర్చుంటానా? ఆ భాష వాడేరు. ఆయన సభను ప్రశాంతపరచవలసిన మంత్రి. రెచ్చిపోయి మాట్లాడితే ఎట్లా? చట్టాన్ని, సభను కాపాడవలసిన వారు వారు.

Sri Ch.Rajeswara Rao:- We are very, very happy that the Hungary delegation is watching the proceedings of this House. We wish that they would carry with them the pleasant experiences of this august House under your Chairmanship.

We again reiterate our determination to carry forward the parliamentary democracy in the best possible manner to serve the people of our country and that is the duty we are performing here. అధ్యక్షా ఇక మన కథ. చాలా దురదృష్టకరం. ఒక అభివృద్ధి చెందిన పాశ్చాత్యదేశ ప్రతినిధులు మన ముందు కూర్చుని ఉండగా జరిగింది యిది. హంగేరీ, జర్మనీ పార్లమెంట్ను చూశాము. ఇటువంటి సందర్భాలు చాలా అరుదుగా వస్తాయి. అంతమంచి పరిణితి చెందిన దేశ ప్రతినిధులు ఉన్నప్పుడు మనం దురదృష్టవశాత్తూ చాలా దిగజారిన పద్ధతిలోకి కూరుకువోయాము. నేను మనవి చేసేది, ఒక మహిళ తన నియోజకవర్గంలో ప్రజలకు యిబ్బందికలుగుతున్న ఒక కార్యక్రమాన్ని నిలుపుదల చేయడానికి ప్రయత్నం చేస్తే, చెయ్యి చేసుకోవడం, ఆ విధంగా చేయడం చాలా తప్పు అని అంటున్నాము. అదే సందర్భంలో కోకో నిబంధనలు ఉల్లంఘించిన పాపం మాకు అంటగట్టి 'జాక్ ఇన్ ద బాక్స్' అన్నారు. Mind Mr.Minister, jack in the box is the most unparliamentary. దయచేసి, ఆ పదం ఉన్నట్లుగా మీకు నమ్మకం కలిగితే, You must stand up and apologize to this august House.

12.40 మ. శ్రీ వి.అశోకగజపతిరాజు:- అధ్యక్షా, నాపైన అభాండాలు వేస్తున్నారు. వేస్తున్నప్పుడు నాకు కొంత బాధ కలుగుతున్నది. నేను ఎవరినీ అవమానపరచ లేదు. మీరు ఇచ్చే రూలింగ్‌ను సభదృష్టికి తీసుకొని వచ్చిన మాట వాస్తవం. నూటికి నూరు పాళ్ళు వాస్తవం. అయితే కొందరు మేమే ప్రజాస్వామిక భక్తులమని, మేమే చెప్పాలని ఒక విధంగా ఇన్‌సిస్ట్ చేస్తూ వచ్చారు. ఇప్పుడు మనం ఒకరిని ఒకరు ఎంతో గౌరవంగా మాట్లాడుకొని వినగలుగుతున్నాము. ఈ అదృష్టం – సిపిఎం.రాజేశ్వరరావు గారికి ఉన్న అదృష్టం గానీ, ఇంకొకరికి ఉన్న అదృష్టం గానీ అన్ ఇంటరప్టెడ్‌గా మాట్లాడే అదృష్టం ఎందుకో నాకు కలగడంలేదు.

Sri Ch.Rajeswara Rao:- I am very sorry for that.

Sri P.Ashok Gajapathi Raju:- I am sorry for that.

Sri Ch.Rajeswara Rao:- I am sorry for that.

Sri P.Ashok Gajapathi Raju:- That's why I pointed out that the behaviour is like a jack in the box. When the spring goes, the person stands. It is a toy. There is nothing unparliamentary that I said. అస్మదీయుడు ప్రతి ఒక్కమాటకు అడ్డు తగిలితే ఇట్లాగే వుంటుంది· తమరు పరిశీలించండి· అది అన్‌పార్లమెంటరీ అంటే రికార్డుల నుండి తొలగించండి· Directly I will apoligize unhesitatingly. But if it is not unparliamentary, for wasting the time of this august House I request the Hon'ble Member also to unhesistatingly apologize to this House.

Sri Ch.Rajeswara Rao:- I am not to apoligize.

శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, హంగేరియన్ పార్లమెంటరీ డెలిగేషన్ వచ్చిన సందర్భంగా మీ ఛాంబర్‌లోకి ప్రతిపక్ష నాయకులను పిలిపించి ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది· వారు మన రాష్ట్రానికి వచ్చినందుకు, మన అసెంబ్లీని సందర్శించిన సందర్భంగా వారికి మాపార్టీ తరపున స్వాగతం పలుకుతున్నాము·

ముఖ్యంగా భారతిగారు వారి నియోజకవర్గంలో రోడ్లమీద ఇండ్లు కూలగొడుతుంటే అక్కడకు వెళ్లడం జరిగింది· ఒక రెండు గంటల సమయం ఇస్తే సామాను తీసుకోంటారని ఆర్డీవోను రిక్వెస్ట్ చేశారు· ఈ రాష్ట్రంలో ఒక సంగతి అర్థం కాదు· మనకు ఆడ పోలీసువారు ఉన్నారు· అక్కడ మహిళలు ఉన్నప్పుడు మగపోలీసులు వెళ్లి లాఠీఛార్జి చేయడం, చేతులు పట్టుకొని తీసుకొని వెళుతున్నారు· భారతిగారు అడ్డుపడి 2 గంటల సమయం ఇవ్వండి, సామాను తీస్తారు అంటే వినకుండా అరెస్ట్ చేయడం జరిగింది· జీరో అవర్లో మేము రెయిజ్ చేసినప్పుడు మూడు నిముషాలలో కంప్లీట్ చేయాలని అంటారు· అశోక్‌గారు 15 నిముషాలు వేస్ట్ చేస్తారు· రాఘవరెడ్డిగారు భారతిగారికి జరిగిన విషయాలు చెబుతుంటే, అశోక్‌గారికి వారి రాజకీయ అనుభవం అంత వయసు ఉందో లేదో గానీ వారు ఆ విధంగా మాట్లాడడం బాగాలేదు· వారు క్షమాపణ చెప్పడమే కాకుండా, సమయం వృధా చేశారని వారు మమ్మలను అంటారు· ఆయన లెజిస్లేచర్ మినిస్టర్ ఆయన ఈ 4 సంవత్సరాల నుండే ఎప్పుడూ కూడా – సి·పిఐ, సిపిఎం ఇప్పుడు తెలుసుకొన్నారు గానీ అశోక్‌గజపతిరాజు వలన హౌస్ టైం అంతా వృధా అవుతున్నది· ఆయన పాలసీ బాగా లేదు· తమరు హౌస్‌ను ఎడ్జర్న్ చేసి రికార్డులు చెక్ చేయండి· పార్లమెంటరీనా లేక అన్‌పార్లమెంటరీనా తమరే డిసైడ్ చేసి చెప్పాలని కోరుతున్నాను·

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, ఈరోజు హంగేరియన్ డెలిగేషన్ వచ్చిన సందర్భంగా ఇటువంటి చర్చ రావడం నిజంగా దురదృష్టకరమయిన విషయం. ఎందుకంటే శాసనసభ గౌరవాన్ని ఏవిధంగా శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి కాపాడాలో అదేవిధంగా మహిళా శాసనసభ్యురాలి గౌరవాన్ని ప్రభుత్వం కాపాడవలసిన అవసరం ఉంది. అది మర్చిపోయినప్పుడు గుర్తుచేయడం ఈ సభ కనీసధర్మం. దానికి ప్రతిస్పందించడం వారి ధర్మం. అది మర్చిపోయి ప్రవర్తించడం జరిగింది. సీనియర్ శాసనసభ్యులు వారు. వారికి ఇంగ్లీషు రాదు. అనేది తెలుగులో అంటే బాగుండేది. ఇంగ్లీషులో అర్థం కాని భాషలో విమర్శించడం కరక్టు కాదు. అందువలన ఎప్పుడయినా శాసనసభ్యులను విమర్శించాలని అనుకున్నప్పుడు చక్కగా తెలుగులో చెప్పమనండి. ఇంగ్లీషులో అర్థం అయినవారికి ఇంగ్లీషులో చెప్పండి. అర్థం కాని భాష ఉపయోగించడం కూడా అన్‌పార్లమెంటరీ క్రిందికే వస్తుంది. ఇది తమరు పరిశీలించాలి. డెలిగేషన్ మీటింగ్‌కు ఈ ఛోర్ లీడర్‌ను బాధ్యతగా పిలిపించాల్సిన అవసరం ఉంది. నన్ను ఎవరూ పిలవలేదు. ఇది ఎక్కడి న్యాయం. వారు రావడం మన శాసనసభ చూడడం అభినందనీయం. ప్రతిపక్ష నాయకులు వచ్చారా లేదా అనేది బాధ్యతగా గుర్తించాలని మీద్వారా మనవిచేస్తున్నాను.

Sri Asaduddin Owaisi:- Sir, the Hon'ble Member Smt.P.Bharati has raised the issue that she was mis-handled. The Members of CPI(M) have also raised the tne issue. They were protesting why she was arrested. While so, the Hon'ble Legislative Affairs Minister remarked that they are acting like a jack in the box. This particular remark has caused us agony. I request you Sir that you give a ruling whether it is unparliamentary or not. If so, let the Hon'ble Minister apologize or take back his words.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- తమరు ఆలోచించండి. కన్నానని మీ ముందే అన్నారు. ఇది అన్‌పార్లమెంటరీ కాదని అంటున్నారు. అన్న సందర్భం ఏమిటి? అయితే వీధియినా పదం వాడితే నేను కూడా అనవచ్చా? అన్‌పార్లమెంటరీ కాకపోతే నేను కూడా ఆ మాట అనవచ్చా? అంటే బాధ పడరా? చాలా సింపుల్ వర్డ్ మీరు అనేది. తాను పెద్ద కుటుంబం నుండి వచ్చి కూడా సంస్థానాధీశుల కుటుంబం నుండి వచ్చారు. వారికి ఈ చిల్లర భాష ఎక్కడనుండి వచ్చింది? ఆయనకు ఈ భాషా పేదరికం ఎక్కడనుండి దొరికింది? ఈ పద్ధతిలో ఎందుకు నేర్చుకొని వచ్చారు? మాకు అర్థం కావడంలేదు. శాసనసభ వ్యవహారాల శాఖమంత్రిగారు శాసనసభను సవ్యమయిన పద్ధతిలో అదుపులో పెట్టాల్సి ఉంటుంది. ప్రతిపక్షాలతో వ్యవహరించేప్పుడు ముఖ్యంగా, తప్పనిసరిగా వారితో కొంత సంబంధం వుండవలసి వుంటుంది. అది కాకుండా ఆయన లేవి రెచ్చగొట్టే పద్ధతి నేర్చుకొన్నారు. ఎక్కడ నేర్చుకొన్నారో నాకు అర్థం కాలేదు గానీ ఆ భాషను – తాను మూడుసార్లు లేచి రెచ్చగొట్టారు. నాయనా, శాసనసభ మంత్రిగా వుండి శాసనసభను రెచ్చగొట్టే పద్ధతి వద్దయ్యా ప్రశాంతపరిచే పద్ధతిలో వుండాలంటే అదే ఆయనకు బాధ కలిగింది. ఈ పద్ధతిలో వుంటే దయచేసి చెప్పండి ఆయన అన్న సందర్భం ఏమిటి? నేను పెట్నిలో నక్కనా?

నక్క కూసింది· నేను ప్రజలనొమ్ము ఖజానా వస్తే అందులో కూర్చున్నానా? ప్రజల డబ్బు పోగేసి తరువాత అందుకో కూర్చొని కయ్య కయ్య అంటున్నానా? ఆ డబ్బు తినుకుంటూ వుంటున్నానా? అదన్నా చెప్పండి· నేను అర్థం చేసుకొని నాకు ఉచితంగా ఉపయోగపడితే దానికి ఇట్లా మాట్లాడుతున్నారు అంటూ భరిస్తాను· నేను అలాంటిది ఏమీ చేయలేదు· ఊరకనే ఇటువంటి భాష ఎందుకు మాట్లాడుతున్నారు? ఒక సమస్య మీద మేము అడుగుతుంటే దానికి ఆవతల పెట్టి ఇంకొకటి సృష్టించే పద్ధతి ఏమిటి? ఇంకొకటి వచ్చింది· ఇది ఇంకొక విపిత్రమయిన పద్ధతి· అసలు సభ్యులకి ఈ విధంగా జరిగితే, తప్పకుండా చర్య తీసుకొంటామని కంటే అంతటితో బాగుండేది· లెజిస్లేచర్ శాఖ మంత్రిగా ఆయన గౌరవం ఇనుమడించేది· గౌరవం ఇనుమడించే బదులు సభాసమయం వృధాచేసి ఇంకొ సమస్య సృష్టించే పద్ధతి ఏమిటి? శాసనసభ వ్యవహారాల పద్ధతి, రూలింగ్ చెప్పే పద్ధతి నేను అర్థం చేసుకోలేక పోతున్నాను·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఒక గంట సమయం వృధా అయింది· ఈ విషయం మీద చర్చించాము· ఈరోజు వాంగేరియన్ డెలిగేషన్ వచ్చిన సందర్భంగా మీరు సమావేశం ఏర్పాటు చేశారు· ఇది రాష్ట్ర శాసనసభ గౌరవప్రతిష్ఠలు పెంచడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది· ఈ సందర్భంలో మమ్ములను కూడా పిలిపించినందుకు ఈ 12·50 మ· సందర్భంగా స్పీకర్ పోర్ట్ తరఫున మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను· అయితే స్పీకర్ గ్యాలరీలో వారందరూ కూర్చున్న సందర్భంలో ఈ సంఘటన రావడం దురదృష్టకరం· ఒక విషయం మాత్రం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను· శ్రీమతి భారతి గారు జీరో అవర్‌లో ఒక ఇష్యూ రెయిజ్ చేసారు· ఏ రకంగా వారిని అరెస్ట్ చేసారో, ఏ రకంగా ఆమెను ఆడపోలీసులు లేకుండా మగపోలీసులు జీపులోకి ఈడ్చుకుంటూ తీసుకువెళ్లి పోలీసు స్టేషన్‌కు తీసుకు వెళ్లారో చెప్పారు· శాసనసభ్యురాలి పట్ల ఆ రకంగా ప్రవర్తించడం అనేది తీరని తప్పు· దీనిని తీవ్రంగా ఖండించవలసిన అవసరం వుంది· దీనికి బాధ్యుల్నెన ఆర్·డి·ఒ· పైన చర్య తీసుకోమని శాసన సభ్యురాలు కోరుతూ వుంటే సి·పి·ఎం వారు కూడా ఇ డిమాండ్ చేస్తూ వుంటే వారినుంచి దానికి సరియైన సమాధానం రావాలి· సమాధానం ఇవ్వకుండా కాలయాపన చేసారు· సి·పి·ఎం· పార్టీవారు ఒక సిద్ధాంత పరంగా క్రమశిక్షణను పాటిస్తూ వుంటారు·

పెద్దలు రాఘవరెడ్డిగారు శాసనసభా వ్యవహారాల శాఖమంత్రి అశోక్ గజపతి రాజు గారిని వివరణ కోరితే, వారిని శాంతింపచేయడానికి ప్రభుత్వపరంగా వారు ఆన్సర్ ఇవ్వాలి· శాంతింపజేయకుండా చెప్పగొట్టే విధంగా ఒక ఇంగ్లీషు పదం వాడారు· తప్పో ఒప్పో నిర్ణయించాలి· 'జాక్ ఇన్ ద బాక్స్' అన్నారు· అది పార్లమెంటరీ క్రిందకు వస్తుందా, అన్‌పార్లమెంటరీ క్రిందకు వస్తుందా అనేది స్పీకర్‌గారు చెప్పాలని కోరుకుంటున్నాను·

శ్రీ మహమ్మద్ ఖమానుల్లాఖాన్:– సర్, ఒక ఎం·ఎల్·ఎ·ను కించపరిచే విధంగా మాట్లాడితే ఎట్లా? మంత్రిగారు అస్యూరెన్స్ ఇచ్చి వుంటే బాగుండేది· శాసన సభా వ్యవహారాల మంత్రి ఒక గంట సమయాన్ని సర్వ నాశనం చేశారు· మాట్లాడితే లేచి బుక్స్ తీస్తారు, ఏదో మాట్లాడతారు· మీరు జీరో అవర్‌ను అలా చేస్తున్నారు· వారు మెన్షన్ చేసిన తరువాత ఒక్కమాటలో చెప్పేస్తే సరిపోతుంది· వారు ఒక సీనియర్ మెంబర్‌ను 'Jack in the box అన్నారు· కాని ఇప్పుడు 'Horse in the paddock' వచ్చేసింది· మీరు విచారించి చెప్పండి· ఇది అన్‌పార్లమెంటరీ·

శ్రీ ఆర్.చంద్రశేఖర్ రెడ్డి:– సర్, అశోక్‌గజపతిరాజు గారు లెజిస్లేటివ్ ఎఫెయిర్స్ మినిస్టర్‌గా మార్నింగ్ 7 గంటల నుండి హౌజ్ ఎడ్జర్న్ అయ్యే వరకు కష్టపడే తీరును చూస్తున్నాము. నిజంగా ఈ సభ రూల్స్ ప్రకారం, పార్లమెంటరీ ప్రకారం నడవాలని తపనతో స్పీకర్‌గారికి సహకరిస్తూ వుంటారు.

(ప్రతిపక్ష సభ్యులు నుండి తీవ్ర అంతరాయం)

మీకు ఓపిక లేదు, సహనం లేదు. సర్, నేను తమరి అనుమతితో మాట్లాడుతున్నాను అవతలివైపు పెద్దలు లేస్తే మేము గౌరవంగా వుంటాము. లెజిస్లేటరీ అఫైర్స్ మినిస్టర్‌గా అయన రూల్స్, పార్లమెంటరీ డీసీయేట్ కాకుండా వుండాలని ప్రయత్నిస్తూ వుంటారు. He is the first person to uphold the dignity and decorum of this august House. అదే విధంగా ఈవాళ అయన అన్న పదాన్ని చూస్తే, ఒకసారి ఎమన్నారో కాని, ఒకటికి 10 సార్లు సభ్యులు గుర్తు చేస్తున్నారు. కొంతమంది ప్రివోక్ చేస్తున్నారు. "This is unparliamentary." దీనిని మార్చాలి. బాధపడిన వారు సర్దుకున్నా, ప్రక్కనున్నవారు ప్రివోక్ చేసే విధానం మంచిది కాదు. నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. రికార్డ్స్ చూసి నిజంగా అన్‌పార్లమెంటరీ వుంటే తీసివేస్తామని అన్నారు. ఆ విషయాన్ని ఇంకా పొడిగించి చేయడం మంచి పద్ధతి కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి.అశోక గజపతిరాజు:– అధ్యక్షా, హౌజ్‌ను పెండమోనియమ్‌లోకి తీసుకు పోవాలనే ఉద్దేశ్యం ఎవరికీ వుండదు. సిట్యువేషన్ ఎంత 'క్రిటికో' అయినా, ఎంత కష్టదాయకమైనా అందరూ కలిసి గౌరవ శాసన సభ్యులుగా మర్యాదను ఇచ్చిపుచ్చుకుని మనం సమస్యను పరిష్కరించడం కోసం ప్రయత్నం చేస్తూ వుంటాము. ఇష్యూ ఏమిటి వచ్చిందంటే, జీరో అవర్‌లో గౌరవ భారతిగారు ఒక మెన్షన్ చేశారు. జీరో అవర్ మెన్షన్ గ్రైండెన్స్ కొరకు తమరు ఒక బులెటిన్ కూడా ఇచ్చారు. ముగ్గురు మంత్రులు వారికి సమాధానం ఇచ్చారు. అయినా సంతృప్తి పడలేదు. దానితో తమరు ఇచ్చిన ఈ బులెటిన్ నోటీసు సభదృష్టికి తీసుకొచ్చాను. దురదృష్టం అనుకోవాలో ఏమో కాని నా ముఖం కనిపించేసరికి కొందరికి మంటగా వుంటుంది. ఒక సెన్టెన్స్ చెప్పే ముందే వారు లేచిపోతారు. ఇది ఏమో కానీ, అసలు పార్లమెంటరీ బిహేవియర్ కానే కాదు This is the problem. నేను ఎవరినీ కించపరచడం కాదు. It is something called 'Figure of Speech'. దాని ప్రకారం చెప్పాను కాని ఎవరినీ కించపరచడం నా వుద్దేశ్యం కానే కాదు. అందుకని నేను ఇంకొక అఫర్ చేసాను. నేను మాట్లాడింది ఏదైనా తమరు తప్పుగా భావిస్తే Unconditionally without any resolution I will apologize to this august House. అది కూడా చెప్పాను. దాంట్లో ఇంకొక విషయం కూడా క్లోడీకరించాను. తెలియకో, తెలిసో, ఇంకా ఎవరైనా హౌజ్ సమయం వృధా చేస్తే వారు కూడా అపాలజైజ్ చేయాలని అన్నాను. ఇది తప్పా?

(అంతరాయం)

ఓపిక పెట్టుకోవాలి· జనార్ధన్‌రెడ్డిగారు నేను మాట్లాడుతున్నప్పుడు మధ్యలో మాట్లాడితే He is a gentleman. He has all the respect for the Parliamentary Proceedings. శ్రీ గజపతిరాజు చెయ్యివేసి తమరి ఐ క్యాచ్ చేయగలిగాడు· దేముడు మాకు ఆ కదృష్టం కలిగించారు· అది వాస్తవం· ఏమి న్యాయం ఇది· మనకు అందరికీ సమాన న్యాయమే కదా? మనకు సమాన న్యాయం వున్నపుడు మనమందరం అందరి గౌరవాన్నికాపాడుతూ తమరి గౌరవం కూడా కాపాడితే This will become meaningful Democracy. అంతే చెబుతున్నాను తప్ప రాఘవ రెడ్డి గారిపైన ఎటువంటి దురభిప్రాయం లేనే లేదు· He is a senior Member. We all know it. ఆ మాత్రం తెలుగు నాచేత ఆయనే కదా మాట్లాడించగలుగుతున్నారు· ఇది ఆయన ప్రోత్సాహమే కదా I have nothing against him in person. I have all the respect for him in person. అయితే We all have a 'Parliamentary Behaviour' to behave. రాజేశ్వరరావుగారు చెప్పారు Spirit of the rule is more important than the rule. I do agree with that. But let us run this House in a systematic way, which will be meaningful to the people of the State. అంతే తప్ప, అంతకన్నా నేను మరేమి చెప్పాలే?

శ్రీ ఎన్·రామిరెడ్డి:– సర్, ఆయన రూల్స్ ప్రకారం చెబితే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు· సర్, ఆయన ఇన్ని మాటలు మాట్లాడాక మాకు కూడా మాట్లాడే హక్కు వుంటుంది· ఆ రూల్స్ చెబుతున్నారు సర్· ఇప్పుడు అన్న మాట ఆ రూల్స్‌లో వుందా? ఎక్కడ వుందో చూపించమనండి· అది రూల్ చెప్పానట్లా? రూల్ చెబుతూ ఒక మాట అనేసి, ఇది రూల్ చెప్పే పద్ధతి అంటే ఎట్లా? అటువంటి చిలిపి మాట నాకు రాక కాదు· అదేమైనా పెద్ద పనా? సభా గౌరవం కారణంగా నేను ఆ మాట రాకుండా ఆగాను· నేను పెప్పేది, రూల్ కోట్ చేయండి· ఒకసారికి 4 సార్లు చెప్పండి· నాకు అభ్యంతరం లేదు· కాని ఇటువంటి కామెంట్లు, చిలిపి మాటలు మాట్లాడితే మీ వ్యక్తిగత గౌరవం కూడా పోతుంది·

భారతిగారి విషయం తమ దృష్టికి తీసుకువచ్చాం· భారతిగారు ఒక మహిళ· అదే కాక ముఖ్యమంత్రిగారు ఆపుతామని అన్నారు· ఆర్·డి·ఒ· గారు వచ్చి కూలగొడుతున్నారు· వెంటనే టెలిగ్రామ్ ఇస్తే ఆమె ఇక్కడ నుండి పరుగెత్తుకు పోయింది· 2, 3 గంటలు ఆగండి, వారు సామాన్లు సర్దుకోనేయండని ఆమె కోరింది· ఆ తరువాత కూలగొట్టవచ్చునని కూడా అన్నారు· పొక్రెయినర్‌తో గుంజుతుంటే, చెబుతుంటే వినరు, ఇదేమి అన్యాయమని అన్నారు· మహిళలను అరెస్టు చేయాలంటే మహిళా పోలీసులే వచ్చి
1·00 మ· అరెస్టు చేయాల్సినదిగా ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం అనేక సార్లు సభలో అనౌన్స్ చేశారు· రాత్రిపూట మహిళలను పోలీసు స్టేషన్స్‌లో పెట్టమని సభ ముందు హామీ

ఇచ్చారు. కానీ అక్కడ మహిళావోలేసులు లేకుండా ఆమెని ఈడ్చుకొంటూ తీసుకు వెళ్ళి వోలేసుస్టేషన్లో బంధించారు. ఇదేమి పద్ధతి. ఆ సభ్యురాలు చేసిన తప్పేమిటి? సభ్యురాలి హక్కులకు భంగం జరిగింది. మీరిచ్చిన ఆర్డరు ఆమలు జరుగిచా? నాలుగు గంటల సేపు కూర్చోవేతను ఆపాల్సినదిగా ఆమె కోరింది. మీరిచ్చిన ఆర్డర్లను ఆమె అమలు జరుప మన్నది. అయినప్పటికీ వారు వినకుండా కొంపలు కూలగొట్టారు. అక్కడ ఉన్న వారు సామాన్లని కూడా సర్దుకొనివ్వలేదు. మీకు ఓపిక లేకపోతే లేకపోవచ్చు. కొంప కూలిపోయిన వాడి కోపాన్ని మీరు రాబోయే 5, 6 మాసాలోగ్గా చవిచూస్తారిని తెలియ జేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– రాఘవరెడ్డి గారు మీరు కూర్చోండి. O.K. I will go through the records and verify about that word used by the Minister. I will let you know.

(అంతరాయం)

శ్రీ ఎం.ఎ.గఫూర్:– ప్రివిలేజ్ నోటీస్ ఇస్తాము.

మిస్టర్ స్పీకర్:– మీరు ఇస్తే ఇవ్వండి. మీరిస్తే నాకేమీ అభ్యంతరం లేదు. The issues under rule 304 posted for the day are postponed.

శ్రీ పి.రామస్వామి:– అధ్యక్షా, నేను చెప్పబోయే అంశం రెవిన్యూ మంత్రికి సంబంధించింది. కోరుట్ల గ్రామ నడిబొడ్డున ఒక ఎకరం 13 గుంటల అగ్రికల్చర్ శాఖకి సంబంధించిన స్థలం ఉంది. దానిని మన మునిసిపల్ మినిస్టర్, అగ్రికల్చర్ మినిస్టర్, రెవిన్యూ మినిస్టర్‌తో మాట్లాడి మునిసిపల్ వారు తమ భవన సముదాయాన్ని కట్టుకోడానికి ఇవ్వమని అడిగారు. ఆ ప్రభుత్వాన్ని ప్రభుత్వానికి పనికొచ్చే విధంగా వారు అడిగితే వారికి ఇవ్వండం లేదు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆ ల్యాండ్‌ని 15వ తేదీన ఆక్షన్ వేయడానికి గాను జి.ఓ.నెం. 94 ప్రకారంగా నిర్ణయం చేశారు. ఈ స్థలాన్ని అమ్మనీయకుండా జి.ఓ.ని క్యాన్సిల్ చేయాలని కోరుతున్నాను. ఈ స్థలం ప్రభుత్వంది. ప్రభుత్వ మునిసిపాలిటీకి అవసరమున్న దృష్ట్యా ఈ స్థలాన్ని అమ్మనీయకుండా చర్యలు తీసుకోండి. 15వ తేదీన జరుగబోయే ఆక్షన్‌ని ఆపాల్సిందిగా రెవిన్యూ మంత్రిని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, సభ్యులు శ్రీ రామస్వామి చెప్పింది నోట్ చేసుకున్నాను. మిగతా పరిక్యులర్స్ కూడా అడిగి తీసుకొని నేను కలెక్టర్‌తో మాట్లాడతాను.

శ్రీ పి.రామస్వామి:– 15వ తేదీన ఆక్షన్ తేదీగా నిర్ణయించారు. ఆక్షన్‌ని ఆపమనండి. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకొన్నా దానిని తరువాత కూడా అమలు చేయవచ్చు కదా. చాలా విలువైన భూమి అది. మునిసిపలు వారు భవనసముదాయాన్ని నిర్మించుకొంటామని అంటున్నారు. కలెక్టరుతో మంత్రిగారు మాట్లాడి ఆపాలని, జి.ఓ. ని వెంటనే క్యాన్సిల్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి·దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, నేను విషయం తెలుసుకోవాలి· తెలుసుకొంటాను· ఇప్పటికిప్పుడే ఆక్షన్ తీసుకోవడమంటే నేనెట్లా చెపుతాను· అసెంబ్లీలో అడిగిన వెంటనే ఎట్లా చెప్పగలుగుతాను·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, నేను చెప్పబోయే అంశం వక్ఫ్ మంత్రికి సంబంధించింది· ఆయన సభలో లేరు· ఎవరైనా నోట్ చేసుకోవాల్సినదిగా కోరుతున్నాను· యూసఫ్‌గుడాలో సర్వేనెం·49లో 4 ఎకరాల 27 గుంటల వక్ఫ్ ప్రాపర్టీ ఉంది· దీనిని 'ఫక్ఖల్ ముల్క్ మక్బరా'గా అంటారు· ఇది అన్యాక్రాంతం అవుతోంది· పోయిన సంవత్సరం నేను ఇదే సభలో చెప్పాను· అప్పుడు వక్ఫ్ మంత్రిగా ఉన్న శ్రీ బషీరుద్దీన్ బాబూఖాన్ పర్సనల్‌గా వెళ్లి ల్యాండ్ గ్రాబర్స్‌ని రిమూవ్ చేసి వక్ఫ్ బోర్డు వారు పొసెషన్‌లో తీసుకొన్నారు· మళ్లీ వక్ఫ్ బోర్డు వారు ల్యాండ్ గ్రాబర్స్‌కి పొసెషన్ ఇచ్చారు· ఇది చాలా విలువైన భూమి· దీనిని కాపాడడానికి వెంటనే చర్యలు తీసుకొని ఒక వారము రోజుల్లో తెలియజేస్తే బాగుంటుందని తెలియ జేస్తున్నాను·

Sri P.Ashok Gajapathi Raju:- I have noted down the statement made by the Hon'ble Member and I will bring it to the notice of my colleague for necessary action.

Sri Asaduddin Owaisi:- Sir, this issue is pertaining to the Pollution Control Board. Many a time, I have personally gone and represented to the Pollution Control Board that the environment in the whole Hyderabad City is being destroyed. In this regard, I have cited so many examples that a large number of factories - rice mills, dall mills - are emitting the black smoke and this is falling on the nearby houses, as a result, many people are suffering from different diseases. Secondly, Sir, there is no co-ordination between the Pollution Control Board and the Municipal Corporation of Hyderabad. A lot of garbage is being dumped in Golkonda area and inspite of my numerolus representations to the District Collector, there is no response. The Pollution Control Board is not looking into such matters. It does not have enough powers to exercise. Through you, I request the Government to empower the P.C. Board so as to become strong and powerful and to stop dumping all the garbage in important public places. The factories which are emanating the black smoke should be removed from the residential areas.

Mr. Speaker:- Anything from the Government.

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు లెవ్పిన విషయం నోట్ చేసుకున్నాను. వొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతోనూ, మా మునిసిపల్ అధికారుల తోనూ మాట్లాడి ఆ విషయం పరిష్కరిస్తాను.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:-అధ్యక్షా, నేను లెవ్పదోయే విషయం దేవాదాయ శాఖ మంత్రిగారికి సంబంధించింది. కడప జిల్లా ఓబులవారిపల్లి మండలంలో ఎర్రగుంట్ల కోట అనే గ్రామంలో గుండాల నీలకంఠేశ్వరస్వామి ఆలయం ఉంది. దానికి సంబంధించి వెన్నకోట గ్రామంలో 49.92 ఎకరాల భూమి ఉంది. బాలరెడ్డిపల్లి గ్రామంలో 30 ఎకరాల భూమి ఈ దేవాలయానికి సంబంధించింది ఉంది. 10-3-1944 లోనే రిజిస్టర్ అయిన పట్టా పుస్తకాలు కూడా ఉన్నాయి. అయితే కొంతమంది భూ కబ్జాదారులు ఈ భూములన్నిటినీ 1.10 ఎకరాలు ఆక్రమించుకుని వాళ్లే అనుభవిస్తున్నారు. దేవాలయానికి ఒక్క రూపాయి కూడా ముట్టడం లేదు. ఇటీవల కౌలు విషయమై వేలం పాట పెట్టారు. 25-11-1995న వేలము వేయడానికి నిర్ణయించి వాళ్లే వేలము వేసుకున్నారు. అయితే గతంలో దేవాదాయ శాఖ మంత్రిగా వున్నటువంటి శ్రీ సింహాద్రి సత్యనారాయణగారు, అలాగే ప్రభుత్వ సెక్రటరీ ఎస్.రంగారెడ్డిగారు ఈ భూ కబ్జాదారులకు స్టే ఉత్తర్వులను యిచ్చారు. ఆ ఉత్తర్వులు నెం.16/678/11/96, డేటెడ్ 26-11-96. ఈ స్టేను మాచిన తరువాత దేవాలయ కమిటి వారు కోర్టుకు వెళ్ళారు, అదే విధంగా భూ కబ్జాదారులు కూడా కోర్టుకు వెళ్ళారు. దావా నెంబరు ఐ.ఇ./1040/951039/95. అయితే కోర్టు 13-10-1998న దేవస్థానానికి అనుకూలంగా తీర్పు యిచ్చింది.

ఈ దేవాలయ భూములను కాపాడాలన్న ఉద్దేశ్యంతో ఎస్.వాసుదేవ శర్మ టెంపుల్ కమిటీ ఛైర్మన్‌గా వున్నారు. భూ కబ్జాదారులు ఈ ఆలయ కమిటీనే ఛేంజ్ చేయాలన్న ఉద్దేశ్యంతో తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు.. ఈ విషయమై హైదరాబాదు నుంచి కమీషనరుగారు అక్కడికి విచారణ నిమిత్తం సంజప్ప అనే అధికారిని పంపించడం జరిగింది. అయితే ఎంక్వయిరీకి వెళ్లిన అధికారి అక్కడి ఆలయ మండలి ఛైర్మన్‌నుగానీ, గ్రామాధికారులనుగానీ, సంబంధిత ఇతరులెవరినీ ఎంక్వయిరీ చేయకుండా, భూకబ్జాదారులను కలసి వెనుకకు రావడం జరిగింది. ఈ విషయాన్ని పేపర్లలో పెద్దఎత్తున బాక్స్‌లు కట్టి వార్తలు ప్రచురించడం జరిగింది. ఈ రోజు దేవాలయంలో దేవుడికి దీపం పెట్టే అవకాశం కూడా లేకుండాపోయింది. దాదాపు 95 ఎకరాల భూమి భూకబ్జాదారులచే అనుభవించబడుతోంది. ఈ విషయమై ఎంక్వయిరీ చేయడానికి వెళ్లిన అధికారులను కూడా, అక్కడి వారు తప్పుతోవపట్టిస్తున్నారు. గతంలో స్టే కూడా భూకబ్జాదారులకు అనుకూలంగా ఇవ్వడం జరిగింది. మరి ఈ విధంగా జరగడానికి ప్రభుత్వ సెక్రటరీ, అనాటి దేవాదాయశాఖ మంత్రి ఎందుకు పాలుపంచుకోవలసి వచ్చిందో? అలా ఎందుకు వ్యవహరించారో తెలుసుకోవలసిందిగా ప్రభుత్వం వారిని డిమాండు చేస్తున్నాను. అందువల్ల ఈ విషయమై విచారణ జరిపించి, కేసు బయటకు తీయించి, దేవాలయానికి, దేవుడికి, దానిని నమ్ముకుని వున్న భక్తులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి.ఆంజనేయులు:– గౌరవ సభ్యురాలు అడిగిన ప్రశ్నను నోట్ చేసుకున్నాను. ఒక వారం రోజుల లోపు ఎంక్వయిరీ చేయించి, సానుకూలమైన రూపంలో సమాధానం పంపించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి.చెన్నయ్య (కోడూరు):– అధ్యక్షా, ఇది పెన్షనర్స్‌కి సంబంధించిన విషయం. 58–60 సంవత్సరాల వయఃపరిమితిని హార్డ్ చేసుకుని, ప్రభుత్వమునకు వారధులుగా వుండి రిటైర్ అయిన వారికి రావలసిన పెన్షన్స్ విషయంలో 213 జీ.ఓ. 19–12–1997న జారీ చేయబడింది. దాని ప్రకారం ప్రతి సంవత్సరం నవంబరు మాసంలో పెంక్షనర్స్‌కు ఆ బ్యాంచి మేనేజరు, పెన్షనరు బ్రతికి వున్నట్లుగా సర్టిఫికేట్‌ను ఇవ్వవలసిన అవసరం వుంది. కోడూరు బ్యాంచి మేనేజరును అక్కడి పెన్షనర్ ఒకరు తనకు, తాను బ్రతికి వున్నట్లుగా సర్టిఫికేటును యివ్వవలసిందిగా అడిగారు. అతను నిరాకరించాడు. ఆ కారణంగా నేను స్వయంగా వెళ్ళి ఆ బ్యాంచి మేనేజరును, బ్రతికి వున్న వారికే కదా పెన్షను యిచ్చేది. మరి అతను బ్రతికే వున్నాడు కనుక, ఆ విధంగా సర్టిఫికేటును మీరు ఎందుకు యివ్వడంలేదని ప్రశ్నించాను. దానికి అతను ఈ 1997లో వచ్చిన జీ.ఓ దానికి అమలు పరచడంలో ఇబ్బందులు వున్నాయని చెప్పడం జరిగింది. అప్పుడు నేను, ప్రజా ప్రతినిధిగా నేను అడుగుతున్నాను, యివ్వడానికి వీలు లేదని మీరు వ్రాతపూర్వకంగా యివ్వండని డిమాండు చేశాను. అయితే బ్యాంచ్ మేనేజరు వ్రాతపూర్వకంగా యివ్వడానికి నిరాకరించాడు. తరువాత ఈ విషయమ్మీద నేను సంబంధిత అధికారులకు రిప్రజెంట్ చేశాను. ఆ జీ.ఓ అమలు పరచవలసిందిగా ఖచ్చితమైన ఆదేశాలు వారు యివ్వడం జరిగింది. అయినా అతను ఆ ఉత్తరువును పట్టించుకోవడంలేదు. ఈ విషయమ్మీద ప్రభుత్వం సూచనలు చేసి, పెన్షనర్స్‌ను కాపాడవలసిందిగా, వారికి పెంక్షను వచ్చేట్లు చేయవలసిందిగా కోరుకుంటున్నాను. ఇది ఫైనాన్స్‌కు సంబంధించింది. మంత్రిగారు 213 జీ.ఓ ప్రకారం, ప్రతికూలంగా వ్యవహరిస్తున్న బ్యాంచిమేనేజరుకు, ట్రెజరీ వారికి తగు ఆదేశాలు యివ్వవలసిందిగాను, పింఛనుదారుకు పింఛను యిప్పించవలసిందిగా కోరుతూ, తమకు జీ.ఓను పంపిస్తున్నాను.

(జీ.ఓను సంబంధిత మంత్రికి పంపించారు)

శ్రీ వి.అశోకగజపతి రాజు:– నోట్ చేసుకున్నాను. తప్పనిసరిగా చర్య తీసుకుంటాను.

శ్రీ కె.మధుసూధన రావు (కొల్లాపూర్):– అధ్యక్షా, ఇది హైయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన విషయం. 1985లో ఎన్.టి.రామారావుగారు ప్రయివేటు పరంగా వున్న జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలకు గ్రాంటు ఇన్ ఎయిడ్ నిధులను కేటాయించారు. ఆ తరువాత 1985 నుంచి యిప్పటి వరకు ఈ రాష్ట్రంలోవున్న జూనియర్ కాలేజీలగురించి, డిగ్రీ కాలేజీల గురించి, ప్రయివేటు కాలేజీలకు యిచ్చేటటువంటి నిధులు యివ్వడం జరుగలేదు. 1985 నాటికి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రయివేటుపరంగా జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏవీ లేకపోవడం దురదృష్టకరం. ఆ తరువాత నాగర్ కర్నూలు, కొల్లాపూరు నియోజకవర్గాలలో మూడు జూనియర్ కళాశాలలు, ప్రయివేటు కాలేజీలు, ఒక డిగ్రీ కళాశాల రావడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 50 కోట్ల రూపాయలను గ్రాంట్

ఇన్ ఎయిడ్ నిధులను ప్రయివేటు కాలేజీలకు యిస్తున్నారు. దురదృష్టవశాత్తు ఒక్క కాలేజీ కూడా మహబూబ్‌నగర్ జిల్లాలో లేదు. నేను అడిగేదేమంటే, మండలానికి ఒక జూనియర్ కళాశాల, నియోజక వర్గానికి ఒక డిగ్రీ కళాశాల ఉండవలసిన ఈ పరిస్థితిలో, ప్రభుత్వం ప్రాథమిక విద్యగూర్చి, అలాగే విద్య గూర్చి కోట్లాది రూపాయలను ఖర్చు పెడుతున్న ఈ తరుణంలో వెనకబడిన జిల్లా అయిన మహబూబ్ నగర్ జిల్లాలో, చొరవ తీసుకుని, అక్కడి యివతకు, విద్యార్థులకు వరువుకునే అవకాశం కల్పించే విధంగా జూనియర్ కాలేజీనె, డిగ్రీ కాలేజీని యిప్పించుటకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇక్కడ కోపరేటివ్ సి.ఎల్ ఆర్ జూనియర్ కాలేజీ, కేతనకల్లు, జూనియర్ కాలేజీ నాగరకర్నూల్, పద్మావతి జూనియర్ కాలేజీ, పెద్దకొత్తపల్లి, నవోదయా డిగ్రీ కళాశాల నాగర కర్నూల్, వి.ఆర్.కె. కోపరేటివ్ జూనియర్ కాలేజీ, అమనగిల్లు కాలేజీలకు ప్రభుత్వం గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. వారికి 50 లక్షల రూపాయలు మాత్రమే అవసరం అవుతాయి. కనుక ఉదారవాయం అక్కడ ప్రజలకు కల్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.విద్యాధరరావు:- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగార్యులకు సమాచారం పంపిస్తాను.

శ్రీ వి.శ్రీరామమూర్తి (నర్సీపట్నం):- అధ్యక్షా, విశాఖ పట్టణం జిల్లాలో మెంటల్ హాస్పిటల్‌లో ముగ్గురు ఉన్మాదులను ఒకే గదిలో పెట్టడం జరిగింది. ఆ ముగ్గురు ఉన్మాదులలో ఒక ఉన్మాది మిగిలిన ఇద్దరు ఉన్మాదులను చంపడం జరిగింది. ఆ చనిపోయిన 1.20 మ. వ్యక్తులలో ఒకరు నా నియోజకవర్గానికి చెందినవారు. ముఖ్యంగా ఒక ఉన్మాది ఇద్దరు ఉన్మాదులను చంపివేశారు. వారి కుటుంబాల వారు రోడ్డున పడ్డారు. ఆపదలందు పథకం ద్వారా లక్ష రూపాయలు ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

(శ్రీ డి.రాజగోపాల్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ కె.విద్యాధరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన వివరాలు అన్నీ రెవెన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చి ఎలిజబులిటీ వుంటే పేమెంటు చేయడం జరుగుతుంది.

శ్రీ వి.పురుషోత్తమరావు (సిరిపూర్):- అధ్యక్షా, నా నియోజకవర్గంలో కాగజ్ నగర్ మండలంలో మోసం గ్రామంలో నివసిస్తున్న ముఖ్య మోతీలాల్ అనే పేద గిరిజనుడు నకిలీ కిత్తనాలు వాడి మోసపోయి పంట రాక ఆత్మహత్య చేసుకొన్నాడు. అతను 26 సంవత్సరాల యువకుడు. ఆ ప్రాంతంలో ప్రతి సంవత్సరం వందలాది ఎకరాలలో శాండీ భూములలో పుచ్చకాయలు పండించడం జరుగుతోంది. దాదాపు 10 వేల రూపాయలు పెట్టుబడి పెడితే 4, 5 వేల రూపాయలు కూడా రాని అటువంటి పరిస్థితి ఉన్నది. అతను

మంచి రెమ్తు, మాకు కూడా తెలుసు. చేసిన అప్పులు ఏవిధంగా తీర్చాలో పాలుపోక పురుగుల మందు త్రాగి చనిపోవడం జరిగింది. నకిలీ పిత్తనాలు ఎవరు అమ్మారో వాళ్లను ఐడింటిఫై చేసి కఠినంగా శిక్షించాలి. చనిపోయిన ఆ గిరిజన యువకుని కుటుంబానికి లక్ష రూపాయలు కాంపెన్‌జేషన్ పే చేయాలని మీ ద్వారా కోరుతున్నాము.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులకు విజ్ఞప్తి రెమ్తు వివరాలు పంపించినట్లయితే నేను తప్పకుండా విచారణ జరిపి తగు చర్య తీసుకొంటాను.

సభా సమక్షంలో ఉంచిన పత్రము.

Chairman:- All papers are deemed to have been laid on the Table of the House.

"A copy of the Report of the Comptroller and Auditor Genral of India for the year ended 31st March, 1998 No.2 (Commercial), as required under Clause (2) of Article 151 of the Constitution of India."

## అర్జీల సమర్పణ

శ్రీ కె.సుబ్బరాజు:- అధ్యక్షా, విజయవాడ గవర్నమెంటు పెన్స్ ఎంప్లాయిస్ ఎ.ఐ.టి.యు.సి వాళ్లు పెట్టుకొన్నటువంటి రిప్రజంటేషన్. 1995లో పార్లమెంటు ఎన్నికల అప్పుడు అక్కడ పనిచేసే కార్మికులు ఓటీ చేస్తే 85,201/- రూపాయలు బకాయి బడ్డారు. 29-9-94 అన్నీ యూనియన్ను వాళ్లు దేశ వ్యాప్తంగా సమ్మె జరిగిన సందర్భంలో అన్నీ పరిశ్రమల్లో వేతనం చెల్లించారు. కానీ ఈ గవర్నమెంటు పెన్స్‌లో వేతనం చెల్లించలేదు. వాళ్లకి గత్యంతరం లేకనే స్పీకర్‌గారికి పిటీషన్ పెట్టుకొన్నారు.

(పిటీషన్‌ను ఛైర్మన్ గారికి సమర్పించారు)

శ్రీ ఎస్.నర్సింహారెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలోని ఎస్.ఇ. ఇంజనీరింగ్ కార్యాలయంలో స్టాఫ్‌ను తగ్గించే ప్రతిపాదన ప్రభుత్వం నుంచి వచ్చింది. ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో 23 డివిజన్‌లో 5 డివిజన్‌లు, 46 సబ్ డివిజన్స్‌లో 13 డివిజన్స్, మూడు సర్కిల్స్ నుంచి ఒక సర్కిల్ చేయాలని చెప్పి ప్రభుత్వం వారు ప్రయత్నం చేస్తున్నారు. ఇంజనీరింగ్ శాఖలో స్టాఫ్ తగ్గినట్లయితే సక్రమంగా పని జరగడానికి అవకాశం ఉండదని, స్టాఫ్ పూర్తిగా కొనసాగాలని దరఖాస్తు పెట్టుకొన్నారు.

(పిటిషన్‌ను ఛైర్మన్ గారికి సమర్పించారు)

శ్రీ పి.అబ్బయ్య:- అధ్యక్షా, ఇల్లందు నియోజకవర్గంలో బయ్యారం మండలంలో గిరిజనులకు డి.డి.కట్టిన వారికి ప్రెయారిటీ బేసిస్‌లో సి.ఐ.టెల్సుకు కరెంటు కనెక్షన్ ఇవ్వాలని చెప్పి రిప్రజంటేషన్ పంపిస్తున్నాను.

(పిటిషన్‌ను ఛైర్మన్ గారికి సమర్పించారు.)

శ్రీ గద్దె బాబూరావు:- అధ్యక్షా, చేపురుపల్లి నియోజకవర్గంలో గిరివిడి మండల కేంద్రంగా బద్రీప్రసాదుకాలనీ ఒక వీధిలో 21 సంవత్సరాల నుంచి ఇళ్లు కట్టుకొని ఎంప్లాయిస్ నివశిస్తున్నారు. ఇప్పుడు క్రొత్తగా వచ్చిన ఎండోమెంట్సు ఇ.ఒ. డబ్బులు ఇవ్వలేదని చెప్పి దేవస్థానం భూములు అని చెప్పి వారిని నానా ఇబ్బందులు పెడుతున్నారు. కోర్టులో దొంగ కేసు వేశారని మీ ద్వారా పిటీషన్ పంపుతున్నాను.

(పిటీషన్‌ను ఛైర్మన్ గారికి సమర్పించారు.)

శ్రీ ఎం.కాశిరెడ్డి (కనిగిరి):- అధ్యక్షా, ముస్లిమ్ పాపులేషన్ ఎక్కువగా ఉన్నచోట ఉర్దూ పాఠశాలలు ప్రారంభించడం జరుగుతున్నది. హైస్కూల్సు, యు.పి. స్కూల్సులే గ్రేడ్ 2 ఉర్దూ పండిట్సును నియమించాలి. ముస్లిమ్స్ ఎక్కువగా నివశించే ప్రాంతాలలో అంగనవాడీ కేంద్రాలు ప్రారంభించాలని మీ ద్వారా రిప్రజంటేషన్ పంపుతున్నాను.

(పిటిషన్‌ను ఛైర్మన్ గారికి సమర్పించారు.)

ఛైర్మన్:- 304ను వాయిదా వేస్తున్నాను.

## 1999 - 2000 సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

| | |
|---|---|
| గ్రాంట్లకొరకుఅభ్యర్థన | - ఏడవ రోజు |
| అభ్యర్థన నెం. XL | - గ్రామీణ మరియు చిన్న తరహా పరిశ్రమలు |
| అభ్యర్థన నెం. XLI | - పరిశ్రమలు |
| అభ్యర్థన నెం. XLII | - గనులు, ఖనిజములు |
| అభ్యర్థన నెం. XXIII | - కార్మిక, ఉపాధి కల్పన |

Sri S.Chandramohan Reddy:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.116,95,12,000/- under Demand No.XL - Village and Small Industries."

Sri P.Chandrasekhar:- Sir, I beg to move:

"That the Government ae granted a sum not exceeding Rs.47,97,09,009/- under Demand No.XLI - Industries."

Sri B.V.Mohan Reddy:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.5,72,46,000/- under Demand No.XLII - Mines and Minerals."

Sri E.Peddi Reddy:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.39,00,71,000/- under Demand No.XXIII - Labour and Employment."

Chairman:- Demands moved. Cut Motion Nos.297 to 410 are deemed to have been moved.

DEMAND No.XXIII - LABOUR AND EMPLOYMENT, Rs.39,00,71,000/-

Sri P.Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

ప్రభుత్వ కర్మాగారాలను మూసివేసి కార్మికులను రోడ్డుపై పడవేసినందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

కనీస వేతనాలు ప్రభుత్వం కల్పించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

బీడీ కార్మికులకు కనీస వేతనాలు మరియు గృహ నిర్మాణాలు చేపట్టే కార్యక్రమాలలో ప్రభుత్వం చూపే వైఖరికి నిరసనగా॥

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

బాల కార్మికులను నిర్మూలించడంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా॥

To reduce the allotment of Rs.39,00.71,000/- for Labour and Employment by

Rs.100/-

కార్మిక సంక్షేమ శాఖకు వరల్డ్‌బ్యాంక్ కేటాయించిన నిధులను దుర్వినియోగ పరచినందుకు నిరసనగా॥

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

శ్రీశైలం II ఫేజ్ పవర్ ప్రాజెక్ట్‌లో కార్మికులకు కనీస రక్షణ సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా॥

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రాష్ట్రంలో ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్‌లను ప్రయివేటైజేషన్ చేయడానికి నిరసనగా॥

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టం, జి॥ఒ॥ ఉన్నను అమలు చేయడానికి సంబంధిత లేబరు ఆఫీసర్లు అమలుచేయడానికి చర్యలు తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

ప్రభుత్వ ఐ·టి·ఐ లలో ప్రపంచ బ్యాంకు నిధుల దుర్వినియోగంపై ఎలాంటి చర్య గైకొనినందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రాష్ట్రంలో లక్షల సంఖ్యలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సమగ్ర శాసనం రూపొందించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

శ్రీకాకుళం జిల్లా, రాజాంలోని భావని జూట్‌మిల్ కార్మికులు పరిశ్రమ అక్రమ లాకౌట్‌కు మరియు 250 మంది కార్మికుల అక్రమ తొలగింపుకు వ్యతిరేకంగా తేది· 10-2-1999 నుండి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా, నిమ్మకు నీరెత్తినట్లు ఉండినందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రాష్ట్రంలోని ఆటో కార్మికులకు సమగ్ర శాసనం రూపొందించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రాష్ట్రంలోని బీడీ కార్మికులకు సమగ్ర శాసనం రూపొందించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రాష్ట్ర ప్రభుత్వ సంస్థ లిడ్‌క్యాప్‌ని ప్రయివేటీకరించేందుకు చేస్తున్న ప్రయత్నాలకు నిరసనగా.

Sri N.Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు అమలు జరుపనిదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

నల్గొండ జిల్లా లేబర్ కోర్టులో కార్మిక నష్టపరిహారం కేసులు గత 30 నెలల నుండి పరిష్కారం కాక వేలాదిమంది కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

నల్గొండ జిల్లాలో అసంఘటిత, సంఘటిత రంగాలలో పనిచేయు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో లేబర్ డిపార్ట్‌మెంట్‌వారు శ్రద్ధ చూపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

Sri K.Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

హైదరాబాద్ జిల్లా చింతలబస్తీ కల్లు కాంపౌండ్‌లో పనిచేస్తున్న జంగయ్యను చంపినందుకు, వారి కుటుంబాన్ని ఆదుకోనందుకు ఎక్స్‌గ్రేషియా యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డి జిల్లా మంచాల మండలము, బిత్తాపురం, లింగంపల్లి నోముల, ఆగపల్లి, వాగుఖుర్దు, రంగాపురం, చేదేడు, దాదేపల్లి, బండలేమూరు, చెన్నారెడ్డిగూడెం, జాపాల, అస్మత్‌పురం, చాందిఖాన్‌గూడ గ్రామాల వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల చట్టం అమలుపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా, మహేశ్వర మండలము గొల్లూరు, నాగిరెడ్డిపల్లె, మక్తతుమ్మలూర్, మంచాన్‌పల్లి, ఆగపల్లి, హోరండగడ్డపల్లి, పెండ్యాల్ దుబ్బుచర్ల, సభాన్‌పురం గ్రామాల వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాలను అమలుపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా యాచారమండల కేంద్రము, మంతన్‌గొరెళ్ల, మాల్తుమ్మకల్లోనిగూడెం, ధర్మన్నగూడెం, చింతల్ల, మేడిపల్లి, మల్కీజ్‌గూడెం, గన్‌గల్, గడ్డమలాయగూడెం గ్రామాలలో, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూర్ మండలము పులిమామిడి, ధన్నారం, దివ్వలపల్లి, మురళీనగర్ గ్రామాల వ్యవసాయ కార్మికుల కనీసవేతన చట్టాలను అమలుపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూరు మండల కేంద్రము మరియు కొత్తగూడెం గ్రామాల వ్యవసాయ కార్మికుల కనీస వేతనము అమలుపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూర్ మండలము, కొత్తూరు, గూడూర్, కడికపల్లి, బెరాగిగూడెం, లేమూరు గ్రామాల వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు అమలుపర్చక, వ్యవసాయ కార్మికుల శ్రమను దోచుకునేందుకు అవకాశము కల్పిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూర్ మండలము, ఆకులమైలారం, మీర్‌ఖాన్‌పేట, గుమ్మడవెల్లి, మాధాపురం, బేగంపేట గ్రామాల వ్యవసాయ కార్మికుల కనీసవేతనాల చట్టాలను అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా శేరిగూడ, చింతపల్లిగూడ, మలిశెట్టిగూడ, రాందాసుపల్లి గ్రామాల వ్యవసాయ కార్మికుల కనీసవేతన చట్టాలు అమలుచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపట్నం మండలము, ఉప్పరిగూడెం గ్రామ వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాలను అమలుపర్చనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపట్నం, మండలములో తుర్కగూడ, కర్మం గూడ, చర్ల పటేల్‌గూడ గ్రామాల వ్యవసాయ కార్మికుల కనీసవేతనాల చట్టం అమలు చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపట్నం మండలము కప్పాపహాడ్ గ్రామ వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టం అమలుపర్చనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపట్నం మండలము, యెల్మినేడు గ్రామ వ్యవసాయ కార్మికుల కనీసవేతన చట్టం అమలుపర్చనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపట్నం మండలము పోచారం గ్రామ వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టం అమలుపర్చనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా మంగల్‌పల్లి గ్రామంలో వ్యవసాయ కార్మికుల కనీసవేతన చట్టం అమలుచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపటన్ మండలము పటేల్‌గూడ గ్రామ వ్యవసాయ కార్మికుల కనీసవేతన చట్టాలను అమలుచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా మంచాలమండలము కేంద్రములో వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాలను అమలుచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూరు మండలము రామలూర్ గ్రామంలో వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టం అమలుచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపటన్‌మండలము నాగన్‌పల్లి గ్రామ వ్యవసాయ కార్మికుల కనీసవేతన చట్టాలను అమలుపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపటన్ మండలము పోల్కంపల్లి గ్రామం వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను అమలుచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపటన్ మండలము అదిబట్ల గ్రామంలో వ్యవసాయ కార్మికుల కనీసవేతనాల చట్టం అమలుచేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపటన్ మండలము దండుమైలారం గ్రామం వ్యవసాయ కార్మికుల కనీసవేతనాల చట్టం అమలుచేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరము మండలము, మాణిక్యమ్మగూడ గ్రామంలో వ్యవసాయ కార్మికుల కనీసవేతన చట్టాలను అమలుపరచనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా మంఖాల గ్రామంలో వ్యవసాయ కార్మికుల కనీసవేతనాల చట్టాలను అమలుపర్చనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరము మండలము, కొంగర, రావార్యాల గ్రామ వ్యవసాయ కార్మికుల కనీసవేతన చట్టాలను అమలుపర్చక కార్మికుల శ్రమశక్తిని దోపిడి చేస్తున్నందుకు నిరసనగా·

రంగారెడ్డిజిల్లా బంట్వారము మండలములోని, అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీసవేతన చట్టాలను అమలుచేయనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా మోమిన్‌పేట మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీసవేతనాల చట్టాలను అమలుపర్చనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా మర్పల్లి మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీసవేతన చట్టాలను అమలుపర్చనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా బషీరాబాద్ మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీసవేతన చట్టాలను అమలుపర్చనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా పెద్దముల్ మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీసవేతన చట్టాలను అమలుపర్చనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా గండేడ్‌మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీసవేత చట్టాలను అమలుపర్చనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

యాలాల్‌మండలములోని అన్నిగ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాలను అమలుపరచనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా, తాండూర్‌మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీసవేతన చట్టాలను అమలుచేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా నవాబ్‌పేటమండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కర్మికుల కనీస వేతన చట్టాలను అమలుపరచనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా ధరూర్ మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీసవేతన చట్టాలను అమలుపరచనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా పూడూరు మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీసవేతన చట్టాలను అమలుచేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా వికారాబాద్ మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాలను అమలుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా కీసరమండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాలను అమలుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఘటకేశ్వర్ మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాలను అమలుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా మొయినాబాద్ మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాలను అమలుచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా కుల్కచర్ల మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాలను అమలుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా దోమ మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కర్మికుల కనీస వేతన చట్టాలను అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా పరిగి మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల చట్టం అమలు పరచనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా శంకర్‌పల్లి మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను అమలు పరచనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా చేవెళ్ల మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాలను అమలుచేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా శంషాబాద్ మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను అమలుపరచనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా షాబాద్ మండలములోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల చట్టాలను అమలుచేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరము మండలము అమీర్‌పేట గ్రామంలో వ్యవసాయ కార్మికుల కనీసవేతన చట్టం అమలుచేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరము మండల కేంద్రములో వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల చట్టము అమలు పరచనందుకు నిరసనగా॥

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరము మండలము కోళ్ల పడకల్ గ్రామ వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల చట్టం అమలు చేయనందుకు నిరసనగా॥

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా మంచాల మండలము ఆరుట్ల గ్రామ వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాలను అమలేచేయనందుకు నిరసనగా॥

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రహింపట్నం మండలము, కొంగర కలాన్ గ్రామంలో వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టం అమలు చేయనందుకు నిరసనగా॥

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రహింపట్నం మండలము, రాయపోల్ గ్రామ వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టం అమలు చేయనందుకు నిరసనగా॥

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూర్ మండలములో బాల కార్మికుల విషయములో ఏ చర్య చేపట్టినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరమండల పరిసర ప్రాంతములో ఇటుక బట్టీల కార్మికులకు కనీస వేతనాలు అమలుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపట్నం మండలము, కొంగరకలాన్ గ్రామంలో ఇటుకబట్టీ కార్మికులను నరిలయిన కూలీ యివ్వక కీలీల శ్రమ దోచుకుంటున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూర్ మండలములోని సరస్వతిగూడెం గ్రామం పరిసర ప్రాంతములో యిటుకబట్టీ కార్మికుల శ్రమ దోపిడిని అరికట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

మెదక్‌జిల్లా హత్నూర మండలము, కొన్యాల్ గ్రామంలో వ్యవసాయ కార్మికులు స్త్రీలకు దినమునకు 15-00 రూ. యిచ్చి వారి శ్రమ దోచుకుంటున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

మెదక్‌జిల్లా హత్నూరమండలము, కొన్యాల్ గ్రామంలో పాలేర్లకు సంవత్సరమునకు 3,600 ల రూపాయలు యిచ్చి పాలేర్ల శ్రమను దోచుకుంటున్నందుకు నిరసనగా?

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా యాచారం మండలము, పనపర్తి గ్రామంలో వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టం అమలుచేయనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరము మండల కేంద్రము మట్టుపల్లిక్కల ఉన్న ద్రాక్ష తోటలలో పనిచేయుచున్న కార్మికులకు కనీసవేతనాల చట్టము అమలు చేయక కార్మికుల శ్రమశక్తిని దోచుకోవడానికి అవకాశము కల్పిస్తున్నందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా యాచారం మండలము, కొత్తపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మికుల కనీసవేతనాల చట్టం అమలుపరచనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా యాచారం మండలము నల్లబెల్లి గ్రామంలో వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టం అమలు చేయనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా యాచారం మండలము తక్కెళ్లపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాన్ని అమలుచేయనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూర్ మండలము బచ్చుపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూరు మండలము దాసర్లపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూరు మండలము ముచ్చర్ల గ్రామంలో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా కాటేదాన్ పరిశ్రమలో బాల కార్మికులు పనిచేస్తున్నా పరిశ్రమాధిపతులపై చర్య తీసుకొననందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూరు మండలము నేరునూర్ గ్రామంలో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలను అమలుచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూరు మండలము దెబ్బడిగూడెం గ్రామంలో వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు అమలుచేయనందుకు నిరసనగా.

Sri K.Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రాష్ట్రంలో హమాలీ, జట్టు కార్మికుల సంక్షేమ చట్టాన్ని సమర్థవంతంగా అమలు జరపనందునకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సహాయార్థం కేంద్రం ఆమోదించిన చట్టాన్ని అమలు జరపకపోవడం, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రాష్ట్రంలో సినీథియేటర్ల కార్మికులతో సహా వివిధ వర్గాల కార్మికులకు కనీస వేతనాలను సవరించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

రాష్ట్రంలోని నిరుద్యోగ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

విజయవాడ నగరంలో కార్మిక శాఖ స్వంత భవన నిర్మాణానికి చర్యలు చేపట్టనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

విజయవాడ నగరంలో కనీస వేతనాలను సక్రమంగా అమలుజరపనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

విజయవాడ లేబర్ కాలనీలో నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని విజయవాడ నగరపాలక సంస్థకు కేటాయించనందులకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

విజయవాడలో భారత కోకోకోలా కంపేనీ కార్మికుల సమ్మెపై యాజమాన్యంపై చట్ట పరంగా ప్రాసిక్యూషన్ చర్యలు చేపట్టనందులకు నిరసనగా·

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

విజయవాడలో సేన్స్ కార్మికుల సమ్మెపై యాజమాన్యంపై చట్టపరంగా ప్రాసిక్యూషన్ చర్యలు చేపట్టనందులకు నిరసనగా·

Sri J.Ranga Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

నల్లగొండ జిల్లాలో అసంఘటిత రంగములో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు, చట్టపరమైన హక్కులు అమలుజరుగనందుకు నిరసనగా·

Sri D.China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికుల సమగ్ర చట్టం రానందులకు వ్యవసాయ కార్మికుల్నెన 60 సంవత్సరముల వారందరికి పెన్షన్ యివ్వబడనందులకు నిరసనగా·

Smt. P.Bharathi:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.39,00,71,000/- for Labour and Employment by

Rs.100/-

లేబర్ యాక్టు ప్రకారం స్త్రీ, పురుషులకు వేర్వేరే వేజెస్ చట్టం అమలు చేయనందుకు నిరసనగా.

DEMAND No. XL - VILLAGE AND SMALL INDUSTRIES Rs.116,95,12,000/-

Sri P.Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.116,95,12,000/- for Village and Small Industries by Rs. 100/-

రాష్ట్రంలో చేనేత కార్మికుల జీవన పరిస్థితులను మెరుగు పరచడానికి ఎలాంటి చర్యలు గైకొనానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.116,95,12,000/- for Village and Small Industries by Rs. 100/-

కృష్ణా జిల్లా, చల్లపల్లి మండలం, పురిటిగడ్డ చేనేత కార్మికులకు స్థాండు మగ్గములు మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri K.Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.116,95,12,000/- for Village and Small Industries by Rs.100

విజయవాడ నగరంలో చిన్నతరహా పరిశ్రమల ప్రోత్సాహక చర్యలు చేపట్టనందులకు నిరసనగా.

Sri K.Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment by Rs.116,95,12,000/- for Village and Small Industries by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రహింపట్నం నియోజక వర్గము చిన్న పరిశ్రమలు మంజూరీ చేయనందునకు నిరసనగా.

DEMAND NO.XLI - INDUSTRIES Rs.47,97,08,000/-

Sri P.Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.47.97,09.000/- for Industries by Rs.100/-

రాయలసీమ పేపరు మిల్లును తెరిపించడానికి ప్రభుత్వం ఏలాంటి చర్యలు గైకోన నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.47,97,07,000/- for Industries by Rs.100/-

పాలకొల్లు సహకార చక్కెర పరిశ్రమ మూతపడి 5 సంవత్సరములు అయిననూ యింతవరకు కార్మికులకు చెల్లించవలసిన జీతాలు చెల్లించనందుకు నిరసనగా·

Smt. P. Bharathi:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.49.97,07,000/- for Industries by Rs.100/-

సత్తెనపల్లిలో ఒకే ఒక పరిశ్రమ, 1200 మంది రైతుల షేర్ ధనంతో 1982 లో నిర్మించుకొన్న శాతవాహన నూలు మిల్లు మూతపడినందువల్ల 400 మంది వలస వచ్చిన శ్రీలంక కాందశీకులు, 400 మంది స్థానికులు మొత్తం 800 మంది కార్మికులు వీధినపడి ఏడుస్తుంటే మిల్లు అమ్మకానికి పెడుతున్నందుకు నిరసనగా·

Sri K.Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.47.97.09,000/- for Industries by Rs.100/-

విజయవాడ నగరంలో నూతన పరిశ్రమల స్థాపనకు చర్యలు చేపట్టనందుకు నిరసనగా·

DEMAND NO. XLII - MINES AND MINERALS Rs. 5,72,46,000/-

Sri P.Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.5,72,46,000/- for Mines and Minerals by Rs.100/-

పశ్చిమ గోదావరి జిల్లాలో వశిష్ట గోదావరి యిసుకను కాంట్రాక్టరు ఎక్కువ రేటును వసూలుచేసిన దానిని నిలుపుదల చేయమని కోరినను యింతవరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.5,72,46,000/- for Mines and Minerals by Rs.100/-

పశ్చిమ గోదావరి జిల్లాలో వశిష్ట గోదావరి యిసుకను కనీస రేటు ఆయా గ్రామ పంచాయితీలకు చెల్లించుటలేదని వివిధ పర్యాయములు కోరినను యింతవరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా.

Sri Ch.Raji Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.5,72,46,000/- for Mines and Minerals by Rs.100/-

వరంగల్ జిల్లాలో గనుల శాఖాధికారుల కాంట్రాక్టర్స్‌తో కుమ్మక్కై ప్రభుత్వానికి రావలసిన డబ్బు రాకుండా చేస్తున్నదానిపై విచారణ జరపనందుకు నిరసనగా.

Sri K.Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.5,72,46,000/- for Mines and Minerals by Rs.100/-

రాష్ట్రంలో ఇసుక సీనరేజ్‌ని రద్దు చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.5,72,46,000/- for Mines and Minerals by Rs.100/-

విజయవాడ నగరంలో ఇసుకను అధిక రేట్లకు అమ్ముతున్నందుకు నిరసనగా.

Sri D.China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.5,72,46,000/- for Mines and Minerals by Rs.100/-

ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయము: ప్రకాశం జిల్లాలోని పరుచూరు సహకార నూలు మిల్లు, గుంటూరు జిల్లాలోని సత్తెన పల్లి సహకార నూలుమిల్లుల మూసివేత గురించి.

గోదావరిఖని, కొత్తగూడెం, బెల్లంపల్లి ఇతర ప్రాంతాలలోని సింగరేణి సంస్థ 1100 కోట్లన్నెన నష్టము వచ్చిన విషయములో విదేశాల మిషన్‌లు కొనుగోలు చేయడం కాంట్రాక్ట్ నిస్సంలోని లోపాలు, కమీషన్ వ్యాపారానికి ప్రాముఖ్యత యిచ్చి అనవసరంగా అనేకవస్తువులు కొని నిల్వ పెట్టడం వలన, క్రమశిక్షణ లేనివిధంగా అధికారులు ప్రవర్తించే తీరును అరికట్టబడుట లేనందుకు నిరసనగా.

Chairman:- Cut Motions are moved.

**ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల విషయము:**

**ప్రకాశం జిల్లాలోని పరుచూరు సహకార నూలు మిల్లు,**
**గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లి సహకార నూలు మిల్లుల మూసివేత గురించి.**

<u>పరుచూరు ప్రత్తి పెంపకందార్ల సహకార స్పిన్నింగు మిల్స్, ఇంకొల్లు:</u>

ఈ మిల్లు రూ. 986.02 లక్షల ప్రాజెక్టు వ్యయంతో 01-09-1989 తేదీ నుండి పనిచేయడం ప్రారంభించింది. ఈ మొత్తంలో, ప్రభుత్వ ఈక్విటీ వితాళం రూ.235.90 లక్షలు. ఈ మిల్లు 24,960 స్పిండళ్ల సామర్థ్యంకలిగివుంది. ఈ మిల్లులో మొత్తం 543 మంది ఉద్యోగులు వుండగా మీరిలో 334 మంది శాశ్వత ఉద్యోగులు. మిగిలినవారు బదిలీ వర్కర్లు/క్యాజుయల్ లేబర్లు మొదలైన వారు.

ఈ మిల్లు సక్రమమైన యంత్రాలులేని కారణంగా, అధికమొత్తాలలో వడ్డీ చెల్లింపుల వంటి వాటిఫలితంగా, సంతృప్తికరంగా పనిచేయడంలేదు. ఈ మిల్లు ప్రావిడెంటుఫండు, ఇ.ఎస్.ఐ., విద్యుత్ ఛార్జీలు, కొనుగోలు పన్ను, నిర్వహణ మూలధనంవంటి చట్టబద్ధమైన చెల్లింపు బాధ్యతలకోసం వరుసగా రూ.27.99 లక్షలు. రూ.71.55 లక్షలు, రూ.44.20 లక్షలు, రూ. 344 లక్షలు అదనంగా, ఆర్థిక సంస్థలకు అసలు, వడ్డీ రూపంలో రూ.852 లక్షలను చెల్లించాల్సివుంది.

అన్ని సహకార స్పిన్నింగు మిల్లుల పనితీరును ఉన్నతస్థాయి సమావేశాలలో నియత కాలికంగా సమీక్షించడమవుతున్నది. మిల్లులను ఆర్థిక స్వయంభరణశక్తిపై నడపడానికి అనువైన నివారక చర్యలను చేపట్టడమయింది.

ఇంకొల్లులోని పర్చూరు ప్రత్తిపెంపకందార్ల సహకార మిల్లు విషయంలో నిర్వహించిన సమీక్షాసమావేశాలననుసరించి, ప్రభుత్వం, తాజా ప్రత్తిని కొనుగోలు చేయడానికై నిర్వహణ మూలధనం క్రింద ఈ మిల్లుకు రూ.25 లక్షలను మంజూరు చేసింది. ఈ మిల్లు తాజా ప్రత్తిని కొనుగోలుచేయడానికి అదనంగా మరో రూ.75 లక్షలు మొత్తాన్ని విడుదలచేయడానికి ఉత్తర్వులు జారీ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ మిల్లు పనిచేస్తున్నది.

శాతవాహన ప్రతిష్ట పెంపకందార్ల సహకార స్పిన్నింగు మిల్స్ లిమిటెడు, సత్తెనపల్లి:-

ఈ మిల్లు రూ.526.32 లక్షల ప్రాజెక్టు వ్యయంతో 01-09-1982 నుండి పని చేస్తున్నది. ఇందులో ప్రభుత్వ వీరాళం రూ.42.20 లక్షలు. ఈ మిల్లుకు 23,760 స్పిండళ్ల సామర్థ్యం వుంది. ఈ మిల్లులో 691 మంది ఉద్యోగులు వున్నారు. వీరిలో 566 శాశ్వత ఉద్యోగులు కాగా 87 మంది బదిలీవర్కర్లు, మిగిలినవారు మిల్లు సిబ్బంది.

ఈ మిల్లుకు రూ.681.36 లక్షల నష్టంవాటిల్లింది. ఈ మిల్లు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొని, చెల్లించాల్సిన కాలికరుణం, దానిపై వడ్డీ రికవరీకోసం ఐ.డి.బి.ఐ. ముంబాయి హైకోర్టు ద్వారా కోర్టు అటాచ్‌మెంట్ పొందినందున, ఈ మిల్లు 18-10-1994 తేదీ నుండి మూతపడింది. ఈ యూనిటును అమ్మి వేయడానికి ముంబాయి హైకోర్టు, కోర్టురిసీవరును నియమించింది. ఈ మిల్లు ఆస్తులను త్వరగా అమ్మివేసి, ఆర్థికసంస్థలకు, కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను పరిష్కరించడానికి వీలుగా కోర్టు రిసీవరుతో స్పిన్‌ఫెడ్ వైస్-చెయిర్మన్‌ను, మేనేజింగు డైరెక్టరు సంప్రదిస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే సహకార స్పిన్నింగుమిల్లుల పనితీరును సమీక్షించింది. మిల్లు ఆస్తుల జప్తు, ఆస్తుల విక్రయంలో జాప్యంవంటి విషయాలను దృష్టిలో వుంచుకొని, ప్రభుత్వం, 24-02-1999 తేదీగల డి.ఓ.లెఖ నెం.22796/జౌళి.3/98 లో సత్తెనపల్లి లోని శాతవాహన ప్రతిష్ట పెంపకందార్ల సహకార స్పిన్నింగు మిల్లుకు ఒక ప్రత్యేక వేర్పాటుప్యాకేజీని విస్తరింపజేసింది. ఈ ప్రత్యేక వేర్పాటుప్యాకేజీ క్రింద, వరభాస్తులు అందాయి. అవి పరిశీలనలో వున్నాయి. ప్రభుత్వం నుంచి రుణాలను పొందడానికి వీలుగా వరభాస్తుల తదుపరి పరిశీలనకోసం మిల్లు రికార్డులను లభ్యంగా వుంచవలసిందిగా మేనేజింగు డైరెక్టరు 24-02-99 తేదీగల లేఖనెం. 2697/93/సిసి ద్వారా, కోర్టు రిసీవరుకు ఒక లేఖవ్రాసారు.

1.30 * శ్రీ గాదె వెంకటరెడ్డి:- స్పీకర్ సర్, దీని గురించి మాట్లాడేముందు రెండు ము. నిముషాలు ఈ మిల్లు వరిత్ర చెప్పవలసిన అవసరం ఉన్నది. 1970-71లో ఒక సహకార సంఘాన్ని ఏర్పాటుచేసి ఆ ప్రాంతాలలో స్పిన్నింగ్ మిల్ ఏర్పాటుచేయాలని నిర్ణయం చేయడం జరిగింది. సుమారు రూ.20 లక్షల 22 వేల షేర్ కాపిటల్ ఎమౌంట్ అనాడు మేమంతా కలిసి వసూలు చేశాము. దాంట్లో నేను కూడా ఒక సభ్యుడనే. మొదట్లో దీని ప్రమోటర్స్‌గా ఉన్నవారిలో నేను కూడా ఒకడను. ప్రభుత్వంయొక్క దూరదృష్టి వల్ల అయితేనేమి, ప్రజలయొక్క అసక్తివల్ల అయితేనేమి 1989లో ఈ మిల్లు ప్రొడక్షన్ స్టార్ట్ అయినది. చాలా మోడ్రన్ మిషనరీతో స్టార్ట్ చేసిన మిల్లు, ఇది. 1993-94 వరకు దాదాపు ఈ మిల్లు లాభాలతో నడిచింది. ఈ విషయం మంత్రిగారు గమనించాలి.

* An article made before the name by the confirmation by the member.

ప్రభుత్వ దృష్టికి తేబడినఅత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయము: ప్రకాశం జిల్లాలోని పరుచూరు సహకార నూలు మిల్లు, గుంటూరు జిల్లాలోని సత్తెన పల్లి సహకార నూలుమిల్లుల మూసివేత గురించి.

రూ.10 కోట్లతో మిల్లు స్టార్ట్ చేశారు. దాంట్లో గవర్నమెంట్ షేర్ కాపిటల్ రూ.2,35,90,000. ఈ మిల్లులో సుమారు 25,000 స్పిండల్సు ఉన్నాయి. ప్రధానమైన విషయమేమంటే పూర్తిస్థాయిలో ఎన్నడూ ఈ మొత్తం 25,000 స్పిండల్సను ఒకేసారి నడపలేదు. ఎందుకు ఈ మొత్తాన్ని నడపలేకపోయారో గమనించాలి. ఇందులో 541 మంది సభ్యులు ఉన్నారు. ఈనాటికి మొత్తం రూ.8,52,00,000 నష్టాలలో మిల్లు నడుస్తుంది, అందువల్ల 2.1.99న లే ఆఫ్ ప్రకటించామన్నారు. ఎందుకంటే అక్కడ పనిలేదు. ప్రభుత్వం లే ఆఫ్ ప్రకటించటానికి కారణం ఏమిటో చెప్పలేదు. పలు సంవత్సరాలుగా అది అఫిషియల్ బాడి కాదు, అఫిషియల్ బాడి ఇచ్చిన తరువాత కూడా పరిస్థితులు మెరుగుకాలేదు, రెగ్యులర్ ఎమ్.డి.ని ఏర్పాటు చేయలేదు. ఈ ఎమ్.డి.ల యొక్క అసమర్థత, లాలూచీ వల్ల, నాసిరకం ప్రత్తి బెయిల్ల కొనుగోలువల్ల నష్టాలు వచ్చాయి. ముఖ్యంగా ఎమ్.డి.లు, స్పిన్నింగ్ మాస్టర్స్ దీనికి కారణమని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మీరు ఇప్పుడు రూ.25 లక్షలు ఇచ్చి మిల్లు తెరవమంటున్నారు. డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు ఇంతవరకు కార్మికులకు జీతాలు లేవు. కార్మికులకు నెలకు రూ.9 లక్షలు జీతాలు ఇవ్వాలి. దాదాపు రూ. 96 లక్షలు ఎలక్ట్రిసిటీ బిల్స్ కట్టాలి. మీరిచ్చే రూ.25 లక్షలు బకాయిలకే సరిపోదు. అందులో ప్రస్తుతానికి మీరు విడుదలచేసిన రూ.21 లక్షలలో రూ.17 లక్షల వరకు పాత కరెంట్ ఛార్జీలకే కట్టాలి. జనవరి, ఫిబ్రవరి, మార్చిలకు మరొక రూ.12 లక్షలు కట్టాలి. ఇప్పుడు పెంపరరేగా మిల్లు ఓపెన్ చేసినా మరలా మిల్లు మూతపడుతుంది. కార్మికులకు జీతాల్సేవు, ప్రత్తి కొనటానికి డబ్బు లేదు. ఎలా చేస్తారు? లే ఆఫ్ ప్రకటించారు, ఈ కారణాలవల్ల లే ఆఫ్, ప్రకటించామని దీంట్లో చెప్పకపోతే ఈ ప్రభుత్వం పద్ధతి ఏరకంగా ఉందో ఆలోచించాలి. ఏమి చేయబోతున్నారు ఈ కార్మికులను? మిల్లును ఏరకంగా నడుపుతారు? రూ.25 లక్షల ఇస్తే మిల్లు నడుస్తుందనటం భావ్యం కాదు. వర్కింగ్ కాపిటల్ రూ.3,44,00,000 బాకీ ఉంది. ఇందులో రూ.2,75,00,000 కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ వారు ప్లెడ్జ్ పెట్టుకుని ఇచ్చారు. ప్లెడ్జ్ పెట్టుకున్న తరువాత ప్రత్తికి సంబంధించినటువంటి నూలు బెయిల్లు, కాటన్ వేస్ట్ మొదలైనవి సుమారు రూ.2,75,000,000/-లకు అమ్మారు. ఈ విధంగా అమ్మింది కాపరేటివ్ బ్యాంక్‌కు పే చేయలేదు. అంతా ఈ బిల్స్‌లో పడిపోయాయని మనవిచేస్తున్నాను. మిస్‌మేనేజ్‌మెంట్‌వల్లే ఈ విధమైన కార్యక్రమాలు నడుస్తున్నాయి. ప్రతి నెల కూడా డబ్బు కట్టవలసిన అవసరం ఉన్నది. మార్చి 11 తరువాత కూడా డబ్బు కట్టకపోతే మిల్లు మూతపడుతుంది. దీనికి కావాలంటే ఒకటే మార్గం ఉందన్ని మనవిచేస్తున్నాను. స్పిన్నింగ్ మిల్లులు మా ఏరియాలలో పర్యూరు, చీరాలలో ఉన్నాయి. రాష్ట్రం మొత్తంలో 11 స్పిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. ఆరింటిని అమ్మలేక మూతవేయాలని చూస్తున్నారు. ఎందుకు ఆవిధంగా చేస్తున్నారు? ఏవిధంగా సరిదిద్దాలి, ఏవిధంగా కార్మికులకు న్యాయంచేయాలి అనే విధంగా ఆలోచించకుండా మూతవేసే దోరణిలో ఆలోచించటం ప్రభుత్వానికి బాగాలేదు. 1990లో రోశయ్యగారు ఆర్థికశాఖా మంత్రిగా ఉన్నప్పుడు చీరాల మిల్లుకు స్పెషల్ ఆఫీసర్‌గా ఇప్పుడు చీఫ్ మినిష్టర్‌కు పి.ఎస్.గా ఉన్న సాంబశివరావుగారిని వేసిన తరువాత రెండు సంవత్సరాల లోపల మిల్లు బ్రహ్మాండంగా నడుస్తోంది. ఎమ్.డిల్ అసమర్థతవల్ల, స్పిన్‌షెడ్

గల విషయము: ప్రకాశం జిల్లాలోని పరుచూరు సహకార నూలు మిల్లు, గుంటూరు జిల్లాలోని సత్తెన పల్లి సహకార నూలు మిల్లుల మూసివేత గురించి.

ఎమ్.డి.ల ఇంటర్‌ఫరెన్స్‌వల్ల నష్టం వస్తోంది వీరు బెయిల్లు కొనే విషయంలో ఎక్కడ కొనాలి, ఎలా కొనాలి అని చెబుతూ ఇంటర్‌ఫియర్ అవుతూండటంవల్లనే నష్టం వస్తోంది. వీరు ఒక రేటు ఫిక్స్ చేస్తారు, ప్రత్యేకంగా ఎవరో ఒకరి దగ్గే కొనమంటారు. వ్యాపారస్థుల వద్ద ఇక్కడ కమీషన్ తీసుకుని అక్కడ కొనుగోలు చేయమనటం ఏమీ బాగాలేదు. ఈ పద్ధతి పోవాలి. ప్రభుత్వంలో మంత్రిగారు మొదలుకుని క్రిందివారి వరకు బెయిల్ల కొనుగోలు విషయంలో ఇంటర్‌ఫియర్‌అవుతున్నారు. నేను మిమ్మల్ని (మంత్రి) బ్లేమ్ చేయటంలేదు. నేను వేరే రకంగా తొందరపడి మాట్లాడేవాడిని కాదు. మంత్రిగారి మీద కూడా ఎటిగేషన్స్ వస్తున్నాయి. తమ దృష్టికి తేసుకువస్తున్నాను, నిరూపించుకోవలసిన

1.40 అవసరం ఉంది. కాబట్టి మంత్రిగారు దీనిని నిరూపించుకోవలసిన అవసరముంది.

మ్. నేనేదో మీగురించి ఆరోపణలు చేస్తున్నాననుకోకండి. అక్కడ పేపర్లలో వేశారు. పేపర్లలో వచ్చిన వార్తలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. చేరాల మిల్లు విషయంలో కాని, మా మిల్లు విషయంలో కాని మీ మీద, స్పిన్‌ఫెడ్ ఎం.డి. గారి మీద ఆరోపణలు వచ్చాయి. కార్మికులు, ఉద్యోగులు చెబుతున్నారు. దీనిని పరిశీలించవలసిన అవసరం ప్రభుత్వం మీద ఉందని మనవిచేస్తున్నాను. అదేవిధంగా ఈ మిల్లును ఏవిధంగా బాగుచేయబోతున్నారో కూడా చెప్పవలసిన అవసరముంది. ఆపోకు రూ.40 లక్షలు విలువచేసే యార్న్ దూది సప్లయ్ చేశారు. రు.25 లక్షలు ఇచ్చారు ఎప్పుడో. తక్కిన రు.15 లక్షలు బాకీ ఉంది. ఆ బాకీ చెల్లించాలని మనవిచేస్తున్నాను. అయిదారు సంవత్సరాలైంది ఆ బాకీ ఉండబట్టి. కాబట్టి వెంటనే ఆ బాకీ చెల్లించాలి. ప్రభుత్వం నుండి రు.1.40 కోట్ల సబ్సిడీ కూడా రావలసివుంది. ఆ సబ్సిడీ విషయంలో ప్రభుత్వం ఏమి చేయబోతుందో, ఎలా ఇవ్వబోతుందో అని కార్మికులుతో పాటు ఆ రోజు నేను కూడా మంత్రి గారిని అడగడం జరిగింది. ముఖ్యమంత్రి గారితో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పిన మంత్రిగారు కేవలం పాతిక లక్షల రూపాయల పేరుతో 20 లక్షల రూపాయలు మాత్రమే రిలీజ్ చేస్తే ఈరోజు ఆ డబ్బుతో ఈ మిల్లు అంతంతమాత్రంగానైనా నడుస్తున్నది. ఈ మిల్లును సక్రమమైన పద్ధతుల్లో నడపవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మనవిచేస్తున్నాను. దీనిని బాగా నడపాలంటే, ఈ మిల్లును బాగు చేయాలంటే సమర్థులైన ఐ.ఎ.ఎస్. అధికారులను వేయండి. ఏదో నష్టాల ఊబిలో ఉన్నాయి ఈ మిల్లులు అని, ప్రభుత్వరంగ మిల్లులు అన్న పేరుతో వీటిని అమ్మేయాలనే మీ ఆలోచనా విధానమని తిరోగమన విధానమని మనవిచేస్తున్నాను. ఏవిధంగా బాగుచేయాలో ఏవిధంగా లాభాలబాటలో నడిపించాలో ఆలోచించండి. ఎంతో డబ్బు ఇన్‌వెస్ట్ చేసిన మిల్లులను నాలుగు కోట్లకో, మూడు కోట్లకో ప్రైవేట్‌లను అమ్ముకోవాలన్న ఆలోచనా విధానం మంచిది కాదు అని మనవి చేస్తున్నాను. ఇంకా గ్రోయర్స్‌కు రు.30 లక్షలు పే చేయవలసివుంది. ఆ డబ్బు ఎప్పుడు పే చేస్తారని రైతులు ఆందోళన పడుతున్నారు. వారి దగ్గర తీసుకొని మూడు సంవత్సరాలైంది. ఆ డబ్బు చెల్లించే విషయం కూడా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఒక స్పెషల్ ఆఫీసర్‌గా ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ను వేయండి. రెగ్యులర్ ఎం.డి.ని వేయండి. వారిమీద స్పిన్‌ఫెడ్ కంట్రోల్ పెట్టకండి. వారి ఇంటర్‌ఫియరెన్స్ వల్లనే మిల్లులు నష్టపోతున్నాయి. ఈ చెడ్డపేరు పోవాలంటే అక్కడ మంచి ఆఫీసర్లను వేసి పర్చేజెస్‌లో దగా లేకుండా, మోసం లేకుండా, వ్యాపారస్థులనుండి కమీషన్ పుచ్చుకోని బేళ్లు మురిగిపోయే పద్ధతులకు స్వస్తి చెప్పాలని ఆ విధంగా చేస్తేనే ఈ స్పిన్నింగ్ మిల్లు బాగుపడుతుందని మనవిచేస్తున్నాను.

ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయము: ప్రకాశం జిల్లాలోని పరుచూరు సహకార నూలు మిల్లు, గుంటూరు జిల్లాలోని సత్తెన పల్లి సహకార నూలుమిల్లుల మూసివేత గురించి.

శ్రీ కన్నాలక్ష్మీనారాయణ:- అధ్యక్షా, సహకార వ్యవస్థలోని నూలుమిల్లుల పరిస్థితి గురించి శ్రీ వెంకటరెడ్డిగారు ఇప్పుడే చెప్పారు. సత్తెనపల్లిలోని శాతవాహన కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు 12 సంవత్సరాలు నడిచింది. 1982లో ప్రారంభించబడి 1994 దాకా నడిచింది. ఈ మిల్లు నష్టాలకు నాకు తెలిసినంతవరకు అధికారులే కారకులు. అక్కడున్నటువంటి స్పిన్ మాస్టర్స్ కానీ, ప్రభుత్వం ద్వారా అపాయింట్ అయిన ఎం.డి.లు బాధ్యతారహితంగా అవినీతికి పాల్పడి దాదాపు 700 మంది కార్మికుల పొట్ట కొట్టడానికి, వారు బజారున పడడానికి కారకులు. అలాగే ఈ సత్తెనపల్లి స్పిన్నింగ్ మిల్లుకు కాటన్ సప్లయ్ చేసిన వారు గతంలో బజార్లలో తిరిగేవారు. నేడు వాళ్ళు కోట్లకు పడగలెత్తి కోటీశ్వరులయ్యారు. ప్రభుత్వం దీని మీద ఆరు కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేసి 700 మంది కార్మికుల కుటుంబాలను బజార్న పడేసి ప్రభుత్వ ధనాన్ని దిగమింగిన వారిపైన ఏమి చర్య తీసుకున్నారని అడుగుతున్నాను. గుడ్డి పత్తి కొని దానిని మంచి పత్తి అని కార్మికుల పొట్ట కొట్టిన అధికారుల మీద చర్య తీసుకోవాలనేది మా డిమాండ్. ముఖ్యంగా శ్రీలంక కాందిశీకులైన కార్మికుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇండస్ట్రీ ఇది. ఈరోజు వారు బజార్న పడి అడుక్కుతినే పరిస్థితుల్లో ఉన్నారు. సెటిల్‌మెంట్ కోసం మొన్న కూడా చాలా మంది కార్మికులు హైదరాబాదు వచ్చారు. తిరిగి వెళ్ళడానికి డబ్బులు లేని పరిస్థితుల్లో మేము ఛార్జీలు ఇచ్చి గుంటూరుకు పంపించడం జరిగింది. మీరిచ్చిన నోట్‌లో "రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే సహకార స్పిన్నింగ్ మిల్లుల పనితీరును సమీక్షించింది. మిల్లు ఆస్తులు జప్తు చేయడంలోనూ, ఆస్తులను వికయించడంలోనూ జరిగే జాప్యం వంటి విషయాలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం 24-2-1998 తేదీగల డి.ఒ.లేఖ. నెం.22796/జెఎ.3/98లో సత్తెనపల్లిలోని శాతవాహన ప్రత్తి పెంపకందార్ల సహకార స్పిన్నింగ్ మిల్లుకు ఒక ప్రత్యేక వేర్పాటు ప్యాకేజీని విస్తరింపజేసింది." అని చెప్పారు. ఈ ప్రత్యేక ప్యాకేజీ ఏమిటనేది మంత్రి గారు చెప్పాలి. "ఈ ప్రత్యేక వేర్పాటు ప్యాకేజీ క్రింద దరఖాస్తులు అందాయి. అవి పరిశీలనలో ఉన్నాయి. ప్రభుత్వం నుండి రుణాలను పొందడానికి వీలుగా దరఖాస్తులను తరుపరి పరిశీలనకోసం మిల్లు రికార్డులను లభ్యంగా ఉంచవలసిందిగా మేనేజింగ్ డైరెక్టర్ 24-2-1999 తేదీ గల లేఖ నెం. 2697/93/సిని ద్వారా కోరడ్ం రిసీవరుకు ఒక లేఖ వ్రాసారు" ఈ అప్లికేషన్ను 1998 మార్చిలో స్వీకరించారు. ఇప్పుడు 1999 మార్చి వచ్చింది. అంటే సంవత్సరం అయిపోయింది. అవి ఇంకా పరిశీలనలో ఉన్నాయని చెబుతున్నారు. జాప్యం లేకుండా చేయడానికి ఈ చర్యలు తీసుకున్నామన్నారు. మరి సంవత్సరకాలం గడిచినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇంత జాప్యం ఎందుకు జరిగిందో మంత్రి గారు వివరించాలి. 700 మంది కార్మికుల కుటుంబాల జీవితాలను బాగుపరచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మళ్ళీ పెట్టుబడి పెట్టి ఐ.డి.బి.ఐ. బకాయిలను ప్రభుత్వమే చెల్లించి మళ్ళీ మిల్లును ఓపెన్ చేయమని మా ద్వారా కోరుతూ ఆ ప్రత్యేక ప్యాకేజీ ఏమిటో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, పరుచూరు ప్రతిభ పెంపకందార్ల సహకార స్పిన్నింగ్ మిల్లు, ఇంకొల్లు కర్మాగారంలో 543 మంది ఉద్యోగులుండగా అందులో 334 మంది పర్మనెంట్, మిగతావారు బదిలీ వర్కర్స్ మరియు క్యాజువల్ వర్కర్స్అని నోట్‌లో చెప్పడం జరిగింది. ఈ మిల్లు ప్రావిడెంట్ ఫండ్, ఇ.ఎస్.ఐ., విద్యుత్‌ఛార్జీలు కూడా కట్టలేని పరిస్థితిలో ఉందని చెప్పడం జరిగింది. అదేవిధంగా శాతవాహన ప్రతిభ పెంపకందార్ల సహకార స్పిన్నింగ్ మిల్లు, సత్తెనపల్లిలో 691 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో 566 మంది పర్మనెంట్, మిగిలిన 87 మంది బదిలీ వర్కర్స్. టోటల్‌గా 1234 మంది ఉద్యోగ కుటుంబాలు డైరెక్ట్‌గా ఇన్‌వాల్వ్ అయితే ఇండైరెక్ట్‌గా ఇంకొక 1200 కుటుంబాలు ఉంటాయి. ప్రయివేట్ యాజమాన్య సంస్థలలో పనిచేసేకార్మికులకు ఫిబ్రవరి నెలలో ఇవ్వవలసిన జీతాలు మార్చి నెల 7వ తేదీన లేకపోతే మార్చి నెల 10 తేదీలోపల ఇవ్వకపోతే "పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్ట్"_క్రింద క్లెయిమ్ వేస్తే ఆ యాజమాన్యాన్ని ప్రాసిక్యూట్ చేయాలని గవర్నమెంట్ చెప్పడం జరిగింది. ఏ ప్రభుత్వమైతే చట్టాలు చేసి అమలు చేస్తుందో అటువంటి ప్రభుత్వమే ప్రభుత్వరంగ సంస్థ అయిన ఈ స్పిన్నింగ్ మిల్లులో పనిచేసే కార్మికులకు ఐదు మాసాల నుండి వర్కర్లకు జీతాలు ఇవ్వకుండా ఉంటే వారు ఎవరికి కంప్లెయింట్ చేసుకోవాలి? చట్టాలను రక్షించేవారే భక్షకులుగా మారితే ఆ కార్మికులకు న్యాయం ఎలా జరుగుతుంది? ఈ స్పిన్నింగ్ మిల్లులే కాదు ఆల్విన్ వాచ్ ఫ్యాక్టరీకానీ, టెక్స్‌బుక్ ప్రెస్ కానీ అంతటా ఇదే పరిస్థితి. టెక్స్‌బుక్ ప్రెస్ కార్మికులకు రు.35 లక్షల ఓవర్‌డ్రాఫ్ట్ డబ్బు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వముంది. 1998 జనవరి నుండి జీతాలు కూడా ఇవ్వలేదు. ఈరోజు కార్మికులు తినడానికి తిండిలేక ఆకలిచావులకు గురవుతున్నారు. ఈ స్పిన్నింగ్ మిల్లే కాదు, గుంతకల్ స్పిన్నింగ్ మిల్లు కానీ, కరీంనగర్ జిల్లాలోని అంతర్గాం స్పిన్నింగ్ మిల్లు కానీ ఇదే పరిస్థితి. కేంద్రప్రభుత్వం సహాయం చేస్తుంటే కూడా ఆ సహాయం తీసుకుంటూ తన సబ్సిడీ అమౌంట్ కాంట్రిబ్యూట్ చేయకుండా, మార్జిన్‌మనీ కట్టకుండా స్పిన్నింగ్ మిల్లులు మూతపడి కార్మికులు ఆకలిచావులకు గురవుతున్నారు. ఈరోజు 11 స్పిన్నింగ్ మిల్లులు మూతపడ్డాయి. దీనిగురించి లాస్ట్ సెషన్‌లో ఒక గంట చర్చ జరగాలని ప్రతిరోజూ అనుకున్నప్పటికీ చర్చకు రాకుండా పోయింది. ఈ మిల్లుల విషయంలో రాజకీయ ఇంటర్‌ఫియరెన్స్ ఎక్కువయింది. ముఖ్యమంత్రి ఇంటర్‌ఫియరెన్స్, మంత్రుల ఇంటర్‌ఫియరెన్స్ ఎక్కువయింది. వీటిని వారికి కావలసిన వారికి అమ్మివేయాలనే ఉద్దేశంతో వీటిని దివాళా తీయింపడం జరిగింది. మేనేజింగ్ డైరెక్టర్‌గానీ, జి.ఎం.గాని ఎవరైతే సరిగా 1.50 పని చేయడం లేదో వారందరి పనితీరుపై ఒక ఆఫీసరుచే ఎంక్వైరీ చేయించి మ. డైలకు పంపిస్తే మిగతావాళ్ళు తప్పు చేయరు, ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడం లేదు, కార్మికులపట్ల శ్రద్ధ చూపించడం లేదు, కార్మిక వ్యతిరేక కార్యక్రమాలను చేపడుతోంది, కార్మికులు ఆకలిచావులు చస్తున్నారు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను, మీకు ధైర్యం, దమ్ము ఉంటే ముందుకు రండి, అన్ని విషయాలను ప్రూవ్ చేస్తాను, స్పిన్నింగు మిల్లుల దగ్గరే మీకు కార్మికులు, ప్రజలు బుద్ధి చెబుతారు.

ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయము: ప్రకాశం జిల్లాలోని పరుచూరు సహకార నూలు మిల్లు, గుంటూరు జిల్లాలోని సత్తెన పల్లి సహకార నూలుమిల్లుల మూసివేత గురించి.

ఇప్పటికే హరికృష్ణగారు ప్రజల్లోకి వెళ్ళారు, మీగురించి ఏవిధంగా విమర్శలు చేస్తున్నారో, ఏవిధంగా ప్రజలకు మీగురించి చెబుతున్నారో చూడండి.

(అంతరాయం)

సార్, వీళ్ళకు కార్మికులంటే ఎగతాళిగా ఉంది, మంత్రులు యింటర్‌ఫియర్ అయి కర్మాగారాలను అమ్ముకుంటున్నారు, కార్మికులు రోడ్లపైన పడుతున్నారు, ఆకలి చావులకు గురవుతున్నారు, యింకా మాట్లాడడానికి సిగ్గు లేదు.

(అంతరాయం)

ఈరోజు 12 వందల కుటుంబాలు ఆకలి చావులకు గురవుతున్నాయి, నేను మనవి చేసేదేమంటే, ఈ ఇండస్ట్రీస్‌వారికి గాని మంత్రులకు గాని కార్మికుల మీద ప్రేమ లేదు, పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తల మీద మాత్రమే ప్రేమ ఉంది, వారికి వసతులన్నీ కల్పిస్తున్నారు, కార్మికులను రోడ్డపాలు చేస్తున్నారు. ఈ కర్మాగారంలో యితరుల ప్రమేయం లేకుండా, కావలసిన ఫండ్స్‌ను ఏర్పాటుచేసి, వెంటనే కార్మికులకు పని కల్పించి, వీటి నిర్వహణకు సంబంధించి ఒక ఫుల్ టైము ఐ.ఎ.ఎస్ ఆఫీసరును వేసి, ఉన్నటువంటి బకాయిలను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్ట్ క్రింద లేబర్ డిపార్ట్‌మెంట్ కేసు పెట్టాలి, కాని ప్రభుత్వ కర్మాగారాలని కేసులు పెట్టడం లేదు. కార్మికుల యిబ్బందుల గురించి ప్రభుత్వం పట్టించుకోకపోతే, వారికి ఆకలిచావులు తప్ప వేరే మార్గం లేదు. ఎప్పటిలోగా జీతాలు చెల్లిస్తారో తెలియ జేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.చంద్రశేఖర్:– సార్, ఏదైనా వివరణ ఉంటే, దానికి సంబంధించిన విషయాలు చెప్పమనండి, సంబంధిత మంత్రిగారు ఆన్సర్ చేస్తారు, అంతేగాని ప్రజలే బుద్ధి చెబుతారని వేరే విషయాలు మాట్లాడడం ఎందుకు? మనకు బుద్ధి ఉందనే, బుద్ధిని కలిగిఉన్నామనే ప్రజలు మనల్ని యిక్కడకు పంపించారు, మళ్ళీ బుద్ధి గురించి యిపుడెందుకు?

శ్రీ కె.రాచకృష్ణ:– అధ్యక్షా, మంత్రిగారు యిచ్చిన వివరణ పత్రం చదివిన తర్వాత నాకేమనిపిస్తోందంటే, ఈ మంత్రిగారు తన పదవిలో డిసెంబర్‌వరకు ఉంటారు, ఈ మంత్రిగారు తన హయాంలోనే రాష్ట్రంలోని మొత్తం స్పిన్నింగ్ మిల్లులను మూసేసే విధంగా చర్యలు తీసుకునేటట్లు వుంది. ఆయన చివరి వరకు కూడా మంత్రిగా ఉంటారు, సక్సెస్‌ఫుల్‌గా అన్ని స్పిన్నింగులను వేలం పెట్టి అమ్మేసే పని మాత్రం చేశారు, యిప్పటికే నిర్ణయాలు తీసుకొన్నారు, ఈ వివరాలను బట్టి చూస్తుంటే తెలుస్తోంది, అధికారులు కూడా రంగాన్ని సిద్ధం చేస్తున్నారు. గవర్నమెంట్ పాలసీ చెబుతున్నదొకటి, చేసేదొకటి, ఆచరణలో పూర్తిగా వ్యతిరేకంగా చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు భాగస్వాములుగా

ఉండాలని, రైతులు ముందుకు రావాలని, అంతా మీరే భరించాలి, గవర్నమెంట్ భరించ లేదని చెబుతూ, సహకార రంగంలో ఉన్న శాతవాహన స్పిన్నింగ్ మిల్లును అక్సన్ వేస్తున్నట్లు ఈ వివరణ పత్రంలో చెప్పారు. ఇంకొల్లు స్పిన్నింగ్ మిల్లుకు సంబంధించి 90 లక్షల ఎలక్ట్రిసిటీ బకాయిలుంటే, రూ.20 లక్షలు యిచ్చామని, పత్తి కొనుగోలుకు గాను రూ.70 లక్షలు యిచ్చామని అంటున్నారు. సత్తెనపల్లిలోని శాతవాహన మిల్లుకు ఏదో ప్యాకేజీ ఉందని చెప్పారు, దానిగురించి వివరించలేదు, కర్మాగారాలు తెరిపించి కార్మికులను కాపాడతారనే విశ్వాసం కలగడం లేదు రాజమండ్రి కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు, గుంతకల్ స్పిన్నింగ్ మిల్లులు ఎన్నో యిబ్బందులకు గురవుతున్నాయి. ఇప్పటికే గుంతకల్ స్పిన్నింగ్ మిల్లులో 33 మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు, అయినా సరే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదు. ఈ విషయాన్ని మేము పదే పదే బయట ప్రస్తావిస్తే, వి.ఆర్.ఎస్. యిస్తామని సంతకాలు తీసుకున్నారు. యింతవరకు డబ్బులు యివ్వలేదు, ఎంతమంది ఆకలిచావులు చస్తే డబ్బులు యిస్తారో అర్థం కావడం లేదు. అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారికి సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. మీరు చెప్పదలచుకున్నది స్పష్టంగా చెప్పండి, మీకు నిజంగా మూతపడిన స్పిన్నింగు మిల్లులను తెరిపించాలని ఏకోశాన లేదు. గతంలో చీరాల కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు విషయమ్మో సాంబశివరావు అనే అధికారిని పంపించి అది సక్రమంగా నడిచేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రస్తుతం ఆయన సి.ఎం.పేషీలో ఉన్నారు, ఆయన అనుభవాలను తీసుకొని ఈస్పిన్నింగు మిల్లులను నడిపించే మార్గంలో ప్రయాణించండి, వాటి పరిస్థితి మెరుగు పరచండి, కార్మికులకు యిచ్చిన మాట మీద నిలబడి వారికివ్వవలసిన వి.ఆర్.ఎస్. అమౌంట్‌ను యివ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి పి.భారతి:– అధ్యక్షా, ఈ శాతవాహన స్పిన్నింగు మిల్లు సత్తెనపల్లిలో 1982వ సంవత్సరంలో స్థాపించబడింది. ఇందులో 12 వందల మంది రైతుల షేర్లు ఉన్నాయి, లక్షల రూపాయలను వసూలు చేసి ఈ మిల్లును స్థాపించడం జరిగింది. ఈ మిల్లును స్థాపించడంలో ఉద్దేశ్యం ఏమంటే, రైతులు పండించిన ప్రత్తిని యిక్కడకు తేసుకొచ్చి అమ్ముకుంటే గిట్టుబాటుధర వస్తుందని ఆవిధంగా స్థాపించారు. 1982లో స్థాపించబడిన ఈ ప్రత్తి మిల్లు 1990 వరకు కూడా మంచి పేరెన్నికగన్న నూలును తయారుచేస్తూ, ప్రతిష్ఠను సంతరించుకున్నది. నాలుగైదు సంవత్సరాలు మంచి లాభాలతో నడిచిన ఈ మిల్లు ఆ తరువాత ప్రవేశించిన అవినీతి అధికారులు, గౌరవసభ్యులు చెప్పినట్లుగా, ఆ ప్రత్తిమిల్లులో ప్రవేశించిన కొంతమంది వ్యాపారులవల్ల, అమ్మకాలలో జరిగిన అవకతవకలవల్ల మిల్లు నష్టాలకు దారితీసింది. ఇంతకుముందు ప్రతిష్ఠను సంతరించుకున్న మిల్లును ఏవిధంగానైనా నడిపించాలనే ఉద్దేశ్యంతో ఐ.డి.బి.ఐ.వారు రూ.4 కోట్లు అప్పు యిచ్చి పోత్సహించడం జరిగింది. కొంతకాలం తర్వాత, మీరు లాభాలు చెస్తామన్నారు, తేలేదు కాబట్టి మాకు యివ్వవలసిన మొత్తాన్ని యిన్‌స్టాల్‌మెంట్ల ప్రకారం అప్పును తీర్చండని ఐ.డి.బి.ఐ. వారు అడగడం జరిగింది. అయితే వారు అడిగిన

ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయము: ప్రకాశం జిల్లాలోని పరుచూరు సహకార నూలు మిల్లు, గుంటూరు జిల్లాలోని సత్తెన పల్లి సహకార నూలుమిల్లుల మూసివేత గురించి.

విషయాన్ని నిర్లక్ష్యం చేయడం జరిగింది. నిజానికి యిందులో జరిగిన అవకతవకల గురించి చెబితే బయటి ప్రపంచానికి ఆశ్చర్యం కలుగుతుంది. బీరువాలో దాచిన రూ.50లక్షలు గల్లంతయ్యాయి. మాకేమీ తెలియదని అధికారులు చేతులు దులుపు కున్నారు. బయట పెట్టి అడిగిన తర్వాత ఆ బేళ్లను అధికారుల్ వ్యాపారస్తులతో కుమ్మక్కై అమ్ముకుంటుంటే కార్మికులు పట్టుకొని వారిని ఊరిలో బహిరంగంగా ఉరేగించడం జరిగింది. గౌరవసభ్యులు లక్ష్మీనారాయణగారు చెప్పినట్లుగా, ఈ మిల్లుకు 20 ఎకరాల భూమిని కొనుగోలుచేసి, సకల సౌకర్యాలతో నివాస కాలనీలను ఏర్పాటుచేయడం జరిగింది. శ్రీలంక నుంచి కాందిశీకులుగా వచ్చిన నాలుగు వందల కుటుంబాలకు జీవన భృతిని కల్పించిన మిల్లు యిది. అదేవిధంగా లోకల్ వాళ్లు నాలుగువందల కార్మికులున్నారు. ఈ మిల్లు 1994 నవంబర్‌లో మూతపడింది. అప్పటికే బిడిబి తమకు ఇన్‌స్టాల్‌మెంట్స్ పే చేయలేదని మిల్లును లాకౌట్‌చేశారు. ఆ సందర్భంలో మేము మిల్లును ఓపెన్ చేసి చూస్తే, కోట్ల రూపాయల విలువైన యార్న్ ఉంది. నాలుగు వెహికిల్స్ ఉన్నాయి, ఆ వెహికిల్స్‌ను అమ్మేసి ఒకటో, రెండో యిన్‌స్టాల్‌మెంట్లు కట్టి మిల్లును తెరిపించడానికి చర్యలు తీసుకోమని చెప్పాము. 1994 నవంబర్‌లో ఎన్నికల సందర్భంలో ఈ ముఖ్యమంత్రిగారు ఎన్నికల ప్రచారం కోసం అక్కడికి వచ్చినపుడు, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినట్లయితే ఈ మిల్లును తెరిపిస్తామని అప్పటికే రిలే నిరాహారదీక్ష చేస్తున్నటివంటి కాందిశీకులకు, కార్మికులకు హామీ యిచ్చారు. తరువాత కాందిశీకులు ముఖ్యమంత్రి దగ్గరికి రాయబారం 2.00 తీసుకొచ్చారు. అక్కడ మిల్లు నష్టాల్లో వున్నది, అమ్మి బాకీ తీర్చాలి అన్నారు. మ. 4 లక్షలు పెట్టుబడి పెడితే మళ్లీ నష్టం వస్తే ఎవరు బాధ్యులు? నడిపించే బాధ్యత మీరు తీసుకుంటారాయని అంటే నేను ఆశ్చర్యపోయాను. నేను పారిశ్రామిక వేత్తనా నడపడానికి? మీరు నడిపిస్తారా అంటే, గవర్నమెంటు ఏమి చేస్తుంది? వున్నమిల్లులను అన్నిటినీ మూసివేసి బజారులో పడేసి, నిరుద్యోగులుగా చేసి, ఆకలి చావులు వస్తుంటే మీరు ప్రభుత్వాన్ని నడిపిస్తారా? కార్మికులు యీ రకంగా ప్రశ్నలు వేస్తే ఏమవుతుంది? యీ అస్త్రాలు ఏమి కావాలి? అస్త్రాలను సర్వనాశం చేసి, మిల్లును పనికి రాకుండా చేస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని మిల్లును కాపాడడానికి చర్యలు తీసుకోవడానికి బదులుగా అమ్మకానికి పెడుతున్నారు. ప్యాకేజీ ఇవ్వాలని వివరణ కోరుతున్నారు. ఇవాళ కాందిశీకులు బజారున పడ్డారు. రైతులకు ఏమి జవాబు చెప్పుతారు? వారికి జవాబు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. ప్రజలు, గవర్నమెంటు భాగస్వామ్యం వుంది. రైతులు భాగస్వాములుగా వున్నారు; 400 కుటుంబాల కాందిశీకులు దీని మీద ఆధారపడి వున్నారు. మంత్రిగారు జవాబు చెప్పాలని కోరుతున్నాను.

* శ్రీ నిమ్మల కిష్టప్ప:- అధ్యక్షా, గాదె వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ, 1993 - 1994వరకు లాభాలలో నడిపింది. ఈరోజు, యీ పరిస్థితికి కారణం అనేకమైన ఆరోపణలు చేయడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా ఆలోచన చేస్తే దేశ వ్యాప్తంగా డౌకి పరిశ్రమ సంక్షోభంలో వున్న విషయాన్ని గౌరవసభ్యులు గమనించవలసిందిగా కోరుకుంటున్నాను. ఈరోజు కోపరేటివ్ స్పిన్నింగు మిల్లులు కాకుండా ప్రైవేటు రంగంలో పని

* An arctick mark indicates confirmation of speech by the Hon'ble Members.

చేస్తున్న చాలా మిల్లులు నష్టాల్లో నడుస్తున్న విషయం గౌరవసభ్యులు తెలుసుకోవలసిన అవసరం వున్నది. పత్రికలు కూడా వ్రాస్తున్నాయి. ప్రతి స్పిన్నింగు మిల్లు నష్టాలలో నడుస్తున్న విషయం పేపర్లో కూడా చూస్తున్నాము. ఆగ్నేయాసియా దేశాల్లో కరెన్సీ డివాల్యుయేషన్ వల్ల ఎగుమతులపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్నది. పురాతన యంత్రాలు, టెక్నాలజీ, కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్, ప్రతికూలమైన ప్రభావాన్ని చూపిస్తున్న విషయం యీ పరిస్థితుల్లో చాలా మిల్లులకు నష్టాలు వస్తున్నాయి. కొత్తగా టెక్నాలజీ రావడం వల్ల కేవలం 70 – 80 మంది పనిచేస్తున్నారు. పురాతనమైన టెక్నాలజీలో కోపరేటివ్ స్పిన్నింగు మిల్లుల్లో వందల మంది పని చేస్తున్న విషయం అనేక నష్టాలకు గురి అవుతున్నది. ఈ పరిస్థితిని గమనించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుకుంటున్నాను. ఈరోజు కాటన్ కొనడానికి మంత్రిగారి ప్రయోజనం వుందని, కొన్ని ఆరోపణలు చేయడం– శ్రీ గాదె వెంకటరెడ్డిగారు చేశారు. కాటన్ పర్చేజింగు కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కాటన్ పర్చేజింగు కమిటి కేవలం ధరను మాత్రమే నిర్ణయిస్తుంది. ఆ ధర ప్రకారం కొనుగోలు చేయాలని ఎం.డి.లకు అధికారం యివ్వడం జరిగింది. కాని మంత్రిగారు ఇంటర్‌ఫియర్ అయ్యే అవకాశం లేదు. ఏమాత్రం లోటుపాటు లేకుండా చేయడం జరిగింది. అనేక కారణాల వల్ల నష్టాలు సంభవిస్తున్నాయని గౌరవసభ్యులు గుర్తు చేసుకోవాలి. చాలామంది యీ ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని అడిగారు. సత్తెనపల్లి మిల్లు విషయంలో చాలామంది అడిగారు. ఈ ప్రభుత్వంలో కాదు – కాంగ్రెసు వారి హయాంలో ఎన్నో మిల్లులు మూతపడ్డాయి.

(ఇంటరప్షన్స్)

అప్పుడు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదు అనేది అర్థం చేసుకోవాలి. ఆరోజు లేనిది, యీ రోజు ప్రత్యేక ప్యాకేజీని ఇవ్వమన్నారు. ఏ మిల్లు అయితే నష్టాల్లో వుండి, మూత పడ్డదో, ఆ కార్మికులు వాలంటరీగా వీఆర్ఎస్ ఇస్తే వెళ్లి పోతామని అన్న తరువాత ఆ నిర్ణయం తీసుకోవడం జరిగింది దాని ప్రకారం యీ ప్రత్యేక ప్యాకేజీని ఏర్పాటు చేయడం జరిగిందని యీ విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. ఈ ప్రత్యేక ప్యాకేజీ ఏమిటంటే – క్లోజ్డ్ మిల్లులో 30 డేస్ – thirty days pay for every completed year, 15% as gratuity for every completed year, ex-gratia for every year of closure Rs.3,000/-, cut-off date: date of closure of mill, one month period as notice period...

శ్రీ పి.భారతి:– ఒక విషయం సార్...

శ్రీ నిమ్మల కిష్టప్ప:– వీఆర్ఎస్ విషయంలో ఎవరు అయితే ముందుకు వచ్చి కోరుతున్నారో, దాని ప్రకారం యివ్వడం జరుగుతున్నది. భక్షకులుగా మారారని శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి గారన్నారు. అట్లాంటిదే, మిల్లును నడుపుకుని కోట్లాది రూపాయలు

ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయము: ప్రకాశం జిల్లాలోని పరుచూరు సహకార నూలు మిల్లు, గుంటూరు జిల్లాలోని సత్తెన పల్లి సహకార నూలుమిల్లుల మూసివేత గురించి.

సంపాదించేవారము. ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కాకూడదనే ఆలోచనతో యీ విధమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. మేలాగా పాపపు సొమ్ము సంపాదిచలేదని మీ దృష్టికి తెస్తున్నాను. ఈరోజు ఐఎఎస్ అధికారిని వేయమన్నారు. ఐఎఎస్ అధికారుల కొరత వుంది. ఈ మధ్య రెవిన్యూ మినిస్టరుగారికి లెటర్ వ్రాశాము. డిప్యూటీ కలక్టరు వుంటే పంపించండని. డిప్యూటీ కలక్టరుకు పోస్టు చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. యీ మిల్లు అమ్మకంలో కావలసిన వారికి అప్పగిస్తున్నారని శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి చెప్పారు. మాకు కావలసిన వారికి అప్పచెప్పాలని ఆలోచన లేదు. సిస్టమేటిక్‌గా నేషనల్‌వైడ్‌గా టెండర్సు కాల్‌ఫర్ చేసి ఐసిఐసిఐ సంస్థ ద్వారా మిల్లు యొక్క వాల్యుయేషన్ ఫిక్సు చేసి, దాని ప్రకారంగా ఒకేసారి కాదు; మూడు, నాలుగు సార్లు టెండర్సు పిలువడం జరిగింది. దాని ప్రకారం ఎవరూ రాకపోతే మళ్లీ పిలవడం జరిగింది. మాకు కావలసిన వారికి అప్పచెప్పాలనే ఆలోచనవుంటే, నాలుగు సార్లు టెండర్లు పిలువవలసిన అవసరం లేదు. ఈ రోజు సిస్టమేటిక్‌గా చేయాలని, ఏవిధమైన లోపాలు ఉండకూడదనే ఉద్దేశ్యంతో మిల్లు అమ్మకానికి కావలసిన పద్ధతులు చేయడం జరిగిందని యీ విషయాన్ని కూడా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. శ్రీ రామకృష్ణ గారు చెప్పినదానికి – మూత వేయడానికి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. అనంతపూర్‌లో గుంతకల్లు మిల్లు మూతపడినపుడు ఆయన ఫ్లెట్ చేసి చేసి కాంగ్రెసు పార్టీ హయాంలో పోరాడారు. కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్నప్పుడు కొన్ని మిల్లులు మూత పడిన విషయాన్ని మర్చిపోతున్నారు. చాలా మంది కూడా ధర్నాలు, నిరాహారదీక్షలు చేశారు. అవి అన్ని మర్చిపోయారు. హామీ ఇచ్చి, మంత్రులుగా ఉండి కూడా, ఆ మిల్లులు తెరువ లేక 5 సంవత్సరాల కాలంలో వారు దిగిపోయిన విషయం గుర్తు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. మిల్లులు మూత వేయ్యాలనే ఆలోచన మాకు ఏ రోజూ కూడా లేదు. కాకపోతే నష్టాలతో నడుస్తున్నాయి, ఇబ్బందులు ఉన్నాయి. ఎక్కడ వర్కర్స్ ముందుకు వచ్చి, వి.ఆర్.ఎస్ ఇవ్వమంటే అక్కడ మాత్రమే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇంకొల్లు, చీరాల, చిలకలూరిపేటలలో మిల్లులు నడపాలనే ఉద్దేశంతో ఉన్నాము. భారతిగారు చెప్పారు. కాటన్ విషయం చెప్పారు. వారు చెప్పింది మా దృష్టికి రాలేదు. వచ్చిన ఆరోపణలను వారు మాకు పంపితే సంబధితులపై చర్య తీసుకోడానికి వెనుకాడము.

2.10 మ.

శ్రీమతి పి.భారతి:– హౌస్ కమిటీ వెయ్యండి. విచారణ జరపండి.

శ్రీ నిమ్మల కిష్టప్ప:– సత్తెనపల్లి మిల్లు కోర్టు రిసీవర్ స్వాధీనంలో ఉంది. ఈ విషయం గుర్తు చేసుకోవాలి. కనుక హౌస్ కమిటీ వెయ్యడం సమంజసంకాదు. వి.ఆర్.ఎస్ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ప్రీ ఆడిట్ అయిన వాటికి ఇవ్వాలని అనుకుంటున్నాము. ప్రీ ఆడిట్ ఆలస్యం అయితే 70 శాతం ముందుగా ఇచ్చి, మిగతా 30 శాతం ఆడిట్ కాగానే ఇవ్వాలని నిర్ణయించాము. ఇంకొల్లులో రు.25 లక్షలు ఇచ్చారు. కరెంట్ ఛార్జెస్ కట్టలేదని, బకాయిలు ఇవ్వలేదని గాదె వెంకటరెడ్డిగారు అన్నారు. రు.75 లక్షలు త్వరలోనే రిలీజ్ చేస్తాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– నేను అడిగింది ప్రధానమైనది. కరెంటు ఛార్జీలను చెల్లించే విషయంలో ఏం చర్యలు తీసుకుంటున్నారు? డిసెంబర్ నుంచి మార్చి వరకూ జీతాలు లేవు అంటే ఆ విషయం ప్రస్థావించకపోవడం చాలా దురదృష్టం. 2-1-99న మూసారు. 4-3-99న తెరిచారు. వాస్తవాలు దాచిపెడుతున్నారు. అసలు విషయం చెప్పకుండా నేషనల్ పాలసీ అని ఇంకొకటని చెప్పి, మళ్ళీ మిల్లును నడుపుతామని అంటున్నారు. డబ్బు లేకుండా, దూది లేకుండా, జీతాలు లేకుండా ఎట్లా? సమాధానం చెప్పవలసిన బాధ్యత మంత్రిగారి మీద ఉంది. ఎం.డిగా చేసిన నటరాజన్ ఉద్యోగానికి రాజీనామా చేసి, కాళహస్తిలో స్పిన్నింగ్ మిల్లు పెట్టారు. ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు. అధికారులు దోవి పారేస్తున్నారు. అక్కడ గల ఎం.డి., పెద్ద నష్టానికి కారకులు అవుతున్నారనేది మరిచిపోతున్నారు. ఆ విషయం ప్రక్కకు పెట్టండి. ఎట్లా జీతాలు ఇస్తారు? ఎట్లా కరెంట్ ఛార్జెస్ కడతారు? ప్రత్తి కొనడానికి ఏం చేస్తారు అనేది చెప్పకుండా ఏవో నేషనల్ పాలసీలని ఏదో చెబితే ఎట్లా? తమరు ఇంటర్‌ఫియర్ కావాలి. జీతాల విషయం చెప్పాలి. కరెంట్ ఛార్జెస్ విషయం చెప్పమనండి. లేకపోతే ప్రయోజనం లేదు. మేము ఇచ్చిన నోటీసుకి ఉపయోగం లేదు. నేషనల్ పాలసీ అని అరొకటని చెప్పి, ఏదో చేశామని అనే పద్ధతి బాగాలేదు.

శ్రీ నిమ్మల కిష్టప్ప:– ఏ విధంగా జీతాలు ఇస్తారు, ఎట్లా నడుపుతారు అని అడిగారు. ఇప్పటికే రు.25 లక్షలు ఇచ్చాము. సమర్థవంతంగా ఈ మిల్లు నడవాలి అనే ఉద్దేశంతో ఇంకా రు.75 లక్షలు త్వరలోనే రిలీజ్ చేస్తాము. లే ఆఫ్ ప్రకటించారు అన్నారు. కాటన్ సకాలంలో సప్లయ్ కాక, కొన్ని ఆర్థిక ఇబ్బందులవల్ల ప్రకటించాము. ఆ విధంగా ఉన్నందు వల్ల రు.25 లక్షలు ఇచ్చాము. రు.75 లక్షలు ఇచ్చే ఆలోచన ఉంది. అక్కడ ఇన్ ఛార్జ్ ఎం.డి.ని పెట్టాము. డెప్యూటీ కలెక్టరును పెట్టాలని రెవిన్యూ మినిస్టర్‌ను కోరాము. పోస్ట్ చెయ్యడం జరుగుతుంది. జీతాల గురించి అడుగుతున్నారు. 4-3-99న ప్రారంభించాము. వేజెస్‌ను దశలవారీగా ఇవ్వడానికి, మిల్లు నడపడానికి ప్రాధాన్యత ఇస్తాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– మూడు మాసాలుగా జీతాలు లేవు. చెప్పమనండి.

శ్రీ నిమ్మల కిష్టప్ప:– దఫాల వారీగా వారికి జీతాలు ఇస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– కార్మికులు రిప్రజెంట్ చేశారు. మంత్రిగారిని కలిసారు. సి.ఎం.గారు డిస్మెడ్ చేస్తారన్నారు. నేను ఫోన్ చేసి చెప్పాను. ఏ విధంగా చెయ్యబోతున్నారు? ఎప్పటిలోగా చేస్తారు? కార్మికులు వారు. ఆస్థిపరులు కాదు. ఫలానా డేట్‌లోగా ఇస్తామని ఏమయినా చెబుతారా? కరెంటు ఛార్జెస్‌ను కడతామని చెబుతారా?

శ్రీ నిమ్మల కిష్టప్ప:– వాటికి ప్రాధాన్యత ఇస్తాము· రాబోయే రోజులలో సిలిచి వోకుండా రు·25 లక్షలు ఇచ్చాము· రు·75 లక్షలు త్వరలో ఇస్తాము· మూడు నెలల కిస్తీలు వాయిదాల మీద చెల్లించడం జరుగుతుంది·

ఛైర్మన్:– సభను ఈ రోజు సాయంత్రం 4·30 గం· వరకూ వాయిదా వేస్తున్నాను·

(సభ తిరిగి గం· 4·30 లకు సమావేశమగుటకు కాను మధ్యాహ్నం గం· 2·15 నిమిషములకు వాయిదా పడింది·)

సభ తిరిగి సాయంత్రం 4·30 గంటలకు సమావేశమైనది

(గౌ· ఉప సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

## 1999–2000 సం· నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం· | XXXI | — వ్యవసాయం |
| అభ్యర్థన నెం· | XXXV | — సహకారం |
| అభ్యర్థన నెం· | XXXIII | — మత్స్యాగారములు |
| అభ్యర్థన నెం· | XLVIII | — పౌరసరఫరాల నిర్వహణ |
| అభ్యర్థన నెం· | XXXIV | — అడవులు |
| అభ్యర్థన నెం· | XXXII | — పశు సంవర్థన, పాడిపరిశ్రమాభివృద్ధి |

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చంద్రశేఖర్ రెడ్డిగారు అగ్రికల్చర్ డిమాండ్ మీద మాట్లాడండి· బాల్ రెడ్డి గారు లేరు· పర్మిషన్ తీసుకున్నారు· లక్ష్మీపార్వతి గారు రాలేదు· మీరు మాట్లాడండి·

శ్రీ ఎన్·నరసింహారెడ్డి:– సర్ నాకు అవకాశం ఇవ్వండి· నేను మాట్లాడుతాను· అధ్యక్షా, మంచి అవకాశం మీ ద్వారా నాకు లభించింది· ధన్యవాదాలు· ఈ వ్యవసాయ డిమాండులో పశు సంవర్థకశాఖ, డైయిరీ, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయ్స్ ఇవన్నీ పెట్టారు· మార్కెట్‌కు సంబంధించి ఈ సభ దృష్టికి నేను అనేక సందర్భాలలో తీసుకు వచ్చాను· అదే విధంగా మంత్రిగారిని ప్రత్యక్షంగా రెండు, మూడు సంవత్సరాలలో మార్కెట్స్‌కు తీసుకు వెళ్ళి వివిధ మార్కెట్లలో ఏ రకంగా దోపిడీ జరుగుతున్నది మాపించడం జరిగింది· గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ రైతులు ఉపయోగ పడకుండా దగా మార్కెట్‌గా తయారు చేశారు· పంటలలో 40 శాతం దోపిడీ చేసిన తీరును మాపించడం జరిగింది· అధ్యక్ష

కాదు కొలతలు. తూనికల విషయంలో తప్పుపట్టాలు ఇవ్వడం విషయంలో మోసం జరుగుతోంది. ఈ విషయం కూడ మంత్రి గారి దృష్టికి తేసుకు రావడం జరిగింది. ఫిబ్రవరి 19న మహబూబ్ మ్యాన్షన్ మీద్ది మార్కెట్‌లో రైతులు ఒక్కటైతే మార్కెట్‌లో ప్రత్యక్షంగా మేము మాశాము. రైతులందరూ అందోళన చేస్తే మార్కెట్ కమిటీ సెక్రటరీ గాని ఎవరు కాని స్పందించలేదు. రైతులు డైరెక్టర్ గారి దృష్టికి తేసుకు వెళ్ళారు. మార్కెట్ నిబంధనల ప్రకారం సూటికి రెండు రూపాయలు మార్కెట్ ఫీజ్ వసూలు చేయవలసి ఉండగా ఐదు రూపాయలు వసూలు చేస్తున్నారు. ఎక్కడా మార్కెట్ పద్ధతులను అమలుచేయడం లేదు. రాష్ట్రంలో సుమారు 60, 70 మార్కెట్లు నడవడం లేదు. ఉదాహరణకు నల్గొండ మార్కెట్ ఉంది. మార్కెట్లోకి ధాన్యం రావడం లేదు. మార్కెట్‌కు ధాన్యం రాకుండా బయట రైస్ మిల్లర్స్‌కు అమ్ముకోవలసిన పరిస్థితి వచ్చింది. దీన్ని బట్టి మార్కెట్ కేంద్రం. తిప్పర్తిలో మార్కెట్ నిర్మాణం చేశారు. దానిలో లావాదేవీలు లేవు. మార్కెట్ కమిటీలు సెస్ వసూలు చేసుకుంటున్నారు తప్ప రైతాంగానికి ఉపయోగ పడే విధంగా అవి పని చేయడం లేదు.

ఈ మధ్య కాలంలో రైతు బజార్లు పెట్టారు. వుయ్ వెల్‌కమ్ ఇట్. రైతులు కూరగాయలు మార్కెట్లకు తేసుకు వస్తున్నారు. మధ్య దళారులు పెద్ద ఎత్తున దోపిడి చేస్తున్నారు. రైతుల మధ్య, పినియోగ దారుల మధ్య అనుసంధానం చేస్తామన్నారు. మొదటి దశలో పినియోగ దారులకు పికిటబుల్స్ గిట్టుబాటు ధరలకు అందజేస్తామన్నారు. రైతు బజార్లు జిల్లా కేంద్రాలలో నిర్మాణం చేశారు. తాత్కాలిక షెడ్స్ నిర్మాణం చేశారు. కూరగాయలు నిల్వ చేసుకోవడానికి శీతల గిడ్డంగులు లేకపోవడం వల్ల రైతులకు గిట్టుబాటు కాకుండా ఉంది. అనేక సందర్భాలలో కలక్టర్ దృష్టికి తెచ్చే కార్యక్రమాలు రైతు బజార్ల వల్ల ఇబ్బందులున్నాయి బాడిసి సరి చేయడానికి కొరాము కాని ఇంత వరకు వర్యలు తీసుకోలేదు. ఒక సమస్య ఉందని తెలిసి ఒక పథకం ప్రకటించి తరువాత దాని వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయా చెడు ఫలితాలు వస్తున్నాయా అని తెలుసుకోకపోవడం వల్ల ఆ పథకాలు మళ్ళీ ఎదురుదాడుల వేపులలోకి పోతాయి. ముఖ్యమంత్రి గారు ప్రకటించిన రైతు బజార్లలో రైతులకు శాశ్వతంగా షెడ్స్ వేసి రైతుల సరుకులను అందులో దాచుకునే నిర్మాణం చేయవలసిన అవసరం ఉంది.

అదే విధంగా డెయిరీకి సంబంధించి రాష్ట్రంలో పశుపుల పోషణ మొదలైన విషయాలను ప్రభుత్వం ప్రకటించినా ఆచరణలో తగిన విధంగా లేదు. పినియోగ దారులకు, ఉత్పత్తి దారులకు మధ్య ధరలో వ్యత్యాసం ఉంది. పాల ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. ఆధునిక సౌకర్యాలు వస్తున్నాయి. కాబట్టి పినియోగ దారులు, ఉత్పత్తి దారుల మధ్య ఆ తేడా తగ్గించవలసిన అవసరం ఉంది. దానిని కూడ ప్రభుత్వం దృష్టితో ఉంచుకుని ఈ సంవత్సరం బడ్జెటులో పశు సంవర్ధక శాఖకు సంబంధించి నిర్మాణం చేయవలసిన అవసరం ఉంది.

పశు సంవర్ధక శాఖకు సంబంధించి అనేక గ్రామాలలో పశువైద్య శాలలు కావాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం గత సంవత్సరం సెంటర్స్ తీసి వేసి పశువుల హాస్పిటల్స్ కోసం బడ్జెటు కేటాయింపు చేస్తామన్నారు. షిఫ్ట్ డ్యూటీస్ ఒక

సమోజిక సర్వే ఉంటే ఇంకో పిడుపాటక కన్నానికి పూర్తారు ఇది చాలా ఆశ్చర్యకరం. కోడాడ నియోజక వర్గంలో 28 పని వెయ్యడానికి ఉంటే నల్గొండలో 12 ఉంటే సల్గొండలో చేసి వేసి కోడాడలో 29 చేశారు. ఇక్కడి లేకుండా చేశారు. మొత్తం జిల్లాను యూనిట్‌గా తీసుకుని ఎక్కడ అవసరం ఉంటే అక్కడ అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని చేయవలసిన అవసరం ఉంది. మునగాలలో పత్తుపుద్యాలను తీసివేయడం వల్ల రైతులు ఆందోళన చేస్తున్నాడు. వెషనలైజేషన్ మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా పశు వైద్యం అందుబాటులో లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రజల గాధలను అర్థం చేసుకుని ఇబ్బందులు లేకుండా చేయాలి. ఇన్‌ష్యూయన్స్ ద్వారా కొంతమంది అవసరాలను తీర్చే విధంగా చేయడంలో ప్రభుత్వానికి ఇబ్బంది వస్తే పరిస్థితి ఉంది.

వ్యవసాయాని సంబంధించి గత సంవత్సరం ప్రభుత్వం సభలో ప్రకటించారు. వ్యవసాయ ప్రణాళిక రూపొందిస్తున్నాము. మేము ప్రతి మండలంలో 5 గ్రామాలు తీసుకుని ప్రదర్శనా క్షేత్రాలు ఏర్పాటు చేసి పిత్తనాలు అభివృద్ధి చేస్తామన్నారు.

శ్రీ కె.వీర్యాధర రావు:- 5 గ్రామాలు కాదు. మండలానికి పది గ్రామాలు.

శ్రీ ఎన్.నరసింహారెడ్డి:- 5 గ్రామాలు, 5 ఎకరాలు అని చెప్పారు. ఉదాహరణకు నల్గొండ జిల్లా తీసుకుంటే మేము అన్నవి ఎక్కడ అవరణలో జరగలేదు. సబ్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్, ఎ.ఇ.ఒ పేర్కొరో లేదు. అచరణలో చేయలేని పరిస్థితిలో ఉన్నారు. మా 4.40 నల్గొండ జిల్లాలో వారు చెప్పిన గ్రామాలకు వారిని అయినా తీసుకువెడతాం. మేము చెబితే చెప్పి అయినా వెడికాము. అందరం కలసి పరిశీలిద్దాము. ఆ పథకాన్ని అమలు చేసే గ్రామ మార్పు శక్తివంతంగా అమలుచేయలేదని స్పష్టంగా చెబుతున్నాను. మొన్నామధ్య కరువున్న కేంద్ర బృందంవచ్చి గ్రామాలోకి తీసుకవెడితే వాళ్ళకు కనీసం గుంటలు తవ్వుకోవడానికి ఎండ్లు మొక్కైనా పదిస్తే, ఎమువుల కుంభకోణం కూడా జరిగిందని మా నల్గొండ జిల్లానే ఉన్నంగా క్లియర్‌గా బయటకు వచ్చింది.

శ్రీ కె.వీర్యాధరరావు:- అధ్యక్షా, ఫల్‌సాగర్ జనేది రూరల్ డెవలప్‌మెంట్, పంచాయతీరాజ్ ద్వారా చేస్తున్నది. ప్రదర్శనా క్షేత్రాలు, వారి జిల్లాలో 590 గ్రామాలలో ఏర్పాటు చేశారు. వివరాలు కావాలంటే కూడా చెబుతాను. ట్రెయినింగ్ ప్రోగ్రామ్స్ కూడా నల్గొండలో ఏ, ఏ తారీఖును ఏ, ఏ యూనిట్‌లలో ఎంత మంది హాజరు అయ్యారనే వివరాలు చెబుతాను.

శ్రీ ఎస్.నుచింహారెడ్డి:- నల్గొండ జిల్లాలో స్ప్రింక్లర్స్ మంజూరు విషయంలో వ్యవసాయ అధికారులు అనేటి భాగోతం, అదే విధంగా కల్తీ ఎరువులతో రైతులను నిలువు దోపిడీ, రు. 40 లక్షల స్కామ్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ కాగితాలు పంపించండి.

(ఆ పేపర్లు గౌరవ ఉప సభాపతిగారికి అందచేసారు)

శ్రీ ఎన్॥నరసింహారెడ్డి:- వ్యవసాయ అధికారి పులసాగర్ అమలుచేస్తే డబ్బు మొదలే డెవలప్‌మెంట్‌దే కావచ్చు, ఫలసాగర్ రూరల్ డెవలప్‌మెంట్ డి॥ఆర్॥డి॥ఎ ద్వారా పండే రావచ్చు॥ కానీ వ్యవసాయ అధికారులు అమలుచేసేటప్పుడు వ్యవసాయ అధికారులకు ఏ మాత్రం బాధ్యత లేదా? ఇది వ్యవసాయం కాదా? హార్టికల్చర్ వ్యవసాయం దగ్గరకొచ్చి రాదా. డబ్బు వేరే వాళ్ళది కావచ్చు॥ ఇంప్లిమెంట్ చేసే ఆఫీసర్ అగ్రికల్చర్ ఆఫీసర్॥॥

Sri K.Vidyadhara Rao:- Sir, they are only using our officers to assist them. It is a Rural Development Programme and nothing to do with the Agricultural Department.

శ్రీ ఎన్॥నరసింహారెడ్డి:- మా జిల్లా లెవల్‌లో కలెక్టర్‌గారు, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ కూడా పంపిణీ చేసింది॥ కొన్ని మండలాల్లో॥ కొన్ని గ్రామాలలో ఈ పలసాగర్ కొన్ని ఎకరాలలో అమలుచేయమని వ్యవసాయ అధికారులకు అప్పటికిటో వాటి అమలుచేయడం వున్న లోపాన్ని మేము తమరి దృష్టికి తీసుకవస్తున్నాను॥ అదే విధంగా ప్రతిపాదనలు వాల్యూం మొత్తంలో 400 లేదా 500 మంది ప్రతిభ రైతులు ఇతరులకు ఇవ్వాలని చేసుకున్నారు॥ కాని ఇంకా కొనసాగుతున్నది॥ ప్రభుత్వం ఒక నూలు చెప్పింది॥ దాన్ని ఖచ్చితంగా పాటించి పంపిణీ చేసుకోండి, రైతులారా మీకు విముక్తి లేదన్నారు॥ ఇక్కడి నుంచి రాష్ట్ర ప్రభుత్వం కింది దాకా తెలుపుతారేమో॥ వాణిజ్య పంట కింద ప్రతిపాదనలు వేశారు॥ ప్రతిపాదనలు గిట్టుబాటు ధర లేదు॥ అదే విధంగా పెద్ద ఎత్తున పురుగు మందులు వాడితే అది కల్తి వుండడం వలన సరైన పంట రాకపోవడం॥ పంట వచ్చిన తదుపరి మార్కెట్ లోపాలు ఇలా అనేక పరిస్థితుల కోడు రైతు కిలా తో సతమతమవుతున్నాడు॥ ఇప్పుడు వ్యవసాయం సంక్షోభంలో వున్నది అన్నప్పుడు లేదని చెప్పగలరా? ఏ ఆధారాలు లేవు॥ రైతులు ఇవాళ ఇష్టం వాడిలో కొనుక్కోమని మంత్రిగారు నీళ్ళ మూటలాగా చెప్పారు॥ కాయగూ వేల పంట కోసం చూశాయిలు రైతులో కొంతమంది కోఆపరేటివ్ బ్యాంకుల ద్వారా తీసుకున్నారు॥ మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా నాబార్డ్ ప్రకారం ఇకముందు వ్యవసాయంలో లెండింగ్ అవసరం వున్నది॥ ప్రభుత్వం ఎంత కాలం కవరేజ్ చేస్తున్నదనేది మీరిచ్చిన్నయినా మొత్తం వ్యవసాయానికి కావలసిన లెండింగ్‌లో ప్రభుత్వానిది 20 లేదా 30 శాతం కంటే ఎక్కువ లేదు॥ ఉదాహరణకు నల్గొండ జిల్లాలో ఒక కారు కొట్టు ఖరీఫ్‌లో లెండింగ్ అవసరం వుంటే రు॥ 96 కోట్లనికే ప్రణాళికను రూపొందించారు॥ రు॥ 96 కోట్ల పోవల వారు రు॥ 68 కోట్లు ఒక సీజన్‌లో ఇస్తే మిగతా డబ్బు లెండింగ్ తీసుకోవలసిన పరిస్థితి వస్తుంది॥ అందుకని వాస్తవంగా పరిశీలన చేసినట్టయితే వ్యవసాయ రంగానికి ఏపయితే ప్రణాళికను రూపొందించారో, ఫలితాయం చేయంలో సరైన పద్ధతి లేదు॥ ఇవాళ గ్రామీణ ప్రజలు 100 కి 70 శాతం మొత్తం జనాభాలో వ్యవసాయం మీద ఆధారపడుతూ వుంటే ఈ వ్యవసాయానికి సంబంధించిన విషయంలో ప్రభుత్వం తగిన విధంగా చొచ్చుకుపోని ప్రదర్శించలేదు॥ ప్రణాళికలు రూపొందించడంలో సరైన పద్ధతి లేకపోవడం చలనే ఇవాళ వ్యవసాయం గత మూడు, నాలుగు సంవత్సరాలుగా దిగుబడి విషయంలో సరిగ్గా రావడం లేదు॥ అదే విధంగా పంట తగ్గిపోయింది॥ మార్కెట్‌లో దోపిడి యథావిధిగా కొనసాగుతున్నది॥

అదే విధంగా ప్రభుత్వ పథకాలను మధ్య దళారీలు కాజేసే పరిస్థితి వస్తుందనేది మనం గమనించవలసిన అవసరం వున్నది. వ్యవసాయ రంగానికి సంబంధించి రాష్ట్ర స్థాయిలో అనేక కార్యాలయాలు వున్నవి. అన్ని కార్యాలయాల మధ్య సమన్వయం లేదు. జిల్లా స్థాయిలో కూడా సమన్వయం లేదు. ఈ సమన్వయం లేని పరిస్థితులలో కోట్ల రూపాందించిన పథకాలు సక్రమంగా అమలుజరగడం లేదు. జిల్లా స్థాయిలో వ్యవసాయ రంగంలో అన్ని కార్యాలయాలను కో ఆర్డినేట్ చేసి మొత్తం జిల్లాల్లోని భూభాగాన్ని ఏ, ఏ ప్రాంతాలలో ఏ, ఏ వ్యవసాయం చేయడం ద్వారా ఉపయోగం ఏమి? వాటిని రూపొందించడం ద్వారా, వాటిని అమలుచేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయా? ఈ బడ్జెట్‌లో పెట్టిన డబ్బు పూర్తి స్థాయిలో సరిపోదు. మధ్యలో పెరిగిన ధరల పరిస్థితి చూసినా, అదే విధంగా పథకాలయొక్క పరిస్థితి చూసినా ఈ డిమాండ్‌లో పెట్టిన దబ్బు సరైన పద్ధతిలో సరిపోదు. మొత్తం జనాభాలో 75 శాతం వ్యవసాయానికి ప్రభుత్వం పెట్టవలసిన డబ్బు సరైన పద్ధతిలో పెట్టలేదు. వాటికి నిధులు పెంచవలసిన అవసరం వున్నది. అదే విధంగా గత రెండు సంవత్సరాలుగా వచ్చిన లోపాలను అధిగమించే విధంగా అధికారులకు పనులు అప్పగించవలసిన అవసరం వున్నదని చెప్పి మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిష్టర్‌గారు మాట్లాడండి.

శ్రీ ఆర్.చంద్రశేఖర రెడ్డి:– మాట్లాడే వాళ్లు వున్నారు సర్. కాశిరెడ్డిగారు మాట్లాడుతారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వేరు ఇవ్వాలి గదా?

శ్రీ కె.రామకృష్ణ:– అధ్యక్షా, స్పీకర్‌గారు వున్నప్పుడంతా ఎప్పుడు అవకాశాలు అన్ని ప్రతిపక్షాలకే వస్తున్నాయని అంటారు. ఇప్పుడు గం. 4–30 కు సభ ప్రారంభం అయింది. మాట్లాడే స్పీకర్స్ లేరు. ప్రతిపక్షాల వాళ్ళం మాట్లాడడానికి సిద్ధంగా వుంటారు.

శ్రీ రావి శోభనాద్రీశ్వర చౌదరి (గుడివాడ):– అధ్యక్షా, రైతు బజారు అనేది ప్రభుత్వం రాష్ట్రం అంతటా పెట్టడం జరిగింది. అందులో విలేజెస్‌లో వాళ్లు వచ్చి షట్టర్లలో పెట్టుకోవడం చాలా ఇబ్బందిగా వుంది. అది గాక ఇప్పుడు వచ్చేది ఎండాకాలం. రైతులు వచ్చి కూరగాయలు తీసుకువచ్చి అక్కడ పెట్టడానికి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. దానితోబాటు పండించడానికి ఎరువులు ఇస్తూ, సబ్సిడీలు ఇస్తూ నాలుగు కూరగాయలు పండించవలసిన అవసరం వుంది. లేకపోతే ఈ రెండు, మూడు నెలల్లో వాళ్లు పండించుకోవడం కూడా చాలా కష్టం. ఈ ఎండాకాలంలో అన్ని సౌకర్యాలు వాళ్లకు ప్రభుత్వం కల్పించాలి. అదే మాదిరిగా విలేజెస్‌లో మినీ సూపర్ బజారులు పెట్టారు కాని

ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం పూర్తిగా లేదు॥ కూరలు ఎక్కువగా వున్న చోట్ల నుంచి పట్టణాలకు రావడానికి ఛీప్‌గా ఖర్చు లేకుండా బస్సులలో కానీ, లారీలలో కానీ, తక్కువ ఖర్చుతో కూరలు వచ్చే పరిస్థితి రావాలి॥ దళారీలలో వ్యత్యాసాలు చాలా వున్నాయి॥ పూర్వం కన్నా ధరలు ఇప్పుడు ఫాశీగా కనపడుతున్నారు॥ మంత్రిగారు మార్కెట్ యార్డులు పెడుతున్నారు॥ టెంపరరీగా కొన్ని చోట్ల పెట్టారు కానీ పూర్తి పరిష్కారం కాలేదు॥ అన్నీ హంగులతో వుండాలి॥ ఎక్కడయితే రైతు బజారు అని పేరు పెట్టారో అక్కడ షాపింగ్ కాంప్లెక్సులు కడితే ఇప్పుడున్న దానికంటే మెరుగయిన పద్ధతిలో పప్పు ధాన్యాలు కానీ, చింతపండు కానీ, అలాగే అన్ని రకాల కూరలు రావడానికి వీలు వుంటుంది॥ సిన్న, మొన్నటి వరకు ఉల్లిపాయలు కిలో రూ॥40, రు॥50 లు అమ్మింది॥ అదే మాదిరిగా మీర్చి గురించి కృత్రిమంగా కోల్డ్ స్టోరేజ్ వ్యవస్థ పెట్టడం అనేది వున్నది॥ కానీ ఈరోజు ఆ పరిస్థితి 4-50 పైసా॥ రాకుండా ముందుగా నిల్వచేస్తే ఎప్పుడు ధర పెరుగుతే అప్పుడు, ధరల పెరుగుదలను అరికట్టడం కోసం ఆ నిల్వలను విడుదల చేసేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను॥ ఈనాడు నిర్లక్ష్యం చేస్తే రేపు అదే పరిస్థితి రావచ్చు, అందువల్ల గత అనుభవాలను కూడా దృష్టిలో వుంచుకోవాలి॥ కోల్డ్ స్టోరేజ్ వసతి లేని చోట్ల ఆ వసతి కల్పించాలి॥ ప్రతి టౌన్‌లో అవసరమైతే విలేజెస్‌లో కూడా కోల్డ్ స్టోరేజ్ పెట్టే పరిస్థితి వుండాలి॥ మీనీ టౌన్స్‌లో కూడా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను॥ తెలంగాణాలో మార్కెట్ యార్డ్ ద్వారా కూరగాయలు అమ్ముతారు॥ కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఆ అలవాటు తక్కువ॥ అందువల్ల కూరగాయలకు యిబ్బందిగా వుంటుంది॥ వర్షాకాలంలో మార్కెట్‌లో కూరగాయలు నిల్వచేసే చోటు లేక తడిసే పరిస్థితి వుంది॥ మార్కెట్ యార్డ్ కోసం స్థలం కేటాయించి, తగు నిధులు కేటాయించి బిల్డింగ్స్ కట్టించవలసిందిగా కోరుతున్నాను॥ ఏదో వాడు చెబుతున్నారు, మాటలు చెప్పి గడుపుకుందామనే పద్ధతి కాకుండా ఆచరణలో కూడా మాకు చేసి చూపించాలి॥ ప్రతిచోటా, ప్రతి విలేజ్‌కి రైతు బజార్ల ద్వారా కూరలు అందే సౌకర్యం కల్పించే విషయం పరిశీలించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది॥ ఉల్లిపాయలకు సంబంధించి ఇండియా అంతా గగ్గోలుపుట్టింది॥ ఉల్లిపాయ వల్ల, కొన్ని రాష్ట్రాలలో అధికారంలో ఉన్న పార్టీలు ఓడిపోయాయి॥ అదే పరిస్థితి పునరావృతం కాకుండా అధికంగా వున్నచోట నుండి లేనిచోటికి దిగుమతికి ఏర్పాటు, రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను॥ మన నిర్లక్ష్యం కారణంగా చివరి వరకూ ఊరుకుంటాము॥ వాడకానికి ఒకచోట ఎక్కువ నిల్వలు, ఒకచోట అసలే లేకుండా కూడా వుంటాయి॥ అవన్నీ గమనించి కూరగాయలు ఎక్కువగా వున్న చోట నుండి లేని చోటికి ముఖ్యంగా పల్లెలకు రవాణా చేయాలి॥ పల్లెటూర్ల వారు కూరగాయలకు ఎంతో యిబ్బంది పడుతారు॥ వారికి ఈ సౌకర్యం కలుగజేస్తే మంచి ఫలితాలు వుంటాయి॥ మంత్రిగారు స్పందించి ఈ ఏర్పాట్ల విషయంలో జవాబు చెప్పవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను॥

చింతల రామచంద్రారెడ్డి:– అధ్యక్ష, రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో, వ్యవసాయశాఖామాత్యులు విద్యాధరరావు గారి నేతృత్వంలో ఒక నూతన విధానానికి, నూతన శకానికి నాంది పలుకుతూ ఒక నూతన పద్ధతికి శ్రీకారం చుట్టిన మనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కిందని మనవి చేస్తున్నాను. మేము మా నియోజకవర్గాల్లో పర్యటించే సందర్భంగాను, పత్రికల ద్వారాను గమనించినట్టయితే, పినియోగదారుల్లో, అదే విధంగా రైతులు, వీళ్లంతా రైతుబజార్ల పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శాసనసభ్యులను ఆయా నియోజకవర్గాల ప్రజలు రైతు బజార్లు పెట్టవలసిందిగా కోరుతున్నారు. తమ జీవితాలు బాగుపడ్డాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొట్టమొదటిసారిగా వ్యవసాయరంగంలో ఒక విప్లవాత్మకమైన మార్పు తెచ్చారని, ఎక్కడికి పోయినా రైతు బజార్ల గురించి చెబుతున్నారు. మా వాయల్పాడు నియోజకవర్గాన్ని తీసుకుంటే, నియోజకవర్గ కేంద్రం నుండి చాలా మంది రైతులు నా దగ్గరకు వచ్చి 'మన పట్టణంలో రైతు బజారు పెట్టండి. రైతు బజారు పడితే పినియోగదారుల్లు బాగుపడతారు. అదే విధంగా రైతులు కూడా బాగుపడతారు' అని చెప్పడం జరిగింది. దీనికి సంబంధించి అధికార యంత్రాంగాన్ని, మన మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని నేను సభాముఖంగా అభినందిస్తున్నాను. మార్కెట్ యార్డ్‌లలో కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్స్ పెడతామని ప్రభుత్వం చెప్పడం జరిగింది. రైతులు పండించే ఉత్పత్తులు చెడిపోయి తద్వారా ఏర్పడే నష్టాన్ని నిరోధించడానికి ప్రొసెసింగ్ మేనేజ్‌మెంట్‌లో కూడా కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్స్ యిస్తామని చెప్పడం జరుగుతోంది. దీన్ని ఎంకరేజ్ చేస్తే చాలా మంది రైతులకు ఉపయోగకరంగా వుంటుంది. పంటకు తక్కువ ధర వున్న సమయంలో తగు రేట్ వచ్చేవరకు పంటను నిల్వ చేయడానికి కూడా కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్స్ అవసరం. వీళ్లెన చోట్ల మార్కెట్ యార్డ్‌లలో కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్స్ పెట్టవలసిన అవసరం వుందని తద్వారా మనవిచేస్తున్నాను. అంతే కాదు, మొట్టమొదటిసారిగా కర్షక విజ్ఞాన సదస్సులు ముఖ్యమంత్రి తిరుపతిలో ఏర్పాటు చేశారు. అంతే కాకుండా చాలా జిల్లాల్లో కర్షక విజ్ఞాన సదస్సులు పెట్టారు. రైతులు పండించవలసిన పంటలు, కావలసిన ఎరువులు, పురుగుమందులు, వాటిని ఉపయోగించే విధానం, ఆహారధాన్యాలను నిల్వ పెట్టడం, వీటన్నింటిని గురించి రైతులకు విజ్ఞానం కలుగజేయడం కోసం కర్షక విజ్ఞాన సదస్సుల చాలా ఉపయోగ పడ్డాయి. మండల కేంద్రాల్లో కూడా కర్షక విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతయినా వుందని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. 'రైతు బంధు పథకం' క్రింద ప్రభుత్వం రు.50,000 వరకు లోన్ యిస్తుంది. కాని రు.50,000 చాలదు. రు.1,00,000 వచ్చే విధంగా ఎన్‌హ్యాన్స్ చేయాలని కోరుతున్నాను. కల్తీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు, వీటి గురించి రోజూ పత్రికల్లో మాస్తున్నాము. చిన్న, సన్నకారు రైతులు క్రిమిసంహారక మందులు, ఎరువులు, విత్తనాలు కల్తీవి ఉపయోగించడం ద్వారా నష్టపోవడం జరుగుతోంది. దీన్ని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. దీన్ని ఖచ్చితంగా కంట్రోల్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుందని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. భూసార పరీక్షల ప్రయోగశాల – సాయిల్ టెస్టింగ్ యూనిట్స్ – చిత్తూరు జిల్లాకు సంబంధించి తిరుపతిలో మాత్రమే వుంది. ఇంకా వీటిని డెవలప్‌చేయవలసిన అవసరం వుంది. గత ముప్పది, నలుబది సంవత్సరాలుగా మన రాష్ట్రంలో భూసార పరీక్ష ప్రయోగశాలలు చాలా తక్కువగా వున్నాయి. రైతులు మా నియోజకవర్గాలకు పోయినప్పుడు 'మా భూముల్లో ఏ పంటలు వేస్తే బాగా పండుతాయో మాకు తెలియదు. మా భూములను పరీక్షించడానికి శాస్త్రవేత్తలు ఎవరూ రాలేదు' అని

రైతులు చెబుతున్నారు॥ సాయిల్ టెస్టింగ్ చాలా ముఖ్యమని, భూసార పరీక్షా కేంద్రాలు చాలా అవసరమని మనవి చేస్తున్నాను॥ ఏదో ఒక పంట వేసి రైతులు నష్టపోవడం జరుగుతోంది॥ రైతు బజార్ల విషయంలో ప్రజలు చాలా సంతోషపడుతున్నారు॥ గత 50 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వంలో కూడా రైతుకు దుఃఖం తప్పలేదే జరగలేదు॥ వినియోగదార్లు కూడా తక్కువ ధరలో తమకు కూరగాయలు, పండ్లు లభిస్తున్నందున రైతుబజార్లు పెట్టవలసిందిగా ఎక్కడకు మేము వెళ్లినా డిమాండ్ చేస్తున్నారు॥ రైతు బజార్లను మండల హెడ్‌క్వార్టర్స్‌లో, కాన్‌స్టిట్యూయెన్సీ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రారంభించవలసిన అవసరం వుందని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను॥ అధికార యంత్రాంగానికి, మంత్రిగారికి, అందరికీ నా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను॥

శ్రీ జి॥ హనుమంతరావు (లక్నెపల్లి):– అధ్యక్షా, ప్రభుత్వం వ్యవసాయదారులను ఆదుకోవాలనే వుద్దేశంతో రైతు బజార్లను ఏర్పాటు చేయడం ఎంతో హర్షదాయకం అయినప్పటికీ అందులో కొన్ని యిబ్బందులున్నాయి॥ రైతులు తాము పండించిన కూరగాయలు, పండ్లు తీసుకువచ్చి ఉదయం నుండి సాయంత్రం దాకా రైతు బజారులో వుండి అమ్ముకునే పరిస్థితిలో లేరు॥ అందువల్ల దీనికి ప్రత్యామ్నాయంగా రైతు తెచ్చిన కూరగాయలను, రైతు నుండి ప్రభుత్వం కొనుగోలు చేసి వినియోగదార్లకు అందే విధంగా చేసి, రైతు నష్టపోకుండా మాడవలసిన బాధ్యత ముఖ్యంగా ప్రభుత్వం పైన వుందని నేను మనవిచేస్తున్నాను॥ రైతు ఉదయం నుండి సాయంత్రం వరకు రైతు బజార్‌లో కూర్చుండే వ్యవసాయపు పనులు కుంటుపడతాయి॥ తద్వారా రైతు కొంత నష్టపోవడం జరుగుతుంది॥ అందువల్ల ప్రభుత్వం రెండు విధాలా ఆలోచించి రైతు నష్టపోకుండా, రైతు పండించిన కూరగాయలకు గిట్టుబాటు ధర లభించే విధంగా, రైతును దళారుల బారి నుండి కాపాడి, వినియోగదారులకు కూడా సరసమైన ధరలకు కూరగాయలు అందే విధంగా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది॥ దీని గురించి ప్రభుత్వం ఏ విధంగా ఆలోచిస్తున్నదో

5॥00 | దయచేసి మంత్రిగారు తెలియచేయాలని కోరుకుంటున్నాను॥ ప్రభుత్వానికి నా సూచన ఏమిటంటే, ప్రభుత్వమే కూరగాయలు కొని మళ్లీ వాటిని వినియోగ దారులకు అమ్మాలి॥ లేదా సి॥ఎం॥ఇ॥టై॥ గ్రూపుల ద్వారా కొనుగోలు చేయించి, మళ్లీ వాళ్ల వినియోగదారులకు ఎక్కువ ధరలకు అమ్మకుండా ప్రయత్నం చేసే దానికి ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను॥

శ్రీ కె॥ విద్యాధరరావు:– అధ్యక్షా, వ్యవసాయ రంగ పద్దుమీద కోదండరెడ్డిగారూ, ఆంజనేయులుగారూ మాట్లాడారు॥॥॥

శ్రీ ఎం॥ కాశిరెడ్డి:– సార్, నాకు ఒక అవకాశం ఇవ్వండి॥ నేను కమిటీ మీటింగ్‌లో ఉన్నాను॥

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారు రిప్లయ్ స్టార్ట్ చేశారండీ॥ మధ్యలో బాగుండదు॥

శ్రీ కె.విద్యాధరరావు:- ఆయన ఒక్కరికే ఇవ్వండి.

శ్రీ ఆర్ చంద్రశేఖర్ రెడ్డి:- తను ముందుగానే పేరు ఇచ్చాడండీ. ఆతనికి ఇవ్వండి.

శ్రీ ఎం.కాశీరెడ్డి:- అధ్యక్షా, అగ్రికల్చర్, ఫారెస్ట్, సివిల్ సప్లయీస్ మొదల్నైన డిమాండ్స్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. నేను మిమ్మల్ని కొంత అసౌకర్యానికి గురిచేసినందుకు కూడా క్షమించవలసిందిగా కోరుతున్నాను. నేను ఇక్కడే కమిటీ మీటింగ్‌లో ఉండటం వల్ల, టైమ్‌కి రాలేకపోయాను.

1996, 1998 సంవత్సరాల్లో వచ్చిన తుఫాను వల్ల గాని, అదే విధంగా కరువు వల్ల కానీ, ఇతర ప్రకృతి వైపరీత్యాల వల్ల గాని వ్యవసాయ రంగం దెబ్బ తిన్నప్పుడు మన మంత్రిగారు కాని, ప్రభుత్వం కాని తీసుకొన్న చర్యల్ నేను అభినందిస్తున్నాను. అదే విధంగా 1998 లో వరంగల్ జిల్లాలో పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించి, 6.25 శాతం వడ్డీ రేటుతో రైతులకు బుణాలు ఇవ్వడం ద్వారా, గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి వ్యవసాయోత్పత్తిలో చాలా వ్యత్యాసం ఉంది. అందుకు ఈ సందర్భంగా మంత్రిగారిని అభినందిస్తున్నాను.

నూతన వ్యవసాయ విధానంలో భాగంగా దాదాపు మండలానికి 10 వ్యవసాయ పరిశోధన క్షేత్రాలు నెలకొల్పడం ద్వారా గత 20 సంవత్సరాల్లో లేని మార్పు ఇటు వ్యవసాయ రంగంలోనూ, ఇటు గ్రామాల్లోనూ బాగా కనపడుతున్నది. అధిక దిగుబడి వచ్చే విధంగా చాలా కృషి జరిగింది. ముఖ్యంగా చెక్‌డ్యామ్స్, వాటర్ షెడ్స్ ద్వారా భూగర్భ జలాలను పెంచడం జరిగింది. దాని వల్ల కూడ వ్యవసాయోత్పత్తులు పెంచిన ఘనత కూడా వ్యవసాయ శాఖకే దక్కిందని నేను మా ద్వారా సభకు తెలియచేస్తున్నాను.

నాణ్యత లేని పురుగు మందులను, విత్తనాలను ప్రయివేట్ వ్యాపారస్తులు అమ్మడం ద్వారా నాణ్యత లేని దిగుబడి గతంలో అధికంగా వచ్చే పరిస్థితి ఉండేది. అయితే ప్రభుత్వం, మార్కెట్ యార్డ్‌ల్లో నాణ్యతమ్మైన విత్తనాలను, పురుగు మందులను అమ్మడం ద్వారా చాలా మంచి కార్యక్రమాల్ని చేపట్టారు. దాని వల్ల రైతులకు మంచి సౌకర్యం కల్గింది. దానిని ఇంకా బలోపేతం చేసి, రైతాంగానికి పెద్ద మొత్తంలో పురుగు మందులు, విత్తనాలను సరఫరా చేయవలసిందిగా నేను కోరుతున్నాను. నాణ్యమ్మైన విత్తనాలను, పురుగు మందులను సరఫరా చేయడం వల్ల ముఖ్యంగా ఆహారధాన్యాలు అదనంగా 89 లక్షల టన్నులను పండించడానికి అవకాశం కల్గింది. సమగ్ర సస్య రక్షణ విధానంలో కూడ చాలా మార్పులు తీసుకొని వచ్చిన సంగతిని కూడ ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ముఖ్యంగా రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ఒక్కొక్క భూసార పరిరక్షణ కేంద్రాలను నెలకొల్పినందువల్ల మట్టి నమూనాలను సేకరించి, ముఖ్యంగా జింక్ లోపం

ఉన్న భూములను చదును చేసి, చదును చేసుకోవడానికి అవసరమైన ఇసుకను ఇండి ఇంజన్ల ద్వారా రైతాంగానికి సహాయ పడేందుకు ప్రభుత్వం ఎలా చర్యలు తీసుకుంటుంది కార్యక్రమం వెల్లడించండి

ఆదే విధంగా గుస్సాడిలో వెటర్నరీ కాలేజీని స్థాపించాలని కోరుతూ గౌరవ పశుసంవర్ధక శాఖ మంత్రిగారిని అడిగినందుకు ధన్యవాదాలు. గ్రామాల్లోకి వెళ్ళడానికి రోడ్లు లేవు. ఇంటింటికీ తిరిగి వైద్యం చేయించడానికి అవసరం చాలా ఉంది. అదే విధంగా వెటర్నరీ ఆసుపత్రికి క్వార్టర్స్ కూడా లేవు. రీజన్ వెల్లడించాలని కోరుతున్నాను. అంటే రాయలసీమ, తెలంగాణా, కోస్తా ఇలా ప్రతి జిల్లాకు ఒక్కొక్క కాలేజీ చొప్పున ఏర్పాటు చేయాలి

ఎన్నడూ గ్రామాలకు వెళ్ళనటువంటి వైద్య బృందాలు, వైద్యులు కర్ణాటకలో కంటే మిగా వెటర్నరీ క్యాంప్స్ కండకు చేయడం ద్వారా పశువులకు ఒంటగా ఎదురవుతున్న రోగాలకు ముందుగా సకాలంలో ఇంజక్షన్లు వేయడం జరుగుతున్నది. ఏ విధంగా మంచి ఫార్మకిస్టులు గతంలో ఆ గ్రామాలకు వెళ్ళి వైద్యం చేశారో దీనిలో కూడా అలాగే ఒక ఫార్మసిస్టు ఎక్కువ కాకుండా జన్మభూమిలో కండక్ట్ చేస్తున్నందువల్ల గ్రామాల్లో వ్యవసాయం ఎంతో అభివృద్ధి అగ్రోస్టాసం పరిహరించే పని సంపద పెంచుకోవడానికి అవకాశం కల్పించింది నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను - ఇంకా రాయలసీమ ప్రాంతంలో వ్యవసాయ రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడానికి వాక్సిన్ చాలా ఎక్కువగా ఉంది ఎటువంటి రోగాన్ని ఎదుర్కొనే గొర్రెల పెంపకం దార్లకు కూడా చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను ముగించే ముందు నేను ఒక్క విషయం మీకు చెప్పాలనుకుంటున్నాను. ఇప్పుడు రాష్ట్రానికి వస్తున్న ఎడిసరుకు ఎక్కడ ఉంచాలో అనే విషయం తెలియక 5 10 ఎగుమతిదారులు ట్రాక్టర్లు వాళ్ళ అన్నా ఎయిర్ పోర్టులో ఉన్న కార్గో లో దాన్ని దేశానికి తరలించలేకపోతున్నారు. ఇది చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. కొన్ని పెషల్ గా రెక్కలు గొర్రెలు, ఆస్ట్రిచ్ పక్షులు వాటిని ఎగుమతి చేసే వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఎయిర్ పోర్టులో ఉన్న కార్గో వ్యాపారులు మన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని పెట్టుకోవలసిందిగా ఈ విధంగా వ్యాక్సిన్ డెలివరీ చేసుకుంటే ఎగుమతిదారులకు మంచి అవకాశాలు వస్తాయి.

పొగాకు రైతుల సమస్యలున్నాయి ముఖ్యమంత్రిగారు ఏర్పాటు కొరుండ ఛైర్మన్‌ను సంప్రదించారు 133 మిలియన్ కేజీల పొగాకు అవసరమైతే పొగాకు కొనుగోలు వ్యాపారస్థులు చెప్పారు 99 మిలియన్ కేజీలు మాత్రమే పండించడానికి బోర్డు ఎలక్ట్రిఫై యిస్తే, మరి వ్యాపారస్థులు పింగళి రైతుల నుంచి ఎక్కువ ధరకు పొగాకును కొంటున్నారు. దీనికి వివరణ చేసే ప్రభుత్వం రైతులకు సరిపోయేలా ఎగుమతి గోయర్స్ అసోసియేషనుకు రూ 10 కోట్లు కేటాయించి, ప్రైవేటు వ్యాపారస్థులు రంగంలో లేకుండా చేయకుండా మాదాల్సిన అవసరం ఉంది. అంతేకాకు, రష్యా వంటి దేశాల ఎగుమతి పర్మిట్లను యిప్పించి పోటీగా దిగితే టుబాకో గ్రోయర్స్ అసోసియేషనుకు సహకారం అంది, వాళ్ళు పండించిన పంటకు సరైన ధర రావడానికి అవకాశం ఉంటుంది ఈ విషయంలో వ్యవసాయ మంత్రి గారు చర్యలు జరిపారు, వారిని అభినందిస్తున్నాను ధన్యవాదాలు

కృషి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను· ఇప్పుడు టుబాకో నాణ్యత పెరిగింది· కాని దిగుబడి మాత్రం తగ్గింది· పెట్టిన పెట్టుబడులకు వడ్డీలు వెళ్లే పరిస్థితి లేదు· ఈ విషయంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి· ఎస్·టి·సి·లను గ్రామాలలో దించాలి· ముఖ్యంగా రైతు బజార్లను అభినందిస్తున్నాను· మధ్య దళారుల బారి నుంచి రైతులను ఈ రైతు బజార్లు ద్వారా రక్షించి, రైతులు డైరెక్టుగా అమ్ముకునేలా చేయగలుగుతున్నారు· గిద్దలూరులో టమోటాలు 50 పైసలకు అమ్ముతున్నారు· మార్కెట్లో రు·4కి కిలో అమ్ముతున్నారు· ఇందువల్ల రైతులు నష్టపోతున్నారు· ఇటువంటి ప్రాంతాలలో రైతుకు రావాల్సిన లాభం రైతుకి రావాలి·

ఇక విత్తనాల విషయంలో స్వయంసమృద్ధిని సాధిస్తూ, గ్రామాభివృద్ధి, విత్తనాభివృద్ధి కార్యక్రమాలు చాలా బాగా గణనీయంగా సాధించడం జరిగింది· 20 శాతం మాత్రమే లక్ష్యాన్ని సాధించవలసి వుండగా 46 శాతం డెవలప్ చేయడం పట్ల మంత్రి గారిని, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను· ముఖ్యంగా వేరుశనగ విత్తనాల కొరత వచ్చినపుడు అనంతపురం జిల్లాలో లక్షా 5 వేల క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను సరఫరా చేయడం ద్వారా చక్కగా చర్య తీసుకున్నారు· ముఖ్యంగా 1995, 98లలో ప్రకృతివైపరీత్యాలు సంభవించినపుడు రైతులు అసలు కోలుకుంటారా అని డౌటు వచ్చినపుడు ప్రభుత్వం చక్కని చర్యలు చేపట్టింది· ప్రకాశం, మహబూబునగరు జిల్లాలలో క్రాప్ ఇన్సూరెన్సు పథకాలు పెట్టారు· గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని క్రాప్ యిన్సూరెన్సు ప్రోగ్రాం చేపట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను· విత్తనం వేసిన నాటి నుంచి చేతికి పంట వచ్చే వరకూ మార్కెట్‌లో వివిధ వర్గాల వారు రైతును దోపిడి చేస్తారు· మిడిల్‌మెన్ ప్రమేయం తగ్గించాలి· కోల్డ్ స్టోరేజీ యార్డులను, డోడౌన్సును ఏర్పాటు చేయాలి· రైతుకు మార్కెట్‌లో రేటు సరిగా రాని పక్షాన రైతు పండించిన పంట సెక్యూరిటీగా వుండే విధంగా కోల్డ్ స్టోరేజీ వసతులు ఎక్కువగా ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది· ఆ విధంగా రైతులకు వాటిని నిర్మించి వారిని ఆదుకోవాలి·

ఫారెస్టు డిపార్టుమెంటు గురించి చూస్తే, ముఖ్యంగా మనం ఉన్న అడవులను కాపాడుకుంటే చాలు మనం ఏమీ చేయాల్సిన అవసరం లేదు· మనకు 33 శాతం అడవులు ఉన్నాయని అంటున్నారు గానీ నిజానికి 11 శాతం కూడా లేదు· అడవులను విచక్షణా రహితంగా తగులబెడుతున్నారు· వాళ్లలో ఆవేరేనెస్ లేదు· చెట్లు కాలిపోతున్నాయి, విత్తనాలు కాలిపోతున్నాయి· పశువులు చనిపోతున్నాయి· మూఢత్వం, అజ్ఞానంలో వున్నాము· వనసంరక్షణ సమితులు చక్కగా పనిచేస్తున్నప్పటికీ, యింకా అవేరేనెస్ క్రియేట్ చేసి 100 శాతం ఫలితాలను సాధించడానికి కృషి చేయాలి· ఇంకా కొంతమంది ఫారెస్టు డిపార్టుమెంటులో కర్రలు కొట్టడానికి, చెట్లు నరకడానికి ఎంకరేజ్ చేస్తున్నారు· మంత్రిగారు వారానికి ఒకసారి రెవ్యూ చేసి, సెటిల్‌మెంట్ ఫోటోలు తెప్పించుకుని ఏ ఏ ప్రాంతాలలో కర్ర దొంగతనం చేస్తున్నారో తెలుసుకుని తగు చర్యలు చేపడితే మంచి ఫలితాలు వస్తాయి· మంత్రి గారికి యిది వరకు చెప్పాను· మాచెర్ల ఫారెస్టులో అర్ధరాత్రి

వేళ సుమారు వంద గొడిదలపై ఎర్ర చందనం మొపులు అటూ యిటూ కట్టి పవిత్రంగా స్వగ్గింగ్ చేస్తూ వున్నారు. మానవ మనుగడ కోసం, భావి తరాల కోసం, పర్యవరణాన్ని పోత్సహిస్తూ, పుంటే, కోట్ల రూపాయలు వెచ్చిస్తూ పుంటే, దురదృష్ట పరిస్థితులు ఈ విధంగా జరుగుతున్నాయి. దీనిని అరికట్టడానికి మంత్రి గారు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే సిధంగా సివిల్ సప్లయిస్. దేశంలో ఏ రాష్ట్రంలోను లేని విధంగా మన రాష్ట్రంలో సివిల్ సప్లయిస్ మంచి కార్యదీక్షతో ఉంది. రూ 1100 కోట్ల సబ్సిడీ బియ్యం యిస్తున్నాము. కాని యింకా పూర్ సెక్షను వారికి అందించాల్సి వుంది. కొన్ని జిల్లాల్లో డీలర్లు కనీసం పేదవారికి సరఫరా చేయడానికి అవకాశం లేకుండా వుంది. కడప, కర్నూలు జిల్లాలలో స్వయంగా నేను మాశాను. అక్కడ కనీసం పి.డి.ఎస్. వస్తువులు 10 శాతం కూడా పోని గ్రామాలున్నాయి. వీటి మీద తక్షణం చర్య తీసుకుని, కామన్ చెక్కు అందేలా చేయాలి. ప్రభుత్వం యిచ్చే సబ్సిడీ కార్యక్రమాలు నాకు చెందాలి అనే భావన ప్రతివారిలో కలిగి ఈ పథకం 100 శాతం సక్సెస్ అయ్యేలా చూడాలి. అప్పుడే ఇవి విజయవంతం అయినట్లు భావించాలి. కొన్ని చోట్ల డీలర్లు తమ బాధ్యతలు చెలాయిస్తున్నాడు. విజిలెన్సువారికి మామూళ్లు పోతున్నాయి అది మామూళ్ల డిపార్టు మెంటు అయిపోయింది. వెంటనే ప్రభుత్వం తగు చర్య తీసుకుని అవినీతిని అరికట్టాలి. నా నియోజకవర్గంలో పెదయాడుపాడులో 13 బస్తాలను విజిలెన్సు అధికారులు సీజ్ చేశారు. అయినప్పటికి అతడినే యింకా కొనసాగిస్తున్నారు. విజిలెన్సు సీజ్ చేస్తే, అతడు కోర్టుకు పోతే, రిట్ పిటిషను పెడితే, 2 నెలల్లో విచారణ జరపాలని హైకోర్టు ఆదేశించింది. అయినా ఆర్.డి.ఓ. విచారణ చేయలేదు. తిరిగి అతడినే కొనసాగిస్తున్నారు. పేదవాడు పైకి చేయడానికి కూడా అవకాశం లేదు. మనం చాలా మార్పులు తీసుకువస్తున్నాము. జన్మభూమి, ప్రజల వద్దకు పాలన ప్రవేశపెట్టి ఎన్నడు గ్రామస్థులకు తెలియని అభివృద్ధి కార్యక్రమాలు కూడా జన్మభూమిలో చేస్తున్నాము. బ్రహ్మాండంగా డెవలప్ కావడానికి జన్మభూమి ఒక్కటే ప్రధానమైన కార్యక్రమమని తెలియజేస్తున్నాను. 100 శాతం సిట్టింగ్ 5.20 గావాలి. మనం చేసే పథకాలు పేదవాడికి చెందుతున్నాయా? వారు ప్రభుత్వ స్థా. విధానాలను అర్థం చేసుకోవాలనే ఉద్దేశ్యంతోనే ప్రధానంగా 85 వేల బీచరు పోస్టులను భర్తీచేసి, గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలల స్థాపనకు ఇతోధికంగా మంజూరు చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో స్కూళ్లు పెట్టినప్పుడే వారిలో ఎవేర్‌నెస్ వస్తుంది. అవినీతి, లొసుగులను 50 శాతం వరకు అరికట్టడానికి అవకాశం ఉంటుంది కాబట్టి మంత్రిగారికి ప్రధానంగా క్యాబినెట్ కలక్షన్ రెస్పాన్సిబిలిటీ వుంటుంది. 100 శాతం లిట్టసీ, విడిఎస్ డెవలప్‌మెంట్ ఉన్నప్పుడు వ్యవసాయ విధానాలలో రైతులు దోపిడీకి గురి కాకుండా వుంటారు. ఆత్మహత్యలు చేసుకోడానికి ప్రధాన కారణం ప్రైవేటు సంస్థల దగ్గర రు. 5 లకు వడ్డీకి తెచ్చుకొంటారు. ఇటువంటి సంస్థలను ప్రభుత్వం నిలువుదల చేయించినపుడే వారికి న్యాయం జరుగుతుంది. సొసైటీల ద్వారా అప్పులు తెచ్చుకోవాలంటే చాలా ఇబ్బందులు వుంటాయి. మళ్లీ కట్టరు. ప్రైవేటు వాడిని నిముషాల మీద ఇస్తారు. మా కనిగిరి ప్రాంతం వారు వరంగల్ జిల్లాలో కూడా వున్నారు. గుంటూరు నుండి నకిలీ విత్తనాలు వస్తాయి. జిన్నింగ్ మిల్లు దగ్గర ఆడించిన నకిలీ విత్తనాలు అమాయకులయిన రైతులను మోసం చేయడానికి అందమయిన ప్యాక్‌లలో పెట్టి ఇస్తారు. పురుగు మందులు

తిని పుడుగులు ఎవరో ఇంకా ఆరోగ్యంగా బతుకుతాయి మరి రైతు ఏ రకంగా బతుకుతాడు. కొన్ని కొన్ని కేసులు చెప్పినట్టే వెళారు. ఎన్నికలలో నున్నం కాలుపుతున్నారు. మీరు ఏ యాక్ట్ పెట్టండి నకిలీ విత్తనాలు, పురుగుమందుల కమ్మకానికి పాల్పడే వ్యక్తులను పిడి యాక్టు ద్వారా జైలులో పెడితే దానికి వస్తారు. ప్రభుత్వం ఈ విషయంలో ఇంకా మంచి కార్యక్రమాలు తీసుకొని రావాలి. 50 సంవత్సరాలయి స్వాతంత్ర్యం వచ్చినా రైతు ఇంకా దోపిడీకి గురవుతున్నాడని పెద్దలు చెప్పినా దానికి అలవడుతూ ప్రభుత్వ ప్రతిపాదనను బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్.ఎం బాల్ రెడ్డి:- రైతుల డిమాండ్ మీద మాట్లాడనివ్వకుండా ఇంత త్వరగా మంత్రిగారు జవాబు ఇస్తే ఎట్లా సార్. అయన రైతు కాదా?

శ్రీ కె.వేద్యాధరరావు:- ఇందాకటి నుండి స్పీకర్‌గారు జవాబు చెప్పమని అంటున్నారు.

శ్రీ బర్ధం బాలిరెడ్డి:- అధ్యక్షా, ప్రతిసారీ, ఏ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నా రైతుల సహకారం తప్పనిసరి. రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అని రైతు నడ్డి విరగగొడుతున్నారు. రైతును మర్చిపోయిన పరిస్థితి ఏర్పడింది. దేశానికే అన్నపూర్ణ అయిన మన రాష్ట్రం రైతులకు మనం చేస్తున్న సేవలు చాలా తక్కువ అని మనం అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. 1999 - 2000 బడ్జెట్ అంచనాలలో రు.32,889.98 లక్షలు డిమాండ్లలో ప్రవేశపెట్టారు. ఇందులో ప్రణాళిక క్రింద రు. 13.691 లక్షలు, దీనికి ఒక ప్రాతిపదిక పద్ధతిలో కేంద్రం వాటా వస్తుంది. ప్రణాళికేతర ఖర్చుల క్రింద రు. 18,995 8 లక్షలు కేటాయించడం జరిగింది. నిజంగా మన రాష్ట్ర బడ్జెట్‌లో ప్రవేశ పెట్టిన డిమాండ్ల కేటాయింపు చాలా తక్కువగా వుంది. రాష్ట్ర బడ్జెట్‌లో 60 శాతం రైతుల క్రింది నేత వనరుల క్రింద మనం ప్రవేశపెట్టిన విషయం మర్చిపోవద్దు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను లక్ష్యం చేస్తున్నదని చెప్పే కొన్ని విషయాలు మీ దృష్టికి తెస్తున్నాను. మన రాష్ట్రంలో రైతులు ప్రతి సంవత్సరం ఇళ్ళహత్యలకు గురి కావలసిన పరిస్థితి ఏర్పడింది. ఇది ఏ రకంగా వస్తున్నది అనేది మనం చూస్తున్నాము. పంటలు నష్టపోయినపుడు, తుఫానులు, వరదలు వస్తే ఎంతమంది రైతులకు ప్రాణనష్టం జరుగుతున్నది? పంటలు, పురుగుమందుల ధరలు అదుపు చెయలేనప్పుడు, కరంటు చార్జీలు పెంచినప్పుడు, నీటిపన్ను పెంచినపుడు ఈనాడు రైతులు భరించలేని పరిస్థితి వస్తున్నది. అప్పులాలయి సకాలంలో కట్టలేకపోతే బంధంలగా వసూలు చేస్తున్న సందర్భంలో ఎక్కువ ప్రమాదం పొంచుకొనే విషయం మన రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. అందుకోసం మనం చేస్తున్న ప్రయత్నాలు ఏమిటి అనేది చెప్పాలి. ఈనాడు దేశ జనాభా 36 కోట్లు వుంటే ఈనాడు 95 కోట్లకు చేరింది అనే విషయం అర్థం చేసుకోవాలి. 1951లో మొదటకు ఉన్నంతకి 395 గ్రాముల ధాన్యం వుంటే ఈరోజు 1995 లో అది 501 గ్రాములకు పెరిగింది. మన ఆహార అవసరాలు ఈనాడు ఈ రకంగా పెరుగుతున్నా కూడా ఈ దిశలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెంచడానికి ప్రయత్నం చేయలేకపోతున్నాము.

॥రోజు తలసరి ఆదాయం చాలా తక్కువగా వుంది॥ ఒక మనిషి ఆదాయం రోజుకు రు॥45 మాత్రమే వున్న పరిస్థితిలో భార్యభర్త కష్టపడితే కాని కుటుంబాన్ని పోషించుకోలేరు॥ ఇద్దరూ కష్టపడితే కుటుంబం గడిచే పరిస్థితి వుంది॥ రోజుకు ఒక పూట తిండి గడవడం కూడా కష్టంగా వుంది॥ ఇటువంటి పరిస్థితిలో రైతు కుటుంబం మొత్తం ప్రతిరోజూ కష్టపడుతున్నా ప్రతి సంవత్సరం ఏదో రూపంలో నష్టపోతున్న విషయం అర్థం చేసుకోవాలని కోరుతున్నాను॥ ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినా, ఎన్ని సదుపాయాలు చేసినా అవి సామాన్యులకు అందుబాటులో లేవు॥ వ్యవసాయ శాఖ మంత్రిగారు చెబుతున్నారు॥ నకిలీ విత్తనాలు అరికడతాము నకిలీ మందులు అమ్మేవారిని బ్లాక్ లిస్ట్‌లో పెడతామని, కఠిన చర్యలు తీసుకొంటున్నామని అంటున్నారు॥ రైతుకు విత్తనాలు, ఎరువులు, మందులు సకాలంలో సరఫరా చేస్తామని కూడా అంటున్నారు॥ కానీ ఇవన్నీ బ్లాక్ మార్కెట్‌లోకి పోతున్న విషయం అర్థం చేసుకోవాలి॥ పశ్చిమ గోదావరి జిల్లాలో 7 వేల టన్నులు బ్లాక్ చేశారు॥ అని డిపార్ట్‌మెంట్ ద్వారా తెలిసింది॥ వ్యవసాయ అధికారులు తాము చేసిన దాడులలో లభించింది అని ఒప్పుకొంటున్నారు॥ ఈ రకంగా యూరియా బ్లాక్ మార్కెట్‌లో అమ్మడాన్ని అరికట్టలేకపోయారని మీదృష్టికి తెస్తున్నాను॥ నిజామాబాద్ జిల్లాలో 35 వేల టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటివరకు 10 వేల టన్నులు మాత్రమే పంపిణీ అయింది॥ ప్రస్తుతం ఆ జిల్లాలో 4 వేల 600 టన్నులు నిల్వ ఉందని అంటున్నారు॥ బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న యూరియాను కరీంనగర్ జిల్లాలో 2 వేల టన్నులు, ఆదిలాబాద్ జిల్లాలో 1800 టన్నులు తనిఖీ అధికారులు పట్టుకొన్నారని చెబుతున్నారు॥ గుంటూరు జిల్లాలో 10,040 టన్నులు నిల్వ ఉంది॥ ఇటీవల నాగార్జున కంపెనీ 12 వందల టన్నుల యూరియా ప్రకాశం జిల్లాకు పంపగా ప్రస్తుతం ఆ జిల్లాలో 400 టన్నులు నిల్వ ఉంది॥ పశ్చిమ గోదావరి జిల్లాలో 18 వేల టన్నులు యూరియా ఉండగలదని అంచనా కాగా అధికారుల సహాయంతో డీలర్లు యూరియాను బ్లాక్ చేస్తున్నట్లు తెలుస్తున్నది॥ అన్ని జిల్లాలలోనూ ఇదే విధంగా బ్లాక్ మార్కెట్ చేస్తున్నారు॥ ఈ విషయం మనం గమనించితే మనకు అర్థం అయేది మనం సకాలంలో రైతులకు ఎరువులు అందజేయలేకపోయాము॥ బ్లాక్ మార్కెట్‌లో అందించడానికి సహాయం చేసినవాళ్ళని శిక్షిస్తున్నాము॥ యూరియా రైతులకు పంపిణీ చేసే విషయంలో ప్రభుత్వం శ్రద్ధ లేకుండా కోరుతున్నాను॥ నాణ్యత కల విత్తనాలు సరఫరా చేయాలి॥ నాణ్యత కల విత్తనాలు సరఫరా చేస్తున్నారా అంటే సరిగా చేయడం లేదనేది తెలుస్తున్నది॥ వాళ్ళు ఇచ్చిన లెక్కల ప్రకారం నాణ్యత లేని విత్తనాల వలన నిలువునా మునిగిన రైతులు పత్రికల ద్వారా గగ్గోలు పెడుతున్నారు॥ ఈ విషయంలో మనం తీసుకొంటున్న చర్యలు ఏమిటి? 1997-98లో అధికారులు నిర్వహించిన దాడులలో 5॥30 పట్టుబడిన కంపెనీలు దుకాణాల వివరాలు : చనిపోయిన శాంపిల్స్ 5, బాడులు సీ॥ జరిపిన గోడౌన్లు 69, తనిఖీ పూర్తయిన పాయింట్లు 1009, కేసులు నమోదైన కంపెనీలు 3, స్వాధీనం అయిన విత్తనాలు 3281 క్వింటాళ్ళు స్వాధీనమైన ఎరువులు 70 మెట్రిక్ టన్నులు, సీజ్ చేయబడిన పాపులు లైసెన్సులు 360, రద్దయిన లైసెన్సులు 160 అమ్మకానికి నిల్వ చేసిన విత్తనాలు 3,667 క్వింటాళ్ళు ఈ రకంగా లక్షల, కోట్ల రూపాయల విలువ కలిగిన నాణ్యత లేని విత్తనాలు, పురుగుమందులను నల్ల బజారులో రైతులకు సప్లయి చేస్తూ వుంటే ప్రభుత్వం రైతులను ఏ రకంగా ఆదుకొంటోంది?

భగవంతుడు వర్షాలు కురిపించినా, కురిపించకపోయినా, భూగర్భ జలాలు అందినా, అందకపోయినా వారు పంటలు పండించుకుంటుంటే, వారికి నల్ల బజారులో నకిలీ విత్తనాలు, పురుగుమందులను అమ్ముతుంటే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల వారికి నష్టంజరుగుతోంది. కాబట్టి ఇప్పటినుండి అయినా నకిలీ విత్తనాలు సప్లయి కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఈ విషయంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందని అడుగుతున్నాను. నకిలీ విత్తనాలు, మందుల విషయంలో క్వాలిటీ కంట్రోల్ టెస్టింగ్ ల్యాబ్స్ ఏ రకంగా పనిచేస్తున్నాయో మీ ద్వారా తెలియజేస్తాను.

మన రాష్ట్రంలో ఎంత నాణ్యత తక్కువ పురుగుమందులు అమ్ముతున్నా, పరీక్షా కేంద్రాలలో మాత్రం నాణ్యత బ్రహ్మాండంగా వున్నట్లు రిపోర్టు వస్తుంది. పరీక్షా కేంద్రానికి వెళ్లే ఏ పురుగుమందైనా మంచి కంపెనీదే వెళుతుంది. నాణ్యత తక్కువ కంపెనీ పురుగుమందు పరీక్షకు వెళ్లినప్పుడు, మంచి నాణ్యత కలిగిన కంపెనీ డబ్బాలో పంపి నాణ్యత తక్కువ గల కంపెనీ పేరు కాని అధికారులు డబ్బు చేసుకుంటున్నారు.

శ్రీ కె.విద్యాధరరావు:- ఒకసారి నాకు అనుమానం వచ్చింది. మనం ఏమి మాట్లాడుతున్నామో అనే అనుమానం వచ్చింది. బాల్‌రెడ్డిగారు మరచిపోతున్నారు, ఇంకా ప్రతిపక్షంలోనే వున్నారని అనుకుంటున్నారు. కేంద్రంలో పరిపాలన చేస్తున్నది బి.జె.పి. ఈ ఇన్‌సెక్టిసైడ్ యాక్ట్, సీడ్ యాక్ట్‌ను సవరణ చేయాలి. ఎప్పుడో 1966 లోని 83 కంట్రోల్ ఆర్డర్ వున్న వాటిని మార్చకపోవడం వలన మనం నకిలీ వ్యాపారస్థులను అరికట్టలేకపోతున్నామని పదేపదిసార్లు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు అక్కడ వ్యవసాయ శాఖ మంత్రిగారికి, ప్రధాన మంత్రిగారికి చెప్పిన సందర్భాలు అనేకంవున్నాయి. వారికి కూడా తెలుసు. గత పార్లమెంట్‌లోనే బిల్లు ప్రవేశపెడతామని అన్నారు కానీ ప్రవేశ పెట్టలేదు. ఇటీవలి కాలంలో క్యాబినెట్‌లో చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కోరిన విధంగా మార్పులు తీసుకువస్తామని అన్నారు. ఇంతవరకూ తీసుకురాలేదు. ఇవాళ కూడా ముఖ్యమంత్రిగారు వెళుతున్నారు అదే విషయంమీద. ప్రధాన మంత్రిగారిని, వ్యవసాయ శాఖ మంత్రిగారినీ పట్టుపట్టడానికి. పరిస్థితులు ఈ రకంగా వుంటే నకిలీ మందులు, విత్తనాలు, ఎరువులు అని బాల్‌రెడ్డిగారు చిట్టా చదువుతుంటే లోటు ఎక్కడ వుంది, లోపం ఎక్కడ వుంది అనేది తెలుసుకోమని వారికి గుర్తు చేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అయినప్పటికీ ఈనాడు దేశం మొత్తంలో విత్తనాలు, ఎరువులు సప్లయి చేసేదాంట్లో 40 శాతం మన రాష్ట్రంలోనే మనం ఉపయోగించుకుంటున్నాము. మన రాష్ట్రంలోనే ఎక్కువ అవినీతికి పాల్పడుతున్నామని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ సిపాచ్.రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఎరువులు, క్రిమిసంహారక మందుల వల్ల నష్టపోతున్న, ప్రాణాలు కూడా కోల్పోతున్న సామాన్య రైతుకు ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి అనే వివరాలు తెలియవు. వారికి సప్లయి చేసేది కల్తీవివస్తున్నాయి,

వారు నష్టాల పాలవుతున్నారు॥ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలి॥ కేంద్రం చేస్తున్న మాట నిజమే, అంగీకరిస్తున్నాము॥ కేంద్రం చేత చేయించలేకపోతున్నది రాష్ట్ర ప్రభుత్వం అందుకు బాధ్యత వహించాలి॥

శ్రీ కె॥విద్యాధరరావు:– బాల్‌రెడ్డిగారు భారతీయ జనతా పార్టీ నాయకులు, ఫ్లోర్ లీడర్ కాబట్టి నేను ఇంటర్‌ఫియర్ అయ్యాను కాని రాజేశ్వర రావు గారికి సంపూర్ణమైన సమాధానం – ఏ విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకుంది, ఈ నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాల మీద, నకిలీ పురుగుమందుల మీద ఎటువంటి చర్యలు తీసుకున్నది అనే పూర్తి వివరాలను ఇస్తాను॥ ఈనాడు భారత దేశంలోనే మార్పు ఏ రకంగా తీసుకొచ్చాననే వివరాలను అన్నీ తెలియజేస్తాను॥

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– కేంద్రంలో ఏ చట్టం తీసుకొచ్చినప్పటికీ, మన రాజ్యాంగం ప్రకారం మన ప్రభుత్వం ఏదుంటే అది వాటిని అమలు చేయాలి॥ ఆ విధంగా మనం అర్థం చేసుకోవాలని నేను కోరుతున్నాను॥ కేంద్రంలో వున్న చట్టం కానీ, రాష్ట్రంలో వున్న చట్టం కాని అమలు జరపాలి అంటే రాష్ట్ర ప్రభుత్వమే చెయ్యాలి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిపోయిందనే మాట చెబుతున్నాను కాని కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని చెప్పడం లేదు॥ దానిని సద్వినియోగ పరుచుకొంటున్నామా, రైతులను కాపాడగలుగుతున్నామా అని అడుగుతున్నాను॥ మన రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పని విధానాన్ని గురించి చెబుతున్నాను కాని కేంద్ర ప్రభుత్వం ఇట్లా వుంది, అట్లా వుందని చెప్పడంలేదు॥ రైతును రక్షించ వలసిన బాధ్యత వుంది॥ రైతును రక్షించడంలేదు॥ రైతుకు తీరని అన్యాయం జరుగుతోంది॥

(శ్రీ వంకా సత్యనారాయణచే అంతరాయం)

మీరు ప్రతిదాంట్లో కూడా ఇట్లా చెబితే ఎట్లా? మాది సంకీర్ణ ప్రభుత్వం॥ ఇక్కడ ఎట్లా వుంది అంటే, మంచి నాణ్యత కల కంపెనీ డబ్బాను పంపి, నాణ్యత తక్కువగా తయారుచేసే కంపెనీ పేరు వాసి అధికారులు డబ్బు చేసుకుంటున్నారు॥ నకిలీ డబ్బా దొరికితే దానిని ఒదిలిపెట్టి, దాని పేరు మీద మంచి కంపెనీ వస్తువును పంపి, అది మంచిదని చెబితే ఎట్లా? దొంగలు దొరకడంలేదు, ఈ రకంగా ఆ దొంగలను అరికట్టలేక పోతున్నాము॥ ఇది అనేక సంవత్సరాల నుండి జరుగుతోంది॥ గతంలో జరిగింది, ఇప్పుడు కూడా జరుగుతోంది॥ దీనిని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటని అడుగుతున్నాను॥ ఈవాళ దేశంలో ఏటా 1600 కోట్ల మందులు, క్రిమి సంహారక మందుల వ్యాపారం జరుగుతుంటే 40 శాతం వ్యాపారం గుంటూరు కేంద్రంగా జరుగుతోంది॥ ఆ విషయంలో మనం ఏమి చేస్తున్నాము? దేశంలో ఎక్కడా లేనన్ని అవకతవకలు ఇక్కడే చోటు చేసుకుంటున్నాయి॥ వ్యాపార, వాణిజ్య పంటలైన పత్తి, మిర్చి వొగాకులు ప్రకాశం, గుంటూరు జిల్లా రైతులతోపాటు పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో ఎక్కువగా పండిస్తున్నారు॥ ఇది అధికంగా పండించడం జరుగుతోంది॥ అయితేవారు పూర్తిగా మోసపోతున్నారు॥ దక్షిణ కోస్తా జిల్లాలలో, కృష్ణా గోదావరి డెల్టాలలోను వరి; మినుములు వంటి వాటిని లక్షలాది ఎకరాలలో సాగు చేయడంవల్ల పురుగు మందులకు ఎప్పుడూ గిరాకి వుంటుంది॥

దేశం మొత్తంలో ఈ రకంగా వున్నదానికి, కృష్ణా గుంటూరు జిల్లాలలో జరుగు తున్నదానికి రైతులు నష్టపోతున్నారనేది మనం అర్థం చేసుకోవాలి. నాణ్యత లేని పురుగు మందులు తయారు చేసే కంపెనీలు గుంటూరులోపాటు ఢిల్లీ, గుజరాత్‌లలో కూడా వున్నాయనే మాట పత్రికలలో వస్తోంది. గుంటూరులో ఇటువంటి కంపెనీలు 26 వున్నాయి. ఈ 26 కంపెనీలను మూసివేసారా లేదా? ఆ కంపెనీలను మూసివేయించడానికి తీసుకున్న చర్యలు, మూసివేయబడిన కంపెనీల లెక్కలను మీరు చెప్పగలరా? ఎన్ని పనిచేస్తున్నాయి, ఎన్ని పనిచేయడంలేదు? లైసెన్సులు ఎన్ని ఇచ్చారు? ఎన్ని పుట్టగొడుగులలాగ పుట్టుకు వస్తున్నాయి? ఈ వివరాలను చెప్పండి.

బోగస్ కంపెనీల ప్రచారం రావడంతో వీటిని మూసివేసి వేరే పేరుతో వాటిని హైదరాబాదుకు తరలించారు. గుంటూరులో మూసివేస్తే, వాటిని హైదరాబాదుకు తరలించారు. బోగస్ కంపెనీలు రాష్ట్రంలో ఎక్కడికక్కడ స్థావరాలు మార్చుకుని వ్యాపారం చేస్తున్నాయి. ఇప్పటికీ ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాలలో తయారై, నాణ్యతలేని మందులు జీరో బిళానంలో గుంటూరు మార్కెట్‌లోకి వస్తున్నాయి. మరి వారి స్థావరాలను, గోడౌన్లను పట్టుకున్నారా? మనం వాటిని నిర్మూలన చేయలేకపోతున్నాము. అందువల్ల ఇబ్బందులు వస్తున్నాయి. కొంతమంది వ్యాపారులు కేవలం నాణ్యత లేని పురుగుమందులనే అమ్ముతున్నారు. ఎటుకూరు రోడ్డులోనే ఈ గొడౌన్లు వుంటాయని వ్యవసాయ అధికారులకు తెలిసినప్పటికీ కూడా అక్కడకు వెళ్లి సీజ్ చేసే ధైర్యం, సాహసం వారు చేయలేకపోతున్నారు. అందువేత ఎటుకూరుకు వెళ్లి అక్కడ గొడౌన్లను స్వాధీనం చేసుకోవాలి. ఈ రకంగా నాణ్యత కలిగిన విత్తనాలను రైతులకు సప్లయి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టి తీసుకున్నప్పుడు రైతు బాగుపడతాడు. ఎరువులు కాని, క్రిమి సంహారక మందులు కానీ వారికి అందించాలని కోరుతున్నాను.

అదే రకంగా రైతులకు రుణాల విషయంలో కూడా చాలా ఇబ్బందికరంగా వుంది. వడ్డీ వ్యాపారస్థులు కూడా వారిని పీల్చుకు తింటున్నారు. సహకార వడ్డీ అనేది ఏ రకంగా వుంటుంది అనేది మనం అర్థం చేసుకోవాలి. 1997-98 లో రు.925.00 కోట్లను పంపిణీ చేయాలని అప్కాబ్ లక్ష్యంగా పెట్టుకోగా అందులోరు. 781.93 కోట్లను మాత్రమే పంపిణీ చేసారు. ఈ ఏడాది ఖరీఫ్ పంటకు రు.1383.85 కోట్లను ఇవ్వడం లక్ష్యంగా నిర్ణయిస్తే, అందులో కేవలం రు.1112.72 కోట్లను మాత్రమే అందించడం జరిగింది. ఇంకా 200 – 300 కోట్లను మనం ఉపయోగించుకోలేకపోయాము. కాబట్టి రైతులకు ఏ 5.40 స్థా. రకంగా బుణాలు అందిస్తున్నామో మీరు అర్థము చేసుకోండి. ఇప్పటికైనా వడ్డీ వ్యాపారస్థులనుండి రైతులను రక్షించాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నుండి రైతులకి తక్కువ వడ్డీతో అప్పులు ఇప్పిస్తే బాగుంటుంది. వాణిజ్య బ్యాంకులలో ఇచ్చే బుణంపై వడ్డీ 14.25 శాతంకి చేరుకొంది. గతంలో 12 శాతం ఉండేది. రోజు రోజుకి వడ్డీ పెంచే విధానం మంచిది కాదు. రైతులకు 9 నుండి 10 శాతం లోపే బుణాలపై వడ్డీ వసూలు చేయాలని కోరుతున్నాను. నేడు రైతులు పండించిన పంటకి గిట్టుబాటు ధర లేదు. కరెంటు ఛార్జీలు, నీటి తీరువ, విత్తనాలు, ఎరువుల ధరలు పెరిగాయి. 7 వందల నుండి 8 వందల రూపాయలకు గిట్టుబాటు ధర కేంద్ర ప్రభుత్వం పెంచలేని పరిస్థితి ఏర్పడింది. మన రాష్ట్రంలోని రైతులు

నష్టపోతున్నారు॥ రెన్‌ మిల్లర్లు, మధ్యదళారీలు 450 రూపాయల నుండి 550 రూపాయల కంటే ఎక్కువ ధరకి క్వాస లేని పరిస్థితి ఉంది॥ రైతు వద్ద నుండి 8 వందల రూపాయలకి బియ్యం కొంటే 10 రూపాయల లోపు బియ్యం దొరికే పరిస్థితి ఉంటుంది॥ నేడు బియ్యం 15, 20 రూపాయలకు దొరుకుతోంది రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి॥ మిర్చి ధర మొన్నే పడిపోయింది 'మార్క్‌ఫెడ్' ఏ రకంగా వ్యవహరిస్తున్నదనే విషయం మీరు ఆలోచించండి॥ మార్కెటు యార్డుల్లో రైతులు స్వాకు సిబంది చేసుకోడానికి సరైన సదుపాయాలు లేవు॥ కోట్లాది రూపాయలు సమకూర్చి మార్కెటు యార్డుల్లో కోల్డ్ స్టోరేజీ సౌకర్యాలు కల్పించాలి॥ రైతులు పంటను నిలువ చేసే అవకాశం కల్పించాలి ఒక్కసారిగా ధరలు తగ్గినప్పుడు రైతులను ఆదుకోవాలి॥ ప్రభుత్వం స్వాకు కాని గొడౌన్‌లో అట్టిపెట్టి అవసరము వచ్చినప్పుడు రిలీజ్ చేసి నిత్యావసర వస్తువుల పంపిణీ సక్రమంగా కొనసాగించాలి॥ మిర్చి, ఉల్లి, వెల్లుల్లి, పప్పుధాన్యాలు, సెనగలు అటువంటి వస్తువులు సామాన్య ప్రజలకు, కూలీనాలీ చేసుకొనే ప్రజలకు నిత్యావసర వస్తువుల పంపిణీ క్రింద అందజేయడానికి మీరు తీసుకొన్న నిర్ణయం మంచిదని చెపుతున్నాను॥ మేరు ఇంకా స్వాక్ పెట్టాలని కోరుతున్నాను రేషను కార్డుల విషయమ్మై అనేక పర్యాయాలు ప్రభుత్వానికి చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదు॥ 1998 వ సంవత్సరంలో రేషను కార్డులు స్టాంట్ అయినప్పటికీ ప్రజలకు ఇవ్వలేదు॥ తెల్ల కాగితాలు ఇస్తికిస్తున్నారు॥ ప్రతి రేషను కార్డుకీ ఒక రూపాయి చొప్పున చెల్లించి రేషన్ తీసుకోవాల్సిన పరిస్థితి వస్తోంది॥ మీరు క్రొత్త రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వడం లేదని అడుగుతున్నాను॥ బోగస్ కార్డులు ఏరివేస్తే లేవు రాబోయే ఎన్నికల్లో తప్పుకోలేరనే అనుమానం మీకు ఉంది॥ చెన్నారెడ్డి గారి హాయాంలో బోగస్ కార్డులు ఏరివేయాలని అయన సంకల్పిస్తే కాంగ్రెస్ పార్టీ వారు వ్యతిరేకించారు॥ నేడు తెలుగుదేశం వారు కూడా వ్యతిరేకిస్తున్నారు రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు ఇస్తామని చెప్పిన చంద్రబాబునాయుడు గారు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు॥ ఈ విషయం గురించి తలోచించండి రేషను కార్డులు మీరు ఇవ్వండి బోగస్ కార్డులను ఏరివేయండని తెలియజేస్తున్నాను॥ రాష్ట్రములో ఒక కోటి మూడు లక్షల 26 వేల 962 మందికి తెల్ల కార్డులపై సబ్సిడీ బియ్యం ఇస్తున్నారు॥ ఒక కోటి 13 లక్షల 2 వేల 702 పింక్ కార్డులు ఉన్నాయి॥ లెక్క ప్రకారంగా చూస్తే ఒక కోటి 65 లక్షల కార్డులు ఉన్నాయి॥ రాష్ట్ర జనాభా 7 కోట్లు ఉంది॥ మీరు బోగస్ కార్డులను ఏరివేయండి॥ కార్డులు లేనటువంటి వారికి కార్డులు ఇవ్వడం లేదు॥ మీరు ఇవ్వండి॥

రైతు బజార్లు పట్టణ ప్రాంతములో చాలా మంది మధ్య తరగతి కుటుంబీకులకు అందుబాటులో ఉండి విజయవంతమౌతున్నాయి॥ కొంత మంది మధ్య దళారీలు రైతులను కొట్టి వారి బ్యాడ్జీలను గుంజుకొని స్థానిక పోలీసులతో కుమ్మక్కై రైతులనే జైళ్ళలో పెట్టిస్తున్నారు॥ నా నియోజకవర్గంలోని హుమాయున్‌నగర్‌లో రైతులను చాలా మంది కొట్టారు॥ మధ్య దళారీలు రైతు బజార్లలో కొనసాగుతున్నారు॥ రైతులే రైతు బజార్లలో ఉండే విధంగా చర్యలు గైకొని ఇడెంటిటీ కార్డులను ఇవ్వండి॥ మధ్య దళారీలను తొలగించాలని కోరుతున్నాను॥

కరెంటు విషయానికి వస్తే ముఖ్యమంత్రిగారు ఒక్క సెంటు భూమి కూడా ఎండనీయ కుండా అన్ని పర్యలు గైకొంటానని, కరెంటు సప్లయి చేయిస్తానని చెప్పడం జరిగింది॥

తెలంగాణా ప్రాంతములో లో ఓల్టేజి సమస్య ఉంది. రైతులు సబ్ స్టేషన్స్‌ను దాడి చేస్తున్నారు. 9 గంటల సేపు కరెంటు ఇస్తామని చెపుతున్నారు. కానీ ఇవ్వడం లేదు. 6, 7 గంటలు కూడా కరెంటు రావడం లేదు. కరెంటు 9 గంటల సేపు ఖచ్చితంగా ఇవ్వాలని కోరుతున్నాను.

ఎఫ్.సి.ఐ. విషయానికి వస్తే ఈ ఏడాది 40 లక్షల టన్నులు లభిస్తాయని ఎఫ్.సి.ఐ. లక్ష్యంగా పెట్టుకొంది. 20 మంది 25 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. మిల్లర్లు నుండి తీసుకోవాల్సి ఉంది. సెంట్రల్ గవర్నమెంట్ కానీ, స్టేట్ గవర్నమెంట్ కానీ స్వేచ్ఛా విధానం ఉండ నివ్వండి. ధాన్యాన్ని ఎక్కడికక్కడ సప్లయి చేయడానికి సివిల్ సప్లయిస్ శాఖ అనుమతి ఇవ్వడం జరిగింది. ఇక్కడ ఇవ్వమని అడుగుతున్నాము. మన జిల్లాలో నిలువ చేసి ఇతర రాష్ట్రాలకు అమ్మే విధానం మరియు చెక్‌పోస్టు, విజిలెన్స్ ఏ రకంగా పనిచేస్తున్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. కర్నాటక ప్రభుత్వం మన రాష్ట్రం నుండి వచ్చే బియ్యానికి స్వేచ్ఛ ఇచ్చింది. చెక్ పోస్టులు లేవి టాక్స్ అటువంటివి లేకుండా ఫ్రీగా సప్లయి చేయవచ్చని అన్నారు. మన రాష్ట్రంలో నిఘా లేదు. చాలా ధాన్యం పోయింది? చేతులు కాలినాక ఆకులు పట్టుకొంటే ఏమి లాభం అన్న చందంగా తయార్యింది. ఉన్న ధాన్యం ఇతర రాష్ట్రాలకు వెళ్లడమన్నది మంచిది కాదు. నిజామాబాద్, కర్నూలు, అనంతపూర్, నల్గొండ ల నుండి బియ్యం బెంగుళూర్‌కి, మద్రాసు పోతుంది దీనిని అరికట్టాలి. హైదరాబాద్ సిటీ వారికి ఈ రకమైన అంక్షలు విధించి అంతర్ జిల్లాలలో కూడా ఆంక్షలు విధించారు. హైదరాబాద్‌లో 50 లక్షల జనాభా ఉంది హోల్డింగ్ పాపులేషన్‌కి రైస్ పై హెచ్చాస్‌మెంట్ చేయవద్దు. జిల్లాల నుండి సిటీకి వచ్చేప్పుడు చెక్‌పోస్టులు ఉన్నాయి వాటి వద్ద లేవీ కలెక్ట్ చేసుకోండి. ట్యాక్స్ కలెక్ట్ చేసుకోండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లక్ష్మీపార్వతి గారు మీరు మాట్లాడండి.

(అంతరాయం)

5.50 సా. శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, నేను ఒకటే విషయం చెపుతాను. ఇప్పటికైనా రైతులకు గిట్టుబాటు ధర లభించేలా తమరు అవకాశాలు కల్పించాలి. గతంలో గిట్టుబాటు ధర లేక 350 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడటం జరిగింది. ఇప్పుడు 30 మంది రైతులు ఆత్మహత్యలకు గురయ్యారు. కనుక వ్యవసాయం విషయంలో రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చూడాలి. అలాగే కరెంటు, నీళ్లు, విత్తనాలు, ఎరువులు అన్ని సకాలంలో, సక్రమంగా అందించే ఏర్పాట్లు చేయాలి. గతంలో నష్టం వచ్చిన సందర్భాలలో రైతులనుండి లోన్స్ వసూలు చేయవద్దని చెప్పినప్పటికీ, ఒక రైతు కుటుంబం నుంచి లోన్ వసూలు చేయడం ద్వారా భార్యాభర్తలు ఇద్దరు చనిపోవడం జరిగింది. కనుక అలాంటివి జరుగకుండా, రైతులను ఆదుకునే విధంగా ఈ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎన్॥ లక్ష్మీ పార్వతి:- అధ్యక్షా, వ్యవసాయ రంగానికి సంబంధించిన డిమాండుమీద నాకు అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈరోజు మనం ప్రత్యేకంగా వ్యవసాయరంగంలో అభివృద్ధి సాధించాలంటే, ప్రత్యేకంగా నేదిపారుదల రంగం గూర్చి ఆలోచించాల్సిన ఆవశ్యకత ఎంతైనావుందని తెలియజేస్తున్నాను॥ మనకు స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరి నుంచి గోదావరి నదిమీద కాటన్ దొర ప్రారంభించిన ధవళేశ్వరం ప్రాజెక్టు, కృష్ణా నదిమీద నాగార్జునసాగర్ ప్రాజెక్టు, మొన్న ఎన్॥ టి॥ ఆర్॥ గారు ప్రారంభించిన తెలుగుగంగ ప్రాజెక్టులను మాత్రమే చూస్తున్నాము॥ మనకు వ్యవసాయరంగంలో నీటి ఆవశ్యకత ఎక్కువగా వున్నప్పటికీ, దానిమీద ఆధారపడి పంటలను పండిస్తున్నప్పటికీ, నీటికోసం ప్రాజెక్టులు ఎక్కువగా లేక, వాటికి వున్న లోపాలవల్ల మిగులు జలాలన్నిటినీ సముద్రంలోకి వదలివేస్తున్నాం తప్ప, వినియోగించుకోలేకపోతున్నాం॥ ఈ మిగులు జలాలను నిలువచేసుకుని, జాగ్రత్త చేసుకునే అవకాశంలేక, మనకు అది ఒక శాపంగా పరిణమించింది॥ అందుకుగాను ఎవరూ సరైన బాధ్యత వహించకపోవడం వల్ల వ్యవసాయరంగంలో మనం దెబ్బతింటున్నాము॥ అభివృద్ధిని సాధించలేకపోతున్నాము॥ 30 లక్షల ఎకరాలకు సాగుబడికి సరిపడా నీరు గోదావరినది నుండి సముద్రంలోకి కలిసిపోతున్నది॥ అలాగే 40 లక్షల ఎకరాల భూమికి సాగుబడి వసికివచ్చే నీరు కృష్ణా నది నుండి వృధాగా సముద్రంలో కలిసిపోతున్నాయి॥ 1213 టి॥ఎం॥సిల నీరు వృధాగా పోతున్నది॥ 1999-2000 సంవత్సరానికిగాను నీటి పారుదల నిమిత్తం 2,720 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించామని చెప్పారు॥ అది ఎంతవరకు వ్యవసాయానికి సరిపోతుంది? వ్యవసాయాభివృద్ధి నిమిత్తం కేటాయించ వలసిన నిధులలో ప్రస్తుతానికి సరైన 413 లక్షల ఎకరాల సాగుభూమి వుండగా, 292 లక్షల ఎకరాల భూమినే మాత్రమే సాగు భూమిగా ప్రకటించారు॥ అదేవిధంగా చేసినసరులవల్ల 122 లక్షల ఎకరాల భూమిలో సాగుబడి జరుగుతున్నది॥ 170 లక్షల ఎకరాల భూమి వచ్చారంచైన సాగు చేయబడుతున్నది॥ ఈ విధంగా మనం వ్యవసాయ రంగానికి తగు నిధులను కల్పించలేక, కల్పించిన నిధులను పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితిలో వున్నాము॥ అందువల్ల వ్యవసాయరంగంలో మనం వెనుకబడి వున్నాము॥ అంతేగాకుండా వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయడం కోసం, నూతన, ఆధునిక పనిముట్లు, ఆధునిక వ్యవసాయ శిక్షణను విశ్వవిద్యాలయాల ద్వారా, రైతులకు ఇప్పించలేకపోతున్నాము॥ కోట్లాది రూపాయలను వ్యవసాయ విశ్వవిద్యాలయాల ద్వారా ఖర్చు ప్రభుత్వం చేస్తున్నప్పటికీ, రైతులకు శిక్షణ నీయడంలో ఆ డబ్బును సక్రమంగా వినియోగించడంలేదు॥ అందువల్ల ప్రభుత్వం, రైతులు కూడా నష్టపోతున్నారు॥ ఈ విధమైన పరిస్థితులు వుండటం ద్వారా కోట్లాది రూపాయలు వృధా అవుతున్నాయి॥ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారు॥ అయితే కాలువ చివరి భూములకు మాత్రం ఇంతవరకూ అందించడంలేదు॥ కాంట్రాక్టరులు, ఇంజనీర్లు, మిగిలిన అధికారులు కోట్లాది రూపాయలను స్వాహాచేయడం ద్వారా వారు పెరిగిపోయారు॥ రైతులు మాత్రం బికారులుగా మిగిలిపోయారు॥ ఈలోపాలను మనం ఏవిధంగా సవరించుకోవాలో ఆలోచించము॥ 1983లో ఎన్॥ టి॥ రామారావుగారు, రాయలసీమను, తెలంగాణా, కోస్తా ప్రాంతాల రైతులను వ్యవసాయరంగంలో అభివృద్ధినిసాధించేందుకు గాను, విద్యుత్ ఛార్జీలను తగ్గించారు॥ హార్స్ పవర్ 50 రూపాయలకు యిచ్చారు॥ కొన్ని లక్షల ఎకరాల భూమిని సాగుబడిలోకి

చెచ్చాయి. ఇలాగే తన ఎంప్లాయీమెంట్‌ను తగ్గించారు. మరి ఈరోజు విపరీత ధరలను మేము పెంపొం మూలంగా రైతులు కట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది. నేను కర్నూలు, నంద్యాలను పర్యటించాను రైతులు ప్రతికోటా బిల్లులను కట్టలేని పరిస్థితులలో వున్నానుని చెప్పారు. అలాగే పెట్టుబడి పెట్టుకుని కెసి కెనాల్ క్రింద పంటలు వేసుకున్న రైతులకు నీరు ఏప్రిల్ వరకు యివ్వాలి. లేనిపక్షంలో నీరులేక రైతులు ఇబ్బంది పడే పరిస్థితి వుంది. ధనియాలు, శనగ పంటలు వేసిన రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు ఆ రైతులు విత్తనాలు క్వింటాలు రెండువేల రూపాయలకు కొని, ఇప్పుడు 900 రూపాయలకు అమ్ముకునే పరిస్థితి వచ్చింది. ఎప్పుడూ కూడా రానటువంటి పరిస్థితులను రైతులు ఎదుర్కొంటున్నారు. గాజులపల్లి గ్రామంలో రైతులు శనగ విత్తనాలు రెండువేల రూపాయలకు కొని 900 రూపాయలకు అమ్ముకోవలసిన స్థితి నేడు వుంది. అలాగే ధనియాలు, మిర్చి 3 వేల రూపాయలు క్వింటాలు కొని పంట వేస్తే, ఇప్పుడు క్వింటాలు 1800 రూపాలయంకు పడిపోయింది. రైతులు ఈ విధంగా చాలా యిబ్బందులకు గురి అవుతున్నారు. వారికి గిట్టుబాటుధర లభించనప్పుడు ఏవిధంగా పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తారు? కనుక వారికి వెసులుబాటు కల్పించాలి. 70 శాతం రైతులు ఇదేరకమైన ఇబ్బందులకు గురౌతున్నారు. వారందరికీ రాయితీలు ఈ ప్రభుత్వం కల్పించవలసి వుంది. రైతులకు రుణాలను యిచ్చేటువంటి బాణిజ్య బ్యాంకులు, కోపరేటివ్ బ్యాంకులు, ఆ రుణాలను సకాలంలో యివ్వకపోవడం మూలంగా కలిగినటువంటి ఫలితాన్ని గత సంవత్సరం మనం చూశాము 400, 500 మంది రైతులు పురుగుల మందులు త్రాగి ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈసారి అలాంటి పరిస్థితి రాకుండా ఈ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి తుఫానులు, అనావృష్టి, వరదలు రావడం మూలంగా పంటలులేక, పంటలు నాశనం అయితే, ఏదో కేంద్ర ప్రభుత్వం నుండి సిపులు లేవమ్మ, అవి ఎప్పుడు వస్తాయోన్నరీతిలో, ప్రభుత్వం, అధికారులు దీనిని ఒక లక్కేద్దాంలాగా చూస్తున్నారు మనకు వున్నటువంటి నీపనదులు కృష్ణా, గోదావరి జిలాలను సక్రమంగా వినియోగించుకున్నట్లయితే మన రాష్ట్రంలో వ్యవసాయంలో చక్కగా అభివృద్ధిని సాధించగలదు. దీని వల్ల మిగిలిన రంగాలలో కూడా అభివృద్ధిని సాధించే అవకాశం వుంది అది లేకుండా హ్యాపిక్ సిటీ అంటూ, దాని ద్వారా మనం ఏమి సాధించలేము. ఈనాడు మహారి బియ్యం ధర కిలో రూ.16 20 వుంది అది ఇతర రాష్ట్రాలకు తరలించబడుతున్నది. మనకు తినడానికి, మన రాష్ట్రప్రజలు, రైతులు తినడానికి లేని పరిస్థితి ఏర్పడటం దురదృష్టకరం ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలి. వ్యవసాయ సమగ్ర అభివృద్ధి నిమిత్తం రాష్ట్ర మంత్రులు విదేశీ పర్యటనలు కూడా చేశారు. దాని వలన రాష్ట్ర ప్రజలకు ఏమి ప్రయోజనం జరిగింది చెప్పండి? ఫుడ్ ప్రాసెసింగ్ విషయంలో రైతులు అధికారుల చుట్టూ తిరగడం తప్ప, రైతులకు శిక్షణనిచ్చే కమిటీలు సక్రమంగా తమ కార్యక్రమాలను నిర్వహించడం లేదు. ఈ విషయాలను ప్రభుత్వం గమనించాలి. శ్రీలంకలో కొప్పాయిపంట ద్వారా అక్కడ వారు రబ్బరును తయారుచేయడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో కొప్పాయి పంట చాలా ఎక్కువ. మరి ఈ విషయమై ప్రభుత్వం కూడా ఆలోచించి, ఆ పంటను సద్వినియోగం చేసుకునేలా పరిశ్రమలు పెట్టేందుకు ఆలోచన చేయవలసిన పరిస్థితి వుంది. ఇక సెరికల్చర్ విషయంలో చూసినట్లయితే చిత్తూరు జిల్లాలో మల్బరీ పంట వున్నా, రైతులు మాత్రం, మల్బరీ కోసం కర్ణాటకకు పోతున్నారు. మరి మన రైతులకు ఈ ప్రభుత్వం సెరికల్చర్ విషయంలో డెవలప్‌మెంట్ నిమిత్తం, మల్బరీ చెట్ల పెంపకంలో

శిక్షణను ఎందుకు యివ్వడంలేదు? అలా శిక్షణను యిప్పించినప్పుడయితే పట్టుపరిశ్రమను మన రాష్ట్రంలో అభివృద్ధి చేయడానికి అవకాశం వుంటుంది. గుండాలపేటలో అన్ని అడవులు వున్నచోట 170 ఎకరాలతో పరిశ్రమను ప్రభుత్వం నెలకొల్పింది. రైతులకు అందుబాటులో వుండవలసిన పరిశ్రమను ఎక్కడో అడవులలో తీసుకుపోయి పెడితే ఎలా అందుబాటులో వుంటుంది? అందువల్ల యీ విత్తనాల గురించి కూడా ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వున్నది. ఈరోజు కూడా గిట్టుబాటు ధరలు లేక నష్టపోతున్నారు. వారికి వెసులుబాటు కల్పించవలసిన అవసరం వుంది. కనీసం, పెద్ద పెద్ద ప్యాకెట్లు కాకపోయినా, చిన్న చిన్న ప్యాకెట్లలకు పరిష్కారం చేయాలి. ఈరోజు వేలాదికోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు నిధులను రోడ్లకు, ప్రైమరీ పాలు సెంటర్లుకు, సంక్షేమ కార్యక్రమాలకే కాకుండా వ్యవసాయ రంగానికి కూడా తగినన్ని నిధులు కేటాయించాలి. నీటిపారుదల రంగానికి కేటాయించగలిగితే డెవలప్‌మెంటు చేసుకోవడానికి అవకాశం వుంటుంది. రైతు సహస్య గురించి ఆలోచించాలి. ప్రధానంగా విత్తనాల గురించి ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. కల్తీ విత్తనాల తీవ్రతను ఇస్తున్నాను. గతంలో సాంపిల్స్ 132 నాసిరకాలుగా విత్తనాలు సరఫరా చేశారు. వాటికి అదిక శాతం లేబుల్స్ పెట్టిన సీడ్స్ 412 సర్టిఫికెట్ను ఉన్నవి నాసిరకంగా గుర్తించారు. 412 లో 80 వరకు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సర్టిఫికెట్ చేసింది. యిటువంటి విత్తనాలు గురించి అమాయకులైన రైతులకు ఏమి తెలుస్తుంది? ఏది కొనుక్కోవాలి? ఏది మంచిదో తెలియదు. దాని వల్ల నష్టపోయే పరిస్థితి వుంది. ఈ సర్టిఫైడ్ విత్తనాలలో ప్రభుత్వ నియంత్రణ లేదు. కనుక దానిని ప్రభుత్వం పూర్తిగా అదుపులోకి తీసుకుంటే, రైతులకు ఉపయోగపడే పరిస్థితి వుంటుంది. వ్యవసాయ శాఖ అధికారులు, నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయడంలో అధికారులు జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. అధికారులకు ఆ విధంగా శాశించి రైతులకు మేలు రకం విత్తనాలు అందించి ఆదుకోవాలి. అందువల్ల అధిక దిగుబడులు వస్తాయి. ప్రస్తుతం అమలులో వున్న విధానం లెబుల్ సీడ్స్‌యొక్క నాణ్యతను పరిశీలించే వారే లేరు. దాని వల్ల, రైతులు ఎక్కువగా నష్టపోవలసిన పరిస్థితి వచ్చింది. గుంటూరు జిల్లాలో పెద్ద మొత్తంలో నష్టం జరిగింది. మోసం జరుగుతోంది. నాసిరకం పురుగు మందుల డబ్బాలను సరఫరా చేస్తున్నారు. ఈ విషయంలో కూడా ప్రభుత్వం తగిన శ్రద్ధ వహించి వ్యవసాయ రంగాన్ని డెవలప్ చేసుకోవాలి. రైతులకు మంచి రకం విత్తనాలను అందుబాటులోకి తేవాలి. రేషన్ కార్డుల మీద పంపిణీ విధానం గురించి చెప్పుతున్నాను. కిరోసిన్ ఎంత ఘోరంగా మోసం జరుగుతోంది అంటే, ప్రభుత్వానికి తెలిసినా పట్టించుకోవడం లేదు. మూసి చూడనట్లుగా ఊరుకుంటున్నది. దీని వల్ల పేదవర్గాల వారు ఎంతో నష్ట పోతున్నారు. 40 శాతం కిరోసిన్ పెట్రోలు బంకులకు పోతున్నది. వ్యాపార సంస్థలకు, షాపులకు పోతున్నది. ఒక రోజు లేటు అయితే కిరోసిన్ లేదు అంటున్నారు. దీని విషయంలో స్టేటు గవర్నమెంటుకు, హోంశాఖకు వారు నిర్వహిస్తున్న కిరోసిన్ విధానంపై ఏమైనా రిపోర్టు వచ్చిందా? బయట లేటరు కిరోసిన్‌ను రు.7లకు అమ్ముతుంటే, పంపిణీ విధానంలో సెంట్రల్ గవర్నమెంటు రు.3 లకే సరఫరా చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల కార్డులకు పరిమిత

6.00 సా.

మొత్తంలో కిరోసిన్‌ను పంపిణీ చేస్తున్నారు. ఎంతవరకు తెల్లకార్డుల వారికి కిరోసిన్ పంపిణీ చేస్తున్నారంటే, అది మొత్తం సాధ్యపడడం లేదు. రెండు సిలిండర్లు వుంటే, కిరోసిన్ ఇవ్వకూడదు అని రూలు వుంది. అయినా యీ తెల్లకార్డుల ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఈ ప్రభుత్వ లోపమా ఎవరి లోపం? సిలిండర్లు ఉన్న కార్డులపై ఎందుకు ముద్రించడం లేదు. కిరోసిన్ ఇవ్వకూడదని కార్డుల మీద వాళ్ళి వుంటే సరఫరా నిలుపు చేసుకోవడానికి అవకాశం వుంటుంది. అందువల్ల పేదవర్గాలకు సరిగా దొరుకుతుంది. నాకు గ్రామస్థులు అంతావచ్చి రిపోర్టు చేసింది ఏమిటంటే, చౌక డిపోల ద్వారా ఒక రోజు లేటుగావోతే, కిరోసిన్ దొరకడం లేదు; అమ్ముకోవడం జరుగుతున్నది. రాష్ట్రంలో తెల్ల కార్డులు వుండే ప్రజలు యీ చౌక డిపోల ద్వారా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి దాని మీద వెంటనే ఒక ఎంక్వయిరీ కమిటీని వేయాలని కోరుతున్నాను. ఇందాక శ్రీ బద్దం బాల్‌రెడ్డి గారు చెప్పారు. ఒక కోటి 60 లక్షల కుటుంబాలు వున్నాయని రిపోర్టు వుంటే, 25 లక్షల కార్డులు ఎక్కువగా పంపిణీ జరిగింది. ఇది ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దీని వల్ల పేదవర్గాలవారికి నష్టం జరుగుతున్నది. తినడానికి తిండిలేని పేదవారు ఏడుస్తూ కూర్చున్నారు. ఒక ఇంట్లో తండ్రికి, నలుగురు కొడుకులకు నాలుగు కార్డులు, అయినా అంతాకలిసే వుంటారు ఒక కుటుంబంలో వున్నప్పటికీ నాలుగు కార్డులు వుంటాయి. 5 – 6 కార్డులను అక్రమంగా పినియోగించుకుంటున్నారు. పేదవారికి, అర్హతకలిగిన వారికి కార్డులు లేని పరిస్థితి వచ్చింది. దీని మీద ఎప్పుడు అయినా చెకింగు చేస్తున్నారా? దీనికి బాధ్యత కలక్టరుగారు తీసుకోవాలి. కనీసం వారంలో ఒకసారి అయినా చౌకడిపోల పంపిణీ విధానాన్ని చెకింగు చేయాలి. వారాని ఒకసారి అయినా ప్రభుత్వం కలక్టరు నుంచి ఒక రిపోర్టును తెప్పించుకోవాలి. ఈ రోజు పంపిణీ విధానంలో అవకతవకలు జరుగుతున్నాయి. ప్రభుత్వ అధికారులు, ఎవరు అయితే అన్యాయం చేస్తున్నారో పేద వర్గాలకు, వారి మీద వెంటనే చర్య తీసుకోండి. రెండవ సారి చేయకుండా వుంటుంది. నష్టపోయేది పేదవారు; వారికి న్యాయం చేయాలి కనుక, వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలి. కోట్లాది రూపాయలు విదేశాల నుంచి పెట్టగలిగిన స్థితికి ఎవరూ ముందుకు రావడం లేదు. మనకున్న ఆర్థిక వనరులను బాగుచేసుకుంటూ, ఆదాయాన్ని పెంచుకోవడానికి అవకాశం వుంటుంది. వ్యవసాయ రంగం మీద ప్రభుత్వం ఎక్కువ శాతం నిధులను కేటాయించాలి. గిట్టుబాటు ధరలు రైతులకు లభింపచేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. కరెంటు సరఫరా సరిగా లేదు. కొన్ని చోట్ల వస్తున్నది; కొన్ని చోట్ల రావడం లేదు. ఏ టైమ్ లేకుండా, ఎన్ని గంటలు వస్తుందో, ఎన్ని గంటలుపోతుందో, నిర్ణయించుకుని, లెక్కలు రాని పరిస్థితుల్లో రైతులున్నారు. ఒక గంటపోతుంది; 5 నిమిషాల్లో వస్తుంది; ఎన్ని గంటలు పోతుంది లెక్కించడం వీలులేకుండా వుంది. అందువల్ల రైతులు ఎక్కువ ఆందోళన పడుతున్నారు. కనీసం, రేపు, ఏప్రిల్ నెలవరకు అయినానీరు అందిస్తే పంటలు కాపాడుకోవడానికి అవకాశం వుంటుంది. రైతుల ఆందోళనను అర్థంచేసుకుని, కరెంటును, నీరును అందించాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- ఎగ్రికల్చరు డిమాండుకో ఒక పాయింటును చెప్పుతున్నాను. అధ్యక్షా, ఎగ్రికల్చరు మినిష్టరుగారు బ్రిహ్మాండంగా మాట్లాడ కలుగుతారు. నాలుగు సంవత్సరాలకు పూర్వం తాడేపల్లిగూడెంలో రైతు మేళా 6.10 జరిగింది. ఈనాడు వ్యవసాయంలో చాలా మార్పులు వచ్చాయి. పెస్టిసైడ్స్ స్ప్రే విషయంలోగాని, పంటల విషయంలోగాని చాలా మార్పులు వచ్చాయి. ఈ మార్పులతోపాటు రోగాలు కూడా బాగా పెరిగాయి. ప్రతి క్రాప్‌కు రకరకాల రోగాలు వస్తున్నాయి. భూపరిరక్షణకు మందులు వేయకపోతే పంట దిగుబడి పడిపోతుంది. పశ్చిమగోదావరి జిల్లాలోని మాల్టేరులో ఇంటర్నేషనల్ ఫేమస్ అయినటువంటి రీసెర్చి సెంటర్ ఉన్నది. ఆ రీసెర్చ్ సెంటర్‌లో పాలిటెక్నిక్ పెట్టాలని 16 మంది ఎమ్.ఎల్.ఎ.లు, ఇద్దరు ఎమ్.పి.లు కోరితే ఆ పాలిటెక్నిక్‌కు పరిషన్ ఇస్తామని, అక్కడ పాలిటెక్నిక్ పెడతామని ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు ప్రకటనలు చేశారు. ప్రకటనలు చేసి నాలుగు సంవత్సరాలు అయినది, ఈనాటివరకు ఎటువంటి స్టెప్స్ తీసుకున్నారు? ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అక్కడ అగ్రికల్చర్ మీద పొలిటికల్ స్కూల్ పెట్టడం కోసం శంకుస్థాపన చేశారు, దానిని ఇలా మార్చండని ఆనాడు వారు చెప్పటం జరిగింది. తరువాత మంత్రిగారు 4, 5 మార్లు మాల్టేరు వచ్చారు. రేపొద్దున ఎలక్షన్స్‌లో వారు ఆ ఊరుకు వచ్చారంటే అక్కడి వారు అడుగుతారు, అయ్యా మీరు ఆ రోజున చెప్పారు, ఏమైనది మీ మాట, నోటిలో మాట అయిపోయిందంటారు, అందువల్ల మీరు ఆ పాలిటెక్నిక్ పెడతారా, పెట్టరా అని అడుగుతారు. ఎందుకంటే అగ్రికల్చర్ పాలిటెక్నిక్‌లో తయారైన కుర్రాళ్ళు చిన్న రూమ్ ఒకటి తీసుకుని అక్కడ టెస్ట్స్‌లు కండక్ట్ చేస్తూ ఉంటే దేశంలో నిరుద్యోగం పరిష్కారం అవుతుంది అంతేగాక మోడ్రన్‌గా వచ్చేటువంటి అన్ని మార్పులు రైతాంగం తెలుసుకోవటానికి, సాయిల్‌ను టెస్ట్ చేయటానికి, ఏ టైమ్‌లో ఏ మందులు వేయాలో చెప్పటానికి, పెస్టిసైడ్స్ ఎలా వాడాలో చెప్పటానికి అవకాశం ఉంది రైతులకు ఉపయోగపడుతుంది. నాలుగైదు సంవత్సరాల క్రితం ప్రామిస్ చేశారు, ఇన్ని సంవత్సరాలు మీకు తీరిక లేదు. ఇది లాస్ట్ బడ్జెట్ సెషన్ కదా, కనీసం ఈ పీరియడ్‌లోనైనా తీసుకు రావాలి. పైగా అక్కడ చాలా ఖాళీ స్థలం ఉన్నది, కావాలనుకుంటే బిల్డింగ్స్ కూడా ఉన్నాయి. ఈ పాలిటెక్నిక్ ఈ సంవత్సరం మేరు ఓపెన్ చేస్తారని, మీ నిజాయితీ బుజువు చేసుకుంటారని మనవి చేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎ.జె.వి.బుచ్చిమహేశ్వరరావు:- అధ్యక్షా, ఈరోజు అగ్రికల్చర్, కోఆపరేషన్, పెస్టిసైడ్స్, సివిల్ సప్లయిస్, ఫారెస్ట్స్, యానిమల్ హస్బెండ్రీ డిమాండ్స్‌ను నేను పూర్తిగా సపోర్ట్ చేస్తున్నాను. ఈరోజు వ్యవసాయంచేసే రైతు పరిస్థితి మీకు తెలుసు. రైతు చాలా ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాడు, ముఖ్యంగా ప్రతి సంవత్సరం భారీ వర్షాలు, తుఫాన్లవల్ల రైతులు నష్టపోతున్న పరిస్థితులను గమనించి మన ముఖ్యమంత్రి గారుచక్కటి కార్యక్రమాలను తీసుకుని మండలవారీగా, జిల్లాల వారీగా శిక్షణ తరగతులను మార్కెట్ యార్డ్ లెవెల్లో కూడా పెట్టి వారికి అత్యాధునికమైనటువంటి వ్యవసాయ పద్ధతులను నేర్పుతున్నందుకు ఈరోజు రైతులు చాలా సంతోషపడుతున్నారు. ఏదైతే రైతులకు శిక్షణ ఇస్తున్నామో, ఏదైతే కార్యక్రమాల ద్వారా రైతులను ఆదుకోవాలని

ప్రయత్నిస్తున్నామో ఆ కార్యక్రమాల అమలులో అధికారులు లోటు కనపరుస్తున్నారు రైతులకు సరైన సలహాలను ఇవ్వటానికి గ్రౌండ్ లెవెల్లో ఉంటున్న ఉద్యోగస్తులు తక్కువగా ఉన్నందున ఇబ్బందులు ఎదురవుతున్నాయి తెగుళ్ళు వచ్చినప్పుడుగాని, ఎండకలవల్ల నష్టం జరుగుతున్నప్పుడుగాని ఇమ్మీడియట్‌గా ప్రభుత్వానికి తెలియచేసి సరైన సలహాలను తీసుకునేందుకుగాను ఉండవలసిన అధికారులు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నందున ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తున్నది. ఉన్న అధికారులు కూడా ఎమ్.డి.ఓ.లు మొదలైన అధికారులు ఉండటంవలన రైతులు చాలా అందోళన చెందుతున్నారు. సివిల్ సప్లయిస్ విషయానికి వస్తే ముఖ్యంగా మిత్రులు చాలా వక్కటి కార్యక్రమాలు తీసుకున్నారు. అయితే ఈ కార్డ్స్ సిస్టమ్ బ్రేమ్ అయిపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. జన్మభూమి కార్యక్రమంలో తమకు కార్డ్స్ ఇవ్వాలని ఇది సరైన విధంగా అమలుచేయడంలేదని వారు అంటున్నారు. సిస్టమ్‌లో రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో మరొక డీలర్‌ను ఇవ్వటానికి ఒక క్లాజ్ ఉంది. అయినప్పటికీ 400 లేక అంతకు పైబడిన జనాభా ఉన్నటువంటి ప్రాంతాలకు డీలర్, ఇవ్వటం జరుగుతున్నందు వలన దీంట్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తున్నది. ఊరు శివారు ప్రాంతాలలో దళితవాడలు ఉంటున్నాయి. వారి వాడలకు దూరంలో ఎక్కడో రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో డీలర్ ఉంటున్నందువల్ల సరైన బ్రేమ్‌కు వారు రాలేకపోయినందువలన సివిల్ సప్లయిస్ ద్వారా ఇచ్చే వస్తువులు వారికి అందక ఇబ్బందులు పడుతున్నారు. శివారు ప్రాంతాలలోని దళితవాడలకు వేవేరే కోటాలు ఇవ్వడం ద్వారా వేరే డీలర్లను అక్కడ ఏర్పాటు చేయాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. కోఆపరేషన్ విషయానికి వస్తే ఈ రోజు చూ కోసినేను ప్రాంతం ఎంతో నష్టపోతున్న పరిస్థితులు ఉన్నాయి. ముఖ్యమంత్రిగారి దయతో అనావారీని ప్రకటించటం జరిగింది. కాని ఇంతవరకు అక్కడ డి.ఓ రాకపోవటంవలన ప్రజలు అందోళన చెందుతున్నారు. ఎందుకంటే లోన్స్ ఈనెల 12 తేదీ లోపల కట్టేయాలని వారికి నోటీసులు ఇచ్చారు. ఇంకా పంటలు వారి చేతికి రాలేదు, ఇంకా గడువు 15, నెల రోజులు పొడిగిస్తేగాని పంటలు రైతుల చేతికి వచ్చి ఆ డబ్బు కట్టటానికి అవకాశం ఉంటుంది. వారికి ఇవ్వాలని నిర్ణయించిన 6.25 శాతం రాయితీ కూడా ఈ కారణంవలన వారికి అందే అవకాశం లేకుండా పోతుంది. అనావారీ ప్రాంతాలలో డి.ఓ వెంటనే రిలీజ్ చేస్తే లోన్స్ రీషెడ్యూల్ జరిగే అవకాశం ఉంది. మంత్రివర్యులు కలుగచేసుకుని వెంటనే ఆ కార్యక్రమం చేస్తే రైతుల అందోళన తగ్గుతుంది. పెస్టిసైడ్స్ విషయానికి వస్తే తీర ప్రాంత గ్రామాలలో ఉన్న మత్స్యకారులకు చాలామంచి కార్యక్రమాలు అందుతున్నాయి. అయినప్పటికీ అక్కడ కొన్ని లోటుపాట్లు జరిగాయి. తీర ప్రాంతాలలో అనగా సముద్రం ప్రక్కన ఉన్నటువంటి మత్స్యకార గ్రామాలలో బోట్స్ ఇవ్వటం, ఇంజన్స్ ఇవ్వటం మంచిదే. కాని అక్కడ కొన్ని ఫాల్ట్స్ జరుగుతున్నాయి. సముద్ర తీర ప్రాంతాలు కాని గ్రామాల్లో వ్యక్తులకు కూడా బోట్స్‌కు లోన్స్ ఇవ్వటం, వారు కట్టకుండా చాలా మోసాలు చేయటంవలన ప్రభుత్వానికి ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఇవి నిజమైన మత్స్యకారులకే అందేవిధంగా కృషిచేయాలని కోరుతున్నాను. చేపల వేటకు వెళ్ళి మరణించిన వ్యక్తులకు చాలా మందికి ఇన్సూరెన్స్‌గాని, ప్రభుత్వపరంగా ఇచ్చే రాయితీలుగాని సరైన విధంగా అందని కారణంవల్ల వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. చనిపోయిన రెండు, మూడు

సంపత్సరాలను మాత్రం కొనియాడే రావటంలేదు. భార్య చనిపోతే భర్తకు, భర్త పోతే భార్యకు సహాయం అందించాలి. లేకుంటే వారు చాలా ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయి. లోటుబాట్లు లేకుండా మరణించేవారికి కొనియాడే చేయూతనిచ్చి మంత్రివర్యులను కోరుతున్నాను. తీర ప్రాంత గ్రామాలలో ఉన్నటువంటి గ్రామస్థులకు చక్కని ఇండ్లు లేని పరిస్థితి ఉన్నది. అన్న నందమూరి తారకరామారావుగారు ఒక స్కీమ్ పెట్టిండు జనతాగింది. రూ.35,000 ఖర్చుతో ఒక ఇల్లు కట్టిండని తుఫాను వచ్చినా, వరద వచ్చినా వారికి ఇబ్బందులు లేకి పరిస్థితులు కల్పించాలని సంకల్పించారు మరకృష్ణవేణకాత్మ అది జరగలేదు. రూ.20 వేలు మాత్రమే ఇప్పుడు ప్రకటించటం జరిగింది. అది సరిపోదు, రూ 35,000 ప్రకటించాలని కోరుతున్నాను. వేసేత కార్మికులకు ఏకీకరంగా ఇస్తున్నామో మత్స్యకారులకు కూడా అదే విధంగా చక్కగా ఇళ్ళు నిర్మించాలని, ప్రత్యేకంగా గృహాలు నిర్మించాలని కోరుతున్నాను. యువత వేటకు వెళ్ళకుండా కొన్ని కొన్ని కార్యక్రమాలు వేసుకుంటున్నారు, వారికి సి.ఎమ్.ఇ.వై. పథకంలో భాగంగా చక్కటి అవకాశాలు కల్పించాలని సంబంధిత్వర్యులను కోరుతున్నాను. మా ఏరియాలో సముద్ర తీర ప్రాంతంలో గ్యాస్ పైప్‌లైన్ తీసుకుని మొక్కలు నాటిన పరిస్థితి ఉంది. రైతులందరూ కలిసికట్టుగా సొసైటీగా ఏర్పడి మొక్కలు నాటారు. ఆ ల్యాండ్‌ను ఫారెస్ట్‌వారు తీసుకోవటం జరిగింది. రైతులు అక్కడ వేసుకున్న చెట్లను, పంటలను ఫారెస్ట్ అధికారులు పాడుచేసుకునే పరిస్థితి అక్కడ ఉంది. ఆ చెట్లు మానులు పెద్దవైవ్వేనప్పటికే ఇంతవరకు రైతులకు తిరిగి ఇచ్చే పరిస్థితి లేకుండాపోయింది. ఒక వన సంరక్షణ సమితి ఏర్పాటుకొండని నేను కలెక్టర్‌గారికి చెప్పినప్పటికే ఆ కార్యక్రమం ఇప్పటి వరకు చేపట్టలేదు. అక్కడ ఉన్నటువంటి అటవీశాఖవారు ఆ మాసులను పోగు చేయించుకుని వారికి వారే అమ్ముకునే పరిస్థితి ఉన్నది. చాలాసార్లు మత్స్యకారుల సమస్యలు ప్రస్తావించాను, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాను, అయినప్పటికీ ఇంకా అట్లానే జరుగుతున్నది వారికి వచ్చే ఆస్తి కరులవాళ్లయింది. ఆ సయోధ్యకుర్చుంటున్న పోర్టుల్లో దగ్గరదగ్గర వేలాది ఎకరాల మొక్కలు నాటి ప్రభుత్వ పోర్టువారంగా ఉంది అవి ఎటూకాకుండా ఉన్నాయి. నేను మనవిచేసేదేమంటే ఎవరెవరైతే రైతులు అక్కడ మొక్కలు పెట్టారో వారికి అవి తిరిగి ఇచ్చి వారు లబ్ధి పొందేట్లు చేయాలని, ఏడ్చేతే వన సంరక్షణ సమితుల ద్వారా మనం రాయితీలు ఇస్తున్నామో అవేరకమైన రాయితీలు వీరికి కూడా ఇవ్వాలని మంత్రివర్యులను కోరుతున్నాను. పశుసంవర్ధక శాఖ విషయానికివస్తే జన్మభూమి కార్యక్రమంలో చక్కటి కార్యక్రమాలు ఇచ్చి రైతులను ఆదుకున్నారు. పశుసంపదకు కూడా వైద్య సదుపాయాలు అందించి నందుకు రైతులు చాలా సంతోషిస్తున్నారు. అయితే చాలా ప్రాంతాలలో వైద్యులు లేక మేము చాలా ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొని ఉన్నది. కొన్ని గ్రామాలకు కలిపి తీర ప్రాంతాలలో హాస్పిటల్స్ ఉన్నాయి తప్ప మండల హెడ్‌క్వార్టర్స్‌లో, మేజర్ పంచాయితీలలో కూడా లేవు. తీయా గ్రామాలలో రైతులు, రైతులు హాస్పిటల్స్ కట్టివ్వటానికి ముందుకు వస్తున్నారు. కానీ వైద్యులను అక్కడ వేయటానికి అవకాశం లేకుండా ఉంది. వారే డబ్బు కట్టాలని చెబుతున్నారు, అంత డబ్బు వారు కట్టే పరిస్థితిలో లేరు. కనీసం అత్యవసరమైన పరిస్థితులు ఉన్నచోటైన క్రొత్తగా హాస్పిటల్స్ శాంక్షన్ చేసి డాక్టర్లను నియమించాలని కోరుతున్నాను. హాస్పిటల్స్ వారే మందులు సరఫరా చేస్తే మంచిది.

రైతులను నుంచులు సంఘటిత చేసుకోవాలని, డాక్టర్లను పెట్టుకోవాలని అంటే ఇబ్బందవుతుంది. ముఖ్యమంత్రి గారు ఏ ఉద్దేశ్యంతోనైతే జన్మభూమి కార్యక్రమాలు నడుపుతున్నారో అదే కార్యక్రమాలను ముందుకు నడిపి రైతులకు సహాయం చేయాలని కోరుతున్నాను. డాక్టర్లవద్ద ట్రైనింగ్ పొందుతున్నటువంటి ఉద్యోగస్థులు కొందరు ఉన్నారు. డాక్టర్ల వద్ద ఆ విధంగా ట్రైనింగ్ పొందినవారిని పర్మనెంట్ ఉద్యోగస్థులుగా చేస్తే బాగుంటుంది. వారు ట్రైనింగ్‌పొంది రైతులకు సేవలు చేస్తున్నారు. డాక్టర్స్ లేని ప్రాంతాలలో వారు చక్కగా సేవలు ఇస్తున్నారు కాబట్టి వారిని గుర్తించి వారికి తిరిగి ఉద్యోగాలు ఇస్తే వారు సంతోషంగా రైతుకు సేవ చేయటానికి, పశుసంపదకు మేలు చేకూర్చటానికి అవకాశం వుంటుంది కాబట్టి వారిని పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

6.20 సా. శ్రీ ఎస్.సాంబయ్య (వీలకలూరిపేట):- అధ్యక్షా, వ్యవసాయ రంగం పరిస్థితి ఈరోజుల్లో దీక్కూపి లేని నావలాగా ఉంది. వ్యవసాయంలో ఉన్నటువంటి వారి పరిస్థితి ఏమిటంటే సంఘంలో ఏ పనీ చేతకానివారు వ్యవసాయంలో ఉంటారని ఒక నానుడి ఉంది. ఇంతకుముందు శ్రీతకలేనివాడు బడిపంతులు అనే నానుడి ఉండేది. ఈ రోజు వ్యవసాయదారునికి అటువంటి పరిస్థితి వచ్చింది. మన వాణిజ్య పంచల్లో ప్రత్తి చాలా ముఖ్యమైనది. ఇది భారతదేశంలోనే సింగిల్ లార్జెస్ట్ ఎక్స్‌పోర్టింగ్ ఐటం అని, ఫారిన్ ఎక్స్చేంజ్ ఎర్నర్ అని పేరున్న ఐటం. బిక్స్‌బిల్ బిజినెస్ కోట్ల రూపాయల్లో జరగడంతో బిక్స్‌బిల్ మిల్లర్స్ కోట్ల రూపాయలు సంపాదిస్తూ బిక్స్‌బిల్ ఇండస్ట్రీకి సంబంధించిన వారు సొంత వీమానాల్లో ప్రయాణం చేసే పరిస్థితులున్నాయి. కానీ దురదృష్టమేమంటే ఏ ప్రత్తితో బట్టలు తయారుచేస్తున్నారో వారిని రోడ్డుకు లాకులచ్చారు కాని ఆ ప్రత్తిని పండించే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న దురదృష్టకర పరిస్థితి ఏర్పడింది పోయిన సంవత్సరంలోనే కాదు ఈ సంవత్సరంలో కూడా ఇప్పటి వరకు 50 మంది వసిపోవడం జరిగింది. మనం చూస్తూనే ఉన్నాము. కోట్లాదికోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము, అప్పులు తెస్తూనే ఉన్నాము. అన్ని రకాలుగా చేస్తూనేవున్నామని ప్రభుత్వం చెబుతున్నది. కాని సంఘంలో ఏ సెక్షన్ కూడా నీరాశానిస్పృహలకు లోనై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి లేదు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారు కాని, పెద్ద పెద్ద వ్యాపారాలు కాని చేసి మునిగిపోయిన పరిస్థితులున్నాయి. అయినప్పటికీ ఆత్మహత్యలు చేసుకోవడం లేదు. కానీ ఒక రైతులు మాత్రమే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మనం ఎక్కడున్నాం? కనీసం ప్రభుత్వం ఈ ఆత్మహత్యలు జరుగుతుంటే ఎంక్వయిరీ చేస్ దానికి కారణాలేమిటో తెలుసుకుందామని ఈరోజుకు కూడా ప్రభుత్వానికి పట్టలేదంటే అసలు ఈ రైతుల మీద, వారు పండించిన పంటల మీద ఎంత శ్రద్ధ చూపిస్తున్నదో వేరే చెప్పనవసరం లేదు. తతిమ్మా పంటల విషయానికి వస్తే మిర్చి ధర ఐదు వేలు, ఆరు వేల దాకా ఉంటుంది. కాని పంట పండించే రైతుకు లభించే ధర మాత్రం రెండు వేలు లేదా రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే వస్తుంది. రైతు తన పంటలు పండించడానికి దాదాపు 20 నుండి 25 వేల రూపాయల వరకు ఖర్చు పెడితే అతనికి వచ్చేది ఎంతో తక్కువగా ఉంటుంది.

మినుములు, కందులు, అపరాలు వేసి పండిస్తే కాస్త ఖర్చు తగ్గుతుందనుకుంటే బర్మా నుండి వాటిని ఇంపోర్ట్ చేసుకుంటే అప్పుడు రైతు ఏమైపోవాలి? ఉల్లిపాయలు వాళ్ళ ఎక్కువ ధరకు అమ్మారు. ఇప్పుడు వాటి ధరలు దిగిపోయాయి. మరి పండ్ల విషయంలో ప్రభుత్వం ఎలా వ్యవహరిస్తుందంటే అసలు వ్యత్యాసాలు పట్టించుకోవడం లేదు. మీర్చి కాని ఇతర పంటలు కాని మార్కెట్, గోదాములు రంగంలోకి దిగి కొన్ని పరిస్థితి ఎక్కడా కనపడటంలేదు. ఈరోజు పరంగతో కాని, బయట్లో కాని మార్కెట్‌యార్డుల పరిస్థితి ఏ ఉంది? వ్యవసాయమే జీవనాధారంగా ఎంతమంది, ఎంత మంది వ్యవసాయదారులమీద మనం ఎంత శ్రద్ధ చూపిస్తున్నామో చూడండి అగ్గిపెట్టలో రైతులు పంటలు పండించే రేట్లుంటాయి కాని వాటి పంటను మార్కెట్ చేసే విషయంలో కాని రైతులను పట్టించుకునే పరిస్థితి లేదు. తుఫానులు, వరదలు వంటి విషయంలో ఏ దేశాలు ఏదో ఒక కొన్ని రూపాయలు వారి మంచికని విదిలించారు. ఎక్కొక్క పంటకు రెండు, మూడు వందలు బాకీపడ్డారు. వారు వడ్డీలు ఇస్తే ఆ డబ్బు ఆ వ్యవసాయ కోయడానికో, వేరేవారి ఎరువు కొనడానికో, వేరేవారి ఎరువు కొనడానికో పరిస్థితుల్లో రైతులను మాత్రం ఎంతో ముందుకుతీసుకొని పోతున్నామని చెప్పడం ఎంత హాస్యాస్పదం. పంట నష్టమైనా, సీజన్లో ఫ్లడ్ వచ్చి పంటలు నాశనమైనా, కరువు వచ్చి పంటలు పాడైనా రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం తప్ప వాళ్ళకు ఇంకొక దారి కనపడటంలేదు. ఇప్పటికే ఎరువుల్లో కల్తీ జరుగుతోందని, ఎరువు ధరలు పెరిగాయని, పురుగుమందులు ధరలు పెరిగాయని, విత్తనాలు ధరలు పెరిగాయని, కరెంటు చార్జీలు పెరిగాయని, డీజిల్ ధరలు పెరిగాయని, రవాణా చార్జీలు పెరిగాయని, కూలీ రేట్లు పెరిగాయని, ఇలా అన్నిరకాలుగా పెరిగిపోతున్నాయి. కాని ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయింపులు చూస్తే 1998-99 లో రూ॥ 13,650 లక్షలు కేటాయించి సవరించిన అంచనాలు 12,650 లక్షలు అంటే రూ॥ 1000 లక్షలు తగ్గించారు. 1999-2000 లో రూ॥ 16,000 లక్షలు అంటే రూ॥ 3,350 లక్షలు పెంచినట్లు చూపిస్తున్నారు. కాని వాస్తవానికి ఎరువుల ధరలు పెరిగాయి. ఎరువుల ధరలు పెరిగాయి. ఎరువుల ధరలు పెరిగాయి.

ఇప్పిద్దామన్న పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. ప్రక్కనేవున్న మహారాష్ట్ర ప్రభుత్వం ఏవిధంగా చేస్తున్నదో ఒక్కసారి చూడండి. మామూలుగా 10 శాతం పెరుగుదల అనేది ప్రతిదానిలో ఉంటుంది. ఫ్యాక్టరీ నుండి వచ్చే ప్రతి వస్తువుకు 10 నుండి 15 శాతం ఇన్‌పుట్స్ పెరుగుతూవుంటుంది దానిని ఆధారం చేసుకొనే ప్రయత్నం కూడా లేదు. మన అగ్రికల్చర్ ప్రొడ్యూస్ విషయానికి వస్తే మిర్చి రు.2500కు వచ్చినా కొనే దిక్కు లేదు ప్రతి 1995-96లో రు.2200 ఉంటే ఈరోజు 1998-99లో 1500, 1600 కు కూడా కొనే దిక్కులేదు అంటే ప్రభుత్వం దానిని పట్టించుకునే పరిస్థితిలో కూడా లేదు. ప్రతి అగ్రికల్చర్ ప్రొడ్యూస్ తగ్గుతూ రావడమే కాని పెరిగే పరిస్థితి లేదు. పినిమయదారులు 1996-97, 1997-98 ధరలకు మించి ఎక్కువ అడిగే దిక్కులేకుండా పోయింది. ఈ లోపాలు ఏమిటి? ఒక జిల్లా నుండి మరొక జిల్లాలో అమ్మడానికి వీలులేదు. అలాంటిది ఈ రాష్ట్రం నుండి మరొక రాష్ట్రంలో అమ్మడానికి ఎలా వీలుంటుంది? ఇటువంటి పరిస్థితులను రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తే రైతుల పరిస్థితి ఏమిటి? రాష్ట్ర ప్రభుత్వం కావాలని బియ్యం ధర తగ్గించిన పరిస్థితి ప్రస్ఫుటంగా కనుబడుతోంది. పరిస్థితి ఈవిధంగా ఉన్నపుడు రాష్ట్రాభివృద్ధి జరుగుతోందంటే ఎలా? పల్లెప్రాంతాలు అభివృద్ధి చెందినపుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అంతే తప్ప పల్లెప్రాంతాలను వదలేసి టౌన్స్‌ను, సిటీలను బాగు చేస్తున్నాం, వెడల్పైన రోడ్లు వేస్తున్నాం, ఫారురోడ్లు వేశాం, ఇదిగో అంధ్రరాష్ట్రం యొక్క అభివృద్ధి అని అంటే మీరు చాలా భ్రమలో ఉన్నారని మనవి చేస్తున్నాను. గ్రామప్రాంతాల్లో ఉన్నవారు గాని, వ్యవసాయానికి సంబంధించి కూలీలుగాని, వ్యవసాయం మీద బ్రతికేవారుగాని, వీరంతా ఆర్థికంగా పుంజుకున్న నాడే రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది; వేరే పద్ధతుల్లో కాదని మనవి చేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో త్రాగడానికి మంచినీళ్లు లేవు, పది రూపాయలు కూడా సంపాదించుకోలేని పరిస్థితి ఉంది. వర్షాధార ప్రాంతాలలో అప్పులేని రైతు లేడంటే విత్రమ్మైన విషయమేమీకాదు. ఇరిగేషన్ సదుపాయాలు ఉన్న ప్రాంతాలలో అయితే దాన్ని దానికి సరిపోతోంది కాని వర్షాధార ప్రాంతాలలోని రైతులు సర్వనాశనం అయ్యారు. గత నాలుగు సంవత్సరాల నుంచి-మీరు చేపడుతున్నటువంటి కార్యక్రమాల వల్ల, ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతు సర్వనాశనం అయ్యాడు, దౌర్భాగ్యమైన పరిస్థితి వచ్చింది, కాబట్టి వారిని కాపాడడానికి సహాయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

6.30 సా.

ఇక కోఆపరేటివ్ మూస్తే, పార్టీ వాళ్లకే తప్ప వేరే వాళ్లకు రుణాలు యివ్వడంలేదు, ఎక్కడైనా సరే సెంట్ స్థలం లేకపోయినా లక్షల రూపాయలు అప్పులు యిస్తున్నారు. మాటికి నూరు శాతం వారికే అప్పులు యిస్తున్నారు. దీన్ని నేను రుజువు చేస్తాను, కోటానుకోట్లు అప్పులు యిస్తున్నారు. రిపేయింగ్ కెపాసిటీ తగ్గిపోతోంది, మీరేదో 6.25 శాతం కవ్‌సెషన్ యిస్తున్నామని అంటున్నారు, ఆర్థిక పరిస్థితి సరిగా లేనపుడు ఏవిధంగా తిరిగి చెల్లిస్తాడు?

ఇవేగాకుండా సివిల్ సప్లై వ్యవహారం మూలంగా [illegible] న్యూసెన్సుగా వచ్చింది. 40 శాతం కిరసనాయిల్ బ్లాక్‌మార్కెట్ పోతోందని [illegible] పడలకు, గుడిసె వాసులకు కిరసనాయిల్ చేరే పరిస్థితి లేదు. [illegible] నేరుగా బ్లాక్‌మార్కెట్‌కు వెళ్లే దుస్థితి వచ్చింది, ఈవిషయంపై కేంద్ర [illegible] రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు పంపింది, అసలు రాష్ట్రంలో పరిపాలన ఉందా? గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడ తప్పులు జరిగినా మీరు విచారణ ఏమీ చేయలేదు, చేతనైన వాళ్ళ చేతనైనంతమేరకు చేసుకుంటుపోతున్నారు, ప్రభుత్వపరంగా పై అధికారులను వేసి ఎంక్వైరీ వేయించారనే విషయం ఎక్కడా కనబడడం లేదు. మీలో ఉన్నటువంటి భ్రమలు తొలగించుకోండి, కేవలం టౌన్స్‌ను, సిటీలను బాగు చేసే పరిస్థితులుంటే, ఆంధ్రప్రదేశ్ బాగుపడుతుందనుకుంటే, స్వర్ణాంధ్ర ప్రదేశ్‌ను కేవలం టి.వి.లలో చూడడమే తప్ప, రెయిన్‌ఫెడ్ ఏరియాల్లో 'దరిద్ర ఆంధ్రప్రదేశ్' కనిపిస్తుందని మనవి చేస్తున్నాను. ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితుల్లో మీరు సమాధానం చెప్పకుండా తప్పుకోవడం కాదు. చిత్తశుద్ధితో గ్రామీణ ప్రాంతాలను బాగు చేసినపుడే, ఆర్థికంగా ఆంధ్రరాష్ట్రాన్ని బాగు చేసినవారవుతారు, వాళ్ళ అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని మనవి చేస్తూ నాకు ఈ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

---

*శ్రీ కె.విద్యాధరరావు:- అధ్యక్షా, ఈ బహుధాన్య నామ సంవత్సరంలో మన రాష్ట్రంలో సాధించిన పంటలను చూసినట్లయితే, ఆహారధాన్యాలు కాని, యితర పంటలు కానీ ఆంధ్రరాష్ట్ర చరిత్రలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో పండాయని గౌరవసభ్యులకు తెలియజేయడానికి నేను గర్వపడుతున్నాను ఒకప్పక్క అకాల వర్షాల వల్లగానీ, వేరే కారణాల వల్లగానీ 553 వేల హెక్టార్లలో పంటలు నష్టం అయినప్పటికీ, ఆహారధాన్యాల విషయంలో చూసినపుడు ఈ సంవత్సరం ఖరీఫ్ పంటలో 89 92 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండిందని మనవిచేసుకుంటున్నాను. అదే విధంగా సాగు విషయంలో గత సంవత్సరంతో పోల్చుకుంటే, గత సంవత్సరం 23.83 లక్షల హెక్టార్లసాగు జరిగితే, ఈ సంవత్సరం 27.40 లక్షల హెక్టార్ల భూమి సాగు అయింది, అంటే 14.98 శాతం అదనంగా సాగు ఈ సంవత్సరం అయిందన్నమాట. దాని పొడక్కివిటీ చూస్తే గత సంవత్సరం హెక్టారుకు 2234 కేజీల పంట పండితే, ఈ సంవత్సరం హెక్టారుకు 2623 కేజీలు పండింది, 17.41 శాతం అదనంగా పండింది. రైస్ ఉత్పత్తి చూస్తే గత సంవత్సరం 52.18 లక్షల మెట్రిక్ టన్నులు పండితే, ఈ సంవత్సరం 71.86 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండింది. అంటే 37.72 శాతం అదనంగా పండింది అదేవిధంగా కంది పంట చూస్తే గత సంవత్సరం 3.14 లక్షల హెక్టార్లలో పంట వేస్తే, ఈ సంవత్సరం 3.45 లక్షల హెక్టార్లలో కందిపంట వేయడం జరిగింది, అంటే 9.87 శాతం అదనంగా కందిపంట సాగు అయింది.

---

* An asterick mark indicates confirmation of speech by the Hon'ble Member.

ఇక ఉత్పాదన చూసినట్లయితే గత సంవత్సరం హెక్టారుకు 179 కేజీలు పండిలే, ఈ సంవత్సరం 443 కేజీలు హెక్టారుకు పండింది, అంటే 147.5 శాతం అదనంగా దిగుబడి వచ్చింది ఉత్పత్తి విషయానికొస్తే, పోయిన సంవత్సరం 36వేల మెట్రిక్ టన్నుల పంట పండితే ఈ [illegible] లక్షల మెట్రిక్ టన్నుల పంట పండింది, ఇది 73 శాతం అదనంగా ఎండుగడ్డి ఉత్పత్తి గత సంవత్సరం 15.14 లక్షల హెక్టార్లలో వస్తే, ఈ [illegible] ఎన్ని హెక్టార్లలో వస్తుంది, అంటే 2.84 శాతం అదనంగా ఇది వేశారు ఇక్కడి గత సంవత్సరం 480 కేజీలు దిగుబడి వస్తే, ఈ సంవత్సరం 830 కేజీలు దిగుబడి వచ్చింది, అంటే 82 శాతం అదనంగా దిగుబడి వచ్చింది మొత్తం [illegible] లక్షల మెట్రిక్ టన్నులు వస్తుంది గత సంవత్సరం 4.[illegible] లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి వచ్చింది అంటే 8 [illegible] ఉన్నట్టి ఎలా పెరిగిందో ఈ విధంగా కొన్ని అంశాలు చూడటం వల్ల కొంతవరకు అర్థమవుతుంది [illegible] సంవత్సరం ఎక్కువ వానలు పడటం వల్ల [illegible] కాలంలో [illegible] ఈ [illegible] ఇవ్వడం వల్ల [illegible] కొన్ని సమస్యలకు అలవాటుపడిపోయినట్లు రాగల ఖరీఫ్, రబీ సీజన్లలో [illegible] ఎన్నికలకు ముందు ఒంగోలు లో [illegible] ఏర్పాటు చేస్తానని గత సంవత్సరం చెప్పాను [illegible] ఎవరెస్టిగారు, వరసపెట్టి [illegible] వర్షాలలో లేవని అన్నారు అది అక్షరాలా [illegible] ఇలా [illegible] గా [illegible] ఎరువులు పిచికారీ [illegible] ప్రదర్శనా క్షేత్రాలు [illegible] ప్రదర్శనా క్షేత్రాల [illegible] ద్వారా. కిసాన్ [illegible] ద్వారా రైతులకు కిక్కిట్ భనంగా [illegible] రైతులను చైతన్యవంతులుగా చేయడం వలన వ్యవసాయ విధానంలో మార్పు తీసుకొచ్చినట్లవుతుంది ఈనాడు పురుగు మందుల వాడకం మానినట్లయితే సమగ్ర సస్య రక్షణ చూలంగా రైతులకు ప్రదర్శనా క్షేత్రాల విలువ తెలియ చెయబడింది గత సంవత్సరం 298 మెట్రిక్ టన్నులు వాడితే ఈ సంవత్సరం 4,067 మెట్రిక్ టన్నులు దిగుమతి నెలబడుచు వాడాము అంటే పురుగు మందుల వాడకం తగ్గింది. ఈనాడు గుంటూరులో ఉన్న ల్యామ్ ఫారం పరిధిలోని పత్తి సాంకేతికారు మరువగలరా అని నేను అడుగుతున్నాను గుంటూరు జిల్లాలో తాడికొండ, పత్తిపాడు మండలాల్లో అనేక గ్రామాలో పత్తిలో ప్రదర్శనా క్షేత్రాల ద్వారా రైతులకు ఎన్నో మార్పు వారు గుర్తించలేరా అని నేను అడుగుతున్నాను ఈనాడు ఒక పత్తి పంట బయలు ఇంటర్ క్రాపు చేయడం మూలనా ఎక్కువ ఎన్నిన మార్పు ఫలితాలు సాంబయ్యగారు మరువగలరా అని నేను అడుగుతున్నాను. ఇటువంటి వాస్తవాలు ఉండగా మంచిని గుర్తించి ఇంకా సూచనలు ఇస్తారని నేను ఆశించాను కేవలం విమర్శలు చేసుకొంటూ పోతే ప్రజలు మిమ్ములను నమ్ముతారని మీరు భావిస్తున్నారా? ఈనాడు వాస్తవాలను రైతాంగం మాస్తున్నారు ప్రతిఫలం పొందుతున్నారు. రైతులు మిమ్ములను నమ్ముతున్నారని మీరు అనుకుంటే అది భ్రమే అని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈనాడు 11,453 ప్రదర్శనా క్షేత్రాల టార్గెటు అయితే 10,537 గ్రామాలలో ప్రదర్శనా క్షేత్రాలు ఏర్పాటు చేయడం జరిగింది నల్గొండ జిల్లాలోని ఫలితాలు తెప్పించాను నూత్కల మండల్,

తుంగతుర్తి డివిజన్ ఎర్రపాడు గ్రామంలో పచ్చ పెసలు ప్రధర్శనా క్షేత్రంలో 4.5 క్వింటాలు ఎకరానికి పండిస్తే ప్రక్కన ప్లాటులో 3.25 క్వింటాళ్లు వచ్చాయి. రైతు పేరు అచ్చయ్య సన్ ఆఫ్ చంద్రయ్య సర్వే నెం.116 ఐ.శ్రీరాములు సన్ ఆఫ్ ఈదయ్య ఎర్రపాడు గ్రామం సర్వే నెం.176 ప్రక్క ప్లాటులో 3.5 క్వింటాళ్లు వస్తే ప్రదర్శనా క్షేత్రంలో 4.25 క్వింటాళ్లు వచ్చాడు. వారు వివరాలు చూసుకొంటామని అంటే ఇవ్వడానికి సిద్ధం. ప్రదర్శనా క్షేత్రాల వారిగా రైతుల వారిగా వివరాలు నా దగ్గర ఉన్నాయి శాసన సభ్యులందరికి పంపిస్తానని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అత్మకూరు నేను వెళితే నాతోబాటు ప్రతాపరెడ్డిగారు కూడా వచ్చారు. అత్మకూరు అగ్రికల్చర్ మార్కెట కమిటీలో శిక్షణ పొందడానికి 300 పైచిలుకు రైతులు వచ్చారు. అక్కడకు శాస్త్రవేత్తలు అధికారులు వస్తే వారియొక్క అనుమానాలు తీర్చుకొన్నారు. ఏరోజు మార్కెటు కమిటీలో ట్రైనింగ్ పెట్టామో ఆ వివరాలు అన్నీ సంపిస్తాను. మండల్ లెవెల్ ఫార్మరస్, ఇన్‌ఫర్‌మేషన్ సెంటర్సు పెడతామని చెప్పాము. అవి త్వరలో ఏర్పాటు చేయబోతున్నాము. ప్రతి మండల కేంద్రంలో 275 ఏ.ఓలు ఖాళీలు వుంటే అవి భర్తీ చేశాము. మీరు అందరు అన్నారు బడ్జెటు కేటాయింపు లేదని ప్రభుత్వం 10 కోట్ల రూపాయిలు విడుదల చేసింది. కేటాయింపులు లేకపోతే 3 లక్షల 65 వేల మందికి శిక్షణ ఇచ్చే అవకాశం ఏ రకంగా వచ్చింది. 54 భూసార పరిక్షా కేంద్రాలు ఏర్పాటుచేశాము. 14 బ్లాజికల్ కంట్రోల్ లేబరిటరిస్ స్థాపిస్తామని చెప్పాము, ఇప్పుడు 7 పనిచేస్తున్నాయి, మిగిలినవి 7 ఈ సంవత్సరం ప్రారంభించపోతున్నాము. అసిస్టెంటు డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్, గ్రామాల్లో తిరగడానికి మొబిలిటీ కోసం జీపులు ఏర్పాటు చేశాము. రెండు చక్రాల వాహనాలు ఎ.ఒ.లు అందరికి ఏర్పాటు చేశాము. గ్రామీణ విత్తన ఉత్పత్తి పధకం గతంలో ఉందా అని నేను అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే పెద్ద ఎత్తున విత్తన ఉత్పత్తి కార్యక్రమం చేపట్టడం జరిగింది. రెండు వేల సంవత్సరం నాటికి వరి పంటలో 20 శాతం మార్పు ఉండాలని గత రెండు సంవత్సరాలలో 45 శాతంపైచిలుకు విత్తనం మార్పుకు సంబంధించి రైతాంగానికి విత్తనాన్ని సరఫరా చేయడం జరుగుతోంది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా 18 శాతానికి మించి సరఫరాలేదు ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే వరివంగడం 45 శాతం పైచిలుకు ఇవ్వడం జరిగింది అనంతపురం జిల్లాలకు లక్షా 5 వేల క్వింటాళ్ల నాణ్యమైన వేరుశనగ విత్తనాన్ని కావాలంటే అప్పటికప్పుడు ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులకు తెలియదు, ప్రతిపక్షంలో ఉన్న రామకృష్ణగారు చెబితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ గురించి కూడా 6.50 ప్రస్తావించడం జరిగింది. పోతే కొత్త మార్పు కొత్త వరవడి తీసుకు రావాలని సా. ఈనాడు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీల ద్వారా ఇన్‌పుట్ సప్లయ్ సీడ్స్ ఇస్తున్నాము. పెస్టిసైడ్స్ ఇస్తున్నాము. ఫెర్టిలైజర్స్ ఇస్తున్నాము. సరసమైన ధరకు ఈనాడు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీల ద్వారా ఇవ్వాలని ప్రారంభించాము. ఈనాడు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలమ విస్తరింప చేసి అవసరం అయితే అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలు కూడా బ్రాండ్ షాప్స్ పెట్టించి రైతాంగానికి నమ్మకమైన ఎరువులు, సరసమైన ధరలకు అందే విధంగా కార్యక్రమం చేపట్టడం కోసం ప్రారంభించామని మనవి చేస్తున్నాను. అదే విధంగా గత అనుభవం మన అందరికీ ఉంది. పెద్దలు సాంబయ్య గారు, కోదండ రెడ్డి గారు అనేకమంది చెప్పారు. పత్తి రైతుల ఆత్మహత్యలు అని,

వాస్తవాలు అందరికీ తెలుసు· ఈనాడు మీతోబాటు మేము కూడా ఏకీభవిస్తున్నాము· క్రెడిట్ లేదని ప్రభుత్వం స్పష్టంగా ఒప్పుకుంది· ఈనాడు 20 శాతం ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా క్రెడిట్ ఇవ్వగలుగుతున్నాము· మిగతా 80 శాతం ప్రైవేట్ వ్యాపారస్థుల ద్వారా తీసుకురావడం మూలంగా ఎక్కువ వడ్డీలకు తీసుకు రావడం మూలంగా అప్పులు తీర్చ లేక రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉండి తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తున్నాయి· ప్రభుత్వం కూడా విచారం వ్యక్తం చేస్తున్నది· దాని వల్ల ఏ రకంగా మార్పు తీసుకు రావాలో, ఏ రకంగా రైతుకు సహాయం చేయాలో ప్రభుత్వం ఆ రకంగా కార్యక్రమం చేపట్టింది· అది తరువాత ఇస్తాను· దీని కోసం ఈనాడు గవర్నమెంట్ ఏజెన్సీస్ ద్వారా, కో ఆపరేటివ్ సిస్టం ద్వారా క్రెడిట్ ఫెసిలిటీ పెంచాలని గత సంవత్సరం రు·2925 కోట్లు కో ఆపరేటివ్ సిస్టం ద్వారా క్రెడిట్ అందించింది· ముఖ్యమంత్రి చేసిన కృషి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడడం మూలాన ఈ సంవత్సరం లాంగ్ టర్మ్ అయితే, షార్ట్ టర్మ్ అయితే కరువు, రబీ కలిపి రు·4500 కోట్లు పెంచడం జరిగింది· ఒకే సంవత్సరం సుమారు రు·1500 కోట్లు రుణాల పంపిణీని ఈ సంవత్సరం పెంచడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియ జేసుకుంటున్నాను· మిత్రులు రాజిరెడ్డి గారు చెప్పారు· మొత్తం రు·4500 కోట్లు ఉందని చెప్పి· అది టార్గెట్· అంచనా, లక్ష్యం ఇది అని చెప్పాను కాని మొత్తం ఫారమ్ క్రెడిట్ రు·4500 కోట్లు అని ఎన్నడూ చెప్పలేదు· I have gone on record stating that 80% of the credit is being given by the private money lenders and only 20% by the Government.

కో ఆపరేటివ్ సెక్టార్‌లో క్రెడిట్ పాస్ బుక్స్ ఇంట్రడ్యూస్ చేశాము· ఒకసారి పాస్ బుక్స్ ఇచ్చినట్లయితే మూడు సంవత్సరాల వరకు రైతులు అప్పు చెల్లించి మళ్లీ రుణాలు తీసుకోవడానికి కొన్ని బ్యాంక్స్ ద్వారా ఇంప్లిమెంట్ చేయడం జరిగింది· వెస్ట్ గోదావరిలో ఇంప్లిమెంట్ చేయడం తెలుసు· మిగతా జిల్లాల గురించి తరువాత కో ఆపరేటివ్ మినిస్టర్ గారు వివరాలు ఇస్తారు· క్రెడిట్ కో ఆపరేటివ్ పాస్ బుక్స్ వల్ల ఈనాడు రైతాంగానికి ఎంత ఫెసిలిటీ జరిగిందో మీరు ఒకసారి ఆలోచించండి· అంతే కాకుండా సకాలంలో అప్పులు చెల్లించిన వారికి 6·25 శాతం వడ్డీ రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది·

ఈనాడు రైతు బజార్ల గురించి అందరూ వారి అభిప్రాయాలు తెలియజేశారు· ఏ విధంగా ప్రజలను ఆకర్షించింది మీ అందరికీ తెలుసు· ఇందులో కొన్ని లోపాలున్నాయి· తోపాలు సరి దిద్దడం కోసం ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుని మార్పులు, చేర్పులు చేస్తున్నాము· ఈ ప్రయత్నం మొట్టమొదటి సారిగా మన ఆంధ్ర రాష్ట్రంలోనే ముఖ్య మంత్రిగారు ఇంట్రడ్యూస్ చేశారు· అలా అంటే మన కాంగ్రెస్ మిత్రులు లేపి చెప్పవచ్చు– పంజాబ్‌లో అప్నా మండి ఉందని· అప్నా మండి పేరుతో పంజాబులో పెట్టినా అది కేవలం సంత లాంటిదే కాని ఈ విధంగా నిత్య కార్యక్రమం కాదు· రైతు బజార్లో ప్రతి రోజు అమ్మడమే కాకుండా రైతులకు మామూలు సీజన్లోనే కాకుండా ఆఫ్ సీజన్‌లో కూడ కూరగాయలు పండించడానికి విత్తనాలకు 50 శాతం రాయితీ ఇచ్చి సుమారు రు·6·00

కోట్ల సబ్సిడీ గా రైతులకు పంపిణీ చేయడం జరిగింది॥ ఆప్ సీజన్‌లో విటీబుల్స్ పెంచి రైతు బజార్లలో శాశ్వతంగా అందించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది॥ ఈ వివరాలన్ని కూడా తరువాత గౌరవ మార్కెట్ శాఖ మంత్రి గారు చెబుతారు॥ ఇవి కాకుండా పర్మనెంట్ మార్కెట్స్ రైతులకి ఏర్పాటు చేయాలని బిల్డింగ్స్ డెవలప్ చేయాలని నిర్ణయం తీసుకున్నాము॥ రేపు 17 తేదీన మొట్టమొదటగా దేసిని ప్రారంభించబోతున్నాము॥ అదే మోడల్‌లో మొత్తం రాష్ట్రంలో ఉన్న 53 కేంద్రాలలో ముఖ్య పట్టణాలలో టీల్లా కేంద్రాలలో ప్రారంభించ బోతున్నాము॥

సాంబయ్యగారు ఉల్లిపాయల ధర పడిపోయింది అన్నారు॥ వారు ఆశించి ఉంటారు॥ ఉల్లి ధరలు ఈ పార్టీకే కూడా తగిలితే బాగుండేదని కోరుకుని ఉంటారు॥ ఉల్లి ధరలే కాదు ఏ రకమైన ధరలు తగలకుండా ముందు చూపుతో నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ఈ ప్రభుత్వం తట్టుకోగలుగుతుందని మనవి చేస్తున్నాను॥ గత సంవత్సరం కూడ ఉల్లి ధరలు పెరిగిపోతున్నాయని ఢిల్లీలో రు॥50 లు అమ్మితే మన రాష్ట్రంలో రు॥15, 16 లు మించి అమ్మకుండా అదుపులో పెట్టాము॥ ఈనాడు పదివేల హెక్టార్లలో అదనంగా విత్తనాలు ఇచ్చి 75 శాతం సబ్సిడీ ఇవ్వడం ద్వారా మన రాష్ట్రంలో ఉల్లి ధరలు అదుపులో ఉంచాము॥ కూరగాయల, విత్తనాలకు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది॥

బయో టెక్నాలజీ ల్యాబ్ రు॥2॥16 కోట్లతో ఈనాడు హైదరాబాదులో హార్టికల్చర్ డిపార్టుమెంట్ ప్రారంభించబోతున్నది॥ లీఫ్ అనాలిసిస్ ల్యాబ్ హైదరాబాదు మట్టా ఉన్న ద్రాక్ష తోటలు రైతులు ఈ లీఫ్ అనాలిసిస్ ల్యాబ్ కావాలని కలవరిస్తున్నారు॥ బాల్‌రెడ్డి గారు కాని, రామస్వామి గారు కాని దీని గురించి చెప్పాలి॥ గతంలో ఏ ప్రభుత్వం దీనిని పట్టించుకోలేదు॥ మొట్టమొదటి సారిగా ఈ లీఫ్ అనాలిసిస్ ల్యాబ్ పెట్టడమే కాకుండా అనేక పనరులు, సౌకర్యాలు కలుగ జేస్తూ బయో టెక్నాలజీ ల్యాబ్ స్టార్ చేయబోతున్నాము॥ లీఫ్ అనాలిసిస్ ల్యాబ్, వాటర్ అనాలిసిస్, సాయిల్ టెస్టింగ్ ఇవన్నీ కూడ ఏర్పాటు చేయడం జరుగుతోంది॥ టిష్యూ కల్చర్ ల్యాబ్ కూడా అందులో ప్రారంభించాము॥

ఇకపోతే రైతుల విషయం॥ రైతులు ఆపదలో ఉన్నారని అన్నారు॥ నేను ఒక విషయం అడుగుతున్నాను॥ నేను 20 సంవత్సరాల నుంచి యాక్టివ్‌గా పబ్లిక్ లైఫ్‌లో తిరుగుతున్నాను॥ ఒకసారి ఇక్కడున్న గౌరవ సభ్యులు ఆత్మపరిశీలన చేసుకోవలసిందిగా కోరుతున్నాను॥ గతంలో ఏ ప్రభుత్వం అయినా సరే రైతుకు ఇంత పెద్ద ఎత్తున స్పందించి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకున్నటువంటి చర్యలు, చేసిన ఆర్థిక సహాయం గతంలో ఏ సందర్భంలోనైనా చేసినది ఉందా?

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ లెట్ హిమ్ కంప్లీట్॥

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:– ఎప్పుడూ కూడా ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో వీరి హయాములో తప్ప రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలున్నాయా? మాకు అవకాశం ఇవ్వండి· చంద్రబాబు నాయుడు గారు వచ్చిన తరువాత ఎంత సేవ చేసిందీ చెబుతాము·

(అంతరాయం)

శ్రీ కె·విద్యాధరరావు:– అధ్యక్షా, ఢిల్లీలో కూర్చుని ఎక్కడ పీఠం కదిలీ పోతుందోనని భయపడి పోయేవారు· తుఫానులు వచ్చినా, కరువులు వచ్చినా కులమత ద్వేషాలతో రగిలిపోతున్నా పట్టించుకోని ఈ కాంగ్రెస్ వారు ఈనాడు మాట్లాడుతున్నారంటే, అందులో మా కన్నా లక్ష్మినారాయణ మాట్లాడుతుంటే ఆశ్చర్యంగా ఉంది· వారిని నేను అడుగుతున్నాను, గుంటూరు పట్టణంలో మనుషులను ఊచకోత కోస్తుంటే ఏం చేశారు?

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:– నాకు అవకాశం ఇవ్వండి సర్·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ అయిపోనివ్వండి· ఏదయినా ఉంటే తరువాత చెప్పవండి· ఇది అసెంబ్లీ అండీ·

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:– రైతులకు మీరేమి చేశారని మంత్రి గారు అంటున్నారు సర్· మేము చెబుతాము సర్· రైతులను బందిపోటు దొంగల లాగ దోచుకు తిన్నారు సర్· సిగ్గు లేకుండా రైతులకు ఏమి చేశారని అడుగుతున్నారు·

7·00 రా· మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్– విద్యాధరరావుగారు మాట్లాడండి·– – – –

శ్రీ కె·విద్యాధరరావు:– అధ్యక్షా, పెద్దలు రాజేశ్వరరావు గారికి కాని రాఘవ రెడ్డి గారికి కాని గుర్తు ఉండి ఉంటుంది· గోదావరి వరదలు వచ్చినప్పుడు ఆనాడు కాంగ్రెస్ కేంద్రంలో పరిపాలిస్తున్నది· గోదావరి వరదలలో కాలువలు తెగి రైతులు నష్టపోయి అల్లాడిపోతుంటే కేంద్ర ప్రభుత్వం కేవలం రు·2·00 కోట్లు కేటాయిస్తే ఆనాడు కీర్తి శేషులు నందమూరి తారక రామారావుగారు రు·24·00 కోట్లు రైతు సహాయం డబ్బు ఖర్చు పెడితే, డబ్బు తరలించారు, మరలించారు అని ఆరోపణ చేసింది ఈ కాంగ్రెస్ పార్టీ కాదా? ఈరోజు రైతుకోసం మొసలి కన్నీరు కారుస్తున్నారు· వీరికి ఏమి అర్హత ఉంది?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీడ్ కంప్లీట్.

(అంతరాయం)

శ్రీ కె.విద్యాధరరావు:- రాజేశ్వర రావుగారు చెప్పాలి. రాఘవరెడ్డి గారు చెప్పారి. వాస్తవం అవునా? కాదా?

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- రైతుల కోసం మీరేం చేశారు? మేము నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు తెచ్చాము. మీరే ప్రాజెక్టయినా కట్టారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావు గారు ప్లీడ్ కంప్లీట్ చేయండి.. ఇంకా ఆర్నారు మంత్రులు మాట్లాడాలి. అది దృష్టిలో పెట్టుకోండి.

శ్రీ కె.విద్యాధరరావు:- ఐ యామ్ అన్సరింగ్ సర్. వారు పెద్దలు సమాధానం చెప్పకపోతే కోపం వస్తుంది. చెప్పలేరు అంటారు కదా? 1996-97 లో రైతులకు రు.45.57 కోట్లు వ్యవసాయ శాఖకు ఇస్తే ఒక్క హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ కేవలం తూర్పు గోదావరి జిల్లాలో రు.90 కోట్లు ఇవ్వడం జరిగింది. మీకు తెలుసు.

శ్రీ వంకా సత్యనారాయణ:- మీరు ఇచ్చిన మాట నిజమే కాని కొబ్బరి చెట్లు వేసిన రైతులకు ఏమీ చేయలేదు.

శ్రీ కె.విద్యాధరరావు:- 1997-98 లో ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకపోవడం వల్ల ఇన్‌పుట్ సబ్సిడీస్ ఉచితంగా ఇచ్చింది అయితేనేమీ, రైతులకు రాయితీలు ఇచ్చింది అయితేనేమి రు.117 కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం ఇప్పుడు ఒక రు.65.80 కోట్లు పంపిణీ చేయడం జరిగింది.. ఇది కాకుండా వరంగల్, గుంటూరులో ముఖ్యమంత్రి గారు ఈనాడు జరిగిన పత్తి పంట నష్టానికి పైకారుకు రు.1250/-లు ఎనౌన్స్ చేయడం జరిగింది. కడపకు రు.1.71 కోట్లు సన్ ఫ్లవర్ కోసం ప్రకటించడం జరిగింది. సురేష్ రెడ్డి గారు ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలో రాళ్ల వర్షం వల్ల దెబ్బ తింటే పరిశీలకులు వెళ్ల లేదన్నారు. ఎవరూ లెక్క చేయలేదన్నారు.

(అంతరాయం)

శ్రీమతి పి.భారతి:- పైకారుకు రు.1250 అంటున్నారు కాని...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లెట్ హిమ్ కంప్లీట్ ఫస్ట్.

శ్రీ కె.విద్యాధరరావు:- దురదృష్టం ఏమంటే కొంతమందికి పంట నష్టం, క్రాప్ రిలీఫ్ రెండింటికీ తేడా తెలియక తొందర పడుతున్నారు. ఈనాడు నిజామాబాద్‌లో ఈ రాళ్ల వర్షం వల్ల 1100 ఎకరాలలో విపరీతమైన పురుగు వస్తే కమ్యూనిటీ స్ప్రే చేయడానికి

రూ.98.00 లు అడిగితే కలెక్టరు గారికివెటితే రిలీజ్ చేయడం జరిగింది. ఆదిలాబాద్‌కు రు.1.10 కోట్లు అవసరం అంటే టి.ఆర్-27 ఫండ్స్ క్రింద తీసుకుని డిస్ట్రిబ్యూట్ చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

అదే విధంగా కరీంనగర్‌కు లక్ష రూపాయలు 102 ఎకరాలలో డ్యామేజ్ అయింది అంటే అక్కడ కూడ పంపి పెట్టడానికి అవకాశం ఇచ్చాము. నేను ఒకటి మనవి చేస్తున్నాను. రైతులు ఏ విధంగా ఎక్కడికక్కడ నష్టం పోతుంటే పంట నష్టం వచ్చినా తెగులు సోకినా ప్రభుత్వం వెంటనే స్పందించి స్థానిక ప్రజా ప్రతినిధులు వెళ్లడానికంటే ముందు, మంత్రులు వెళ్లడానికంటే ముందు – నిర్మొహమాటంగా చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారు వెంటనే వెళ్లి రైతుల సమస్యలు, కష్టాలు, నష్టాలు తెలుసుకుని వెంటనే స్పందించడం, రైతాంగాన్ని ఆదుకోవడానికి చర్యలు తీసుకుంటే సంతోషించవలసింది పోయి ఈనాడు ప్రభుత్వం మీద విమర్శలు గుప్పిస్తూ ఉంటే ప్రజలు మోస పోతారనుకుంటే అవివేకం అని తెలియజేస్తున్నాను. నేను సూటిగా అడుగుతున్నాను. పెద్దలు సాంబయ్య గారు చెప్పాలి. ఎకరానికి రు.250 లు, రు.500 లు ఇస్తున్నారు. ముష్టి, దేనికి ఉపయోగపడదు, కట్టి తీయడానికి సరిపోదు అన్నారు. నేను అంగీకరిస్తున్నాను. కానీ మీరు ఎంత ఇచ్చారు? మీరు ఇచ్చిన దాని కంటే మేము పెంచ లేదా? నేను అడుగుతున్నాను. జీ.ఓ.లు ఉన్నాయా, లేదా? నిన్న గాక మొన్న రు.7.00 కోట్లు పంచిపెట్టాము. మీరు గతంలో ఎంత ఇచ్చారు? ఈ సంవత్సరం గుంటూరులో ఎంత పంచి పెట్టామో మీకు తెలియదా? లక్ష్మీనారాయణ గారు ఏదో మాట్లాడాలని మాట్లాడుతున్నారు తప్ప వేరే ఏమీ కాదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– ఏదో మాట్లాడాలని మాట్లాడడం కాదు. మేము ఉన్నప్పుడు నేటి తీరువా ఎంత ఉంది. మీరు ఉన్నప్పుడు నేటి తీరువా ఎంత ఉంది? రైతులే ఉన్నారు నిర్ణయించడానికి.

---

శ్రీ కె.విద్యాధరరావు:– ఇరిగేషన్ శాఖ నాది కాకపోయినా ఇరిగేషన్ గురించి లక్ష్మీ పార్వతి గారు, ఇంకా చాలా మంది మాట్లాడారు. దురదృష్టం ఇరిగేషన్ పద్దులు మన శాసన సభ పద్దుల ప్రకారం అయితే ఇరిగేషన్ వేరే వస్తుంది. కాని ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఈనాడు పంచవర్ష ప్రణాళికా వారిగా చూసినట్లయితే 9వ పంచ వర్ష ప్రణాళికలో రు.5301 కోట్లు కేటాయించి 7 లక్షల 32 వేల హెక్టార్లు సేద్యం లోకి తేసుకు రాబోతున్నాము. మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ఇది. నేను అడుగుతున్నాను వాస్తవాలు వేసే ఓపిక ఉండాలి. వారి బాధ ఏమంటే వారు చెప్పుకోవడానికి ఏమీ లేదు. ఇప్పటి వరకు శాసన సభ ఏ రీతిలో జరిగిందో, ఎన్ని విషయాలు సాధించారో అందరికీ తెలుసు. చెప్పుకోవడానికి ఏమీ లేదు కాబట్టి ఏదో ఒకటి మాట్లాడాలి. అధ్యక్షా, నాబార్డ్ ద్వారా, ఆర్.ఐ.డి.ఎఫ్ ప్రోగ్రామ్ ద్వారా కోట్ల రూపాయలు వెచ్చించి ఈనాడు సేద్యపు వనరులు సమకూర్చడానికి ప్రయత్నం జరుగుతున్నది. గతంలో ఎన్నడూ లేదు.

శ్రీ డి·ఎస్·రెడ్యానాయక్ (డోర్నకల్):– మీ వాళ్ల జేబులు నింపుకోవడానికి·

శ్రీ కె·విద్యాధరరావు:– అయ్యా ఈ శాసన సభలో నేను ఉన్నాను· నీవు ఎన్ని జేబులు నింపుకున్నావో నేను మర్చిపోలేదు· క్యాన్సిల్ చేస్తున్నామని ప్రకటన చేసి అసెంబ్లీ వాయిదా పడగానే మాకు రిస్క్ ఎక్కువ అయిపోయిందని చెప్పి డబ్బులు తీసుకున్నది ఎవరూ మర్చిపోలేదు; ఆర్·ఐ·డి·ఎఫ్ ద్వారా 94 పంచ వర్ష ప్రణాళికలో 7·32 లక్షల హెక్టార్లు ఆర్·ఐ·డి·ఎఫ్ 1, 2, 3, 4 క్రింద మరొక మొత్తం రు·868 కోట్లు ఖర్చు పెట్టి మూడు లక్షల 7 వేల హెక్టార్లు అదనంగా సాగులోకి తీసుకు రావడానికి మొత్తం పది లక్షల పిల్లర హెక్టార్లును ఈనాడు సాగులోకి తీసుకు రాబోతున్నామని మనవి చేస్తున్నాను·

ధరల గురించి చెప్పారు; ఈనాడు పండిన పంటకు గిట్టుబాటు ధరలు లేకుండా రైతులు బాధ పడుతున్నారని అన్నారు; వ్యవసాయ మంత్రిగానే కాక ఒక రైతు బిడ్డగా వ్యవసాయం చేసుకునే వాడిగా ధరలు పడిపోతున్న విదానం గురించి విచారిస్తున్నాను; అదే విధంగా మా ప్రభుత్వం వాస్తవాన్ని గుర్తించక తప్పదు· వాస్తవ పరిస్థితులను గమనించి ఏ రకంగా రైతుకు సహాయ పడాలని మనం ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది· ఈ సంవత్సరం పత్తి పంట రేటు చూసినట్లయితే ఇంటర్నేషనల్ మార్కెట్లో ధర పడిపోయిందని ఇందాక సాంబయ్యగారు చెప్పారు· మహారాష్ట్రలో రు·2200 క్వింటాలు ఉంటే మన రాష్ట్రంలో రు·1550 లకు కొనే నాదుడు లేడని అన్నారు· అయ్యా మూడు రోజుల క్రిందట మార్కెట్ తెలుసుకోండి· గత 15 రోజుల మార్కెట్ తెలుసుకోండి·

శ్రీ సిపెచ్;రాజిరెడ్డి:– ఛీ మార్కెట్ ఏమయింది సర్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు చాలా చెబుతారు· వినండి· లెట్ హిమ్ కంప్లీట్· ఇంకా ఆర్గురు మంత్రులు మాట్లాడాలి·

శ్రీ కె·విద్యాధరరావు:– మీరు మాట్లాడుతారా రాజిరెడ్డి గారు నేను కూర్చుంటాను·

శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి:– చెప్పింది చాలు· వారిని కూర్చోమనండి సర్·

శ్రీ కె·విద్యాధరరావు:– పాపం వారు బాధతో వినలేకపోతున్నారు· ఎక్కువ సేపు కూర్చోలేకపోతున్నారు· జనార్ధన్‌రెడ్డిగారు నన్ను కూర్చోమంటూ ఉన్నారు; ముఖ్యమంత్రి గారు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ గారిని పిలిపించి మాట్లాడడం జరిగింది; ఇంటర్నేషనల్ ప్రైసెస్ తెలుసుకోవడం జరిగింది· అదే విధంగా ఇతర రాష్ట్రాల ధరలు తెలుసుకున్నారు· మహారాష్ట్రలో ఇవ్వాళ పత్తి రు·1350లకు కొనుగోలు చేస్తున్నారు· ముఖ్యమంత్రిగారు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది· రెండు వేలకు తగ్గకుండా రు·2100 యావరేజ్ ప్రైశ్‌గా వరంగల్ అదే విధంగా గుంటూరులో సి·సి·ఐ· ద్వారా, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను·

శ్రీ నిపెచ్‌.రాజిరెడ్డి:- వరంగల్ మార్కెట్ నుంచి ఇప్పుడే ఫోన్ వచ్చింది. నేను తరువాత చెబుతాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లెట్ హిమ్ కంప్లీట్.

7.10 రా. శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- అధ్యక్షా, విద్యాధరరావుగారు, ముఖ్యమంత్రి గారు మాట్లాడి రు.2000 లకు తక్కువ లేకుండా కొనమని ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చామని చెప్పారు. 1997-98కి 1998-99కి కాని మార్క్‌ఫెడ్ ద్వారా పత్తి బేళ్లు ఎన్ని కొన్నారు? ఇప్పుడు ప్రస్తుతం మార్క్‌ఫెడ్ నుంచి పర్చేజ్ యేయమని తమరు ఏమయినా ఆర్డరు ఇచ్చారా? మార్క్‌ఫెడ్ ఏ రేటుకు ప్రస్తుతం కొంటుంది? లేకపోతే సి.సి.ఐ. ఏ రేటుకు కొంటుంది? సి.సి.ఐ. నుంచి ఎన్ని బేళ్లు కొనడానికి ప్రయత్నం చేస్తున్నారు? ఇవాళ మార్క్‌ఫెడ్ నుంచి ఏ రేటుకు మార్కెట్‌లో కొనిపిస్తున్నారు? ఇన్‌స్ట్రక్షన్స్ వట్టి మాయ సర్. ఇవాళ గవర్నమెంట్ వచ్చిన దగ్గర నుంచి శ్రీ్ మాయ తప్ప రైతును ఆదుకునే పరిస్థితి లేదు. రోజు మాట్లాడుతున్నామనీ అంటున్నారు, చెబుతున్నామని అంటున్నారు. రైతులను మాయ చేస్తున్నారు తప్ప వేరే లేదు. ఈ రోజున ప్రభుత్వానికి చిత్తశుద్ధివుంటే రెండు రోజులలో మార్క్‌ఫెడ్ ద్వారా మార్కెట్‌లో కొనిపించమనండి. మాటలు చెప్పి మోసం చేయవద్దని చెప్పండి. వారికథలు ఎందుకు చెబుతారు?

శ్రీ కె.విద్యాధరరావు:- మా లక్ష్మినారాయణకు కనీసం సభా మర్యాదలు తెలియవు. నేను వివరాలు పూర్తి చేయకుండానే మాట్లాడుతున్నారు. నేను పూర్తి చేసిన తరువాత క్లారిఫికేషన్స్ అడగండి. నేను చెప్పకుండానే చెప్పలేదని ఆరోపణలు చేస్తే ఎలా? కాస్త దయచేసి కూర్చోండి. ఓపికగా వ్రాసుకోండి. వివరాలలో లేడా వస్తే లేవి అడగండి. సమాధానం చెబుతాను. పత్తి విషయంలో నేను ఇందాకే మనవిచేశాను. మహారష్ట్ర ప్రభుత్వం రు.1350 కి కొనుగోలు చేస్తా వుంటే వారు అడిగారు, ఏ రేటుకు కొంటున్నారో చెప్పమని. నా దగ్గర అన్ని ప్రొసీజెస్ వున్నాయి. ఇవాళ మార్క్‌ఫెడ్ కాని, కాటన్ కార్పొరేషన్ కానీ రు. 1850 లకు కాని, లేక రు.1900 లకు కానీ కొనుగోలు చేస్తున్నారు. వరంగల్‌లో గత మూడు రోజులుగా మార్కెట్ క్లోజ్ అయింది. ఇవాళ స్పష్టంగా ఆదేశాలు యివ్వడం జరిగింది. సోమవారం నుంచి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను 20 శాతముకు తగ్గించి 25 శాతం వరకు పర్చేజ్ చేయాలని, మార్క్‌ఫెడ్ నుంచి 10 శాతం ఎర్నెవల్స్‌లో పర్చేజ్ చేయాలని, రు. 2000 లకు తగ్గకుండా రు.2100 యావరేజ్ వచ్చే విధంగా కొనుగోలు చేయమని ఆదేశాలు ఇచ్చాము. మార్క్‌ఫెడ్ 9-3-99 వరకు 79,00 క్వింటాళ్లు కొనుగోలు చేసింది. సి.సి.ఐ. 78,000 క్వింటాళ్లు ఇప్పటి వరకు పర్చేజ్ చేసింది. ఏమయినా సరే ఇప్పటివరకు ఇతర రాష్ట్రాలలో కొనుగోలు చేశాము. ఇవాళటి నుంచి కొనడానికి సిద్ధంగా వున్నామని ఉదయం విశ్వనాథంగారు హామీ ఇచ్చారు. అందుకని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు యివ్వడం జరిగింది. రేపు ఆ పత్తి కొనుగోలు చేయకపోతే వారం రోజులు తేడా వస్తే అప్పుడు లేవి అడగండి. హౌస్ జరుగుతూనే

వుంటుంది గదా. అప్పుడు లక్ష్మీనారాయణగారు ప్రశ్నించవచ్చు. రాజిరెడ్డిగారు అడగవచ్చు. అప్పుడు వారు మమ్ములను నిలదీయవచ్చు. ఇది గాకుండా 7 లక్షల బేళ్ళు విదేశాల నుంచి దిగుమతి కూడా అయింది. ఇటీవలి కాలంలో కేంద్ర ప్రభుత్వం యార్న్ మీద సుంకం పెంచారు. దీనితో రైతులు నష్టపోతున్నారని, దిగుమతి చేసుకోవడం వలన నష్టం జరుగుతూ వున్నదని, ఈ సుంకం తగ్గించాలని, అదే విధంగా దిగుమతులు ఆపాలని ముఖ్యమంత్రిగారు లేఖ వ్రాయడమే గాకుండా, ఇవాళ ఢిల్లీ వెళ్ళడం కూడా జరుగుతుంది. ఆ సందర్భంగా కూడా ప్రధానమంత్రిగారితోను, టెక్స్‌టైల్ మినిష్టర్‌గారితో, కామర్స్ మినిష్టర్‌గారితోను ఈ విషయం ప్రస్తావించడానికి వారు సిద్ధంగా వున్నారని మనవిచేస్తున్నాను. అదే విధంగా గత సంవత్సరం మిర్చి రికార్డు స్థాయిలో అమ్మింది. అలా గత సంవత్సరం అమ్మేసరికి ఈ సంవత్సరం రైతాంగం మిర్చివలన ఎక్కువ లాభం వున్నదనే ఉద్దేశ్యంతో ఈనాడు మిర్చి పంట ఎక్కువ శాతం వేశారు. అది రు.4,500తో మొదలయి ఇవాళ అంటే గత మూడు రోజులుగా రు.2,500 రు.2,700 రు.2900 లకు మార్కెట్ పడిపోయింది. అదీ గాకుండా...

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, ట్యాక్స్ వేయడం వలన మిర్చి రైతులు అల్లాడుతున్నారు.

శ్రీ కె.విద్యాధరరావు:- నేను చెప్పేది ఏమిటో మిన్న తరువాత మాట్లాడండి. మేము కూడా అందోళన చెంది ఒకటవ తారీఖున ప్రెసెస్ రివ్యూ చేశాము. ఆ రోజున యావరేజ్ ప్రైస్ క్వింటాలు రు.3,100 వున్నది. కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్‌తో పోల్చుకున్నట్లయితే క్వింటాలు రు.3,200లు సగటున అయి వుంటుంది. ఈ సంవత్సరం దిగుబడి ఎక్కువ వచ్చింది. ఖర్చు తక్కువ అయింది. ఇవాళ పురుగుమందుల విషయంలో రైతుకు ఫరవాలేదు క్వింటాలు రు.3,200 వున్నందున మార్కెట్ ఇంటర్వెన్షన్ అవసరం లేదనే ఉద్దేశ్యంతో ఆ రోజున వొందుపరిచాము. కానీ ఈ రోజున రేటు పడిపోయింది కాబట్టి నాఫెడ్‌కు, మార్క్‌ఫెడ్‌కు ఇవాళ ఇంటర్వెన్షన్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా బఫర్‌స్టాక్ పెట్టడం కోసం ఎండు మిర్చి విషయంలో దాదాపు 15 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ట్యాక్స్ విషయంలో లక్ష్మీనారాయణ గారు ప్రస్తావించారు. గుంటూరు మిర్చి మార్కెట్ యార్డులో వ్యాపారస్థులు అక్కడ కమీషన్ ఏజెంట్లు, ఎక్స్‌పోర్టర్స్ తరపున కొనుగోలు చేస్తున్నాము, వారు నాలుగు శాతం ట్యాక్స్ విధించడం న్యాయం కాదు. వారికి విధించడానికి వీలు లేదని కోరుతున్నాము. ఇప్పటికే శివప్రసాద్‌గారు కూడా కమీషనర్ ఆఫ్ కమర్షియల్ ట్యాక్స్‌తో చర్చించడం జరిగింది. దీని మీద కూడా ఇవాళ సింప్లిఫై చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోడానికి చర్చలు జరుగుతున్నవి. స్పష్టంగా కమీషనర్ ఏజెంట్స్‌తో చెప్పారు. మీరు ఎవరి తరపున కొనుగోలు చేస్తున్నారు? ఆ పట్టీ మీద పేరు ఉదహరించండి. ట్యాక్స్ కలెక్ట్ చేయమని చెప్పడం జరుగుతున్నది. నిజంగా ఎగుమతిదారుల తరపున కొనుగోలు చేయడం అయితే వెంటనే ఆ పట్టీ మీద ఎవరి తరపున కొనుగోలు చేస్తున్నారో పేరు వ్రాయడానికి ఇబ్బంది ఏమిటి? ఒకసారి పెద్దలు రాజేశ్వరరావుగారు ఆలోచన చేయాలని మనవిచేస్తున్నాను. మీరు

ఎగుమతిదారుపేరు వ్రాసినట్లయితే మేము మీ దగ్గర ట్యాక్స్ వసూలు చేయమని చెప్పారు. ఎగుమతిదారు పేరు వ్రాయరు. కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టుకుంటారట. తరువాత ఎప్పుడో జ్ఞాపకం వచ్చినప్పుడు వారు ఎగుమతి చేస్తారు. సేల్స్ ఎసెస్‌మెంట్ మేము ఫలానా వాడికి ఇచ్చాము, ఫలానా వాడికి ఇచ్చామని లెక్కలు చెబుతారట. అది మన ప్రభుత్వం నమ్మి ఈనాడు ట్యాక్స్ వసూలు చేయకూడదు. ఇది సమంజసమా? రైతులను ఆదుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది. ఎగుమతిదారుల దగ్గర రాజ్యాంగ ప్రకారం ఎక్సైజ్ ట్యాక్స్ కలెక్ట్ చేయడానికి సిద్ధంగా లేదు. కానీ ప్రభుత్వాల కళ్ళు కప్పి రైతులను మోసగించి ఈ కమీషను ఏజెంట్లు లాభం పొందాలనుకోవడం అది హర్షించేది కాదు. వారు మరచిపోతున్నారు. గుంటూరు మార్కెట్ యార్డ్‌లో రెండు శాతం కలెక్ట్ చేయవలసినది కమీషన్ ఏజెంట్లు ఎక్కువ కలెక్ట్ చేస్తూ వుంటే ఇమేడియట్‌గా విజిలెన్స్ ద్వారా విచారణ చేయించి ఈ ప్రభుత్వం చర్య తీసుకొంది. ఈ రకంగా చర్య తీసుకున్నాము. అదే విధంగా పొగాకు విషయంలో గత 15 సంవత్సరాలలో ఎన్నడూ పండనంతగా క్వాలిటీ పొగాకును మనం పండించుకోగలిగాము. ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఫ్లూ క్వాలిటీ గల పొగాకు పండింది. అలాగే ఎన్.ఎల్.ఎస్. కూడా మంచి క్వాలిటీ గల పొగాకు పండింది. కానీ దురదృష్టం ఇంటర్నేషనల్ టొబాకో మార్కెట్ వలన రిలేజేస్‌కు కానీ, మార్కెట్‌కు కానీ పడిపోతూ వుంటే కూడా ఈ ప్రభుత్వం ఆందోళన చెంది ఇప్పటికి రెండు పర్యాయములు టొబాకో బోర్డు ఛైర్మన్‌ను పిలిపించి, ఐ.టి.సి. వాళ్లను పిలిపించి, టొబాకో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌ను పిలిపించి మీటింగ్ పెట్టడం జరిగింది. రేపు 13వ తారీఖున బ్రేడ్‌తో రైతులను ముఖ్యమంత్రిగారు పిలిపించి సమావేశం ఏర్పాటు చేస్తున్నారని స్పష్టంగా చెప్పడం జరిగింది. రాష్ట్రంలో 133 మిలియన్ కేజీలు కావాలని కోరారు. కానీ టొబాకో బోర్డు 99 మిలియన్‌కే ఆదుపు చేసింది. ఒక వేళ అనాథరైజ్డ్ ఆయకట్టు వున్నా, ఈల్డ్ తగ్గిపోయింది కాబట్టి ఈనాడు 110 మిలియన్నకు మించి లేదు కాబట్టి ఏదయినా సరే సరసమైన ధర, గిట్టుబాటు ధరకే రైతుల దగ్గర కొనుగోలు చేస్తే ఊరుకునేది లేదని ప్రభుత్వం స్పష్టంగా హెచ్చరించడం జరిగింది. రేపు 13వ తారీఖున మరల సమావేశం ఏర్పాటు చేశాము. ఇది గాకుండా నేను ఒక్కటే గౌరవ సభ్యులకు గుర్తు చేస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని మా మిత్రులు కన్నా లక్ష్మినారాయణగారు అంటున్నారు మంచిదే. వారు గుర్తించలేకపోయినా మిగతా గౌరవ సభ్యులు గుర్తిస్తే సంతోషిస్తాను. ఈనాడు మొక్కజొన్న రు.390కి ధర పడిపోయిందంటే వెంటనే మార్కెట్ ఇంటర్వెన్షన్‌లో ఎఫ్.సి.ఐ. ద్వారా రెండు, మూడు కేంద్రాలలో కొనుగోలు చేయబట్టి ధర పెరిగింది. విజయనగరంలో జూట్ ధర పడిపోతే అక్కడ జూట్ కార్పొరేషన్ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ చేస్తే ధర పెరిగింది. గత సంవత్సరం పత్తి విషయంలో కానీ, మిర్చి విషయంలో కానీ గతంలో ఈ ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ చేసిందా, లేదా అనేది పెద్దలందరికి తెలుసు. నాఫెడ్ ద్వారా కొనుగోలు చేశామా, లేదా? మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి మిర్చి మార్కెట్ ధర విపలీతంగా పెరిగిపోతే కూడా పి.డి.ఎస్. ద్వారా ఆ స్టాక్ రిలీజ్ చేసి పంపిణీ చేసిన సందర్భం వున్నది. బహుశ మా మిత్రుడు లక్ష్మినారాయణ గారికి ఇలాంటి మంచి విషయాలు గుర్తుకు రావు. ఈనాడు నేను ఒక్కటే చెబుతున్నాను. ఇవాళ ఈ శాసనసభలో గందరగోళం సృష్టించినంత మాత్రాన వాస్తవాలు కప్పిపుచ్చలేము.

ఇకపోతే అఖరుగా పకిలే విత్తనాలు, నకిలీ పురుగు మందులు గురించి చెబుతున్నారు॥ పి॥డి॥ఎస్॥ చట్టం అన్నారు॥ ఎంత మందిని అరెస్ట్ చేశారు, ఎవరిని అరెస్ట్ చేశారని పెద్దలు సాంబయ్యగారు అంటే నేను బాధపడుతున్నాను॥ లక్ష్మీనారాయణగారు ఆవేశంతో అన్నా నేను బాధపడే వాడిని కాదు॥ అధ్యక్షా, వారికి తెలుసు॥ గత సంవత్సరం గుంటూరులో మేము చర్య తీసుకోవడం మూలాన మొత్తం పురుగు మందుల కొంపన్నీ వెయ్యి మంది మూసివేశారు॥ నేను ఆ రోజున ల్యాంప్ ఫామ్‌కు వచ్చినప్పుడు నన్ను ముట్టడి చేసి నా పై వత్తిడి తేసుకరావడానికి ప్రయత్నం చేస్తే కూడా పెస్టిసైడ్స్ విషయంలో నేను ఏ మాత్రం కాంప్రమైజ్ గాకుండా ఇంప్లిమెంట్ చేసిన మాట వాస్తవమా, కాదా అనేది వారికి తెలియదా? అదే విధంగా ఈనాడు కొంతమంది ప్రముఖులను అరెస్ట్ చేయించి పి॥డి॥ఎస్॥ క్రింద జైలుకు పంపిన మాట వాస్తవమా కాదా అని నేను అడుగుతున్నాను॥ పేర్లు చెప్పమంటే కూడా చెబుతాను॥ అదే విధంగా పెద్దలు బాల్‌రెడ్డి గారు ఇందాక చెప్పారు॥ పూర్తిగా వారితో ఏకీభవిస్తున్నాను॥ ఈనాడు నాణ్యత గల కంపెనీలు శాంపిల్స్ ఇచ్చి నకిలీ నాణ్యత లేని పురుగు మందులు కొనసాగిస్తున్న సందర్భంలో డిపార్ట్‌మెంట్ వాళ్లు మిలాకత్ అయి జరుగుతున్న మాట వాస్తవం కాదా అని వారు అడిగారు॥ ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి వచ్చింది॥ మేము చర్య తేసుకున్నాము॥ 7॥20 ఉదాహరణకు ఇబ్రహీంపట్నంలో హోల్‌రల్ గ్యామ్యాల్స్ ప్రతి నెల చెక్ చేస్తే 10 శాతం రా॥ వుండవలసివున్నది 100 శాతం ఎఫెక్టివ్‌గా వచ్చిందని॥ నాకు సమాచారం రాగానే విజిలెన్స్ రైడ్ చేస్తే జీరో శాతం వచ్చింది॥ అతనిని అరెస్ట్ చేసి జైలులో పెట్టాము॥ ఆఫీసర్‌ను డిస్‌మిస్ చేశాము॥ చర్య తీసుకున్నాము॥ అదే విధంగా ఈనాడు విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ మధ్య సమన్వయం చేసి పోలీసు మరియు మందుల విషయంలో కూడా చట్టానికి లోబడి ప్రాసిక్యూషన్ ఎంత వరకు వేయగలమో అంతవరకు చేశాము॥ 290 క్రిమి సంహారక మందులు వున్నాయి॥ నార్మరన్ ఇండియాలో 225 దాదాపు నకిలీ స్టాండర్డ్ వాళ్ళవే॥ నాణ్యత గల మందులు సరఫరా చేసేవి కావు॥ అలాంటి కంపెనీలన్నిటి మీద ఈనాడు మేము చర్య తీసుకోవడం మూలాన ఆంధ్రా రాష్ట్రం నుంచి ఈనాడు చాలా వరకు పరారీ అయ్యారని చెప్పి వారు వ్యాపారాన్ని ఉత్తర ప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు తరలించారు॥ ఢిల్లీ నుంచి అనేక మంది ప్రముఖ మాగ్జీయిన్స్‌కు సంబంధించిన సంపాదకులు నాకు ఫోన్ చేసి మాట్లాడడం జరిగింది॥ 'మీరు ఏ రకమైన చర్య తీసుకున్నారు, వీళ్లు మీ ఆంధ్రా రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు తరలి పోయారు॥ ఎలా' అని ఫోన్ చేయడం జరిగింది॥ మరి ఈ రకంగా మేము చర్య తీసుకుని స్క్రీనింగ్ చేయడం జరుగుతున్నది॥ వ్యవసాయ రంగంలో ఈనాడు సాంప్రదాయక వ్యవసాయం నుంచి ఆధునికమైన పద్ధతులలో వ్యవసాయం చేయబడి ఈనాడు ఉత్పత్తులు పెంచడానికి రైతుకు సకాలంలో నాణ్యత గల ఇన్‌పుట్స్ అందించడానికి, సలహా సంప్రదింపులు అందించడానికి అన్ని చర్యలు తీసుకున్నాము॥ పత్తి రైతుల గురించి నేను గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను॥ మనందరం కలిసి రైతుసోదరులకు మనోధైర్యం పెంచి వారికి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం వున్నది॥ అలా చేయకుండా మనమే పదే, పదే పత్తి రైతుల గురించి పత్తి రైతుల ఆత్మహత్యలు అని చెప్పి ప్రాస్తావించుకుంటే రైతులు సైకలాజికల్‌గా ఆ దారుణ స్థాయికి పరిస్థితి కనబడుతున్నది॥ అధ్యక్షా అందరికి తెలుసు॥ గత అనుభవంతో ఏ రకంగా పెద్దఎత్తున ఈ రాష్ట్ర ప్రభుత్వం సహాయ కార్యక్రమాలు చేపట్టినది, నకిలీ

పిత్తనాలు అరికట్టడం కోసం తీసుకున్న చర్యలు ఉదాహరణగా వరంగల్‌లో జరిగిన సంఘటన రాజిరెడ్డిగారికి తెలుసు· ఈనాడు కమిటీ వేశారు· ఆ కమిటీ యొక్క నివేదిక కూడా వారికి తెలుసు· ల్నెట్ సాయిల్స్‌లో ఒక రకమ్మైన వ్యాడక్షన్ వచ్చింది· అదే బ్లాక్ సాయిల్స్‌లో ఒక రకమ్మైన వ్యాడక్షన్ వచ్చింది· వరంగల్‌లో నకిలీ వ్యాపారం జరిగిందని, పిత్తనాలలో నాణ్యత తగ్గిందని కోదండరెడ్డిగారు చెప్పారు· వారు వెళ్ళి చూసినట్లు కూడా చెప్పారు· వారు ఒక్కరే కాదు వెళ్ళింది· వారితోబాటు ధర్మారావుగారు కూడా వెళ్ళారు· ముగ్గురు సభ్యుల కమిటీని కాంగ్రెస్ ప్రభుత్వం పంపించింది· ధర్మారావుగారితో నేను మాట్లాడాను· నాతో వారు మాట్లాడారు· కలెక్టర్‌తో మాట్లాడిన తరువాత నేను కూడా నా అభిప్రాయాన్ని మార్చుకున్నానని స్వయంగా చెప్పారు· ఇప్పుడు అంగీకరించరు· కానీ వాస్తవంగా నాతో చెప్పారు·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:– అధ్యక్షా, ...

శ్రీ కె·విద్యాధరరావు:– సర్, నాయక్‌గారికి బాధ కలుగుతున్నది· ఎందుకంటే వాస్తవాలు బయటకు రావడం వలన వారికి ఇబ్బందిగా వున్నది· ఏ, ఏ ఆరోపణలు చేశారు, ఆ ఆరోపణలు అభూత కల్పన అని తెలిస్తే ప్రజలు దుయ్యబడతారనే భయంతో సమాధానాలు చెప్పనియ్యడం లేదు· ఏదయినా ఒకటి మనవిచేయదలచుకున్నాను· రాష్ట్ర ప్రభుత్వం నకిలీ వ్యాపారాన్ని అరికట్టి రైతును ఆదుకోడానికి అన్ని వేళల అనేక మార్పులే తీసుకవచ్చింది· గత 20 సంవత్సరాలలో పోల్చుకున్నట్లయితే ఈ రెండు సంవత్సరాలుగా వ్యవసాయ శాఖలో వచ్చిన మార్పు గతంలో ఎన్నడు రానంతటి మార్పులను తీసుకవచ్చాము· ఈ సందర్భంగా నేను మాట్లాడుతున్నాను· మాట్లాడవద్దు కూర్చోమని అంటున్నారు· కానీ నేను వివరాలన్నీ చెప్పడానికి సిద్ధంగా వున్నాను· వంకా సత్యనారాయణగారు పశ్చిమగోదావరి జిల్లాలో పాలిటెక్నిక్ గురించి చెప్పారు· వారికి తెలుసు· అవాడు ముఖ్యమంత్రిగారు పశ్చిమ గోదావరి జిల్లాలో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ మంజూరు చేస్తామని ప్రకటన చేయడం జరిగింది· తప్పకుండా వారి దృష్టికి తీసుకవెళ్ళి త్వరలోనే ప్రారంభించే కార్యక్రమం చేస్తామని మనవిచేస్తున్నాను· ఎందుకంటే మూడు పాలిటెక్నిక్ కాలేజీలు, ఒక వెటర్నరీ కాలేజీ అన్నాము· వెటర్నరీ కాలేజీ ఇచ్చాము· మిగతా రెండు పాలిటెక్నిక్‌ల విషయంలో జి·ఒ· ఇష్యూ అయింది· తప్పకుండా అది కూడా చేయడం జరుగుతుంది· వ్యవసాయ శాఖకు సంబంధించిన పద్దు రు·325,89,98,000 మరి ఆమోదించవలసినదిగా గౌరవ సభ్యులను కోరుకుంటూ అదే విధంగా కట్ మోషన్స్ అనేకం ఇచ్చారు· ఈ కట్ మోషన్స్ అన్నిటికి సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నాను· ఇప్పటికి చాలా వరకు సమాధానం చెప్పాను కాబట్టి ఆ కట్ మోషన్స్ అన్నీ కూడా ఉపసంహరించుకుని ఏకగ్రీవంగా ఆమోదించవలసినదిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:– అధ్యక్షా, వరంగల్ జిల్లాలో వ్యవసాయ శాఖ వాళ్ళు ప్రచారం చేసిన అకిత్ సీడ్స్, ప్యారీగోల్డ్ సీడ్స్, కాటన్ సీడ్స్, జెనటిక్ సీడ్స్ లాంటివి వేలాది మంది రైతులు కొన్నారు· ఆ సీడ్స్ క్యాప్ రాక దాదాపు లక్షకు పైగా ఎకరాలలో పత్తి

పంట నష్టం అయింది· అలాంటి కంపెనీ మీద ఏమి చర్య తీసుకున్నారు? ముఖ్యమంత్రి గారు రు·1250 మాత్రమే పెక్కారుకు అని అన్నారని గౌరవ మంత్రిగారు చెప్పారు· ఎకరాకు రు·500 ఎలా సరిపోతుంది· కనీసం ఎకరానికి రు·2000 అయినా నష్టపరిహారం ప్రకటిస్తారా? గత సంవత్సరం రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు· వాళ్లకు లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా తదితర సౌకర్యాలు కల్పించారు· ఈ సంవత్సరం కూడా ఇప్పటి వరకు 80 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు కాబట్టి వాళ్లకు మరల ఈ ఎక్స్‌గ్రేషియా కొనసాగిస్తారా? గత సంవత్సరం మిగిలిపోయిన ఎక్స్‌గ్రేషియా కొందరికి మాత్రమే ప్రభుత్వానికి నచ్చిన వాళ్లకు, అనంగు శిష్యులు చెప్పిన వాళ్లకు ఇచ్చారు· ఎస్·సి· ఎస్·టి·రైతులకు పవర్‌టిల్లర్స్ కాని, మినీ ట్రాక్టర్స్ కాని కొనడానికి 75 శాతం సబ్సిడీతో వాళ్లకు యివ్వడానికి ప్రయత్నం చేస్తారా? డ్రాప్ ఇరిగేషన్ విషయంలో మీరు 7·30 రూ· నాలుగైదు ఏళ్ల క్రిందటి కొటేషన్స్ ప్రకారం శాంక్షన్ చేయడం వల్ల అధిక భారం రైతుల మీద పడుతున్నది· కాబట్టి లేటెస్ట్ రేటు ప్రకారం సబ్సిడీ కొనసాగిస్తారా? అదే విధంగా బోరు మొక్కల పెంపకానికి కూడా డ్రిప్ ఇరిగేషన్‌ను వర్తింప చేస్తారా? అదే విధంగా ఈరోజు మిర్చి ధర 2000–2500 రు·లకు పడిపోయింది· సాంబారు మసూరి బియ్యం ధర 750 రు·ల నుండి 600, 625 రూ·లకు పడిపోయింది· కందులు, మినుములు, క్వింటాల్‌కు 2 వేల రూ·ల పైగా అమ్ముడుపోగా, ఇప్పుడు 1200 రూ·లకు పడిపోయింది· అదే విధంగా పత్తి ధర 1600, 1700 రూ·లకు పడిపోయింది· 2 వేల రూ·లకు తీసుకోవడానికి ఒప్పుకోవడం జరిగిందని, ఆ విధంగా ఆదేశించడం జరిగిందని చెప్పారు· ఈ రోజు మార్కెట్‌కు వచ్చి పత్తికి ఆ ధరను మీరు చెల్లిస్తారా? దయచేసి మంత్రిగారు వీటన్నింటికి సమాధానాలు చెప్పాలి·

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారి నుండి సమాధానం వస్తుందో, లేదో తెలియదు కాని, ప్రశ్న అడగడానికి వీలు లేని పరిస్థితిలో అడుగుతున్నాను· ఎందుకంటే ఈ ప్రశ్నలు పరంపరలో సమాధానాలు చెప్పడానికి మంత్రిగారికి శక్తి ఉందో, లేదో నాకు తెలియదు· ఏది ఏమైనప్పటికీ, మంత్రిగారు ఇచ్చిన సుదీర్ఘ సమాధానాన్ని చాలా సాకల్యంగా అర్థం చేసుకొనే పద్ధతిలో విన్నాను· వారు సవివరంగా సమాధానం చెప్పారు· సంతోషమే· కాని వ్యవసాయంలో అభివృద్ధి సాధించామని, ఉత్పత్తి పెరిగిందని, ఉత్పత్తి ప్రాంతం పెరిగిందని, ఉత్పాదకత కూడా పెరిగిందని, క్రిమిసంహారక మందుల అనవసర వాడకం తగ్గిందని, అవసరమైన వాడకం పెరిగిందని–ఈ విధమైన సమాధానాల్ని మేము చూస్తూనే ఉన్నాం· మీ సమాధానాల్ని వినక్కర్లేదు· ఆచరణలో జరుగుతూనే ఉన్నాయి· పాయింట్ అది కాదు· వ్యవసాయ ఆర్థిక విధానం, దానికి పారిశ్రామిక ప్రతిపత్తి లేకపోవడం వల్ల కాని, పెట్టుబడిదారి, అందులో గుత్తాధిపత్య మార్కెటింగ్ వల్ల ప్రత్తి కూడ దిగుమతి చేసుకొని, బియ్యం కూడ దిగుమతి చేసుకొని, కందులు కూడ దిగుమతి చేసుకొని, ఈ దేశ వ్యవసాయ ఉత్పత్తిలో ధరలు పడిపోయేటట్లు చేసే విధానంలో ప్రభుత్వం తరఫున మీరు జోక్యం ఎందుకు చేసుకోవడం లేదు· మీరు ఇందాక చివరలో చాలా మంచి మాట చెప్పారు· కానీ చేయడం లేదు· మార్కెటింగ్‌లో ప్రభుత్వం జోక్యం చేసుకొని, రైతులకు గిట్టుబాటు

ధర లభించే ప్రయత్నం ఎందుకు చేయడం లేదు? ఎందుకు ప్రభుత్వం దాని మీద దృష్టి పెట్టడం లేదు. అసలు మీ వ్యవసాయ విధానం ఏమిటి? మీరు వచ్చిన తరువాత ప్రతి సంవత్సరం సమగ్ర వ్యవసాయ విధానం ప్రకటిస్తామని అన్నారు. వ్యవసాయ విధానం ప్రకటించి, మెరుగుపరచి, ఎంత ఉత్పత్తి పెరిగింది, ఎంత నష్టం జరిగింది అనేది చూడటం లేదు. పండించిన వాడు చచ్చిపోతున్నాడు. కష్టించి పండించిన వాడు చచ్చిపోతున్నాడు. ఉత్పత్తి చేసి నాశనం అయిపోతున్నారు. అలాంటి రైతుల సమస్య పరిష్కారం గిట్టుబాటు ధరలు. అప్పుల బారి నుండి కాపాడటం. మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు రెండు సార్లు వాగ్దానం చేశారు – "అప్పుల నిరోధక చట్టం" తెస్తామని. దీని విషయమై బి॥ఎ॥సి॥లో తప్పకుండా డిస్కస్ చేసి తీసుకొని వస్తామని చెప్పిన మంత్రిగారు, ఇప్పుడు ఈ సెషన్ లేదా తరువాత సెషన్‌లో అయినా యాక్ట్‌ను రూపొందిస్తామని చెపుతున్నారు. తప్పకుండా ఈ సెషన్‌లోనే తీసుకొనిరండి. రైతులు ఋణాలను 20 శాతం కోఆపరేటివ్ ద్వారా పొందుతున్నారు. 80 శాతం మార్కెట్‌లో పొందవలసి వస్తున్నది. ఈ వడ్డీలు కట్టవలసి వస్తున్నది. వ్యవసాయ కోఆపరేటివ్ మార్కెటింగ్ ద్వారా మీరు ఎంకరేజ్ చేసి, 20 శాతాన్ని 40 శాతం చేసేందుకు ఎందుకు ప్రయత్నించరు? అట్లాగే సమగ్ర వ్యవసాయ విధానాన్ని మీరు ప్రకటించి, అమలుపరిచే ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్॥రాఘవరెడ్డి:– అసలు మంత్రిగారు ఎంతసేపు గత సంవత్సరంతో పోల్చుకొని లెక్కలు చెపుతున్నారు. అంటే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బాగానే ఉందని చెపుతున్నారు. నాకు ఇక్కడ జ్ఞాపకం వస్తున్నది. వెనకటికి బడిలో అందరికీ జీరోలు వచ్చాయి, నాకు మూడు మార్కులు వచ్చాయి అన్నట్లుగా మంత్రిగారు చెపుతున్నారు. అందుకని గత సంవత్సరం లెక్కలు కాదండీ, గత నాలుగైదు సంవత్సరాల లెక్కలు తయారుచేసి చెప్పండి కేటాయింపులు ఎంతో, వ్యవసాయ ఉత్పాదకత పెరిగింది, ఉత్పత్తి పెరిగింది. అదే విధంగా ధరలు ఎంతవరకు నిలబడగలిగాయి అనే విషయం చూస్తే మీకే అర్థం అవుతుంది. మీరు చెపుతున్నారు–గత సంవత్సరం, ఈ సంవత్సరం, మేము తెచ్చిన మార్పులవల్ల వ్యవసాయంలో ఉత్పత్తి పెంచామని, అదే విధంగా నకిలీ విత్తనాలను అరికట్టగలిగామని, నకిలీ మందులను అరికట్టగలిగామని, అందువల్ల మార్కెట్‌లో ధరలు వస్తున్నాయని అని చెప్పారు. అవన్నీ వస్తే, రైతులు ఎందుకు చస్తున్నారు? గత సంవత్సరం, ఈ సంవత్సరమే రైతులు ఎందుకు ఎక్కువగా చస్తున్నారు? అసలు ఎందుకు చస్తున్నారో మంత్రిగారికి ఏమైనా అర్థం అయిందా? రాజారెడ్డి వరంగల్ జిల్లాలో అమ్ముతున్న నకిలీ విత్తనాలను అమ్ముతున్న విషయం మీ దృష్టికి తీసుకొని వచ్చాడు. అట్లాగే నల్గొండ జిల్లాలో అమ్ముతున్న కల్తీ విత్తనాలను స్వయంగా తీసుకొని వచ్చి సభలో చూపించాడు. ప్రతిఫలం ఇస్తామని మంత్రిగారు ఒప్పుకున్నారు. సీజన్ తరువాత సీజన్ వచ్చింది కాని ఇంతవరకు ఇవ్వలేదు. ఆ విధంగా అయ్యే కల్తీ విత్తనాలను ఎక్కడ అరికట్టారు? లారీల కొద్దీ కల్తీ ఎరువులు వచ్చాయని మీకు చెప్పాం. అదీ కూడ మీకు ఎక్కడం లేదు. అన్నీ అరికట్టామని ఇప్పుడు చెపుతున్నారు. అట్లాగే సహకార సంఘాల ద్వారా వడ్డీ రిబేట్ ఇచ్చామని ఘనంగా చెప్పుకున్నారు. మీరే మళ్ళీ రైతులకు రిబేట్ అందకుండా చేస్తున్నారు. 80 కోట్ల రూ॥లను రిబేట్ క్రింద రైతులకు ఇచ్చామన్నారు. అది కూడ మార్చి 19వ తేదీ వరకే అని తేదీ

పెట్టారు. అసలు మార్చి లోపల ఏ పంట ఫస్ట్ ఎంది? చెపుతారా? అసలు పంట లేకుండా రైతు డబ్బు ఎట్లాకడతాడు? అప్పు ఎట్లా చెల్లిస్తాడు? దయచేసి ఆ తేదీని మే వరకు పొడిగిస్తే బాగుంటుంది. కొంత మంది పెద్ద రైతులు కట్టగల్గుతారేమో కాని, పేదవాడు కట్టలేడు అనే విషయం మీరు గుర్తిస్తున్నారా? అట్లాగే, ఇప్పుడు వారు ఏదో పంటల ప్రదర్శన క్షేత్రాలు పెట్టామని చెప్పారు. మీకు తెలియకపోతే చెపుతాను - మొదటి పంచవర్ష ప్రణాళిక నుండి మొదలుపెడితే మొన్నటి దాకా లెక్కలు అన్నీ చూస్తే భరతదేశంలో మారకుండా ఉన్న లెక్కలే మీకు వస్తున్నాయి. అది వాస్తవమా, కాదా దయచేసి మీరు చూడండి. ఇందాక మంత్రిగారు లెక్కలన్నీ తన దగ్గర ఉన్నాయన్నారు. వాటిని మాకు ఇవ్వండి, వాటిని చూసి ఎంతవరకు వాస్తవాలున్నాయో చెపుతాం. కాబట్టి నేను మనవి చేసేది అసలు ఇప్పటికైనా ధరల్ని నిలపడానికి మీరు ఏమైన ప్రయత్నం చేస్తారా? ఈ రోజు వరంగల్‌లో మిర్చి మార్కెట్ బ్లండ్ అయింది. హైదరాబాద్‌లో మొన్న లాఠీఛార్జ్ జరిగింది. అసలు మార్కెట్స్ అన్నే గగ్గోలుగా ఉన్నాయి. అడిగే దిక్కు లేదు. మీరేమో మేము అంతా బ్రహ్మాండంగా చేస్తున్నామని చెపుతున్నారు. ఇది ఎట్లాఉందంటే కోడిగుడ్డు అంత బంగారం ఉంది, కొంప ఉండకపోతుందా అన్నట్లుగా ఉంది. అయిదు ఎకరాల ఉన్న రైతు కూడా దివాళా తీసే పరిస్థితిలో ఈ రోజు రైతు ఉన్నారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రివర్యులు కల్తీ విత్తనాలను అరికట్టమని చెపుతున్నారు. నేను స్వయంగా వరంగల్‌కు వెళ్లి ఆ కంపెనీ వాళ్లను పిలిపించి అడిగాం. నకిలీ విత్తనాలను అమ్మడం వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇమ్మంటే ఇస్తామని చెప్పారు. కాని తరువాత మేము ఇవ్వం, కోర్టుకు పోమన్నారు. ఈ రకంగా కల్తీ విత్తనాలు అమ్మి, రైతుల్ని మోసం చేస్తే, వారి మీద కఠిన చర్యలు తీసుకోకుండా వారికి ఎందుకు భయపడుతున్నారు? పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారని మేము చెపితే, మీ వల్లే రైతులు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారని, కాబట్టి దానికి మీరే బాధ్యులు, ప్రభుత్వ బాధ్యత లేదని మమ్మల్ని అంటున్నారు. ఈ ప్రభుత్వం ఏమి చేస్తున్నది? మీరు చేయలేక, మా అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి మా మీద నిందారోపణలు చేస్తే ఎట్లాగ అని మీ ద్వారా నేను అడుగుతున్నాను. కాబట్టి నకిలీ విత్తనాలను కొనుగోలు చేయడం వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా? రెండవది, తుఫాను, వరదలు వచ్చినప్పుడు పంటలుపోయిన సందర్భంలో కేంద్రప్రభుత్వం సమగ్ర పంటల భీమాపథకాన్ని తెస్తామని చెప్పింది. మన ఆంధ్ర రాష్ట్రంలో కూడా దానిని ఎక్స్‌పరిమెంట్‌గా అమలు చేయడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా అని మీ ద్వారా

7.40 రా.

అడుగుతున్నాను. రైతుకు కేంద్ర ప్రభుత్వం క్రెడిట్ కార్డులు యిచ్చింది. మన రాష్ట్రంలో తెల్ల బట్టలు వేసుకున్న వారు కారు కొనుక్కుని, క్రెడిట్ కార్డులు ఉపయోగించుకుంటున్నారు. ఆ కార్డు మీదనే విమానం టికెట్టు కొనుక్కుంటున్నారు. కాని రైతు పరికరాలు, విత్తనాలు వంటివి కొనుక్కోవడానికి మాత్రం క్రెడిట్ కార్డు ఉపయోగించే అవకాశం లేదు. కాబట్టి ఆ అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్·లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, మంత్రిగారు ఆంధ్రప్రదేశ్ అంతా వ్యవసాయ రంగంలో అభివృద్ధి మార్గంలో పయనిస్తోందని చెబుతున్నారు· నీరుడు వర్షాలు బాగా పడకపోవడం వల్ల, ఈ సంవత్సరం బాగా పడటం వల్ల తప్ప ప్రభుత్వం తీసుకున్న జాగ్రత్తల వల్ల మాత్రం కాదు· మీర్చి రైతులకు, పత్తి రైతులకు గిట్టుబాటు ధరల కోసం చర్యలు తీసుకున్నామని చెప్పారు· వేరుసెనగలు, రాయలసీమలో ధనియాలు పండించే రైతులు అల్లాడిపోతున్నారు· ఉల్లిపాయ గురించి చెప్పారు· సబ్సిడీ విత్తనాలు యిచ్చేమని చెప్పారు· పంట వేసే నాటికి ఎంత గిట్టుబాటు వుంది? మార్కెట్‌లో ఎంత గిట్టుబాటు వుంది? ఉల్లిపాయలు కుళ్ళిపోయే పరిస్థితి వుంది· సరైన ధర రాక రైతు నష్టపోతున్నాడు·. రైతు బజార్లు సక్సెస్‌ఫుల్ అని చెబుతున్నారు· రైతు బజార్లలో మళ్ళీ దళారులు వచ్చి చేరేరు· విజయవాడలో, హైదరాబాదులో దళారులు చేరి రైతులను బెదిరించి, తన్ని తగలేసి మార్కెట్‌లో ఏ రేటు ఉన్నదో ఆరేటుకే వారిచేత అమ్మిస్తున్నారు· మరి ఈ విషయంలో ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుంది?

శ్రీమతి ఈ·సీతారామమ్మ:– అధ్యక్షా, రాష్ట్రంలో 10,292 నేటి వినియోగ సంఘాలు ఉండటం వల్ల 5 శాతం ఉత్పత్తి రైతులకు పెరిగింది· ప్రభుత్వం రైతులకు అనేక కార్యక్రమాలు చేపట్టింది· రైతులకు రైతు బజార్లలో గిట్టుబాటు అవుతూ వుండటం వల్ల వారంతా సంతోషంగా ఉన్నారని విజ్ఞప్తి చేస్తున్నాను· ఈ రకంగా వారంతా సంతోషంగా ఉన్న సమయంలో అతివృష్టి అని అనావృష్టి అని చెబుతున్నారు· రాష్ట్రంలో చక్కగా పంటలు వేసూ 10292 నేటి సంఘాల వల్ల ఇరిగేషను, డ్రైనేజీ సక్రమంగా ఉండటం వల్ల రైతుకు 5 శాతం ఉత్పత్తి పెరిగింది· ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చాలా ఉపయోగకరమైన చర్యలు తీసుకుంది· కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది· ప్యాకెక్కులు కట్టలేదని చెబుతున్నారు· గత 50 సంవత్సరాలలో వారెన్ని ప్యాకెక్కులు కట్టేరు? నీళ్ళు యిచ్చారని చెబుతున్నారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారిచ్చే సమాధానం మీరివ్వకండమ్మా·

శ్రీమతి ఈ·సీతారామమ్మ:– మంత్రిగారిని ఒకటి అడుగుతున్నాను· విత్తనాలు మాకు సక్రమంగా అందడం లేదని చెబుతున్నాం· ఈ విషయంలో చొరవ తీసుకోవాలి· మాకు గోడవున్ను వున్నాయి· విత్తనాలు గోడవున్నుకు మాకు డైరెక్టుగా పంపించాలి· కంపెనీనుంచి వచ్చే విత్తనాలు బాగోటం లేదు· మంచి విత్తనాలు సరఫరా చేయాలని కోరుతున్నాను·

శ్రీ ఆర్·చంద్రశేఖరరెడ్డి:– స్పీకర్ సార్, గత సంవత్సరం ప్రకాశం, మహబూబ్ నగర్ ఈ రెండు జిల్లాలలో క్రాప్ ఇన్సూరెన్సును ప్రయోగాత్మకంగా అమలు చేశారు· దీని ఫీడ్‌బ్యాక్ ఏమిటి? రైతుల ఆలోచనా విధానం ఎట్లా వుంది? ఈ రెండు జిల్లాలలో ఈ పరిస్థితులకు సరిపోయే రైతుల ఫీడ్ బ్యాక్ ఏమిటి? చెప్పండి· అట్లాగే సాయిల్ టెస్టింగ్ లేబరెటరీస్ గతంలో చాలా తక్కువగా వున్నాయి· ప్రభుత్వ పోలీస్ మేరకు కొత్తగా గౌ·ముఖ్యమంత్రి గారు, వ్యవసాయ శాఖామంత్రిగారు కలిసి ఒక నిర్ణయం తీసుకుని

ప్రతి రెవిన్యూ డివిజను హెడ్‌క్వార్టర్సులో ఒక లేబరెటరీని పెడదామని చెప్పడం జరిగింది॰ మన రాష్ట్రంలో ఎన్ని రెవెన్యూ డివిజన్సులో ఎన్ని లేబరెటరీస్ వచ్చాయి?

గత సంవత్సరం విపరీతంగా వర్షాలు వచ్చాయి॰ రైతులకు సీడ్ అందుబాటులో లేని పరిస్థితి వచ్చింది॰ నా నియోజకవర్గంలో సీడ్‌కు ఒక ఏజెన్సీ ఉంది॰ మన డిపార్ట్‌మెంటరంగా దానిని, అనగా వనపర్తిలో ఉన్న ఏజెన్సీని ఎక్స్‌పాండ్ చేసే ఆలోచన ఉందా? దాని పరిధిని విస్తృత పరిచే అవకాశం ఉందా? రాష్ట్రప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఫీల్డ్ లెవెల్లో ఎట్లా వున్నాయి? సాయిల్ టెస్టింగ్ లేబరెటరీస్, సీడ్ సప్లయి ఏజెన్సీలు విస్తృతం చేసే ఆలోచన ఉందా? అట్లాగే పాలెం వ్యవసాయపరిశోధనా కేంద్రం వుంది॰ ఆ పరిశోధనా ఫలితాలు ప్రజలకు చేర్చడానికి తరచుగా క్యాంపు ఆర్గనైజు చేయాల్సిన అవసరం వుంది॰ పాలేం పరిశోధనా కేంద్రం వెనుకబడిన మహబూబునగరు జిల్లాలో వుంది॰ దాని ఫలితాలు రైతుల వరకూ చేర్చడానికి ట్రైనింగు క్యాంపు ఎక్కువ చేయాలని తమ ద్వారా కోరుతున్నాను॰

శ్రీ ఎస్॰సాంబయ్య:– అధ్యక్ష, నేను ఎక్కువ సమయం తీసుకోను॰ మంత్రిగారు మాట్లాడుతూ ఆఫీసర్సు యిచ్చిన స్టాటిస్టిక్సు మొత్తం చదివేరు॰ కాని వాస్తవరూపంలో వీరు పెట్టిన ఆచరణలో ఆ విషయాలు, ట్రైనింగు వంటివి రైతులకు ఎంతవరకూ చేరాయి? రైతులకు నిజంగా వచ్చిన లాభాలు ఏమిటి? మంత్రిగారు మరచిపోయారు, ఆఫీసర్సు యిచ్చినవి చదివేరు? ఇంకొక విషయం॰ రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు॰ చేసుకుంటే ఒక లక్ష రూపాయలు యిచ్చి మరిచిపోతున్నారు; తప్ప అసలు ఆత్మహత్యలు ఎందుకు చేసుకుంటున్నారు అనేది స్టడీ చేయించి అవి యిక జరగకుండా మార్గాలు మూడటం లేదు॰ కల్తీ పురుగు మందులు, ఎరువులు, సీడ్సు, గిట్టుబాటు ధరలు లేకపోవడం యిట్లువంటి కారణాల వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు కనుక వీటికి రెమిడీస్ ఏమిటి అనేది మార్గదర్శనం 7॰50 జరగలేదు॰ చనిపోయారు రైతులు అంటే ఒక లక్ష రూపాయలు ఇవ్వడం రా॰ తీసివేయడం జరుగుతోంది॰ ఇది మంచి పద్ధతి కాదు॰ దీనిని ఈ విధంగా కొనసాగించడం చాలా హాస్యాస్పదంగా వుంది॰ సోషల్ ఆడిట్‌గేషన్ మనం ఈ విధంగా పాటిస్తున్నాము॰ జనం చనిపోతుంటే ఒక లక్ష రూపాయలు ఇచ్చి బాధ్యత ఐపోయిందని అనుకోవడం ఎంత హాస్యాస్పదంగా వుంటుందో గమనించండి అధ్యక్ష॰ కల్తీ విషయం॰ కల్తీకి సంబంధించి గుంటూరులో ఎవరినో ఒకరిని పిడి యాక్ట్ క్రింద లోపల వేశారు॰ వారు హైకోర్టుకు పోతే జిల్లా కలక్టరును ఎక్స్‌ప్లనేషన్ అడగడం జరిగింది॰ ఎక్స్‌ప్లనేషన్ అడిగితే కోర్టుకు పోవలసి వచ్చిందని అయన పిడి యాక్ట్ క్రింద బుక్ చేసిన అతని దగ్గరకు వెళ్ళి కాళ్ళు గడ్డాలు పట్టుకొని ఆయన దయాదాక్షిణ్యంతో కోర్టుకు పోకుండా బయటపడ్డారు॰ ఇది కేసు విత్‌డ్రా చేసుకొనే పద్ధతి॰ దీనిని పట్టుకొని మంత్రిగారు గొప్పగా వాళ్ళను లోపల వేస్తున్నాము॰ వీళ్ళను లోపల వేస్తున్నాము అంటే సమగ్రంగా చట్టంలో మార్పులు తీసుకొని రావాలి కానీ 200 వందల జరిమానా వేశాము, 600 జరిమానా వేశాము కాదు॰ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఇది సెంటర్ యాక్ట్ కాబట్టి దీనిమీద మార్పు తెస్తామని అన్నారు॰ యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం వున్నప్పుడు వ్యవసాయ మంత్రిగారు వున్నప్పుడు గానీ, ఇప్పుడు వున్న ప్రభుత్వాన్ని కూడా మీరు

సవోర్టు చేస్తున్నారు· ఇంతవరకు కేంద్రప్రభుత్వం నుండి చట్టంలో మార్పులు చేయించ లేదు గానీ మీకు కావలసినవి మాత్రం చేయించుకొంటున్నారు· ఇది రైతులకు సంబంధించిన విషయం· చట్టంలో ఎందుకు మార్పు తీసుకొని రావడంలేదు? మీకు చిత్తశుద్ధి లేదనేదానికి ఇది తార్కాణం· గుంటూరు విషయం ఏమిటండీ? మిర్చి విషయానికి వస్తే, మన రాష్ట్రంలో, దేశం మొత్తం మీద 10 లక్షల క్వింటాలు పండితే మన రాష్ట్రంలో 5 లక్షల క్వింటాలు పండుతుంది· 15 వేల టన్నులు పంపిణీ చేశామని మంత్రిగారు అన్నారు· 5 లోలు పండడం ఏమిటి 15 వేలు మీరు పంపిణీ చేయడం ఏమిటి? ఇంతకు ముందు మేము నాబార్డువారిని పిలిపించి రైతు దగ్గర ఒక్క కాయ కూడా లేకుండా కొనిపించిన సందర్భం ఉంది· అందువలన మంత్రిగారి జిల్లాలో పామాయిల్ తోటలు సబ్సిడీ ఇచ్చి పెంచిన తరువాత విదేశాలలో నుండి చౌకగా పామాయిల్ దిగుమతి చేసుకొన్నందున ఇక్కడ రైతులకు గిట్టుబాటు ధర లేని పరిస్థితి ఉంది· కండులు, మినుములు ఎందుకు దిగుమతి చేసుకొంటున్నామో తెలియదు· ప్రతిదీ కూడా 7 లక్షల క్వింటాలు దిగుమతి చేసుకొంటున్నామని ఏడుస్తున్నారు· కేంద్ర ప్రభుత్వం మీద మీరు పత్తిడి తెచ్చి రైతులను కాపాడవలసిన మరచిపోయి వారి భర్మకు వారిని వదిలివెట్టి పరిస్థితి చేస్తున్నారు· దీనికి సమాధానం చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ కె·రామకృష్ణ:– అధ్యక్షా, మంత్రిగారిని అడుగుతున్నాను· మంత్రిగారు ఒక్క నిముషం వినాలి· చిన్నప్పుడు మేము పాస్టరీలో గుప్పుల కాలం స్వర్ణయుగం అని చదివాము· విద్యాధరరావు గారు తన వయస్సులో వ్యవసాయంలో స్వర్ణయుగం వచ్చిందని అన్నారు· ఇది స్వర్ణయుగమా? విద్యాధరరావు గారి కాలంలో వొగాకు రైతులు, చెరకు రైతులు, మిర్చి రైతులు ఇది బాధలు ఎందుకు పడుతున్నారు· పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు· విద్యాధరరావు గారు స్వర్ణయుగంలో రైతులకు ఇంత బాధపెట్టారు· ఇందుకోసం మంత్రిగారినే కోరుతున్నాను· రాజేశ్వర రావుగారు సూచించిన విధంగా సమగ్ర వ్యవసాయ విధానాన్ని తేవడానికి ప్రయత్నం చేస్తారా? ఇంతకు ముందు స్పెషల్ కోర్టులు పెడతామని అన్నారు· ఇప్పటివరకు ఎన్ని కేసులు పెట్టారు? ఎంతమందికి శిక్ష పడింది? డ్రిప్ ఇరిగేషన్ విషయం కుంటుపడుతున్నది· దానికి ఫండ్స్ కేటాయిస్తారా? మంత్రిగారు ఒక మేలు చేశారు· మేలు రకం విత్తనాలు అనంతపూర్ జిల్లాలో సప్లయి చేయించడం వలన ఈ సంవత్సరం పంటలు బాగా పండాయి· ఈ విషయంలో వారిని అభినందిస్తున్నాను·

శ్రీ సివాచ్·రాజిరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు సకాలంలో ఆహారపంటల దిగుమతి గురించి ఇప్పుడు చదివారు· దానితోపాటు మీరు ఇచ్చిన బుక్‌లో పేజి 11 లోని ఎకనామిక్ సర్వేలో ఏరియా ఆఫ్ ఫుడ్ గ్రెయిన్స్, ప్రొడక్షన్ ఆఫ్ క్యాష్ చదివాలి· డిమాండ్లలో ఫలానా పేజీలో ఉన్న పాయింట్లు పంటల డిగుబడి, ఆహార ఉత్పత్తి దిగుబడికి కేటాయించిన నిధులు సరిపోవనే విషయం నోట్ చేసుకోవాలని కోరుతున్నాను· గ్రామీణ రుణ విమోచన చట్టం రాష్ట్ర రైతాంగానికి ఎంతో ప్రయోజనకర మయినది· దానిని తేవడానికి ప్రయత్నం చేస్తారా? వరంగల్ జిల్లాలో నకిలీ విత్తనాలకు సంబంధించి ఫ్యాక్ట్ కమిటీని అఫీషియల్‌గా వేశారు· దాని రిపోర్టు ఏమిటి? దానికి బాధ్యులు ఎవరు? రెండవ విషయం పత్తి రైతుల మీద పెట్టిన ఖర్చు నిర్వహణ బడ్జెట్ పేజి 14లో చదివి వినిపించితే తెలుస్తుంది· వెరకు

రైతుల గురించి పేజీ 16 చదవండి మీరు పెట్టిన ఖర్చు రిపోర్టు ఇందులోఉంది॥ ఈ 2 పుస్తకాలు చదివి వినిపించి మీరు ఎంతసేపు చెప్పినా మీరు చేసిన అభివృద్ధి హౌస్‌కు అర్థం అవుతుంది॥ పంటల భీమా గురించి చివరకు నకిలీ మందులు, నకిలీ విత్తనాలు చట్టం సవరించేందుకు ఈ సెషన్ పూర్తయేలోపల ఆలోచిస్తారా? దానిని ఎప్పటిలోగా సవరిస్తారు॥ ఈ విషయాలు చెబితే మీకు దండాలు॥

శ్రీ వై॥ కిష్టారెడ్డి:— గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను॥ సాగునీటి సౌకర్యం లేక బావులపైన బోర్ల పైన ఆధారపడి వ్యవసాయం చేసుకొనే ప్రాంతాలలో గత రెండు సంవత్సరాల నుండి మన వ్యవసాయ శాఖ అధికారులు వరి సాగు చేయవద్దని మెట్ట పంటలు సాగు చేసుకోవాలని పెద్ద మొత్తంలో పుస్తకాలు, కరపత్రాలు అచ్చు వేస్తున్నారు॥ ఒక్క మండలానికి 10 స్ప్రింకర్స్ కావాలని ఉండగా ఈ సంవత్సరం 4, 5 మాత్రమే ఇచ్చారు॥ ఇక్కడ స్ప్రింకర్స్‌కు మంచి డిమాండ్ వున్నందున నిధులు కేటాయించాలని కోరుతున్నాను॥ మెట్ట పంటలు సాగు చేసుకోడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు ఇస్తారా?

శ్రీ యం॥శేషగిరిరావు (బాపట్ల):— మినిస్టరు గారు అన్ని విషయాలు చెబుతూ అసలు విషయం దాటవేశారు॥ ప్రధానమయిన విషయం ఏమిటంటే ఈ సంవత్సరం ప్యాడీ 37 శాతం ఎక్కువ వచ్చిందని అన్నారు॥ దీనివలన గత 15 రోజులలో దీని రేటు 25 శాతానికి పడిపోయింది॥ దీనికి కూడా మీరు చేస్తున్నారు॥ తక్కువ నుండి పండినపుడు ఎక్స్‌పోర్ట్ 8॥00 రా॥ ఇచ్చారు, ఈవాళ ఎక్స్‌పోర్టు ఎందుకు ఇవ్వడంలేదు॥ మీ దగ్గర ఎక్కువగా స్టాక్స్ వుండడానికి వీలు లేదు, మేము రు॥ 3॥50 లకే బియ్యం ఒక కిలోకు ఇస్తున్నాము, మీరు ధరలు తగ్గించాలి అని మినిస్టర్‌ను బెదిరించారు॥ రైతులకు గిట్టుబాటు ధర రాకుండా చేస్తే ప్యాడీ ఎక్కువగా వుండి కోస్తా జిల్లాలలో కాని, ఇతర జిల్లాలో కాని 25 శాతం ధర పడిపోయి వారు నానా ఇబ్బందులు పడుతున్నారు॥ అది మీ ప్రభుత్వం దృష్టికి వచ్చిందా లేదా॥ మీరు చాలా చక్కగా అన్ని వివరాలనూ ఇచ్చారు॥ 10 శాతం కన్నా లోన్స్ ఇవ్వడంలేదు॥ 90 శాతానికి మీరు తీసుకొంటోయే చర్యలు ఏమిటి॥ ఈ 20 శాతం సీడ్ అలాగే వుంది॥ మీరు ఇచ్చేలోన్స్‌ను ఏ విధంగా రైతులకు ఇవ్వబోతున్నారు? మీ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఏమిటి॥ సీడ్‌కు మీ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఏమిటి॥ మీటి అనర్థాల వల్ల రైతులు అన్యాయం అయిపోతున్నారు॥ రైతులకు వున్న డిఫెక్ట్స్ వల్ల సకాలంలో సరియైన విత్తనాలు లేక సకాలంలో లోన్స్ లేక పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక వున్న పంటను అమ్ముకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు॥ ఏ ప్రభుత్వం వచ్చినా ఏమీ చేయడంలేదు॥

క్రాప్ ఇన్స్యూరెన్స్ మీద మీ పాలసీ ఏమిటి॥ లోన్స్ మీద మీ పాలసీ ఏమిటి॥ విత్తనాల మీద మీ పాలసీ ఏమిటి? స్కామ్స్‌కు గురైన కోస్తా జిల్లాలలోని ప్రాంతాలను స్కామ్స్ ఫ్రీ ఏరియాగా డిక్లేర్ యేయించడంలో మీరు వైఫల్యం ఎందుకు చెందారు? మీ ప్రయత్నాలు ఏమిటి॥ వీటి అన్నిటి మీద ప్రభుత్వం యొక్క విధానాలను స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను॥

శ్రీ కె·విద్యాధరరావు:- అధ్యక్ష్, నేను సమాధానం హార్డ్ చేస్తాను అంటే హార్డ్ చేయవద్దు, కూర్చోమని వారే అన్నారు· వరంగల్లు గురించి సమాధానం చెబుతానంటే కూర్చోమని అన్నారు· వరంగల్లు జిల్లా గురించి ఏమి చేసారని రెడ్యనాయక్‌గారు, రాఘవ రెడ్డిగారు అడిగారు·· ··

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 10 నిమిసాలలో కంప్లీట్ చేయండి·

Sri K.Vidyadhar Rao:- No. I am sorry, I want one hour time to reply to the questions put by the various Hon'ble Members.

అధ్యక్ష్, ముఖ్యంగా 2, 3 ప్రధానాంశాలను ఇప్పుడు క్లారిఫికేషన్లలో అడిగారు· ఒకటి, రూరల్ ఇన్‌డెబిడ్‌నెస్ యాక్ట్· నేను స్పష్టంగా ఇందాకే మనవి చేసాను· This Government will bring it in this Session itself. If there are any legal hurdles in its process, atleast an Ordinance will be introduced very soon. లాస్ట్ టైమ్ మేము చర్చ అన్నాము కాని కమిట్ కాలేదు· This Government is committed to revive the Rural Indebtedness Act. There is no going back. Now, I am giving a clear cut commitment to this august House in this regard. ఈనాడు క్రాప్ ఇన్స్యూరెన్స్ గురించి కూడా చాలా మంది అడుగుతున్నారని అనుకున్నాను, వారు అడిగారు· నేను నా సమాధానంలో మిస్ అయ్యాను, చెప్పవలసిన బాధ్యత వుంది· కాంప్రిహెన్సివ్ క్రాప్ ఇన్స్యూరెన్స్ మండల స్థాయిలో యూనిట్‌గా, ఖరీఫ్‌లో 14 పంటలు, రబీలో 10 పంటలకు రు, 10,000/- లకు పరిమితం చేసి రుణాలను ఇవ్వడం మనం అమలు చేసాం· మీత్రులు చంద్రశేఖర్ రెడ్డిగారు చెప్పినట్లు ఎక్స్‌పెరిమెంటల్ క్రాప్ ఇన్‌సూరెన్స్ గత సంవత్సరం ప్రకాశం, మహబూబ్‌నగర్ జిల్లాలలో, గ్రామ స్థాయిలో స్మాల్ ఫార్మర్స్‌కు గవర్నమెంట్ ప్రీమియం పే చేసి రబీ క్రాప్‌కు అమలు చేయడం జరిగింది·

ఈనాడు కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసిన విధంగానే మాడిఫైడ్ ఇన్‌సూరెన్స్ స్కీమ్‌ను అన్ని పంటలకు village as a unit or else it will be left to the discretion of the state Government. అందరు రైతులకు లోన్‌తీసుకున్న వారికి తీసుకోనివారికీ కూడా ఇంప్లిమెంట్ చేయడానికి మాడిఫైడ్ ఇన్‌సూరెన్స్ స్కీమ్ అనే ప్రపోజల్ ప్యాకేజ్ తయారు చేసారు· రాష్ట్రప్రభుత్వం రేపు ఖరీఫ్ నుంచి ఇంప్లిమెంట్ చేయడానికి పర్మిషన్ ఇవ్వవలసిందిగాకూడా కేంద్రప్రభుత్వాన్ని కోరుతున్నది· దానికి ప్రీమియం కూడా రాష్ట్రప్రభుత్వమే నిర్ణయించాలని కూడా వారు ఆదేశించడం జరిగింది· గ్రామానికి, గ్రామానికి, జిల్లాకూ, జిల్లాకూ, పంటకూ, పంటకూ ప్రీమియంకు తేడా వచ్చే అవకాశం వుంది· ఆ రకంగా Modified insurance scheme to cover all the farmers and all the crops by treating the village as a unit or the Gram Panchayat as a unit. ఇంప్లిమెంట్ చేయడానికి రంగం సిద్ధమ్మైంది· In this

connection, we are awaiting the orders from the Government of India to implement the scheme from the next kharif season itself.

వరంగల్ విషయానికి డిటెయిల్డ్‌గా సమాధానం చెప్పాలి కాబట్టి, ఆ పత్తి రైతుల విషయానికి నేను మళ్ళీవస్తాను॥ పెద్దలు సాంబయ్యగారు మళ్ళీ అన్నారు॥ ఆయన దయచేసి వినాలి॥ 15,000 మెట్రిక్ టన్నులను కొంటామని అంటున్నారు విద్యాధరరావు గారు 5,00,000 పండేచోట ఈ 15,000 మె॥ట॥ సముద్రంలో నీటి బొట్టని అన్నారు॥ మేము బఫర్‌స్టాక్ కోసం పి॥డి॥ఎస్॥ద్వారా సప్లయి చేయడం కోసం కొంటామన్నాము కాని మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కోసం కొంటామని అనలేదు॥ మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కోసం మార్క్‌ఫెడ్, నాఫెడ్ వీల్స్ విషయంలో ఇంటర్‌ఫియర్ కావడానికి ముఖ్యమంత్రిగారు నాఫెడ్ వారితో మాట్లాడడానికి ఢిల్లీ వెళ్లడం జరిగింది॥ అక్కడ వారు మాట్లాడడం జరుగుతుంది॥ ఈవాళ మార్కెట్ ఇంటర్‌వెన్షన్, ఎం॥ఎస్॥పి॥, రైతుల ఖర్చులను బట్టి అన్ని సంబంధిత కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం జరుగుతోంది॥ దానిని ఆలోచించి, ఎప్పుడు ఇంటర్‌వేన్ అనాలి అనేదానికి సమయం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూస్తోంది॥ ఈనాడు మిర్చి ధరలు 3,200 లకు పడిపోయి, రు॥2,500, 2700 లకు కూడా వచ్చింది కాబట్టి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ అవసరమని కూడా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది॥ త్వరలో మార్కెట్‌లోకి నాఫెడ్ ద్వారా ఇంటర్‌వీన్ అవాలని ఆలోచిస్తోంది॥

కానీ సంబయ్యగారికి ఇక్కడ ఒక విషయం గుర్తు చేయదలచుకున్నాను॥ తాలు మిరపకాయలతోసహా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మేము కొనుగోలు చేస్తామని, 3 ప్రాంతాలలో కేంద్రాలను పెట్టామని అన్నారు॥ గౌరవనీయులైన కోట్ల విజయ భాస్కరరెడ్డి గారి అధ్వర్యంలో, 1993లో మార్క్‌ఫెడ్ 13,500 మెట్రిక్ టన్నులను మాత్రమే కొనుగోలు చేసింది॥ అది కూడా రు॥ 1,500/- క్వింటాల్‌కు॥ నాఫెడ్ 8,000 మె॥టన్నులు కొనుగోలు చేసింది, మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌కు॥ నేను బఫర్‌స్టాక్‌కు 15,000 మె॥టన్నులను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుందని అంటే, ఏమిటి ఇది, మేము మొత్తం కొనుగోలు చేసామని అన్నారు॥ ఇది వారి చరిత్ర॥

(కాంగ్రెసు సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

ఈనాడు వరంగల్లు గురించి ఒకటి చెప్పారు, డి॥ఎస్॥రెడ్డినాయక్‌గారు॥ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖకు సిఫార్సు చేసిన మేరకు అజిత్ కంపెనీ, నవరత్న, మోతీ, మాణిక్, అజిత్-2 విత్తనాలను కొనుగోలు చేసి నష్టపోయారని అన్నారు॥ నేను వివరాలను ఇచ్చే ముందు ఒకటి గౌరవ రెడ్డినాయక్‌గారి దృష్టికి తేసుకురాదలచుకున్నాను॥ వ్యవసాయ శాఖకు చెందిన ఏ అధికారి అయినా సరే, ప్రైవేటు కంపెనీల తరఫున సిఫార్సు చేసి కొనుగోలు చేసినట్లుగా రుజువు చేయగలిగినట్లయితే॥ I will not hesitate either to suspend or to dismiss the Government Officers in case they behaved or acted as the agents for the private companies.

అధ్యక్షా, ఇక్కడ వరంగల్లులో ...

(శ్రీ సిహెచ్.రాజిరెడ్డిచే అంతరాయం)

This is not correct. నీకు చెప్పింది వినే ఓపిక లేదు. నీకు వాస్తవాలను మాట్లాడడం చాతకాదు. వక్రీకరించి మాట్లాడతావు.

శ్రీ సిహెచ్.రాజిరెడ్డి:- విత్తనాల మీద ఒక ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీని వేసారు. వారు ఏమి చేసారో చెప్పండి.

Sri K.Vidyadhar Rao:- You should have patience to listen to me. మేము బుక్స్‌లో ఇచ్చింది ఒకటి, చదివేది ఒకటి, వినిపించేది ఒకటి, ప్రజల కళ్ళు కప్పాలని ఒకటి మాట్లాడితే నేనేమి చేయగలను? చెప్పేది వినండి, అప్పుడు మాట్లాడండి.

శ్రీ సిహెచ్.రాజిరెడ్డి:- వరంగల్ జిల్లాలో జరిగిన నష్టం గురించి ఇందులో ఏమీ వ్రాయలేదు. 1.25 లక్షల ఎకరాలలోని పంట గురించి ఎందుకు వ్రాయలేదు?

శ్రీ కె.విద్యాధరరావు:- ఏమీ చేతకాక ఎందుకు వ్రాయలేదని అంటున్నారు. పొగ్గున ఒకటుంటే మరొకటి చదివి వినిపించారు. అది ఎందుకు వ్రాయలేదు, ఇదెందుకు వ్రాయలేదంటే ఎట్లా? చెబితే వినే ఓపిక లేనపుడు అడిగే అధికారం ఎక్కడుంది? ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీని వేసింది రాష్ట్ర ప్రభుత్వంమేనని అన్నారు. ఫ్యాక్ట్‌ఫైండింగ్ కమిటీని జిల్లా కలక్టర్ వేయడం జరిగింది అందులో జి.ఎస్.కె. గాంధీ, ఐ.ఎ.ఎస్ ఛైర్మన్ మరియు జాయింట్ కలెక్టర్, వరంగల్, చలపతిరావ్, ఎల్.ఎల్.ఎమ్ కన్వీనర్ అండ్ జె.డి.అగ్రికల్చర్, వరంగల్ డా.ఎం.గోపీనాథ్, కాటన్ బ్రీడర్, ఎ.ఆర్.ఎస్.వరంగల్, పి.రామగోపాల్‌రావు, బి.ఎ.ఎల్.ఎల్.బి. అడ్వకేట్ శ్రీ పి.శివరావ్, బి.ఎస్.సి ఎల్.ఎల్.బి అడ్వకేట్ విజిలెన్స్ శాఖ మరియు రైతుల రిప్రజంటేటివ్‌లు ఉన్నారు. ఈ ఫ్యాక్ట్‌ఫైండింగ్ కమిటీ రిపోర్టుని సభలో పెట్టడానికి నాకభ్యంతరం లేదు. అందులో స్పష్టముగా చెప్పారు. No Government Officer recommeneded these varieties. ఈ కంపెనీల వారు కరపత్రాలలో చెప్పిన విధంగా దిగుబడి రాలేదు. రైతులు నష్టపోయారు తద్వారా రైతులు మోసపోయారని డ్యామేజీ వసూలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొంది. నన్ను పూర్తి చేయనీయండి. We have cancelled the licences of these companies. సాంబయ్యగారు మాట్లాడుతు సీడ్స్ యాక్ట్‌లో మొత్తం లొసుగులు ఉన్నాయనీ, అవక తవకలు జరుగుతున్నాయని చెప్పారు. పి.డి.యాక్ట్‌లో పెట్టి దోషులను శిక్షించాలనీ అన్నారు. మేము కేసులు పెట్టాము. విత్‌డ్రా చేయలేదు. పి.డి.యాక్ట్‌లో పెట్టాము. We wanted to go high handedly సోషల్ స్మగ్లింగా వచ్చినట్లయితే సమాజంలో సిగ్గుపడి, తల

8.10 రా.

వంచుకొని భవిష్యత్తులో ఇటువంటి పనులు చేయడనే ఉద్దేశ్యముతో చట్టములో ఆ అవకాశము ఉన్నా లేకపోయినా కలెక్టర్ ఆ చొరవ తీసుకున్నారు. అందుకని నేను కలెక్టర్‌ని ఈ సభా ముఖంగా అభినందిస్తున్నాను. యున్నెటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్‌లో వంద్రబాబునాయుడు కన్వీనర్‌గా ఉన్నారని, నేడు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి సపోర్ట్ చేస్తున్నారని శ్రీ సాంబయ్యగారు చెప్పారు. ఆ యాక్ట్‌కి ఎందుకు సవరణలు తేలేకపోయారని కూడా ఆయన ప్రశ్నించారు. ఈ దేశాన్ని 45 సంవత్సరాలు ఎవరు పరిపాలించారని అడుగుతున్నాను. రాష్ట్రాన్ని 37 సంవత్సరాలు ఎవరు పరిపాలించారని ప్రశ్నిస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:- కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఆత్మహత్యలు చేసుకోలేదు.

(అంతరాయం)

శ్రీ కె.విద్యాధరరావు:- పెద్దలు సాంబయ్యగారు మర్చిపోయారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది 1982 మార్చి నెలలో. 1983 జనవరిలో అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీకి 114 సంవత్సరాల చరిత్ర ఉందని ఎప్పుడు వారు చెపుతూ ఉంటారు. స్వాతంత్ర్యం తీసుకు వచ్చామని వారు చెపుతూ వుంటారు. కాదనడం లేదు. ఈ కాంగ్రెస్‌కి ఎంత బేధం ఉందో చెప్పక్కరలేదు. 40 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించి అనేక కంభకోణాలకు కారకులైన కాంగ్రెస్ పార్టీ ఈనాడు సీడ్ యాక్ట్‌ని మార్చలేదనీ మమ్మల్ని నిలదీస్తే మేమేమి సమాధానం చెపుతాము. ప్రవేశ పెట్టింది మీరు అనుమతిచ్చింది మీరు. మీరు మమ్మల్ని తప్పు పడితే ఎంతవరకు న్యాయమని అడుగుతున్నాను.

(అంతరాయం)

నన్ను కంప్లీట్ చేయనీయండి.

శ్రీ వి.జనార్ధన్‌రెడ్డి:- అధక్షా, ముద్దుకృష్ణమనాయుడు మాట్లాడుతారు మీరు మైక్ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అయనేమి మాట్లాడతారు?

(అంతరాయం)

శ్రీ కె·విద్యాధరరావు:– అధ్యక్షా, ముద్దుకృష్ణమనాయుడు ఇప్పుడే భోజనము చేసి వచ్చినట్లు వున్నారు· మేము ఇంకా భోజనము చేయలేదు· ఉదయం నుండి ఇక్కడే ఉన్నాము· వరంగల్‌లో సప్లయి చేసిన పిత్తనాలపై నాన్ నోటిఫైడ్ సీడ్ యాక్ట్ వర్తింపు కాదు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వము డైరెక్టుగా కన్‌స్యూమర్ కోర్టులో కేసులు ఫైల్ చేయడానికి మొత్తం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది· ఎం·ఆర్·ఓ· ఆఫీసుల్లో సెల్ ఓపెన్ చేశాము· కేసులు ఫైల్ చేయాలని చెప్పాము· వీటికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని చెప్పాము· రైతులను మోసము చేసారని కొంత మందిపై కేసులు పెట్టాము· అరెస్టులు చేశాము· వారు బెయిల్‌పై బయటకు వచ్చారు· ఎం·ఆర్·టి·పి· యాక్ట్ క్రింద రాష్ట్ర ప్రభుత్వం దాఖ వేసి రైతులకు రిలీఫ్ ఇవ్వడానికి అవకాశం లేదని రైతులకు కోర్టులో కేసులు వేయమని ప్రభుత్వం ఆర్థికంగా సహాయం అందించి కార్యక్రమాలు చెపట్టడం జరుగుతోంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ముద్దు కృష్ణమనాయుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటున్నారు·

శ్రీ కె·విద్యాధరరావు:– అధ్యక్షా, మీరు నన్ను సమాధానం చెప్పనివ్వాలి· ఏ బేసిస్‌పైన నన్ను కూర్చోమని అంటున్నారు I do not want to yield. I am not questioning the Hon'ble Chair. I would like to submit that I have not violated any rule.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:– అధ్యక్షా, కాంగ్రెస్ హయాంలో రైతులు ఆత్మహత్యలు చేసుకోలేదు·

(అంతరాయం)

శ్రీ డి·ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):– అధ్యక్షా, కల్తీ మందులు, పిత్తనాల గురించి చెపుతున్నారు· కేంద్రానికి వ్యాశామని అన్నారు· యున్నైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కేంద్రములో ఉన్నప్పుడు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మరియు వేణుగోపాలా చారిలు మంత్రి పదవులు నిర్వర్తించారు· 25 రాష్ట్రాలకు సంబంధించిన యాక్ట్ ఇది· ఏ రాష్ట్రములో ఏ కల్తీ మందులు, పిత్తనాలు లేవు· దాదాపు 5 వందల మంది రైతులు ఈ రాష్ట్రములో ఆత్మహత్యలు చేసుకొన్నారు· మరెక్కడా చేసుకోలేదు· 50 సంవత్సరాలు కాంగ్రెస్ వారు పరిపాలన చేశారని అన్నారు· కుంభకోణాలు చేశారని అన్నారు· అందులో చంద్రబాబునాయుడు 5 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు· ఇందిరాగాంధీ కాళ్లపై పడ్డారు· ఆమె ఫోటో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ టికెట్టుతో 1978వ సంవత్సరంలో గెలిచారు· కుంభకోణాలు జరిగి ఉంటే అందులో ఆయనకే బాధ్యత ఉంది· చంద్రబాబు నాయుడు రాజకీయాల్లోకి కాంగ్రెస్ పార్టీ నుండే వచ్చారు· తెలుగు దేశం పార్టీకి వెళ్లారు·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముద్దుకృష్ణమనాయుడు గారు మీరు కూర్చోండి. మీరు ఈ రకంగా మాట్లాడితే ఏది రికార్డులోకి పోదు॥ Muddukrishnama Naidu please take your seat. Nothing will go on records.

(అంతరాయం)

శ్రీ కె॥విద్యాధరరావు:- ముద్దుకృష్ణమనాయుడు మాట్లడడం ఎట్లా ఉందంటే...

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముద్దుకృష్ణమనాయుడు గారు మీరు కూర్చోండి॥

(అంతరాయం)

8॥20 రా॥ శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు:- కల్తీ విత్తనాలు రామ్మూర్తినాయుడు తీసుకుని అమ్మిస్తున్నాడు॥ అధ్యక్షా, అధ్యక్షా, ...

(అంతరాయం)

Mr. Deputy Speaker:- Muddukrishnama Naidu please take your seat.

(Interruptions)

Nothing will go oon records. What is your point.

శ్రీ కె॥విద్యాధరరావు:- సార్ వాళ్ళు ఎంత మాట్లాడినా మీరు అనుమతిస్తారు॥

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను మీకు కూడా అనుమతి యిచ్చాను॥

శ్రీ కె॥విద్యాధరరావు:- ఇది పెద్ద సబ్జెక్ట్ అండీ॥ డిమాండ్స్ మీద ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డిమాండ్స్‌మీద రెండు గంటల సేపు ఎవర్నైనా మాట్లాడతారా? ఎవర్నైనా మాట్లాడతారా?

(అంతరాయం)

శ్రీ కె·విద్యాధరరావు:- నేను రెండు నిమిషాలలో ముగిస్తాను· చంద్రశేఖర రెడ్డి గారు అడిగారు భూసార పరీక్షా కేంద్రాలు కొత్త వాటిని ఎప్పటిని ప్రారంభించారని· 54 కొత్త కేంద్రాలను ప్రారంభించడం జరిగింది· అలాగే వనపర్తి జిల్లాలో విత్తనాల పంపిణీ గురించి మీరు అనుమతిస్తారాని కూడా వారు అడిగారు· క్యాష్ అండ్ క్యారీ పద్ధతిలో ఎంతమంది ఏజెంట్స్ వచ్చినా సరే వాళ్లకు అనుమతి యివ్వడానికి మేము సిద్ధంగా వున్నాము· సొసైటీలన్నిటికీ కూడా అనుమతి యివ్వడం జరిగింది· ఇక విత్తనాల గురించి, ఇతర రాష్ట్రాల గురించి చెప్పారు···

అధ్యక్షా, నేను చెప్పేది ఒకటే, ·····

(అంతరాయం)

గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకోవడం ఎందుకు?

(అంతరాయం)

Mr. Deputy Speaker:- Otherwise, I will pass the demands and adjourn the House.

శ్రీ కె·విద్యాధరరావు:- మన ఎ·పి·సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషనుకు భారతదేశంలోనే ఇది బెస్ట్ సీడ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అని ఇండియన్ ఎకనమిక్ స్టడీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అండర్‌టేకింగ్ బహుమతిని యివ్వడం కూడా చేసింది· అదీ కాకుండా ప్రయివేటు ఏజన్సీలు ఎన్నో మన ఎ·పి·సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను గుర్తించడం జరిగింది· ఇకపోతే ····

(అంతరాయం)

వాళ్లకు చేయడం చేతకాదు· చేస్తున్నామని చెపితే కూడా వినడానికి ఓపికలేదు· ఒక్క మాట అధ్యక్షా, ఇప్పుడు ముద్దు కృష్ణమనాయుడు వాదించడం అన్నది "ఆపరేషన్ సక్సెస్, పేషంట్ డెడ్" లా వుంది· ఆయన చంద్రబాబు నాయుడి మీద ఆరోపణ చేయడం కాంగ్రెసు పార్టీ వారి అసమర్థతనే చూపుతుంది· వాళ్లు రైతులకు చేసిన ద్రోహం, రైతులను మోసిన తీరు కప్పిపుచ్చుకోవడానికి సాధ్యపడదని, ప్రజలు మోసపోరని తెలుపుతూ, నాకు మీరు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి:- మేము ప్రొటెస్ట్ చేస్తాము·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దేనికి వాకౌట్ చేస్తారు? ఎందుకు?

(అధికార పక్ష సభ్యులంతా తమ తమ స్థానాలలో నిలబడ్డారు)

(అంతరాయం)

శ్రీ పి॥జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, వ్యవసాయ మంత్రిగారు రిప్లయ్ ఇచ్చింది అంతా అవాస్తవం॥ ఈరోజు రైతులు రాష్ట్రంలో ఆత్మహత్యలకు గురి అవుతున్నారు॥ గత సంవత్సరం ఆత్మహత్యలకు గురి అయ్యారు॥ అలా ఆత్మహత్యలకు పాల్పడిన కుటుంబాల వారికి నగదుమందికే కాంపెన్‌సేషన్ యివ్వడం జరిగింది॥ ఏవరైతే పచ్చ చొక్కాలు వేసుకున్నారో అలాంటి వారికి యిచ్చారు॥ వేరే వారికి యివ్వలేదు॥ అంతేకాకుండా ఈ మధ్య 80 మంది రైతులు ఆత్మహత్యలకు గురి అయ్యారు॥ వారికి కాంపెన్‌సేషన్ యివ్వలేదు॥ ఈరోజు మిర్చిరైతులు ప్రొత్సాహకులు అంతా గిట్టుబాటు ధరలేక ధర్నాలు, నిరాహారదీక్షలు చేస్తున్నారు॥ రైతుబజారులని మీరంటున్నారు॥ ఈరైతు బజారులన్నీ ఒక పెద్ద డ్రామా॥ మధ్య దళారులే దీని వల్ల బాగుపడుతున్నారు॥ రైతులకు న్యాయం జరగడంలేదు॥ నేను నువది చేసేదేమంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు అసమర్థత కలిగిన వారని మనవి చేస్తున్నాను॥ వీరు కల్తీ మందులు అమ్మేవారిని పట్టుకోలేకపోయారు॥ కల్తీ విత్తనాలు అమ్మడానిని నిరోధించలేకపోయారు॥ ఆ డీలర్స్‌తో ఈ వ్యవసాయ మంత్రిగారికి సంబంధాలున్నాయని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను॥ ఈరోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఈ నాలుగు సంవత్సరాలలో ఏలేరు కుంభకోణం, కాకినాడ పోర్టు కుంభకోణం, స్టాంపుల కుంభకోణం, దొంగసారా, దొంగ బ్యాంది, డి॥ఎ॥ స్కాగ్లింగ్, దొంగ కంపు, దొంగ టెండర్స్, దొంగనోట్లు, ఇన్ని కుంభకోణాలలో ఈరోజు, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఇరుక్కొని వున్నారు॥ వీరు అవినీతిపరులు॥ ఈరోజు వీరు చేసే పనులవల్ల రైతులు ఆత్మహత్యలకు గురి అవుతున్నారు॥ కనుక ఈ అసమర్థ ప్రభుత్వం ఒక్క నిమిషం కూడా అధికారంలో ఉండడానికి వీలులేదనీ, దీనికి అర్హత లేదని చెపుతూ, మేము వాకౌట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నామని తెలియజేస్తున్నాను॥

(అంతరాయం)

(At this stage the Hon'ble Members belonging to Congress Party rushed to the well of the House)

ఊరు ఊరు తిరిగి వారికృష్ణ ప్రచారం చేస్తున్నారు॥ వీరికి అర్హత లేదని అతనంటున్నాడు॥ వీళ్ళు ప్రజలలోకి వెళ్ళలేరు॥ వీళ్ళకి చేతకాదని తమద్వారా మనవి చేస్తున్నాను॥ వీళ్ళు రైతులకు, రైతుకూలీలకు వ్యతిరేకమని కూడా తెలియజేస్తున్నాను॥

(అంతరాయం)

శ్రీ ఎ·మాధవరెడ్డి:- వాళ్ళు మాట్లాడే మాటలేమిటండీ? దొంలు, దోపిడీదారులు వాళ్ళు· యూరియా దొంగలు వాళ్ళు· అవినీతిపరులు వాళ్ళు· అవిధంగా దోపిడీలు, అవినీతికిపనులు చేసి ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంది· జైలుపాలయ్యారు వాళ్ళు· ఇలాంటి వారికి మాట్లాడే నైతిక హక్కు లేదు· వంద సంవత్సరాల చరిత్ర అంటున్నారు· యూరియా దొంగలు మీరు ఈ రాష్ట్రాన్ని దోచుకుని తిన్నారు· మీకు మాట్లాడటానికి సిగ్గు లేదు· అడ్డెకు తెమ్మకుని అతని చేత మాట్లాడిస్తున్నారు· మీకు సిగ్గుకూడాలేదు· 10 సంవత్సరాల పాటు మిమ్మలను తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిన ముద్దు కృష్ణమ నాయుడుని ఈరోజు మాట్లాడటానికి పెట్టుకున్నారు· మీకు గతిలేదు· గతిలేక ఆయన చేత మాట్లాడిస్తున్నారు· కూలికి పోయాడతను·

(అంతరాయం)

**DEMAND No. XXXI - AGRICULTURE**

Mr. Deputy Speaker:- The question is:

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

A.P. Agriculture Indeotedness Relief Act of 7/77 ను 1989 తర్వాత ఎక్స్‌టెండ్ చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

రైతు బజార్లలో నకిలీ రైతులు కూరగాయలు విక్రయిస్తున్న దానిని అరికట్టనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

రాష్ట్రంలో పత్తి రైతుల ఆత్మహత్యలను అరికట్టనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

రైతు బజార్లలో కనీస సదుపాయాలు కూడా ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Re.100/-

రాష్ట్రంలో నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులను అరికట్టమని పిదేప పర్యాయములు కోరినను ఇంతవరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Re.100/-

రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి చెందిన అన్ని రకాల ఎరువులు, పురుగుమందులను బ్లాక్ మార్కెటులో ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని వెంటనే అరికట్టి మని కోరినను ఇంతవరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 325,89,98,000/- for Agriculture by Re.100/-

నల్గొండ పట్టణంలో బయలాజికల్ ల్యాబ్ నిర్మించి సంవత్సరం అయిన నేటికి లాబ్‌కు అవసరమైన ఎక్యూప్‌మెంట్ సమకూర్చడంలో నిబ్బందిని నియమించక రైతులకు ఇబ్బంది జరుగుతున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs 325,89,98,000/- for Agriculture by Re.100/-

రాష్ట్రంలో పత్తి రైతులు కల్తీ పురుగు మందుల వలన పంట నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న కల్తీ పురుగు మందులు అరికట్టికపోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Re.100/-

రాష్ట్రంలో 1998-99 సంవత్సరము ప్రభుత్వ వ్యవసాయ విధానంలో ప్రతి మండలంలో 5 కేంద్రాలలో ప్రదర్శనా క్షేత్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పి దానిని అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Re.100/-

నల్గొండ జిల్లాలోని నల్గొండ మండలంలోని వలసాగర్ పథకం అమలు చేయడంలో రైతులకు ఇవ్వవలసిన ఎరువులు ఇవ్వకుండా అధికారులు కాజేసిన నేటికి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

వ్యవసాయ మార్కెట్ కమిటీలు తమ పార్శ్వవారికి ఉపాధి అవకాశాలు కల్పించేవిగా ఉంటూ రైతులకు గిట్టుబాటు ధరలు, సరియైన తూకం, నగదు డబ్బులు ఇప్పించవలసిన బాధ్యతను నిర్వహించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

జనగామ వ్యవసాయ మార్కెట్టులో భూమి ఖరీదు చేసిన దానిలో లక్ష రూపాయలు కుంభకోణం జరిగినా చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

జనగామ వ్యవసాయ మార్కెటులో కమిటీ చిన్నదైనా కమిటీ అధ్యక్షులు రైతుల సొమ్మును ప్రతి నెల రూ.13/- వేల వరకు వాడుకుంటున్నం (అక్రమంలో) దుకు నిరసనగా.

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెటు కమిటీలలో అక్రమంగా రైతుల శిక్షణ పేరుతో ఖర్చు చేస్తున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

జనగామ, వరంగల్ తదితర వ్యవసాయ మార్కెటు కమిటీలలో రైతులను మోసం చేస్తూ ఎక్కువ కమీషన్ వసూలు చేస్తున్న చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

జనగామ వరంగల్ వ్యవసాయ మార్కెటు కమిటీలో వ్యాపారులు కమ్మక్కై ధరలు తగ్గిస్తూ అదే విధంగా మార్కెటులో రైతులను మోసం చేస్తున్న పట్టించుకోనందుకు నిరసనగా. అక్రమ తూకాలను అరికట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

జనగామ వ్యవసాయ మార్కెటు కమిటీలో పనులు సక్రమంగా జరగకుండానే నిధులు విడుదల చేసినదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

వరంగల్ జిల్లాలో నకిలీ విత్తనాలవల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

రాష్ట్రంలో వ్యవసాయ శాఖ నకిలీ విత్తనాలు, మందులు అమ్ముతున్న విత్తనాల మందుల చట్టాలకు సవరణ తీసుకురానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

నల్గొండ జిల్లాలో భారీగా కురిసిన వర్షాలవల్ల పంట నష్టపోయిన ప్రతి రైతులు అందరికీ నష్టపరిహారం చెల్లించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

నల్గొండ జిల్లాలో పత్తికొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

కోల్డ్‌స్టోరేజ్ ఫ్లెర్ యాక్సిడెంటు సందర్భంగా నాతో సహా కొంతమంది రైతు నాయకులపై కేసులు బనాయించినందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపట్నం నియోజకవర్గములోని రైతులకు స్పేయర్స్, పవర్‌స్ప్రేయర్స్ సరఫరా చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపట్నంల నియోజకవర్గములో రైతులకు స్ప్రేరకర్స్ మంజూరీ చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి పంటలభీమా పథకాల్ని అమలు చేయబడుటలేనందుకు ఎరువులు క్రిమి సంహారక మందులు విత్తనాలు నకిలీ సరఫరా చేయుచున్న వ్యక్తులకు, సంస్థలకు కఠినశిక్ష విధించ బడుటలేనందులకు అదేవిధంగా ఎరువుల ధరలు క్రిమిసంహారక మందులు ధరలు పెరిగినందులకు నిరసనగా·

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

ఆంధ్రప్రదేశ్‌లో చిన్న సన్న కారురైతులు అతివృష్టి అనావృష్టివలన నష్టపోయిన వారందరికీ అప్పుల రద్దు చట్టము అమలుచేయబడుటలేనందులకు అదేవిధంగా పండిన పంటలకు గిట్టుబాటు ధరలు మండే ప్రభుత్వం నిర్ణయించబడుట లేనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

రాష్ట్రములో వందలాది ప్రతి రైతులు ఆత్మహత్యలు చేసుకున్న ప్రభుత్వం పట్టించు కోనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.325,89,98,000/- Agriculture by Rs.100/-

రాష్ట్రంలో నానిరకాల విత్తనాలు అమ్ముచున్న ప్రభుత్వాధికారులు వ్యాపారస్థులతో కలిసి అనేక అవకతవకలకు పాల్పుచుకున్నందుకు నిరసనగా·

To reduce the allotmeqt of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

రైతులకు చెరకు, మిర్చి, పసుపు, ధాన్యం మొదలగు పంటలకు గిట్టుబాటు ధరలు ఇప్పించడంలో విఫలమైనందుకు నిరసనగా॥

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

For not providing sufficient subsidy for fertilisers.

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

వ్యవసాయాభివృద్ధికి కావలసిన పనరులు విర్వాటు చేయడంలో కల్తీ విత్తనాలు, కల్తీ క్రిమినంహారక మందులను అరికట్టలేనందుకు నిరసనగా॥

To reduce the allotment of Rs.325,89,98,000/- for Agriculture by Rs.100/-

మార్కెట్ యార్డులలో అధికారుల అవినీతి కారణంగా రైతులకు విపరీతమైన నష్టం జరుగుట గురించి నిరసనగా॥

DEMAND No. XXXII - ANIMAL HUSBANDRY & DAIRY DEVELOPMENT

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్ మరియు కరీంనగర్ జిల్లాల్లో 8వ, 9వ విడత బన్మభూమి కార్యక్రమాల్లో గొర్రెలలో నట్టల నివారణకు ప్రభుత్వం సరఫరా చేసిన మందులు కల్తీవి అవడంవల్ల గొర్రెలు ఎక్కువగా మృతిచెందుతున్నాయని గొర్రెల కాపరులు ప్రభుత్వానికి విన్నవించుకున్న, ఇప్పటికే దానిపై ఎలాంటి చర్య తీసుకోనందుకు నిరసనగా॥

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

రాష్ట్రంలో 1998-99లో 8 లక్షల గొర్రెలు, మేకలు, బ్లూటింగ్ మరియు ఫుట్ అండ్ మౌత్ (గాలి కుంటు వ్యాధి) జబ్బులో మృతి చెందాయి॥ గొర్రెలు, మేకలు మృతి చెంది నష్టపోయిన గొర్రెల కాపరులకు నష్టపరిహారం ఇవ్వనందుకు నిరసనగా॥

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

గొర్రెలకాపరులకు గొర్రెలకాపరుల పెంపకందార్ల సహకారసంఘాల ద్వారా ఋణ సౌకర్యం కల్పించమని ప్రభుత్వాన్ని అనేక మార్లు కోరినప్పటికీ, వారికి ఋణాలు మంజూరి చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

1975వ సంవత్సరం నుండి విజయవాడలోని గన్నవరం బేకన్ ఫ్యాక్టరీలో క్యాజువల్ లేబరర్స్‌లో పనిచేస్తున్న 58 మంది కార్మికులను రెగ్యులర్‌నైజ్ చేస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జి·ఒ·ఎమ్·ఎస్·నెం·680, తేదీ 14-8-1989 (ఫుడ్ అండ్ అగ్రికల్చర్ డెప్టీ/11) డిపార్ట్‌మెంటుని మరియు హైకోర్టు మధ్యంతర తీర్పు డబ్ల్యు·పి·ఎమ్·పి నెం·14232/96 డబ్ల్యు·పి·ఎమ్ నెం·14232, తేదీ 1996, డబ్ల్యు·పి·ఎమ్·సి·1271/97 లను అమలు పరచనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

ప్రభుత్వ బంజరు భూములను గొర్రెలకాపరుల సంఘాలకు కేటాయిస్తూ ప్రభుత్వము ఇచ్చిన జి·ఒ·ఎ·ఎస్·నెం·550 (రెవిన్యూ డిపార్ట్‌మెంటు)ని అమలు పరచనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

ఆదిలాబాదు, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాలలో ఇటీవల సంభవించిన వడగండ్ల వాన, గాలిదుమారమునకు మృతి చెందిన గొర్రెలు, మేకలకు గాను నష్టపరిహారం గొర్రెల పెంపకందార్లకు ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

ఆచంట మండలం ఎ·వేమవరం గ్రామంలోని పశువుల ఆసుపత్రిలో డాక్టరు చాలా సంవత్సరముల నుండి లేనందుకు వెంటనే వేయమని కోరినను ఇంతవరకు వేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

ఆచంట మండలము వల్లూరు గ్రామంలో వెటర్నరీ ఆసుపత్రి డాక్టరు, కాంపౌండర్ చాలా కాలం నుండి లేనందున వెంటనే డాక్టరు, కాంపౌండర్‌ను వేయమని వివిధ పర్యాయములు కోరినను ఇంతవరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD

నల్గొండ అసెంబ్లీ నియోజక వర్గంలోని డి.ఎడవల్లి, పనిపాకు, బి.వెల్లెలు గ్రామంలో పశువైద్యశాలలు ఏర్పాటు చేయకుండా నల్లగొండ నియోజకవర్గంలోని పశు వైద్యశాలలను ఇతర ప్రాంతాలకు తరలించి రైతులకు నష్టం చేయుచున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఏజ్జూరు, అప్పాజీపేట, తొర్రంపల్లి గ్రామాలలోని పశువైద్యశాలలకు అవసరమైన కంటెయినర్, బ్రీవీస్ కొనుగోలుచేయుటకు నిధులు మంజూరు అయి ఎందుకొని అయినా కొనుగోలు చేయక రైతులకు ఇబ్బంది జరుగుచున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

నల్గొండ జిల్లా మిడ్జీయాల మిల్క్ చిల్లింగ్ సెంటర్ పరిధిలో బాడుకుంట గ్రామం పాడి రైతుల పాలనొస్సీ కావాలని కోరుచున్నారు. వారికి సొసైటీ ఏర్పాటు చేయుటలో ఆలస్యం జరుగుతున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

విజయవాడ మిల్క్ ప్రొడక్ట్స్‌లో కార్మికులకు చెల్లించవలసిన సదుపాయాలను నిలిపించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

విజయవాడ నగరంలో ఆధునిక కబేళా నిర్మాణానికై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.75 లక్షల గ్రాంటుని విజయవాడ నగరపాలక సంస్థకు విడుదల చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

విజయవాడ పాతబస్తీలో వెటర్నరీ డిస్పెన్సరీ నెలకొల్పనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

వ్యయము చర్చకు

గన్నవరంలోనే ఎన్.టి.ఆర్ వెటర్నరీ కళాశాల భవన నిర్మాణాలకు రిగెన్ని నిధులు కేటాయించనుంటలకు నిరసనగా.

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

విజయవాడ మిలక్ప్యాకెక్కు అధికారుల, ఉద్యోగులకొరకునేలో మహిళల సౌకర్యార్థం కుట్టు శిక్షణకేంద్రం ఏర్పాటు చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

పేద, దళితమహిళలకు, డ్వాక్రామహిళలకు స్వయం లోను గేదలను కూడా యిప్పించ వందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

నల్గొండ జిల్లా మేరియాలగూడా నియోజకవర్గపరిధిలో గల జిన్నపేరపుగూడెం, కొండపురం, వేలుదండ, గ్రామలలో పశువుల ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

నల్గొండ జిల్లా నేరేడుచర్ల మండలములోగల దర్శించర్ల గ్రామములో వెటర్నరీ డాక్టరును నియమించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహీంపట్నంలోని నియోజకవర్గంలోని పశువైద్యశాలలో కాంపౌండర్ల కొరత తీర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పశువైద్యశాలకు మందులు సరఫరా చేయనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

రాష్ట్రంలో పశువైద్యశాలలో డాక్టర్ల కొరత తీర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని చెన్నూరు, బాదలబండ, వెదిసీతారాం, బాణాపూర్, సుబ్బాగ్ గ్రామాల్లో పశువైద్యశాలలు నిర్మించుతామని మీమీ ఇష్ట్ర ఇవ్వలు వరచనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

ఇందుర్తి నియోజకవర్గంలోని 1॰ నవాబుపేటలో, 2॰ అన్నాపూజిపెల్లి, జంగపల్లి సెంటర్ క్రాస్‌రోడ్డు వద్ద, 3॰ మొగిలిపాలేంలో మూతన సబ్‌సెంటర్ల మరమ్మతు చేయనందుకు, అదే విధంగా బొమ్మనపల్లిలో కల ఆర్॰యూ॰ యూ సబ్‌సెంటర్‌ను రిపేర్ చేయమని 10 సం॰లుగా కోరుతున్నా చేయనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

ఇందుర్తి నియోజకవర్గంలోని మెట్టప్రాంతాలలో యాదవులకు అదనపు పెట్టకం కింద గొర్రెల యూనిట్లు మంజూరు చేయనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

పాల ఉత్పత్తిదారులకు సరయిన ధరలు ఇప్పటిలో ఎ॰పి॰డి॰డి॰సి॰ వారు విఫలమైనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

పశువైద్యశాలలో సరియైన సిబ్బంది, పరికరాలు, మందులు లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

ఎ.పి.డి.డి.సి వారు ఉత్పత్తిదారులకు అనేక విధములుగా ఇబ్బందులకు గురి చేస్తూ తద్వారా ప్రయివేటు సంస్థలను ప్రోత్సహించుటకు నిరసనగా.

To reduce the allotment of Rs. 149,36,11,000/- for AH&DD by Rs.100/-

రాష్ట్ర పాడిపరిశ్రమ శాఖలలో అవినీతిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం కావడం గురించి నిరసనగా.

## DEMAND NO. XXXIII FISHERIES

To reduce the allotment of Rs.23,94,01,000/- for Fisheries by Rs.100/-

ఆవంట నియోజకవర్గంలోని మత్స్యకారులకు వలలు, నావలు, లోనులు ద్వారా మంజూరే చేయాలని వివిధ పర్యాయములు కోరినను ఇంతవరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.23,94,01,000/- for Fisheries by Rs.100/-

ఆవంట నియోజకవర్గంలోని మత్స్యకారులకు గృహాలు మంజూరు చేయాలని వివిధ పర్యాయములు కోరినను ఇంతవరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.23,94,01,000/- for Fisheries by Rs.100/-

నల్గొండ జిల్లాలోని జంగారెడ్డిగూడెం, పెద్దసూరారం మత్స్యకార్మికులు మత్స్య సహకార సంఘం ఏర్పాటు చేయమని కోరుచున్నారు. వారికి సొసైటీ ఏర్పాటు చేయడంలో జరుగుచున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.23,94,01,000/- for Fisheries by Rs.100/-

నల్గొండ జిల్లాలో మత్స్య సహకార సంఘాలలో బోగస్ సభ్యత్వం తొలగించడంలో అధికారులు తగు చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.23,94,01,000/- for Fisheries by Rs.100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరం మండలము, కొంగరరావిర్యాల గ్రామ మత్స్య కార్మికులకు ఇండ్ల నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.23,94,01,000/- for Fisheries by Rs.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూరి మండలం రాచలూర్‌గ్రామ మత్స్యకారులకు ఇండ్లు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.23,94,01,000/- for Fisheries by Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపట్న మండల కేంద్రములో ఉన్న మత్స్యకారులకు ఇండ్ల నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.23,94,01,000/- for Fisheries by Rs.100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరమండలం కేంద్రములో ఉన్న మత్స్యకారులకు ఇండ్ల నిర్మాణం చేపట్టనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.23,94,01,000/- for Fisheries by Rs.100/-

నల్గొండ జిల్లాలో మత్స్యకార్మిక సంఘాలలో బోగస్ సభ్యులు చాలా మంది ఉన్నారు. వారిని తొలగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.23,94,01,000/- for Fisheries by Rs.100/-

ఇందుర్తి నియోజకవర్గంలోని మత్స్యపరిశ్రామాభివృద్ధికి గ్రామాలలో కల మత్స్య కార్మికుల సంఖ్య క్రమం భూములు కొనివ్వి, చెరువులు తవ్వించి మత్స్య చేపపిల్లల పెంపకముపై గ్రాంటు మంజూరు చేయబడనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.23,94,01,000/- for Fisheries by Rs.100/-

జిల్లా స్థాయిలో మత్స్య సహకార సంఘాలు ఏర్పాటు చేయనందుకు నిరసనగా॥

To reduce the allotment of Rs.23,94,01,000/- for Fisheries by Rs.100/-

రాష్ట్రములో మత్స్యకారులకు సరియైన గృహనిర్మాణాలు చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.23,94,01,000/- for Fisheries by Rs.100/-

మత్స్యకారులకు సరియైన ఆర్థిక సహాయం అందించనందుకు నిరసనగా॥

DEMAND No. XXXIV FORESTS

To reduce the allotment of Rs. 212,27,95,000/- for Forests by Rs.100/-

నల్గొండ జిల్లాలో డిఫారెస్ట్ భూములు ఫారెస్ట్‌గా మార్చడంలో స్పష్టత్వం పథకాలు తయారు చేసి అమలు చేయనందుకు నిరసనగా॥

To reduce the allotment of Rs. 212,27,95,000/- for Forests by Rs.100/-

రాష్ట్రంలో వనసంరక్షణ పథకాన్ని సక్రమంగా అమలు జరపనందుకు, వి॥ఎస్॥ఎస్ లకు నిధులు కేటాయించనందుకు నిరసనగా॥

To reduce the allotment of Rs. 212,27,95,000/- for Forests by Rs.100/-

కృష్ణాజిల్లాలో వ్యవసాయకార్మికులు, పేద గిరిజనులు, దళితులపై ఫారెస్ట్ శాఖ వారు అక్రమంగా బనాయించిన కేసులను రద్దుచేయనందుకు నిరసనగా॥

To reduce the allotment of Rs 212,27,95,000/- for Forests by Rs.100/-

కృష్ణా జిల్లాలో అవినీతి చర్యలద్వారా సస్పెండ్ అయిన డి॥ఎఫ్॥ఓ॥ను విచారణ పూర్తికాకుండానే అదే స్థానంలో తిరిగి నియమించిన చర్యకు నిరసనగా॥

To reduce the allotment of Rs. 212,27,95,000/- for Forests by Rs.100/-

కృష్ణాజిల్లా రంగాపురంలో ఆటవీసంచర కోతులుండుట్చే వారికి బహిరంగముగా సహాయం చేసిన అవినీతి అటవీ అధికారులపై చర్యలు వేహ్మ్నారంభలకు నిరసనగా.

To reduce the allotment of Rs. 212,27,95,000/- for Forests by Rs.100/-

రంగారెడ్డిజిల్లా మేడ్చల్ తాలుకా రూడారం గ్రామంలో రెవిన్యూభూమి 251, 252, 253, సర్వే నెంబర్లలో సుమారు 300 ఎకరాల భూమి ఆక్రమించి, భూమిలేని పేదలకు భూసిని ఈనాటికి దక్కకుండా చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 212,27,95,000/- for Forests by Rs.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూరు మండలం ఆకుల మైలారం గ్రామంలో 1978 సంవత్సరంలో పేదలకు పట్టాలు ఇచ్చిన సాగుచేయనీయక ఆటంకం కలిగిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 212,27,95,000/- for Forests by Rs.100/-

రంగారెడ్డిజిల్లా మేడ్చల్ యాడారం గ్రామంలో సర్వే నెంబరు 251, 252, 253 గల రెనిన్యూ భూమిని ఆక్రమించి ఆ గ్రామ పేద ప్రజలకు ఆటంకం కలిగిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 212,27,95,000/- for Forests by Rs.100/-

రంగారెడ్డిజిల్లా మంచాలమండలము తాళ్లపల్లి గూడెం గ్రామంలో 84 సర్వే నెంబరు ఎకరాలు 420, భూమిని సర్వే చేయక రెవిన్యూ వారికి అప్పగించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 212,27,95,000/- for Forests by Rs.100/-

కోపాతమండలం, విగురుమామిడి మండలాలలో రోళ్ళు కొట్టుకొని బ్రతికే వొడ్డెర వాండ్లను అటవీశాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు బండరాళ్ళు కొట్టకుండా వాళ్ళ గన్నులు వగ్నేరా పరికరాలు గుంజుకొని ఇబ్బందులు పెట్టడం జిల్లా కలెక్టరుకు చెప్పిన ఈనాటికి పరిష్కారము చేయబడుటనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 212,27,95,000/- for Forests by Rs.100/-

రాష్ట్రంలో తగిన సంఖ్యలో వనసంరక్షణ సమితులను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 212,27,95,000/- for Forests by Rs.100/-

రాష్ట్రంలో టేకు, ఎర్ర చందనం, కలప, వెదురు, మొదలగు వాటిని అక్రమంగా నరికి స్మగ్లింగ్ చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 212,27,95,000/- for Forests by Rs.100/-

అటవీశాఖలో అవినీతి పెరిగిపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 212,27,95,000/- for Forests by Rs.100/-

ఖమ్మం జిల్లా అడవులనుండి కోట్లాడి రూపాయలు టేకు మరియు వెదురు అక్రమ రవాణాను అదుపుచేయనందుకు నిరసనగా.

## DEMAND NO. XXXV COOPERATION

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

కడప సహకార చెక్కర కర్మాగార పునరుద్ధరణకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు గైకొననందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

రాజమండ్రి సహకార నూలు మిల్లు కార్మికులు, సిబ్బంది మొత్తం 759 మంది స్వచ్ఛంద పదవీ విరమణ పథకం (వి.ఆర్.ఎస్) క్రింద పెట్టుకొన్న దరఖాస్తులను ప్రభుత్వం కాలయాపన చేసి కార్మికులను ఇబ్బందులపాలు చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

రాష్ట్రంలోని 1760 ప్రాయిమరీ అగ్రికల్చర్‌లో వ్యవసాయ పరపతి సంఘాలలో పని చేస్తున్న 17 వేల మంది ఉద్యోగుల సమస్యలను పరిష్కరించనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

పశ్చిమ గోదావరి జిల్లా సెంట్రల్ సహకార బ్యాంక్ ఏలూరులో మేనేజర్ల పోస్టులకు ప్రమోషన్ ఇచ్చే నిమిత్తం ప్రభుత్వ నిబంధనలు అనుసరించకుండా సెలెక్షన్ కమిటీకి తెలియజేయకుండా జనరల్ మేనేజర్ ఆగడాలను అరికట్టనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

పశ్చిమ గోదావరి సెంట్రల్ సహకార బ్యాంక్ ఏలూరులో పెయిడ్ సెక్రటరీస్‌కు ప్రమోషన్ ఇవ్వవలసి ఉండగా అవకతవకలు చేసి సీనియారిటీ లేకుండా ఎస్॰సి॰, ఎస్॰టి॰ రిజర్వేషన్లు అమలు చేయనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

కోడూరు మండలం పండిత విల్లూరు గ్రామము సహకార సొసైటీలో లోనులు మంజూరు విషయంలో అవకతకవలు జరిగినట్లుగా తేలినను పెయిడ్ సెక్రటరీపై ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

ఆచంటమృత్యుంజయ సహకార రూరల్ బ్యాంకులో జరిగిన అవినీతికి సంబంధించి 51 ఎంక్వయిరీ వేసినను, యింతవరకు ఎవరివద్దనుండి రికవరీ చేయనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

ఆచంట గ్రామములోని ఉన్న మృత్యుంజయ సహకార బ్యాంకులో జరిగిన అవినీతి 51 ఎంక్వయిరీ జరిగినప్పటికీ ఇంతవరకు అవినీతి చేసిన వారివద్దనుండి రికవరీ చేయనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

రాష్ట్ర సహకార బ్యాంకులోని నిబంధనలకు వీరుద్ధంగా గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకులో అధిక సొమ్ములు పెట్టి బ్యాంకు భద్రతకు భంగంకలుగుచున్న దానిపై తగు చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

రంగారెడ్డి జిల్లా డిసిసి బ్యాంకులో దుర్వినియోగం చేసిన్ బ్యాంకుకు నష్టం కలిగిస్తున్న వారిపై చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

రంగారెడ్డిజిల్లా డిసిసి బ్యాంకులో దీర్ఘకాలిక రుణములు రైతులకు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహీంపట్నం నియోజకవర్గములో ప్రాథమిక సహకార సంఘాల పెయిడ్ సెక్రటరీల పనివిధానములో మార్పు తీసుకొని రానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

విజయవాడ నగరంలో సహకార శాఖకు స్వంత భవన నిర్మాణానికి చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

విజయవాడ గాంధీ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ బ్రాంచీని ముత్యాలంపాడులో ఏర్పాటు చేయనందులకు, దుర్గా కోఆపరేటివ్ బ్యాంక్ సేవలను అయోధ్యనగర్ వెపునకు విస్తరించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

ఖమ్మం జిల్లా కల్లూరిగూడెం (కూసుమంచి) నియోజకవర్గంలో జరిగిన అవకతవకలకు బాధ్యులైన అధికారులపైన చర్య తీసుకుంటామని హామీ ఇచ్చి నెరవేర్చనందుకు నిరసనగా·

సుబ్లేడు, నాదేపల్లి నియోజకవర్గంలో అవకతవకలపైన చర్య తీసుకుంటామని హామీ ఇచ్చి నెరవేర్చనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

అన్ని ప్రాథమిక సహకార సంఘాలలో బినామి పేర్లతో వ్యవహారాలపై దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకోనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

నిబంధనలకు వ్యతిరేకంగా కోఆపరేటివ్ బ్యాంకులు ఏర్పాటు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

రాష్ట్రంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకులలో రుణాలు ఇవ్వటంలో పేద రైతులకు సరియైన ప్రాధాన్యత ఇవ్వకపోవడం వలన పేద రైతులు పట్టి వ్యాపారుల మీద తిరిగి అధిక వడ్డీతో నష్టపోతున్నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 83,05,95,000/- for Cooperation by Rs.100/-

ప్రజలకు ఇచ్చిన అప్పులు వసూలు చేయటంలో అధికారుల నిర్లక్ష్యం వైఖరికి నిరసనగా·

## DEMAND No. XLVII CIVIL SUPPLIES ADMINISTRATION

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

పేద వర్గాల వారికి కిరోసిన్ కోటా తగ్గింపు మరియు సక్రమంగా సరఫరా చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

అర్హులైన వారికి తెల్లకార్డులు యివ్వకుండా అధికారులు దళారీలతో కుమ్మక్కై అర్హులైన వారికి తెల్లకార్డులు లేకుండా చేసినందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలకు అందుబాటులో వుంచని ప్రభుత్వ విధానమునకు నిరసనగా·

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

రాష్ట్రంలో రేషన్ కార్డులు అర్హులైన వారందరికి యివ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

వివిధ రేషన్ షాపులలో అవినీతిని అరికట్టలేని ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా·

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

రేషన్ షాపుల్లో 25 కిలోల నుంచి 20 కిలోలకు బియ్యం కోటా తగ్గించినందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

పౌర సరఫరాల శాఖలో విపరీతమైన అవినీతిని ప్రభుత్వం అరికట్టలేకపోతున్నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

నిత్యావసర సరకు ధరల పెరుగుదలను అరికట్టనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

రాష్ట్రంలో అర్హులైన పేదవారందరికీ తెల్ల కార్డులు ఇస్తామని వాగ్దానంచేసినను యింతవరకు అమలుచేయకపోవడం, తక్షణమే అర్హులైన అందరికీ తెల్లకార్డులు యివ్వనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

రాష్ట్రంలో నిత్యావసర వస్తువులు, కిరోసిన్ విక్రయించే చౌక డిపోల యజమానులు మరియు బ్లాకర్లకు కమీషన్ పెంపుదల చేయనందులకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

విజయవాడ నగరంలో కూపన్లు లేవనే పేరుతో బజ్జీ వెండర్లకు కిరోసిన్ పంపిణీ చేయనందుకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

విజయవాడ నగర పరిధిలో హైదరాబాద్‌లోపల తెల్లకార్డు దారునికి 25 లీటర్లు లేదా కనీసం 15 లీటర్ల కిరోసిన్ నెలకు సరఫరా చేయనందులకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

విజయవాడలో పౌరసరఫరాల విజిలెన్స్ విభాగానికి ఎస్॰పి॰స్థాయి అధికారిని నియమించనందులకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

రాష్ట్రంలో కొత్తగా రేషన్ కార్డులను మంజూరు చేయనందులకు నిరసనగా॰

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

విజయవాడ నగరంలో సర్కిల్ III ఏర్పాటు చేయనందులకు, సర్కిల్ I మరియు II లకు ఎ.ఎస్.ఓ లను పూర్తిస్థాయిలో నియమించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

విజయవాడ నగరానికి చీఫ్ రేషనింగ్ అధికారిని నియమించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

అర్హులైనవారికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వనందుకు, కనీసం కిరోసిన్ కూడా అందక పేద ప్రజలు సతమతమవుతున్న కారణంగా అనేక సందర్భాల్లో అర్జీలు, ఆక్రందనలు పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1096,53,64,000/- for Civil Supplies Administration by Rs.100/-

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో రేషన్‌షాపులు ఈదులగూడ, ప్రకాశ్‌నగర్, బాపూజీనగర్, కాలనీలకు విడగొట్టి రేషన్‌షాపులు ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

(Pause)

The Cut motions were lost.

Mr.Deputy Speaker:- The question is:

" That the Government be granted a sum not exceeding Rs.325,89,98,000/- under Demand No.XXXI - Agriculture."

" That the Government be granted a sum not exceeding Rs.83,05,95,000/- under Demand No. XXXV - Cooperation."

" That the Government be granted a sum not exceeding Rs.23,94,01,000/- under Demand No.XXXIII - Fisheries."

" That the Government be granted a sum not exceeding Rs.1096,53,64,000/- under Demand No.XLVIII - Civil Supplies Administration."

" That the Government be granted a sum not exceeding Rs.212,27,95,000/- under Demand No.XXXIV - Forests."

" That the Government be granted a sum not exceeding Rs.149,36,11,000/- under Demand No.XXXII - Animal Husbandry and Dairy Development."

(Pause)

The motion was adoptede and the Demands were granted.

Mr. Deputy Speaker- The House is adjourned to meet again at 9.00 a.m., tomorrow i.e., 12th March, 1999.

(Then the House adjourned at 8.31 P.M. to meet again at 9.00 A.M., on Friday, 12th March, 1999.)

పేజి
నెం.

ప్రభుత్వ దృష్టికి తెబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం .. 196
గల విషయము: ప్రకాశం జిల్లాలోని పరచూరు సహకార
నూలు మిల్లు, గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లి
సహకార నూలు మిల్లుల మూసివేతను గురించి.
1999-2000 సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక .. 208
గ్రాంట్లకొరకు అభ్యర్థన.
అభ్యర్థన నెం. XXXI - వ్యవసాయం.
అభ్యర్థన నెం. XXXV - సహకారం
అభ్యర్థన నెం. XXXIII - మత్స్యాగారములు.
అభ్యర్థన నెం. XLVIII - పౌరసరఫరాల నిర్వహణ.
అభ్యర్థన నెం. XXXIV - అడవులు.
అభ్యర్థన నెం. XXXII - పశు సంవర్ధన,
పాడిపరిశ్రమాభివృద్ధి
(ఆమోదింపబడినవి).

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."